

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త


epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-1-2019 బుధవారం సంపుటి : 24 సంచిక : 334 పేజీలు :16 వెల : 6.50

హైకోర్టు ఇచ్చారు ఆస్తులు, నిధులు ఏవి?

- మోడీ సర్వశక్తిమంతుడా!
- కేంద్రంలో మహాకూటమి బలమైన శక్తి
- కెసిఆర్ ప్రకటనలతో నష్టమేమీలేదు
- పవన్ ఎన్నికల బరిలో దిగితే.. జగన్‌కు ఎందుకు భయం?
- మోడీకి ఓపెన్ ఛాలెంజ్ విసిరిన సిఎం చంద్రబాబునాయుడు



అమరావతి, జనవరి 1, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: ఉమ్మడి రాష్ట్రాల నుంచి ఎపికి హైకోర్టు రాకతో రాష్ట్ర విభజన పూర్తయినట్లేనని, విభజనలో భాగంగా ఆస్తులు, నిధులు తరలింపు మిగిలిందని, ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణమే ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో ఉండవల్లిలో పేర్కొన్నారు. మంగళవారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో,న్యాయమూర్తుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో తెలిపారు. రాష్ట్ర విభజన జరిగి ఐదేళ్ళయినా కేంద్రం ఎపికి సహకరించకుండా ఎదురుదాడిచేస్తూ విభజన హామీల అమలుకు సహకరించకుండా కక్ష్యసాధింపు దోరణిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం అన్నీ అధిగమిస్తుందని బాబు పేర్కొన్నారు. హైకోర్టు నిర్మాణంలోను, కార్యకలాపాల్లోను దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. ప్రపంచస్థాయి రాజధాని నిర్మించడమే తమ అభిమతమని, అత్యంత ఆధునిక సౌకర్యాలు, విస్తీర్ణంతో నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సర్వశక్తిమంతుడని ఎంతసేపు అభివృద్ధి గురించి ప్రస్తావిస్తారని ఏపికి లోటుబడ్జెట్‌చేసి విభజన చట్టం హామీలు గాలికోదిలి తన రాజకీయ ప్రయోజనం కోసం కేసీఆర్,జగన్‌ను రెచ్చగొడుతూ సచ్ఛీలుడని చెప్పుకోవడం మోడీ ఏమిటో ఓపెన్ డిబేట్‌కు వస్తే ఎవరు అభివృద్ధి ఏమిటో తెలుస్తానని దేశప్రజల ముందుంచుతానని టిడిపి జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు సంచనల వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇటీవల మోడీ చేస్తున్న వ్యాఖ్యలు ప్రత్యేకించి మోడీ మంగళవారం ఓ జాతీయచానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూపై ఎపిపై చేసిన వ్యాఖ్యలతో బాబు తీవ్రస్థాయిలో మోడీపై ధ్వజమెత్తారు. మోడీ విభజనచట్టం హామీలు నమోదు చేయకుండా ప్రత్యేకహోదా ఇవ్వకుండా ఎపి అభివృద్ధికి సహకరించకుండా తన రాజకీయపబ్బం గడుపుకోవడానికి కేసీఆర్,జగన్‌ను రెచ్చగొడుతున్నారని కెసిఆర్ మోడీని సన్యాసిగాడని తిట్టినా మోడీకి బాధలేదని ఆయన తెలిపారు. తాను తెలంగాణ ఎన్నికల్లో ప్రచారం చేసినందుకు కెసిఆర్‌పై ద్వేషంతో తాను తెలంగాణలో అడుగుపెట్టానని తాను కెసిఆర్‌పై విమర్శలు చేశానని మహాకూటమి విఫలమైందని మోడీతోపాటు జైట్లీ ఆరోపించడం అర్థరహితమని బాబు ఖండించారు. కెసిఆర్ తన పాలనలో విభజన సమయంలో ఆర్థికంగా పరిపుష్ఠి కలిగిఉండగా నేడు అప్పులపాల్లో తెలంగాణా ప్రభుత్వం ఉందని, వ్యవసాయం అనుబంధరంగ సంస్థలతోపాటు ఆర్థికరంగంలో ఎపి 10.52 శాతం వృద్ధిరేటు సాధించిందని తెలంగాణ 9.7శాతం వృద్ధిరేటులో ఉందని బాబు గుర్తుచేస్తూ తెలంగాణపై తనకు ఏవిధమైన అక్కసు లేదని కొట్టిపారేశారు. మోడీ కేవలం ఎపికి చేసిన అన్యాయాన్ని పక్కదారిపట్టించడానికే ద్వేషంతో తాను కెసిఆర్‌పై విమర్శలు చేయడం అవసరం లేదన్నారు. అలాగే మోడీతోపాటు జైట్లీ తాజాగా కెసిఆర్ ఏర్పాటు చేస్తున్న ఫ్రంట్‌లో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమె కెసిఆర్ ఫ్రంట్‌లో ఉందని వారు ఏవిధంగా ప్రకటిస్తారని వారు తమ ఫ్రంట్‌గురించి ఎలా మాట్లాడగలరని ≫2

రైతు రుణ మాఫీలు
రాజకీయ స్టంట్

- కాంగ్రెస్‌వల్లే రైతులకు ఇన్ని వెతలు
- స్వామినాథన్ కమిషన్ నివేదికను తుంగలోతొక్కిన కాంగ్రెస్
- 'సుప్రీం' తీర్పు తర్వాతే 'ఆలయం'పై నిర్ణయం: ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, జనవరి 1: రైతు రుణ మాఫీలు కేవలం రాజకీయ స్టంట్ మాత్రమేనని, యుపిఎ ప్రభుత్వం 2007లోనే స్వామినాథన్ కమిషన్ నివేదికల సిఫారసులు అమలుచేసి ఉంటే ఇప్పుడు రుణ మాఫీల అవసరం ఉండదని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ప్రధాని మోడీ దేశంలో చోటుచేసుకున్న అన్ని అంశాలపైనా రుణ మాఫీ ప్రకటనలతో రైతులను మభ్యపెడుతున్నాయని దీనివల్ల కేవలం కొంతమంది మాత్రమే బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నారని అన్నారు. వారికి మాత్రమే మాఫీ అమలైతే మిగిలిన వారి పరిస్థితి ఏమిటని మోడీ ప్రశ్నించారు. రుణ మాఫీ రైతు సంక్షోభానికి పరిష్కారం కాదని, వారిని ముందు ఆర్థిక సాధికారతవైపు మళ్లించాలని, తమ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని రుణ మాఫీ మొత్తం రాజకీయ స్టంట్ అని ఎద్దేవా చేసారు. ఇటీవలే మోడీ మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రకటించిన రుణ మాఫీలను లాల్లీపాప్‌లుగా అభివర్ణించారు. ఏదేని అబద్ధాలు, తప్పుదారి పట్టించాలంటే.. వాటిని లాల్లీపాప్‌లనే పిలుస్తారని అన్నారు. వారు ప్రచారంలో తాము వ్యవసాయ రుణాలన్నీ మాఫీ చేసామని చెప్పారని గుర్తుచేసారు. నిజంగాచూస్తే.. అలాంటిదేమీ జరగలేదన్నారు. రైతులను తప్పుదారి పట్టించకూడదని ఒక రాజకీయ పార్టీగా ≫2



లింగవివక్ష నిర్మూలనకే ట్రిపుల్ తలాక్ బిల్లు 10లో

తప్పనిసరిస్థితిలోనే సైనిక మెరుపుదాడులు 3లో

రక్షణరంగ అవసరాలకే రాఫెల్ డీల్

ఓ ఇంటర్వ్యూలో ప్రధాని

62 ఏళ్ల తర్వాత చరిత్ర పునరావృతమైంది. రాష్ట్రంలో తొలి హైకోర్టు గుంటూరు కేంద్రంగా పనిచేసింది, తర్వాత హైదరాబాద్‌కు తరలింది. ఇప్పుడు అమరావతికి వచ్చింది



మంగళవారం విజయవాడలో జస్టిస్ ప్రవీణ్‌కుమార్‌చేత చీఫ్ జస్టిస్‌గా ప్రమాణం చేయిస్తున్న గవర్నర్ నరసింహన్

హైకోర్టు సిజెగా ప్రవీణ్‌కుమార్ ప్రమాణం

విజయవాడ, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి రాజధాని విజయవాడలో హైకోర్టు కొలువుతీరింది. హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సి ప్రవీణ్‌కుమార్ చేత గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఇతర న్యాయమూర్తులతో గవర్నర్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఏపి విభజన నేపథ్యంలో 62 ఏళ్ళ తర్వాత రాష్ట్ర హైకోర్టు వ్యవస్థ చరిత్రలో పునరావృతమైందని, ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రంలో తొలిహైకోర్టు గుంటూరు కేంద్రంగా పనిచేసిందని, తదుపరి 1956లో హైదరాబాద్‌కు తరలించారన్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పాటు చేశాక తిరిగి అమరావతి రాజధాని ప్రాంతంలో హైకోర్టు కార్యకలాపాలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. 62 ఏళ్ళ తరువాత తిరిగి విజయవాడలో అమరావతి రాజధాని కేంద్రంగా హైకోర్టుకార్యకలాపాలుచేపట్టడం చారిత్రాత్మకఘట్టమన్నారు. కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమా మహేశ్వర రావు, ఛీఫ్ సెక్రటరీ అనిల్ చంద్ర పునేఠ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సిహెచ్ మానవేంద్ర రాయ్, నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన జడ్జిలు, ఉన్నతాధికారులు, జడ్జిలు పాల్గొన్నారు.



అవినీతిరహిత పాలన
అందిస్తాం
జనసేన అధినేత పవన్

అమరావతి, జనవరి 1, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలని అవినీతిరహిత పాలన అందిస్తామని చెప్పాలని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పవన్‌ను కలిసిన పార్టీనేతలకు, ప్రముఖులకు పిలుపునిచ్చారు. పార్లమెంట్, జిల్లా కో-ఆర్డినేటర్లు, పార్టీ టిక్కెట్లు ఆశించేవారు పార్టీ సిద్ధాంతాలను, తమ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు అందించే పాలనపై వివరించాలని కోరారు. రాష్ట్రంలో ఇంతవరకు పరిపాలించిన పార్టీల వైఫల్యాలను, అవినీతి, అక్రమాలను వివరించాలని పిలుపునిచ్చారు. తమ పార్టీ రాష్ట్ర బంగారు భవిష్యత్‌కోసం పనిచేస్తుందని, వచ్చే సార్వత్రికఎన్నికల్లో సచ్ఛీలురికే పార్టీ టిక్కెట్ ఇస్తామని, తమ పార్టీకి కులం, మతం, వర్ణం ఉండదని అన్ని సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తామని ≫2

నేటినుండి రాష్ట్రమంతా
జన్మభూమి- మాఊరు
నాలుగున్నరేళ్ల అభివృద్ధిపై పది రోజులపాటు చర్చ

విజయవాడ, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి: రెండు దశాబ్దాల క్రితమే ప్రజల వద్దకు పాలన తీసుకెళ్ళిన తెలుగుదేశం ప్రభుత్వం మరో దఫా అదే మార్గంలో జనవరి 2 నుండి 11వరకు ఆరోవిడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ పదిరోజులపాటు వివిధ అంశాలపై ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసిన శ్వేతపత్రాలపై చర్చతోపాటు, ఆయా గ్రామాల సమగ్రాభివృద్ధికి సంబంధించిన వ్యూహ ప్రణాళికను జన్మభూమి కార్యక్రమం చివరిరోజు వెల్లడిస్తారు. ఈ సందర్భంగా నిర్వహించే గ్రామసభల్లో ప్రజాసమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తారు. నాలుగున్నరేళ్ళల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం అందిస్తున్న ఇతర సేవలపై పదిరోజులపాటు ప్రజలకు అవగాహన కల్పిస్తారు. సిఎంసందేశాన్ని సబల్లో వినిపిస్తారు. గ్రామస్థాయిలో వివిధ పోటీలు నిర్వహించి పురస్కారాలందజేస్తారు. ఫుడ్‌ఫెస్టివల్, 5 కెరన్, సాంస్కృతిక కార్యక్రమాలు జన్మభూమి-మాఊరుకు అదనపు ఆకర్షణ,. హెల్త్ క్యాంపులు, వెటర్నరీ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమం సక్రమ నిర్వహణకు జిల్లాస్థాయి రాష్ట్ర స్థాయి కంట్రోల్‌రూంలు ఏర్పాటుచేశారు. మొత్తం 13 జిల్లాల్లోని 51 రెవెన్యూ డివిజన్లలో 31 మంది ఐఏఎస్ అధికారులను కేంద్ర సర్వీసులకుచెందిన మరికొందరిని నోడల్ అధికారులుగా నియమించారు. జన్మభూమి మాఊరు కార్యక్రమాల సమగ్ర ప్రణాళికలకోసం వివిధ శాఖలతో రాష్ట్ర ప్రణాళిక శాఖ సమన్వయం చేసుకుని పర్యవేక్షిస్తోంది. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో చర్చించే అంశాలిలా వున్నాయి: జనవరి 2న వయాడక్ట్ కరపత్రాల ఆవిష్కారం, రాష్ట్ర పునర్విభజనఅంశాలపై చర్చ, జనవరి 3న రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, వృద్ధిరేటుపై చర్చ, జనవరి 4న 100శాతం రేషన్, ఎన్‌టిఆర్‌భరోసా ఫించన్లు, చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్ళికానుక, గృహనిర్మాణం, ఉపకారవేతనాలు, వసతిగృహాలు, జ్ఞానభూబమి, ఆదరణ, అన్నక్యాంటిన్లు, మధ్యాహ్నభోజనం, పేదరికంపై గెలుపు, ఎస్సీ,ఎస్టీల కుటుంబాలకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్తుపై చర్చ, జనవరి 5న రైతు సంక్షేమం, పెట్టుబడిలేని వ్యవసాయం, జనవరి 6న భూగర్భ జలాలలు సహా జలవనరుల నిర్వహణ, సహజవనరులతో అన్ని రకాలుగా విద్యుదుత్పత్తి, జనవరి 7న మానవవనరుల అభివృద్ధి, నైపుణ్యాల వినియోగం, విద్య, వైద్యం, పోషకాహారం, తల్లిబిడ్డలు, చిన్నారుల సంరక్షణ కార్యక్రమాలపై చర్చ, జనవరి 8న గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, గ్రామాలవారీగా స్టార్‌రేటింగ్, వ్యర్థాలు మురుగునీరు ≫2



అటు కోతలు, ఇటు నాట్లు

- విపరీతంగా పెరిగిన కూలీల రేట్లు
- పశ్చిమ డెల్టాలో రైతుల గగ్గోలు

నరసాపురం, జనవరి 1, ప్రభాతవార్త: వరి పంటకు కూలీలపోటు పెరిగింది. పెథాయ్ తుపానుతో జిల్లాలో వరి కోతలు ఆలస్యమయ్యాయి. డిసెంబరు నెలలో దాదాపుగా అన్నిరోజులూ వాతావరణం ఆందోళనగానే నిలిచింది. దీంతో రైతులు వరి కోతలు పట్టడానికి వెనకడుగువేసారు. పెథాయ్ తుపాను తీరం దాటాక చిరుజల్లులు, ముసురు రైతులను మరింత భయపెట్టాయి. దీంతో రైతాంగం సార్వా పంటను ఒబ్బిడి చేసుకోవడం ఆలస్యమైంది. డెల్టాలో 4.50 లక్షల ఎకరాల్లో వరి పండిస్తున్నారు. నవంబరు నెలాఖరుకు కొంతమేర వరి కోతలు పూర్తయినా 60 శాతం ≫2



హైదరాబాద్ ప్రాడేరు, జనవరి 1, ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఇప్పటికే చలి పులి ధాటికి రెండు రాష్ట్రాల ప్రజలు వణికిపోతున్నారు. దీంతో మరో ఐదు రోజుల పాటు ఇదే స్థాయిలో చలి వణికించనుందని మంగళవారం వాతావరణ శాఖ వెల్లడించింది. విశాఖ ఏజెన్సీలో రోజు రోజుకు ఉష్ణోగ్రత పడిపోతూ చలి తీవ్రత జనం తట్టుకోలేని స్థితిలో మారింది. మంగళవారం రెండవ ఊటీగా ఖ్యాతి ఉన్న లంబసింగిలో సున్నాకు ఉష్ణోగ్రత పడిపోయింది. విశాఖ మన్యంలో ఉష్ణోగ్రత తగ్గిపోతూ చలి తీవ్రత ఎక్కువయింది. దీంతో జనం చలికి గజగజవణుకుతున్నారు. గత వారం రోజులుగా చలి తీవ్రత ఎక్కువై మంచు కురుసు్తుండటంతో మన్యంలో జీవిస్తున్న గిరిజనం ఇళ్లకే పరిమితం అవుతున్నారు. మంచు ఉదయం 10 గంటల వరకూ వీడకపోవడంతో ≫2

లంబసింగిలో ఉష్ణోగ్రత 'జీరో'

- గిలగిల్లాడుతున్న జనం
- తెలుగు రాష్ట్రాలకు ఆరెంజ్ అలర్ట్



మంగళవారం న్యూఢిల్లీలో కొత్త చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ సుధీర్ భార్గవచేత ప్రమాణం చేయిస్తున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

లంబసింగిలో ఉష్ణోగ్రత 'జీరో'

≫సూర్యుడు సైతం కనిపించటంలేదు. చలి ప్రభావం ప్రతీ రోజు ఉదయం పదకుండు గంటల వరకూ ఉంటుంతో పాటు మధ్యాహ్నం రెండు గంటలు దాటితే చాలు చలిగాలులు వీస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంది. మన్యంలో జీవిస్తున్న ప్రతీ ఇంటిలో సాయంత్రం అయితే ఇళ్లల్లో బొగ్గులు పొయ్యిని ఏర్పాటు చేసుకొని చలికి దొరకుండా ఉపశమనం పొందుతున్నారు. మన్యంలో ఒక ఐదుగురు కలసి ఉన్నారంటే అక్కడ మంటలు వేసుకొని ప్రజలు కొంత సేపటి వరకూ ఉపశమనం పొందుతున్నారు. ద్విచక్రవాహనాలు నడిపే వారు జర్కిన్లు, ఎంకీ టోపీలు కాళ్లకి షూ ధరించి చలికి దొరకుండా జాగ్రతలు తీసుకుంటున్నారు. ఆర్టీసి బస్సు డ్రైవర్లు ఊలు బనియన్లు ధరించడం లేదా జర్కిన్లు వేసుకొని బస్సులను నడుపుతున్నారు. ఉదయం పది గంటలు దాటుతున్నా చలితో పాటు పొగమంచు విపరీతంగా కురవడంతో లైట్లు వెసుకొంటూ ఏజెన్సీ ఘాట్ రహదారుల్లో అప్రమత్తంగా బస్సులను నడుపుతున్నారు. సాయం అయితే చాలు చలిగాలులు వీస్తూ ఇంటిలో ఉన్నా.. బయట ఉన్నా చేతులు,శరీరం అంతా తిమ్మిర్లు ఎక్కుతున్నాయి. మన్యంలో సోమవారం తెల్లవారుజాము నుంచి మంచు వర్షం కురిసింది. ఎన్నడూ లేనివిధంగా మన్యంలో మంచు వర్షం కురవడంతో ఈ ప్రాంత ప్రజలు తన్మయం చెందారు. పర్యాటకులు వింత అనుభూతి పొందారు. మన్యంలో మంచు వర్షం కురవడంతో రోడ్లన్నీ వర్షం కురిస్తే ఏవిధంగా తడిచిపోయినట్లు కనిపిస్తుంటే అదివిధంగా రోడ్లన్నీ తడిచి ముద్దయ్యాయి. మంచుతో పాటు ఎముకలు కొరికే చలి వేస్తున్నా మన్యంలో ప్రజలు రోజువారీ పనుల నిమిత్తం స్వెట్టర్లు, సాలువాలు, మంకీ టోపీలు, మఫ్లర్లు కట్టుకొని బయటకు వచ్చి వారి పనులు చేసుకున్నారు. మన్యంలో మంచు వర్షంలా కురవడంతో మన్య ప్రాంతం అంతా తడిసి ముద్దయినట్టయింది. జి.మాడుగుల మండలంలో ఎముకలుకొరికేలా చలి తీవ్రత ఎక్కువగా ఉంది. ఎన్నడూ లేని విధంగా ఈ ప్రాంతంలో మంచు వర్షం కురిసింది. దీంతో జి.మాడుగుల మండల కేంద్రంలో రోడ్డు ప్రక్కన ఇంటి ఆవరణలో పార్కింగ్ చేసి ఉన్న కారు, ద్విచక్రవాహనాలపైన కాశ్మీర్ ప్రాంతాల్లో కురిసే విధంగా మంచు కురవడంతో ఐస్‌లా గడ్డకట్టి ఉన్నాయి. బైక్ సీట్లపైనా కారులపైనా మంచు గడ్డల్లా ఉండి తెల్లగా మారిపోయి ఉన్నాయి. దీంతో ఈ ప్రాంత ప్రజలు వింత అనుభూతికి వ్యక్తం చేయడంతో పాటు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

విశాఖ మన్యంలో నమోదు అయిన ఉష్ణోగ్రత వివరాల్లోకి వెళితే..

గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా చింతపల్లి, లంబసింగి ప్రాంతాల్లో ఉష్ణోగ్రత పడిపోయింది. చింతపల్లి,లంబసింగి 1.5 కనిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా పాడేరు 4 కనిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా, మినుములూరు 3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయింది. పాడేరు 7 కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయింది. మన్యంలో చలి తీవ్రత ఎక్కువ కావడంతో లంబసింగి అరకులోయ, పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంది. మన్యంలో ఎన్నడూ లేనివిధంగా చలి తీవ్రత ఉండటంతో మన్యంలో నివసిస్తున్న ప్రజలు గజగజవణుకుతున్నారు.

హైకోర్టు ఇచ్చారు.. ఆస్తులు, నిధులు ఏవి?

≫మమతా బెనర్జీ తమతోనే ఉందని బాబు స్పష్టంచేశారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహాకూటమి విఫలమవుతుందని బిజేపి నేతల ప్రకటనలపై బాబు విరుచుకుపడ్డారు.బిజేపేతర రాష్ట్ర పాలకులు దేశంలోని విపక్షాలు ఏకంగా ఉండి మహాకూటమిగా వచ్చే ఎన్నికల్లో కలసిపోటీచేస్తామని బిజేపిని సాగనంపుతామని ఆయన పేర్కొన్నారు.ఇక పవన్‌కల్యాణ్ ఎన్నికల బరిలో నిలుస్తామంటే వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి ఎందుకు భయమని బాబు చమత్కరించారు.ఈ చమత్కారంపై పవన్‌తో పొత్తు ఏమైనా కొనసాగుతుం దాని ప్రశ్నిస్తూ ఈ మద్యకాలంలో టిడిపి బిజేపి వైసీపీలపై విమర్శిస్తుందని బాబుతో ప్రస్తావించగా బాబు అవన్నీ వ్యూహాజనిత వ్యాఖ్యలేనని కొట్టిపారే శారు. ఇక కేసీఆర్ ఏపిలో మీడియా ద్వారా ప్రకటనలు ఇస్తూ ఏపి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఏపిలో రాజకీయ కుట్రలు చేయాలని కేసీఆర్‌తో మోదీనే కుట్రలు చేయిస్తున్నారని ఆరోపించారు.అసలు రాష్ట్ర విభజన అనంతరం విభజన చట్టంలోని 9,10షెడ్యూల్ సంస్థల విభజనపై మోదీ ఎందుకు నోరుతెరవరని బాబు ప్రశ్నించారు.మోదీ కేవలం ఏపిలో తెలుగుదేశంపార్టీని దెబ్బతీసేందుకు కేంద్రంలో విపక్షాలచే ఏర్పడిన మహాకూటమిపై మోదీకి భయం పట్టుకుందని బాబు గుర్తుచేశారు.మోదీ ఏపికి ఏమాత్రం నిధులిచ్చారో ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చారో సర్వశక్తిమంతుడు అని చెప్పుకుంటున్న ఆయన దేశంలో ఏమాత్రం అభివృద్ధి చేశారో ఏపిలో ఎవరు ఏమాత్రం అభివృద్ధి చేశారో ప్రజలముందుంచుతామని ఓపెన్ ఛాలెంజ్‌కు సిద్ధమేనా అంటూ సవాల్ విసిరారు.

తెలంగాణ హైకోర్టు సిజెగా రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం

హైకోర్టు ఆవరణలో 12 మంది న్యాయమూర్తుల ప్రమాణం

రాజభవన్, హైకోర్టు కార్యక్రమాలకు తెలంగాణ సిఎం కెసిఆర్ హాజరు

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: తెలంగాణలో మరో చారిత్రక ఘట్టానికి 1 జనవరి,2019 సాక్ష్యంగా నిలిచింది. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు మంగళవారం నుంచి అమలులోకి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ టిబిఎన్ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఉదయం 8-30 గంటలకు ప్రధాన న్యాయమూర్తి రాధాకృష్ణన్ చేత గవర్నర్ నరసింహన్ ప్రమాణం చేయించారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు,హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు రాజకీయ ప్రముఖులు,న్యాయవాదులు,హైకోర్టు సిబ్బంది హాజరయ్యారు. గవర్నర్ అనుమతితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జోషి ప్రమాణ స్వీకారాన్ని ప్రారంభించగా, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వెంకటేశ్వర్‌రెడ్డి ఉమ్మడి హైకోర్టు విభజనకు సంబంధించి రాష్ట్రపతి నుంచి వచ్చిన ఉత్తర్వులను చదివి వినిపించారు. రాధాకృష్ణన్ చేత తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా గవర్నర్ నరసింహన్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతర ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసింది. తర్వాత అదే వేదికపై తెలంగాణ హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తి అయిన రాధాకృష్ణన్‌కు గవర్నర్ నరసింహన్, సిఎం కెసిఆర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత సిఎం కెసిఆర్‌కు,గవర్నర్‌కు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే ఆవరణలో ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో సిఎం కెసిఆర్‌తో పాటు న్యాయమూర్తులు, ప్రముఖులందరూ పాల్గొన్నారు.

హైకోర్టు ఆవరణలో న్యాయమూర్తుల ప్రమాణ స్వీకార కార్యక్రమం

రాజ్‌భవన్‌లో ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో 12 మంది న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేశారు. న్యాయమూర్తుల చేత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టబిఎన్ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు,హైకోర్టు న్యాయవాదులు,సిబ్బంది హాజరయ్యారు. న్యాయమూర్తులకు సిఎం కెసిఆర్ పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

అవినీతి రహిత పాలన అందిస్తాం

≫ ఆయన పార్టీ శ్రేణులతో పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో తమపార్టీ ప్రభంజనం సృష్టిస్తోందని ప్రతికార్యకర్త సైనికుడిలా పనిచేయాలని,పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని పవన్ పేర్కొన్నట్లు పార్టీశ్రేణులు అంటున్నారు. ఇతర పార్టీల నుంచి భారీ ఎత్తున నేతలు వలనవస్తారని, గెలుపొందే వారికే ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం అభ్యర్థిగా ప్రకటిస్తామని పవన్ అన్నట్లు తెలిసింది.పార్టీ విధివిధానాలు,సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలని,త్వరలో తన పర్యటన కార్యక్రమాన్ని ప్రకటించి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సబ్లం, సవావేశాలను నిర్వహిస్తున్నామని,అవినీతి ప్రభుత్వాలను నిలదీసి ప్రశ్నించాలని కవాతు కార్యక్రమం ప్రజల్లో ఆదరణ ఉందని ఆయన పార్టీ నేతలకు గుర్తుచేశారు.తమ ప్రభుత్వం ప్రజలకోసం,రాష్ట్ర భవిష్యత్‌కోసం పనిచేస్తుందని ప్రజలకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు.



మంగళవారం విజయవాడలో కొత్త న్యాయమూర్తుల ప్రమాణం అనంతరం వారితో కరచాలనంచేస్తున్న గవర్నర్ నరసింహన్

అటు కోతలు, ఇటు నాట్లు

≫ కోతలుమాత్రం డిసెంబరుకు చేరాయి. దీంట్లో కాలువ శివారు మండలాల్లో వరి కోతలు డిసెంబరు ఆఖరి వారానికిగానీ రాలేదు. సార్వా చేలల్లో నీరు నిలిచిపోవడంతో వరి కోతల మిషన్‌లను చేలో దింపడం సాధ్యం కాలేదు. బాగా మెరక ప్రాంతాల్లో చేలల్లో మాత్రమే ఈ మిషన్‌లను వినియోగించగలిగారు. ఫలితంగా కూలీలకు డిమాండ్ పెరిగిపోయింది. ఓవైపు వరి కోతలు మరోవైపు దాళ్వా పంటకు సంబంధించిన నారుమడులు పోసుకోవడం, కొంత ఆయకట్టులో వరి నాట్లు వేయడం ఇలా అన్ని పనులూకూడా ఒకేసారి రైతు నెత్తిన పడ్డాయి. ఆ భారం కూలీల రూపంలో సొంతసాగు చేసుకునే రైతులు, కౌలు రైతులుకూడా భరించక తప్పడం లేదు. వరి కోతలకు మహిళా కూలీలకు జోడాకు రూ. 800 నుండి 900లు ఉండేది. ఇప్పుడది రూ. 1200లకు పెంచారు. అలాగే వరి నాట్లకు జోడాకు రూ. 600 నుండి 700లుండేది ఇప్పుడది రూ. 900 నుండి వెయ్యికి పెంచారు. ఇలా కోతలకు, నాట్లకుకూడా కూలీల రేట్లు విపరీతంగా పెరిగాయి. కొన్ని ఆయకట్టు ప్రాంతాల్లో అసలు కూలీలే దొరకడం లేదు. బతిమాలి, బామాలి తీసుకురావల్సివస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. అసలే విసుగుగా నష్టాలతో, కష్టాలతో నిండిన వరి సాగుకు తీవ్రమైన కూలీల కొరత రైతుల్లో మరింతగా నిరాశ, నిస్పృహను నింపుతోంది.

రైతు రుణ మాఫీలు రాజకీయ స్టంట్

≫ఇలాంటివి అసలు చేయకూడదని అన్నారు. వాస్తవానికి బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న రైతులు కొద్దిమంది మాత్రమేనని, మెజార్టీ రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల కబంధహస్తాల్లోనే ఉంటున్నారన్నారు. పంట రుణ మాఫీవంటివి ప్రకటించే ముందు ప్రభుత్వాలు ముందుచూపుతో వ్యవహరించాలని రైతులు వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకున్న వారికి ఈ పథకం వర్తించదని ముందు రైతుల ఆత్మహత్యలన్నీ ప్రైవేటు వడ్డీ వ్యాపారుల రుణాల బారినపడేనన్నది గుర్తుంచుకోవాలని అన్నారు. తమ ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూస్తోందన్న ప్రశ్నపై ఆయన మాట్లాడుతూ రుణ మాఫీ సహకరిస్తుందని భావిస్తే.. ఖచ్చితంగా చేయాల్సిందేనని, అంతకుముందున్న ప్రభుత్వాలు కూడా చేయాల్సి ఉందని గుర్తు చేసారు. మాజీ ఉప ప్రధాని దేవీలాల్ హయాం నుంచి రుణ మాఫీ చేసారని, కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుపి ప్రభుత్వం కూడా రైతు రుణ మాఫీని 2009లో ప్రకటించిందని లోక్‌సభ ఎన్నికల్లో విజయంకోసమేనని స్పష్టం చేసారు. ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని ప్రకటిస్తున్నాయని, వాటిని మేం నిలిపివేయలేమని ఏ రాష్ట్రాన్ని ప్రకటించ వద్దని కోరలేదన్నారు. రైతు సమస్యలను పరిష్కరించి వారిని ఆర్థిక స్వయం సమృద్ధివైపు పయనింపచేయడమే తమ లక్ష్యమని మోడీ పేర్కొన్నారు అదే సమయంలో రైతులు ఎందుకు రుణాలబారిన పడుతున్నారో పరిశీలించాల్సి ఉందన్నారు. ఎన్నికల హామీలుగా ఇచ్చే రుణ మాఫీ వారికి శాశ్వతవిముక్తి కాదని శాశ్వత పరిష్కారాలు ముఖ్యమని పేర్కొన్నారు. విత్తనాల నుంచి మార్కెట్ సౌకర్యం వరకూ రైతులకు సహకరించాల్సి ఉందని, రైతులకు అన్ని వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. స్వామినాధన్ కమిషన్ నివేదిక 2007లోనే అమలుచేస్తే.. ఇప్పుడు రైతులకు రుణాల అవసరం ఉండదని వాటిని చేయడానికి బదులుగా ఎన్నికల్లో గెలిచేందుకు వివిధ పార్టీలు తాత్కాలిక ప్రకటనలు, హామీలు గుప్పిస్తున్నాయని కాంగ్రెస్‌నే లక్ష్యంగా చేసుకుని ప్రధాని మోడీ ధ్వజమెత్తారు.

'సుప్రీం' తీర్పు తర్వాతే 'ఆలయం'పై నిర్ణయం

న్యాయపరమైన విచారణ పూర్తయిన తర్వాత మాత్రమే అయోధ్యలో రామ మందిర నిర్మాణంపై ఆర్డినెన్స్‌ను తీసుకురాగలమని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో మీడియాకు ఇచ్చిన మొట్టమొదటి ఇంటర్వ్యూలో మోడీ రాజకీయంగా ఎదురవుతున్న సవాళ్లు, అవినీతి, ఆర్థిక నేరాలు, ఎన్నికల ఫలితాలువంటి వాటిపై సోదాహరణంగా మాట్లాడారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి ఉన్న న్యాయవాదులు అడ్డంకులు సృష్టిస్తున్నందున న్యాయ విచారణలో జాప్యం జరుగుతోందని బిజెపి మేనిఫెస్టోలోనే తాము స్పష్టంగా చెప్పామని, రాజ్యాంగ పరిధిలో రామ మందిర నిర్మాణానికి పరిష్కారం కనుగొంటామని స్పష్టంగా చెప్పామన్నారు. బిజెపికి రామ మందిర్ అంశం ఒక్కటే ప్రాధాన్యత కాదని, ఇతర అంశాలతోపాటు రామ మందిర నిర్మాణంసైతం కొనసాగిస్తామన్నారు. బిజెపి తన మేనిఫెస్టోలోనే అయోధ్యలో రామ మందిర్ నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేసామన్నారు. పార్టీతోపాటు అనుబంధ సంఘాలు సంఘ్ పరివార్, ఇతర సంస్థలు అయోధ్యలో రామ మందిరం నిర్మాణంపై చర్యలు చేపడుతోందని అన్నారు. అదేవిధంగా తాజాగా రటిపుల్ తలాక్‌తోపాటు రామ మందిర్ నిర్మాణానికి కూడా ఆర్డినెన్స్ తీసుకురావాలని కోరుతున్నారని, అయితే న్యాయపరమైన విచారణ పూర్తయితే.. ఆర్డినెన్స్‌ను పరిశీలిస్తామన్నారు. బిజెపి మిత్రపక్షం అయిన శివసేన కూడా ఆర్డినెన్స్ తీసుకురావాలని కోరింది. దీనిపై సుప్రీంకోర్టు విచారణ తుది దశకకు చేరుకుంటున్నదని, పూర్తయిన తర్వాతనే ఆర్డినెన్స్ పరిశీలిస్తామన్నారు. న్యాయపరమైన విచారణ పూర్తయ్యాక మా బాధ్యతలు, ప్రభుత్వ బాధ్యతలు నిర్వహిస్తామని, అన్నిచర్యలూ చేపడతామని అన్నారు. తక్షణ విడాకులు ట్రిపుల్ తలాక్‌పై ఆర్డినెన్స్ తెచ్చినవిధంగా రామ మందిర నిర్మాణంపై ఆర్డినెన్స్‌ను తీసుకురాలేమని మోడీ స్పష్టం చేసారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఆర్డినెన్స్‌ను తెచ్చామని, తీర్పు అనంతరం ట్రిపుల్ తలక్ ఆర్డినెన్స్ వచ్చిందని గుర్తు చేసారు. 2017లో సుప్రీంకోర్టు రూలింగ్ ఇచ్చిందని, ట్రిపుల్ తలాక్ సామాజిక రుగ్మతగా భావించినందుననే కోర్టు తీర్పునకు అనుగుణంగా తాము ఆర్డినెన్స్‌ను తీసుకురావాల్సి వచ్చిందని, పార్లమెంటులో బిల్లునుసైతం ప్రవేశపెట్టామన్నారు. లోక్‌సభలో ఆమోదించిన బిల్లు ఇప్పుడు రాజ్యసభలో ఉందని ఆయన అన్నారు. గడచిన 70 ఏళ్లుగా అయోధ్య సమస్యను పరిష్కరించలేని వారు ఇప్పుడు విమర్శిస్తున్నారని, అలాగే తాము అయోధ్య వివాదాన్ని శాంతియుత సామరస్య వాతావరణంలో పరిష్కారం కావాలనే కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకు రాజకీయాలు ఆపాదించలేమన్నారు. అయోధ్య అంశాన్ని కోర్టులో స్తంభింపచేయనీయకుండా కాంగ్రెస్ న్యాయవాదులు వ్యవహరించేవిధంగా కాంగ్రెస్‌పార్టీ చర్యలు తీసుకోవాలని, దేశ శ్రేయస్సు దృష్ట్యా అమలుచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారితోసహా అందరు న్యాయవాదులు కోర్టుకు సమష్టిగావచ్చి సత్వరతీర్పు వెలువరించేందుకు సహకరించాలని కోరారు. కోర్టులో కాంగ్రెస్ న్యాయవాదులే అడ్డంకులు సృష్టిస్తున్నారని, ఈ విధానాలను నిలిపివేయాలని, న్యాయ విచారణ సత్వరమే పూర్తయ్యేవిధంగా సహకరించాలని మోడీ కోరారు.

నేటి నుండి రాష్ట్రమంతా జన్మభూమి- మాఊరు

≫ నిర్వహణ, ఎల ఇడి వీధిదీపాలు, సుస్థిర అభివృద్ధి, ఫైబర్‌గ్రిడ్, రహదారుల అనుసంధానం, తాగునీరు, గ్యాస్‌కనెక్షన్లు, జనవరి 9న విద్యుత్, వనరుల అభివృద్ధి, ఓడరేవులు, జలరవాణా, విమానాశ్రయాలు, అమరావతి నిర్మాణం, జనవరి 10న పరిశ్రమలు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, తయారీపరిశ్రమ, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి, ఆర్థిక నగరాలు, ఐటి, ఐటిఈఎస్, ఫిన్‌టెక్, పర్యాటకాభివృద్ధిపైచర్చ, జనవరి 11న సుపరిపాలన, ఆర్టిజి, ఈ ప్రగతి, ఈగవర్నెన్స్, శాంతిభద్రతలు, ఎక్సైజ్‌పై చర్చ వుంటాయి. ఈ కార్యక్రమంలో పది రోజులు ముఖ్యమంత్రి 13 జిల్లాల్లోనూ పర్యటించి పలు గ్రామసభలో పాల్గొంటారు. మొదటిరోజు చిత్తూరు జిల్లా కుప్పంలో జరిగే కార్యక్రమానికి హాజరవుతారు.

వారం - వర్జ్యం

2-1-2019 బుధవారం

శ్రీ విళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిరమాసం, మూల కార్తి, కృష్ణపక్షం

ద్వాదశి రా 02-10

విశాఖ ఉ. 09.40

వ. మ. 1.54-3.36వ

రా. మ. 12.00-1.30

యమ ఉ. 7.30-9.00

వార్తాఫలం

మేషం: రాజకీయ నాయకులు నిందలు పాలవ్వవచ్చును. వృత్తులందు అధిక ధనలాభాలు.

వృషభం: వ్యవహారాలందు జయం. సోదరుల సఖ్యత కల్గి సంతోషాన్ని అనుభవిస్తారు.

మిథునం: ఊహించని ఖర్చులు చేస్తారు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తి నీయజాలవు. సౌఖ్యం అనుభవిస్తారు.

కర్కాటకం: రాజకీయ నాయకులు నిందలు పాలవ్వవచ్చును. వృత్తులందు అధిక ధనలాభాలు.

సింహం: వ్యాపార లావాదేవీలు చక్కగా సాగుతాయి. సమస్యలు చాలా సులభంగా పరిష్కారమగును.

కన్య: రాజకీయ నాయకులు నిందలు పాలవ్వవచ్చును. వృత్తులందు అధిక ధనలాభాలు.

తుల: వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో ఒత్తిడి పెరుగును. ప్రయాణాలు హెచ్చగును.

వృశ్చిక: రాజకీయ నాయకులు నిందలు పాలవ్వవచ్చును. వృత్తులందు అధిక ధనలాభాలు.

ధనస్సు: వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో ఒత్తిడి పెరుగును. ప్రయాణాలు హెచ్చగును.

మకరం: రాజకీయ నాయకులు నిందలు పాలవ్వవచ్చును. వృత్తులందు అధిక ధనలాభాలు.

కుంభం: వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో ఒత్తిడి పెరుగును. ప్రయాణాలు హెచ్చగును.

మీనం: క్రయ విక్రయాలలో సమయస్ఫూర్తితో మెలగాలి. శ్రద్ధ వహించాలి. దైవం రక్షించును.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
Draw No:186 DrawDate on:01/01/19

SINGAM SERIES
1st Prize Rs.50.000/- 652367
2nd Prize Rs.7.000/- 96766
3rd Prize Rs.3.500/-
00262 07898 20521 31838 34674
42975 56022 83312 89739 99845
4th Prize Rs.200/-
0891 0947 1951 3665 3884 6906 8427
9353 9538 9569
5th Prize Rs.100/-
2307 2346 3903 4400 4465 4729 6460
7185 7923 9188
6th Prize Rs.50/-
0156 1975 3748 5065 6410 7724 9346
0188 2133 3837 5073 6454 7734 9361
0203 2157 3976 5141 6456 7820 9474
0296 2185 3999 5195 6487 7840 9492
0801 2447 4190 5199 6516 8274 9768
0951 2470 4212 5230 6536 8481 9792
1055 3086 4224 5251 6584 8534 9855
1150 3168 4354 5607 6606 8587 9859
1157 3209 4441 5835 6832 8658 9901
1181 3223 4496 5850 6888 8842 9991
1342 3299 4616 5936 7326 8856
1450 3358 4702 6044 7416 8868
1686 3380 4722 6113 7530 8918
1772 3386 4813 6358 7581 9102
1891 3683 4950 6408 7694 9155

KUIL SERIES
1st Prize Rs.50.000/- 221071
2nd Prize Rs.7.000/- 27818
3rd Prize Rs.3.500/-
06018 18931 26081 37973 56481
61187 62351 86777 87542 93081
4th Prize Rs.200/-
0856 1893 2965 3017 3295 4991 5343
6911 7388 8555
5th Prize Rs.100/-
0335 1783 2551 4177 4355 4965 5510
7124 7996 9797
6th Prize Rs.50/-
0007 1418 3236 4418 5961 6733 8571
0205 1508 3241 4478 5963 6767 8604
0285 1587 3272 4626 6046 6868 8777
0369 1613 3335 4676 6089 6901 8987
0507 1756 3444 4908 6095 7087 9159
0514 1793 3448 4915 6159 7118 9375
0587 2100 3485 4984 6187 7188 9775
0636 2396 3684 5019 6207 7444 9896
0819 2436 3694 5163 6227 7744 9914
0835 2527 3904 5201 6273 7827 9998
0959 2752 3910 5247 6304 8064
0963 2759 3944 5587 6402 8163
1143 2838 3994 5609 6444 8172
1221 3096 4172 5627 6489 8187
1291 3134 4371 5892 6533 8280

ROSA DEER SUPER TUESDAY
Draw No:186 DrawDate on:01/01/19

ROSA SERIES
1st Prize Rs.50.000/- 327849
2nd Prize Rs.7.000/- 75949
3rd Prize Rs.3.500/-
03824 05305 11199 34414 35520
39097 45091 51955 71738 79690
4th Prize Rs.200/-
0659 0841 2217 3224 3481 3747 6160
9007 9352 9758
5th Prize Rs.100/-
0174 2463 3949 5244 6015 6240 7471
7753 8193 9552
6th Prize Rs.50/-
0074 1523 3165 4696 6449 7476 8756
0082 1645 3462 4817 6524 7514 9042
0119 1665 3625 4851 6564 7659 9109
0176 1835 3685 4924 6648 7906 9219
0180 1881 3709 5083 6765 7988 9295
0298 2030 3716 5129 6838 8052 9366
0573 2357 3725 5216 6844 8056 9517
0840 2488 3763 5245 6861 8148 9645
0952 2554 3882 5282 6955 8505 9685
1098 2602 3901 5451 7027 8530 9764
1208 2806 4115 5503 7121 8550
1306 2905 4273 5676 7142 8553
1353 2971 4374 5721 7286 8590
1375 2988 4420 6084 7315 8688
1446 3132 4500 6103 7323 8708

DEER SERIES
1st Prize Rs.50.000/- 446387
2nd Prize Rs.7.000/- 99366
3rd Prize Rs.3.500/-
01187 04419 08285 19261 41668
51584 61641 73589 84454 90920
4th Prize Rs.200/-
1076 2621 2874 3778 4821 7137 7138
7302 8668 9235
5th Prize Rs.100/-
0016 0665 1163 3812 4205 4649 5370
5731 8033 9935
6th Prize Rs.50/-
0379 1113 2797 4262 6205 7943 9131
0381 1239 3039 4330 6220 8020 9179
0451 1315 3049 4335 6236 8090 9294
0465 1349 3073 4468 6250 8322 9385
0473 1537 3326 4603 6300 8369 9571
0612 1856 3443 4691 6406 8508 9616
0656 1973 3503 4788 6921 8556 9696
0662 2012 3517 4979 7057 8673 9730
0711 2098 3528 5620 7170 8827 9844
0734 2235 3538 5625 7206 8914 9848
0763 2238 3701 5751 7475 8935
0807 2267 3855 5833 7589 8962
0861 2371 3943 5972 7766 9051
0883 2379 4113 6033 7787 9085
0914 2528 4125 6071 7864 9123

THANGAM NALLANERAM CHANCE TUESDAY
Draw No:186 DrawDate on:01/01/19

THANGAM SERIES
1st Prize Rs.50.000/- 875916
2nd Prize Rs.7.000/- 57681
3rd Prize Rs.3.500/-
01014 16935 25508 28106 42706
49984 65408 87017 87784 98100
4th Prize Rs.200/-
0649 1278 1470 1746 1861 3784 6725
9178 9607 9770
5th Prize Rs.100/-
0071 0822 1121 2725 3897 5179 5537
8003 8223 9660
6th Prize Rs.50/-
0052 1136 2388 3835 5507 7077 8783
0055 1260 2735 4234 5542 7515 8795
0124 1351 2875 4253 5563 7541 8799
0338 1400 2910 4271 5668 7862 8801
0363 1492 3157 4301 5815 7937 9080
0501 1674 3180 4562 5876 8057 9153
0684 1751 3193 4656 6154 8083 9325
0733 1774 3240 4697 6290 8304 9369
0762 1798 3271 4794 6302 8362 9401
0791 1863 3378 4803 6335 8377 9556
0863 1947 3435 4842 6351 8458
0879 2075 3498 5010 6398 8475
0960 2120 3551 5197 6462 8595
0997 2143 3762 5453 6831 8707
1016 2152 3823 5497 6959 8759

NALLANERAM SERIES
1st Prize Rs.50.000/- 722733
2nd Prize Rs.7.000/- 75579
3rd Prize Rs.3.500/-
06380 15047 15511 42409 43278
45465 63900 76985 78737 79679
4th Prize Rs.200/-
0885 1220 1825 3752 3997 5585 6518
6887 6909 6940
5th Prize Rs.100/-
0658 3281 4087 4338 5115 5234 6542
7689 8129 9099
6th Prize Rs.50/-
0013 1852 3000 4350 5922 7543 9149
0250 1875 3174 4363 6065 7672 9350
0273 1898 3199 4368 6068 8005 9465
0598 1944 3206 4593 6277 8028 9582
0761 2000 3252 4673 6330 8360 9639
1127 2209 3346 4745 6548 8441 9655
1152 2218 3382 4764 6610 8461 9672
1155 2366 3455 5350 6709 8476 9788
1206 2600 3490 5476 6857 8485 9825
1230 2643 3736 5477 7035 8562 9993
1369 2657 3921 5550 7110 8618
1421 2786 3982 5635 7214 8647
1488 2851 4056 5653 7220 8666
1578 2896 4241 5658 7422 8779
1845 2935 4315 5839 7445 9016

KUMARAN VISHNU MOON TUESDAY
Draw No:186 DrawDate on:01/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50.000/- 616136
2nd Prize Rs.7.000/- 24225
3rd Prize Rs.3.500/-
01953 02137 13366 25268 42704
57157 58416 68879 70514 96439
4th Prize Rs.200/-
0527 1707 4154 5338 5342 6003 6412
6570 7727 9615
5th Prize Rs.100/-
0235 0706 3559 3637 5309 6332 6772
7826 8213 9413
6th Prize Rs.50/-
0014 1694 2901 4131 6062 7370 9098
0090 1910 2934 4377 6077 7538 9141
0099 1997 3035 4520 6176 7641 9286
0108 2027 3041 4684 6204 7704 9287
0443 2113 3368 4797 6266 8065 9438
0559 2255 3373 4800 6348 8313 9557
0579 2277 3383 5116 6539 8525 9801
0680 2492 3410 5117 6675 8569 9808
0817 2506 3609 5238 6816 8597 9813
1104 2607 3853 5420 7107 8626 9860
1129 2635 3869 5573 7162 8643
1140 2716 3912 5689 7268 8819
1299 2727 3935 5764 7277 8857
1333 2746 4105 5765 7353 8887
1611 2893 4127 5946 7369 8936

VISHNU SERIES
1st Prize Rs.50.000/- 173410
2nd Prize Rs.7.000/- 25863
3rd Prize Rs.3.500/-
02131 03536 04078 12675 15972
26374 39571 68854 91979 95227
4th Prize Rs.200/-
0120 0666 2809 4035 4144 4159 4839
7919 7984 8323
5th Prize Rs.100/-
2222 2739 4403 5303 6188 7307 7470
7873 8062 9873
6th Prize Rs.50/-
0161 1726 2917 5094 6506 8389 9619
0307 1777 3075 5108 6551 8438 9736
0417 1818 3107 5146 6820 8467 9837
0563 1888 3533 5403 6966 8502 9842
0575 1920 3871 5529 7013 8558 9868
0849 2074 3893 5557 7081 8616 9898
0870 2104 3939 5583 7153 8620 9902
0900 2174 4006 5641 7187 8685 9913
1294 2184 4126 5967 7283 8767 9940
1329 2283 4187 6014 7508 8851 9996
1390 2437 4229 6228 7717 9118
1417 2578 4324 6271 8186 9120
1478 2613 4351 6431 8250 9236
1608 2629 4436 6437 8297 9248
1618 2900 4873 6473 8385 9611

SWARNALAXMI CORAL TUESDAY
Draw No:186 DrawDate on:01/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50.000/- 112468
2nd Prize Rs.7.000/- 69210
3rd Prize Rs.3.500/-
09199 18827 30806 36768 43084
47503 66386 67897 73985 77202
4th Prize Rs.200/-
0926 3668 3962 4242 6567 6749 7666
8706 8865 8871
5th Prize Rs.100/-
0326 0615 1285 2314 3160 3307 3670
3896 5632 6961
6th Prize Rs.50/-
0034 1300 2813 4173 5677 7509 8536
0126 1352 3101 4385 5772 7519 8594
0195 1532 3149 4850 5886 7586 8663
0272 1554 3227 4855 5890 7592 8877
0322 1596 3302 4866 5910 7652 9234
0399 1714 3314 5105 6158 7822 9839
0411 1846 3636 5120 6485 7961 9891
0499 1885 3646 5328 6493 8017 9899
0859 1959 3675 5434 6848 8032 9956
0895 1991 3830 5435 6874 8098 9975
0932 2077 3865 5452 6891 8155
1063 2097 3924 5482 6915 8256
1073 2206 3948 5513 6986 8456
1148 2376 4011 5530 7330 8457
1195 2801 4091 5562 7415 8529

మెరుపుదాడులు ప్రమాదకర కార్యాచరణే

అయినా తప్పలేదు : ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, జనవరి 1: మెరుపుదాడులు నిర్వహించడం అతిపెద్ద ప్రమాదకరమైన కార్యాచరణ అని దాడులకంట ముందు తాను భారత సైన్యం భద్రతపైనే ఎక్కువ ఆందోళన కలిగించిందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ఊరిలో జరిగిన దాడిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ ఈ సంఘటన తనకు నిద్రలేకుండా చేసిందని, అప్పట నుంచే సరైన జవాబు చెప్పాలని తన మనసు పదేపదే హెచ్చరించిందని అన్నారు. కొత్త సంవత్సంలో మోడీ మొట్టమొదటి పత్రికా ఇంటర్వ్యూలోమాట్లాడుతూ సూర్యుడు ఉదయించే ముందే తిరిగి వచ్చేయాలని, విజయంఉన్నా విఫలం అయినా సూర్యోదయానికి ముందే రావాలని తన లక్ష్యంగా ఉండేదన్నారు. వాస్తవాధీన రేఖ ఆవలి వైపునకు వెళ్లిన సైనిక కమాండోలకు ప్రధాని మోడీ ఇదే విధంగా చెప్పారన్నారు. 2016 సెప్టెంబరు 28వ తేదీ పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌వెంబడి ఉన్న ఉగ్రస్థావరాలను నిర్మూలించేందుకు చేపట్టిన మెరుపు దాడుల అసలు ఆలోచనలను మోడీ తన ఇంటర్వ్యూలో స్పష్టంచేసారు. మెరుపుదాడుల తేదీలను రెండుసార్లు మార్చామని, సెక్యూరిటీ బలగాల రక్షణ,భద్రతను పరిగణనలోనికి తీసుకునే అలాచేసామన్నారు. యూరిలోను, కాశ్మీర్‌లోను ఉగ్రదాడులు జరిగి 20 మంది సైనికులను మట్టుపెట్టిన సంఘటనన తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఈ దాడులపై తనకు రానురాను సహనంకోల్పోయే పరిస్థితి వచ్చిందని, దేశభద్రతనే దృష్టిలో ఉంచుకుని మెరుపుదాడులకు ఉపక్రమించామన్నారు. ఊరిలో జరిగిన దాడిలోనే మన సైన్యానికి చెందిన జవాన్లను సజీవంగా దహనంచేయడాన్ని జీర్ణిఇంచుకోలేని పరిస్థితి తలెత్తిందన్నారు. విజయం ఉన్నా, విఫలం అయినా సూర్యోదయానికి ముందే వచ్చేయాలని కోరానన్నారు. దాడులను పొడిగించవద్దని పదేపదే స్పష్టం చేసానన్నారు. దాడుల్లో మన సైనికులు ఒక్కరూ చనిపోలేదని, అందువల్లనే తాను సూర్యోదయానికి ముందే రావాలని కోరానన్నారు. రాత్రిమొత్తంగా ఈ సంక్లిష్ట ఆపరేషన్‌పై ఆలోచిస్తూనేఉన్నానని, దాడులపై ప్రత్యక్ష ప్రసారసమాచారిన్న ఎప్పటికప్పుడు తెలుసుకున్నానని చెప్పారు. అది ఎంతో కష్టమనితనకు తెలుసునని, తాను ఆసమయంలో రాజకీయంగా తనకు ఎలాంటి కష్టం వచ్చినా లెక్కచేయకూడదని భావించానన్నారు. మన సైనికుల భద్రతేతనకు ముఖ్యమని తోచిందని పేర్కొన్నారు. మనమాటమీద వెళ్లిన మన కమాండోల్లో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదని ముందుగానే ధృఢసంకల్పంతో ఉన్నానని అన్నారు. కమాండోలు ఆపరేషన్‌కూడా అత్యం తజాగ్రత్తగా ఎంచుకున్నారని, వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చామని చెప్పారు. వారికి ఏ అధునాతన సామగ్రి కావాలన్నా ఏర్పాటు చేసామని చెప్పారు. సైనికులు ఆవలివైపునకు వెళ్లినప్పటి నుంచి ఎంతో ఉత్కంఠతో గడిపామని వాస్తవాధీన రేఖ వెంబడి ఉన్న కదలికలను ఎప్పటికప్పుడు గమనించామని, ఇది అత్యంత సంక్లిష్టమైన కార్యాచరణ అని అయినప్పటికీ మన సైనికులు అనితర సాధ్యమైన రీతిలో పూర్తిచేసారన్నారు. సూర్యోదయానికి ఒక గంటముందు ఆపరేషన నిలిపివేసినట్లు సమాచారం అందుకుని ఊపిరి పీల్చుకున్నట్లు వెల్లడించారు. మెరుపుదాడులను ప్రభుత్వం రాజకీయం చేయలేదని, అది ప్రతిపక్ష పార్టీలు చేసాయని అన్నారు. అంతకుముందు మెరుపుదాడులు జరిగి ఉంటే పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించి ఉండేదని ఆయన అన్నారు. ఒక ఆర్మీ అధికారి ఈ ఆపరేషన్‌ను దేశానికి వివరించారన్నారు. ఇదే సమాచారం పాకిస్తాన్‌కు సైతం ఇచ్చామన్నారు. దురదృష్టకరమైన అంశం ఏమిటంటే అదేరోజు కొందరు ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన నేతలు మెరుపుదాడులపై సందేహాలు వ్యక్తంచేసారన్నారు. పాకిస్తాన్‌కు ఈతరహాలో స్పందించాల్సిన అవసరం ఉందని, పాకిస్తాన్ ఏం చెపుతుందో భారత్‌లోని ప్రతిపక్షాలు సైతం అదే చెపుతున్నాయని ఆయన అన్నారు. పాకిస్తానీ వాదననే ప్రతిపక్షాలు సమర్థిస్తున్నట్లు తెలుస్తోందని రాజకీయం చేయడం తగదని మోడీ స్పష్టంచేసారు. ప్రతిపక్ష నేతలు అర్థరహితంగా మాట్లాడుతున్నారని, ఎవరైతే సైనిక చర్యను సందేహించారో వారంతా మన సైనికులను అవమానించినట్లేనని అన్నారు. 1962 యుద్ధంనుంచి ఇప్పటివరకూ మన సైనికులు చేసిన త్యాగాలు మరువలేనివని కొనియాడారు. ఇది భారతప్రభుత్వ విధి అని ఆయన పేర్కొన్నారు. మనం సైనికత్యాగాలను విస్మరిస్తే ఇక ఎవరు వారిత్యాగాలను శ్లాఘిస్తారని ప్రశ్నించారు. మెరుపుదాడులతో పలితాలు సాధించామా లక్ష ఆయలు చేరుకున్నామా అంటే ఇప్పటికీ వాస్తవాధీనరేఖ వెంబడి దారుడు జరుగుతూనే ఉన్నాయన్నారు. కాశ్మీర్‌సమస్యను సరిహద్దు సమస్యలను బహిరంగంగా చర్చించబోనని మోడీ పేర్కొన్నారు. ఈచర్య తర్వాత పాకిస్తాన్ స్పందించేందుక సుదీర్ఘ వ్యవధి తీసుకుంటుందని, ఇపుడిపుడే కోలుకోలేదని ఆయన అన్నారు. ఊరి దాడిపైమోడీ మాట్లాడుతూ ఈ సంఘటన తనను కలిచివేసిందని, అప్పటినుంచే భారత్‌పరంగా గుణపాఠం చెప్పాలని తలపోసానని కేరళకు వెళ్లానని ఆయన అన్నారు.

మెరుపుదాడుల నిర్వహణకుగాను సైన్యానికి స్వేచ్ఛ ఇచ్చామని అందుకే విజయం సాధించామని అన్నారు. కమాండోలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అన్నారు. ఇదొక అనుభవమని మోడీపేర్కొన్నారు. ఊరిలోని సైనిక స్థావరంలోనికి జైషేమొహ్మద్ ఉగ్రవాదులు ప్రవేశించారని, వాస్తవాధీన రేఖవెంబడి 20 మంది సైనికులపై దాడిచేసి చంపారని ఆయన అన్నారు. ఇందుకు ప్రతీకారంగానే మన సైనిక కమాండోలు ప్రత్యేక శక్తుల గ్రూపులు జమ్ముకాశ్మీర్‌లో నియమించి ప్రత్యేక దాడులకు ఆదేశాలిచ్చామన్నారు. జమ్ము కాశ్మీర్‌లోనికి వచ్చే ఉగ్రవాదులనే లక్ష్యంగా చేసుకుని ఈదాడులు జరిగాయన్నారు.


సైనిక దళాలకు ఎంతమంది చనిపోయారో ఖచ్చితంగా సంఖ్యాపరంగా తెలియన ప్పటికీ పాకిస్తాన్ వైపున సుమారు 50 మందికి పైగా చనిపోయి ఉంటారన్న సమాచారం ఉందని తెలిపారు. పాకిస్తాన్ సైన్యంతో పాటు ఉగ్రవాదులు కూడా చనిపోయినట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. భారత్‌వైపు నుంచి కేవలం ఒకే ఒక్క సైనికుడు గాయాలు పాలయ్యాడని, అదికూడా మందుపాతర పేలడం వల్లనేనని, ఆపేలుడు కూడా మొత్తం ఆపరేషన్‌పూర్తయి తిరిగిస్తున్నపుడు జరిగిందని ప్రధానిమోడీ వివరించారు.

దేశరక్షణలో రాజీపడబోను!

రక్షణ రంగ అవసరాలకే రాఫెల్‌డీల్

● ఇంటర్వ్యూలో ప్రధానిమోడీ

న్యూఢిల్లీ, జనవరి 1: రాఫెల్ డీల్‌పై తనను విమర్శిస్తున్న ప్రతిపక్షాల నాయకులు భారత సైన్యాన్ని అవమానించడమేనని, భారత సైన్యాన్ని నిస్తేజపరిచేందుకే కుట్రలుచేస్తున్నట్లు భావించాల్సి వస్తోందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. మీడియాకు సైతం కాంగ్రెస్‌పార్టీనిప్రశ్నించే సత్తా ఉండాలని, ఇలాంటి ఆరోపణలుచేసే సమయంలో సహేతుకమైన ఆధారాలుచూపించాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీ రాఫెల్ డీల్‌పై చేసిన ఆరోపణలపై ఆయన స్పందిస్తూ దేశరక్షణలో రాజీపడే ప్రశ్నేలేదని, ఇప్పటివరకూ కొనుగోళ్ల సంప్రదింపులు జరుపుతూనే ఉన్నామని అన్నారు. భారత్ సైన్యాన్నినిస్తేజపరిచి, నిరుత్సాహపరిచేవారే ఇలాంటి విమర్శలుచేస్తున్నారనిఅన్నారు. నాపై వ్యక్తిగత విమర్శలకు దాడులకు తాను చలించనని దేశ అవసరాలు తీరితే చాలని అన్నారు. తనపై ఎలాంటి విమర్శలుచేసినా, ఎలాంటి దూషణలుచేసినా నిజాయితీతో ముందుకు పోతానని, దేశ రక్షణ భద్రత ముందున్న తక్షణకర్తవ్యమని పేర్కొన్నారు. మన సైనికబలగాలను వారి అదృష్టానికి వదిలివేసేలేని వారి అవసరాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారు. రక్షణరంగ కొనుగోళ్ల విధానాన్ని ప్రారంభిస్తామన్నారు. ఎన్ని ఆరోపణలువచ్చినా తాను కొనసాగుతానని అన్నారు. ఇవన్నీ కూడా అసమర్థ ఆరోపణలని అన్నారు. అనిల్ అంబానికి రాఫెల్‌డీల్‌లో లబ్దిచేకూర్చామని ఆరోపించడం అనాలోచిత ఆరోపణ అని పేర్కొన్నారు. ఈ ఆరోపణ తనపై వ్యక్తిగంగాచేసారని, ప్రభుత్వానికి వ్యతిరేకంగాకూడాచేసారని అన్నారు. తనపై వ్యక్తిగతంగాచేస్తే పట్టించుకోనని ఎంత తవ్వుకున్నాతనకు భయంలేదని ఆయనఅన్నారు. పార్లమెంటులోనే ఈ విషయమై సమగ్రంగా వివరణ ఇచ్చానన్నారు. అలాగే ఏ బహిరంగ ఫోరమ్‌పైన అయినా అవకాశం వచ్చినడపుల్లా తానువివరణ ఇచ్చానన్నారు. సుప్రీంకోర్టుసైతం రాఫెల్‌డీల్‌పై స్పష్టత ఇచ్చిందని అన్నారు. అప్పుడు సుప్రీంకోర్టునుసైతం తప్పుపట్టారని గుర్తుచేసారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు మీడియాతోమాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఈ ఆధారాలు ఎక్కడివనిప్రశ్నించారని, విమర్శలుచేసి పారిపోకూడదని అన్నారు. వారివద్ద వాస్తవిక ఆధారాలు ఏమీలేవనిఆయనఅన్నారు. రక్షణరంగ కొనుగోళ్లలోమధ్యదళారీలు దేనికని ఆయనప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగినరక్షణరంగ డీల్స్ పై వివాదాలు ఎందుకు వచ్చాయన్నారు. ఎవరు చేస్తున్నారని, ఇందుకు కారణం ఏమిటని ఆయనప్రశ్నించారు. దళారీలు లేకుండా రక్షణరంగ కొనుగోళ్లు చేయలేమా అని ఆయన ఎదురుప్రశ్నవేసారు. మేకిన్ ఇండియా కార్యాచరణ వాస్తవానికి 70 ఏళ్లక్రితం రావాల్సి ఉందని ముడుపుల సాయంతో ఎట్టుబడులు భారత్‌కు వచ్చే విధానం మూసివేసామన్నారు. తన లక్ష్యం మేకిన్ ఇండియా అని రక్షణరంగశక్తులు ఏది కోరుకుంటున్నారో వాటిని భారత్‌లోనే తయారుచేయాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. తాను సాంకేతికపరిజ్ఞానం మార్పిడిని కోరుతున్నట్లు మోడీ వెల్లడించారు. మేకిన్ ఇండియా కార్యాచరణకు రాఫెల్ కొనుగోళ్లు విఘాతం కలిగిస్తాయన్న కాంగ్రెస్‌ఆరోఫణను ఆయనకొట్టివేసారు. అనిల్ అంబానికి చెందినరిలయన్స్ గ్రూప్‌నకు రాఫెల్ డీల్‌పై లబ్దిచేకూర్చారని, డస్సాల్ట్ ఏవియేషన్‌ను అంబానితో టైఅప్‌కు ఒత్తిడితెచ్చారని ఎఐసిసి అద్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించడాన్ని ప్రధానిమోడీ కొట్టిపారేసారు.



సచివాలయంలో ఘనంగా వేడుకలు

కిటకిటలాడిన సిఎస్, సిఎంఓ కార్యాలయాలు

అమరావతి,జనవరి1,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని మంగళవారం సచివాలయంతోపాటు రాష్ట్ర రాజధాని కేంద్రంలోని సంబంధిత శాఖల కమీషనర్లు,డైరెక్టర్ కార్యాలయాలు అధికారులు సందర్శకులతో కిటకిటలాడిపోయాయి.రాష్ట్రప్రభుత్వం అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులు ముఖ్యమంత్రిని,ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి,ముఖ్యమంత్రి ప్రత్యేక ముఖ్యకార్యదర్శులను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.సోమవారం నుంచి సచివాలయ కార్యాలయాలతో పాటు గుంటూరు,కృష్ణజిల్లాల్లో వెలసిన రాష్ట్రస్థాయి కార్యాలయాన్నింటినీ సంబంధిత కార్యాలయాల సిబ్బంది ముస్తాబు చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,సీఎం ప్రత్యేక చీఫ్ సెక్రటరీ సతీష్‌చంద్ర,ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి అనిల్ చంద్ర పురేత తదితరులను ప్రభుత్వ అన్ని శాఖల కార్యదర్శులు జి.అనంతరామ్,ఉదయలక్ష్మి,మన్మోహన్‌సింగ్,పూనం మాలకొండయ్య,ఎస్ఎస్ రావత్,గోపాలకృష్ణ ద్వివేది,రవిచంద్ర,విజయానంద్,కరికల వలవన్,సాయిప్రసాద్, రాజశేఖర్, విజిలెన్స్ కమిషనర్ గౌతమ్ సవాంగ, ఫైర్ సర్వీస్ డిజీ సత్యనారాయణ,సీఎస్ ఓఎస్డీ వెంకటకృష్ణ, ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు, సచివాలయ సంఘ ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు మురళీకృష్ణ,సహకార సంఘం అధ్యక్షుడు వి.శ్రీనివాసరావు, ఎస్‌టిల సంఘ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, స్టేట్‌బ్యాంక్ డిజీఎం అరుణ్‌కుమార్ సాహు,డిజీపీ ఆర్పీ ఠాగూర్,ఇరిగేషన్ శాఖ సీఈ మల్లికార్జునరెడ్డి,డిప్యూటీ సీఈ విశ్వప్రసాదరెడ్డి తదితరులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సిఎం చంద్రబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎన్‌జిఓ నేతలు



సిఎం చంద్రబాబు నాయుడుకు అభినందనలు తెలుపుతున్న ఎన్‌జిఓ నేతలు అశోక్‌బాబు, విద్యాసాగర్ తదితరులు

విజయవాడ, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిపథంలో నడిపిస్తూ దేశంలోనే అగ్రగామిగా నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు భవిష్యత్తులో రాష్ట్రప్రజలకు మరిన్ని సేవలందించాలని కోరుతు ఏపి ఎన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్రాధ్యక్షులు పి అశోక్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఎన్ చంద్రశేఖర్‌రెడ్డిలు ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఉండవల్లిలోని సిఎం నివాసంలో ఏపిఎన్‌జిఓ నేతలు సిఎంను కలిసి ఫ్లవర్‌బొకేను అందజేశారు. అనంతరం అశోక్‌బాబు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు ఉద్యో గులకు, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాంన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తూ రాష్ట్రాన్ని అబివృద్ధిపథంలోనిలిపారన్నారు. కార్యక్రమంలో ఎన్‌జిఓ నేతలు జి గంగిరెడ్డి, కె జగదీష్, వసంతరావు, బాబుజీ, కృపావరం, ఎ విద్యాసాగర్, కె శ్రీనివాసకుమార్, వివి ప్రసాద్, మహిళా ప్రతినిథులు రాజ్యలక్ష్మి, తులసీరత్నం, శివలీల, పెన్షనర్ల సంఘం ప్రతినిధి కెవి భాస్కరరావు, తదితరులున్నారు.


49 మంది విద్యార్థుల ఆత్మహత్య ఘటనలపై కేంద్రానికి ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసు



న్యూఢిల్లీ, జనవరి 1: రెసిడెన్షియల్ జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2013 నుంచి 2017 మధ్య కాలంలో దళితులతోపాటు 49 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడిన నేపథ్యంలో మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖకు జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సి) సంజాయిషీ నోటీసు పంపింది. ఏడుగురు మినహా విద్యార్థులందరూ ఉరి వేసుకుని ఆత్మహత యకు పాల్పడ్డారని, వారి మృతదేహాలను వారి సహాధ్యాయులో లేదా స్కూల్ సిబ్బందో కనుగొన్నారని ఎన్‌హెచ్‌ఆర్‌సి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది.

ఐదేళ్ల కాలంలో (2013-2017) జవహర్ నవోదయ విద్యాలయాలకు చెందిన 40 మంది విద్యార్థులు ఆయా స్కూళ్ల ఆవరణల్లోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు మీడియా నివేదికను పరిగణనలోకి తీసుకుని ఎన్‌హెచ్‌ఆర్‌సి తనంత తానే స్పందించిందని హక్కుల సంఘం కమిటీ తెలిపింది. ఆత్మహత్యకు పాల్పడిన వారిలో సగం మంది దళితులు, గిరిజనులేనని, అలాగే వారిలో చాలా మంది బాలురేనని తెలిపింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార యదర్శికి నోటీసు జారీ చేసింది. దీనిపై ఆరు వారాల్లోగా సంజాయిషీ ఇవ్వాలని కమిషన్ పేర్కొన్నది. ఆయా స్కూళ్లలో బాల్యం నుంచి యవ్వనదశలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులు స్వేచ్ఛగా తమ మనసులోని భావాలను వ్యక్తీకరించేలా, మాట్లాడితే వారికి అవసరైన కౌన్సె లింగ్ ఇచ్చేందుకు శిక్షణ పొందిన కౌన్సె లర్లు అందుబాటులో ఉన్నారా లేదా అనే విషయాన్ని తెలియపరచాలని హక్కుల సంఘం కోరింది.

దోషులెవరో నిర్ధారించలేని సోహ్రాబుద్దీన్‌కేసు



గుజరాత్, జనవరి 2: గుజరాత్ పోలీసులు జరిపిన నకిలీ ఎన్‌కౌంటర్‌లో సోహ్రాబుద్దీన్, ఆయన భార్య కౌసర్‌బీ చనిపోయారు. ఈ కేసులో ఆరోపణలు ఉన్న 22 మందికి విముక్తి లభించింది. సోహ్రాబుద్దీన్, కౌసర్‌బీ, తులసీరామ్ ప్రజాపతిలను తుదముట్టించిన కేసులో ఆరోపణలున్న 22 మంది గురించి కేంద్ర విచారణ సంస్థ (సిబిఐ) మాట్లాడుతూ ఆరోపణలు ఎదుర్కొన్న వీరిని బాధ్యతల నుంచి వైదొలగించారని, రక్షణ చట్టం 197 ప్రకారం వారికి క్రిమినల్ ప్రొసిడ్యూర్ కోడ్ ఉందన్నారు. ఈ కేసులో వెలువడిన తీర్పులో ఈ కేసులో ఆరోపణలున్న పోలీసు అధికారులు బాధ్యతల నుండి తప్పించి నప్పటికీ సెక్షన్ 197 సిఆర్‌పిసి రక్షణగా ఉందని పేర్కొన్నారు. విచారణలో భాగంగా వీరిపై చార్జిషీటు నమోదు చేయాల్సి వచ్చిందన్నారు. డ్యూటీలో ఉన్న వారిపై చార్జిషీటు నమోదైందని చివరి తీర్పు ఇచ్చిన జడ్జి ఎస్.జె.శర్మ అన్నారు. ఎన్‌కౌంటర్‌తో సంబంధముముందన్న కారణంతో వీరిని డ్యూటీ నుండి తొలగించారన్నారు. విచారణ ప్రారంభం నుండే రాజకీయ నాయకుల జోక్యం ఉందని కోర్టు అన్నది. అందువల్లే సోహ్రాబుద్దీన్ కేసును సిబిఐకి అప్పగించినట్లు కోర్టు తెలిపింది. విచారణ అధికారి శర్మ మాట్లాడుతూ కేసు సిబిఐ హడావుడిగా విచారణ జరిపి దోషులెవరు, నిర్దోషులెవరో సరిగ్గా నిర్ధారించలేదన్నారు. ఆలస్యంగానైనా ఈ కేసులో సిబిఐ జరిపిన విచారణ పరంగా ఎటువంటి సందేహం లేదని పేర్కొన్నారు.

ఎన్టీఆర్‌భవన్‌లో ఘనంగా న్యూఇయర్ వేడుకలు

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: ఎన్టీఆర్‌భవన్‌లో మంగళవారం న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి టిడిపి-టిఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు బండ్రు శోభారాణి, జి.బుచ్చిలింగం, రాష్ట్ర కార్యదర్శి రఘునాథరావు, బిసిసెల్ ప్రధాన కార్యదర్శులు రామేశ్వరరావు, పెద్దోజు రవీంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

2019 ఎన్నికలకు విజయవాడ నుండి శ్రీకారం

- ప్రకటించిన జనసేనాని పవన్ కళ్యాణ్
- పవన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు, ప్రజలు

విజయవాడ, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిది: 2019 నూతన సంవత్సరారంభంలో జనసేనాని పవన్‌కళ్యాణ్ విజయవాడకు చేరుకున్నారు. ఆయనకు జనసేన నేతలు, పార్టీ కార్యకర్తలు భారీఎత్తున చేరి స్వాగతం పలికారు. అనంతరం ఆయన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ 2019 సంవత్సరం ఎన్నికల్లో పార్టీ పోటీచేసేందుకు విజయవాడ కేంద్రంగా చేసుకుని పనిచేస్తామన్నారు. జనసైనికులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని సూచించారు. అవినీతిరహిత పాలనను అందిస్తామని స్పష్టం చేశారు. ఈ రోజు నుండే ఎన్నికల శంఖారావం పూరించినట్లు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఏపికి బంగారు భవిష్యత్తుండాలని ఆకాంక్షించారు. అందుకోసం జనసేన కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

దుర్గమ్మను దర్శించుకున్న డిజిపి ఆర్‌పి ఠాకూర్



డిజిపి ఠాకూర్‌కు అమ్మవారి క్యాలెండర్, ప్రసాదం అందజేస్తున్న జి పద్మశేఖర్ తదితరులు

ఇంద్రకీలాద్రి, జనవరి 1, ప్రభాతవార్త : దుర్గమ్మను మంగళవారం రాష్ట్ర డిజిపి ఆర్‌పి ఠాకూర్ దంపతులు దర్శింకున్నారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చిన ఆయన కుటుంబ సభ్యులకు దర్శన ఏర్పాట్లు చేసి, ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి నూతన సంవత్సర కాలెండర్‌ను ఆలయ ట్రస్టీ పద్మశేఖర్, అర్చక స్వాములు అందజేశారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం పలికారు

'ప్రజాసంకల్ప యాత్ర మహోద్యమంగా మారింది'

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: వైఎస్సార్సీ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర మహోద్యమంగా మారిందని పార్టీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ అన్నారు. మంగళవారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా సంకల్ప యాత్ర ఏపి భవిష్యత్తును మార్చనుందని ధీమా వ్యక్తంచేశారు. ఏపికి 2019 సంవత్సరం చారిత్రాత్మక సంవత్సరంగా మారనుందన్నారు. ప్రజలు స్వర్ణయుగంలోకి అడుగు పెట్టనున్నారన్నారని ఆమె వ్యాఖ్యానించారు. సంవత్సరం పాటు అంకుఠిత దీక్షతో వైఎస్ జగన్ పాదయాత్ర కొనసాగించారని గుర్తుచేశారు. తిమ్మిని బమ్మి చేయడంలో ఏపి సిఎం చంద్రబాబు నాయుడు, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆరితేరారని విమర్శించారు. ఫిరాయింపులను ప్రోత్సహించి ఎంఎల్‌ఏలను అక్రమంగా పార్టీలో చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఐటి, సిబిఐ రాకూడదని చంద్రబాబు చెప్పడం దేనికి నిదర్శనం అంటూ ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ చంద్రబాబు రోజురోజుకి దిగజారుతున్నారని పేర్కొన్నారు.

పాలన గాలికొదిలేసి తండ్రి కొడుకులు యాత్రలు, తీర్థయాత్రలు చేస్తున్నారు!

ప్రజలు టిఆర్‌ఎస్‌ను గెలిపించింది సమస్యల పరిష్కారానికా? ఎపి సిఎంను తిట్టమని ఓట్లు వేశారా?: టిడిపి

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: రాష్ట్ర పాలనను గాలికి వదిలేసి తండ్రి కొడుకులు యాత్రలు, తీర్థయాత్రలు చేసుకుంటున్నారని టిడిపి ఎద్దేవా చేసింది. రాష్ట్రంలో ఒక కొత్త వరవడి కనిపిస్తుందని, ఎన్నికలు అయిపోయి ఎమ్మెల్యేలు ఎన్నికై దాదాపు 23 రోజులు పూర్తయినా ఏఒక్క ఎమ్మెల్యే కూడా ఇంతవరకు నియోజకవర్గాల్లో పర్యటించిన పాపాన పోలేదన్నారు. యథారాజు తథాప్రజ అన్నట్లుగా మంత్రుల్లేక, ఎమ్మెల్యేలు నియోజక వర్గాలకు వెళ్లక పాలన కుంటుపడిందని ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ్రు శోభారాణి ఆరోపించారు. ఎన్టీఆర్‌భవన్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ సిఎం నుంచి ఎన్నికైన టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల వరకు చంద్రబాబుపై నోరుపారేసుకుంటూ తిట్టే కారక్రమం చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు టిఆర్‌ఎస్‌కు ఓట్లు వేసి గెలిపించింది వారి సమస్యలు పరిష్కరించడానికా? ఏపి సిఎంను తిట్టమని ఓట్లు వేశారా? అన్ని ప్రశ్నించారు. గుత్తా సుఖేందర్‌రెడ్డి కాంగ్రెస్ ఎంపీగా గెలిచి టిఆర్‌ఎస్‌లో చేరి ఎంపి పదవి పోతుందని టిఆర్‌ఎస్ కండువా కూడా కప్పుకోలేదని దుయ్యబట్టారు. ఆయన కూడా చంద్రబాబును తిట్టడం అన్యాయమన్నారు. ఏపి ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు టిఆర్ ఎస్ నాయకులకు లేదన్నారు. దమ్ముంటే తెలంగాణ సమాజానికి టిఆర్‌ఎస్ పార్టీ ఇచ్చి హామీలను నేరవేర్చాలన్నారు. చంద్రబాబును తిట్టడానికే తామున్నామని టిఆర్‌ఎస్ నాయకులు భావిస్తే ప్రజలు అసహ్యించుకుంటారని గుర్తిస్తే మంచిదని శోభారాణి పేర్కొన్నారు. చంద్ర బాబును ఎదుర్కొలేని నరేంద్రమోడీ రాష్ట్రానికో శిఖండిని పెడుతున్నారని, తెలంగాణలో సమస్యలను పరిష్కరించకుండా ఏపికి వెళ్లి ప్రతిపక్ష పాత్రను పోషిస్తామని కేసిఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.

హైకోర్టు ఏర్పాటుతోనే సరికాదు

- సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేయాలి
- న్యాయవ్యవస్థపై గౌరవభావం పెంచుదాం
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ



ఎపి హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిని సత్కరిస్తున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ

విజయవాడ సిటీ, జనవరి 1, ప్రభాతవార్త నవ్యాంధ్రప్రదేశ్‌లో హైకోర్టు ఏర్పడినంత మాత్రాన మన కర్తవ్యం తీరిపోలేదని అందుకు అర్హులమని రుజువు చేస్తూ న్యాయవ్యవస్థను ఆదర్శంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలో తాత్కాలిక హైకోర్ట్ భవనాలను ఆయన సిఎం చంద్రబాబు నాయుడు, హైకోర్టు ఛీఫ్ జస్టిస్ సి ప్రవీణ్‌కుమార్ తదితరులుతో కలిసి ప్రారంభించారు. అనంతరం జస్టిస్ ఎన్‌వి రమణ మాట్లాడుతూ కోర్టులను ఒక ఆదర స్రవంతమైన సంస్థ రూపుదిద్దడంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రజలు సహకరించి వ్యవహరిస్తేనే అది సాధ్యపడుతుందన్నారు. హైకోర్టు నిర్వహించాల్సిన విధులు క్లిష్టతరంగా, అదేసమయంలో సున్నితంగాను వుంటాయన్నారు. వ్యక్తికి వ్యక్తికి, వ్యక్తికి ప్రభుత్వానికి వచ్చే వ్యాజ్యాలు విచారించి న్యాయాన్ని నిర్ధారించాల్సిన బాధ్యత మనపై వుందన్నారు. ఈ కర్తవ్యాన్ని నిష్కర్షగా నిర్వహించాల్సి వుందని, ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడడమే కాకుండా రాజ్యాంగంలో నిబిడీకృతమైన అంశాలకు కూడా తగు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తీర్పులు వెల్లడించే సమయంలో న్యాయమూర్తులు స్వతంత్రంగాను నిష్కర్షగాను వ్యవహరించాలన్నారు. అనువైన సంఘ నిర్వహణకు నిర్మించిన సంస్థల్లో న్యాయసంస్థ కూడా ఒకటని ప్రజలకోసం సృష్టించబడ్డ ఈ ఉన్నత న్యాయవ్యవస్థను తగిన విధంగా ఉన్నతాసనం ఇచ్చినా గాని క్లిష్టతరమైన విధులు నిర్వహించడం కష్టతరమౌతున్నాయని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థ గురించి ప్రజలకు గౌరవభావం వుండేలా పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. తొలుత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగయ్ సందేశాన్ని జస్టిస్ ఎన్‌వి రమణ చదివి వినిపించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవిభాగం కార్యకలాపాలు విస్తృతమయ్యిందని మరింత బలోపేతం అవడం పట్ల ఎంతో సంతోషం కలిగిస్తోందన్నారు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు దేశంలోని న్యాయవ్యవస్థలో అతి పిన్న వయస్సు కలిగి వుందని ప్రధాన న్యాయమూర్తి తన సందేశంలో పేర్కొన్నారు. ఇటువంటి చర్యలవల్ల న్యాయవ్యవస్థ చట్టపరమైన వ్యవస్థల సామర్థ్యం పెరుగుతుందన్నారు. మన న్యాయవ్యవస్థ నిస్సందేహంగా గర్వించదగినదిగా వుండాలని ఎంతో బాధ్యత మనపై వుందని ఆనందంతో మన విధుల్లో భాగస్వాములమవ్వాలన్నారు. న్యాయవ్యవస్థలో జవాబుదారీగా వుండాల్సిన అవసరముందన్నారు. ఈనెల 21న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రంజన్‌గొగయ్ చేతుల మీదుగా అమరావతి రాజధానిలో తాత్కాలిక హైకోర్టు భవనాలను పూర్తిస్థాయిలో ప్రారంభించి కార్యకలాపాలను నిర్వహిస్తామన్నారు.

చారిత్రాత్మక ఘట్టం- సిఎం చంద్రబాబు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నవాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా తాను, తొలి గవర్నర్‌గా ఎఎస్ఎల్ నరసింహన్ బాధ్యతలుచేపట్టారన్నారు. జనవరి 1న నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన హైకోర్టు ప్రారంభించడం రాష్ట్ర హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సి ప్రవీణ్‌కుమార్ వ్యవహరించడం చారిత్రాత్మకమైన ఘట్టమన్నారు. రాజధాని నిర్మాణానికి రైతులు 33వేల ఎకరాలను స్వచ్ఛంధంగా ఇచ్చారని, అదే తరహాలో హైకోర్టు భవనాల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మాణాలను పూర్తిచేసి అందుబాటులోకి తెస్తామన్నారు. ఏపి తాత్కాలిక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్‌లో హైకోర్టు ఏర్పాటుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ సూచనలను పరిగణలోకి తీసుకోవడం ప్రశంసనీయమని అందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్ర హైకోర్టు వ్యవస్థ చరిత్రలో పునరావృతమైందని, ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో తొలిహైకోర్టు గుంటూరు కేంద్రంగా పనిచేసిందని, తదుపరి 1956లో హైదరాబాద్‌కు తరలించారన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పాటు చేశాక తిరిగి అమరావతి రాజధాని ప్రాంతంలో హైకోర్టు కార్యకలాపాలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. 62 ఏళ్ళ తరువాత తిరిగి విజయవాడలో అమరావతి రాజధాని కేంద్రంగా హైకోర్టు కార్యకలాపాలు చేపట్టడం చారిత్రాత్మకఘట్టమన్నారు. కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమా మహేశ్వరరావు, ఛీఫ్ సెక్రటరీ అనిల్ చంద్ర పునేఠ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సిహెచ్ మానవేంద్ర రాయ్, నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన జడ్జిలు, ఉన్నతాధికారులు, జడ్జిలు పాల్గొన్నారు.

వార్త

మంచివాడు బానిసగా ఉన్నా స్వతంత్రుడే, చెడ్డవాడు రాజైనా బానిసే.

-సెయింట్ అగస్టిన్


పేదరికంపై ఆర్భాటమే తప్ప ఆచరణేది?

ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఎంతో కృషి చేస్తున్నామని అందుకోసం దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకపెద్దలు పదేపదే చెప్పుకుంటున్నా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత నిరుపేదలుగా మారి దుర్భర జీవనం సాగిస్తున్నారు. ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతావనిలో ఇప్పటికీ ఆకలి చావులు చోటుచేసుకుంటున్నాయంటే ఎవరిని నిందించాలి? ఏమని చెప్పాలి? భారతదేశం మొత్తం సంపదలో యాభై ఎనిమిది శాతానికిపైగా కేవలం గుప్పెడు మంది చేతిలో చిక్కుకుపోయినట్లు అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ అంతరాయం పెరిగిపోతున్నది. అయితే భారతదేశానికి సంబంధించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేదల సంఖ్యలో కొంత మార్పు కన్పిస్తున్నా చేపడుతున్న పథకాలు, వెచ్చిస్తున్న కోట్లాది రూపాయల నిధుల స్థాయిలో పేదల సంఖ్య తగ్గడం లేదు. అయితే పేదరికం నిర్మూలన విషయంలో చైనా, ఇండోనేషియా, వియత్నాం తదితర దేశాలతో పోలిస్తే భారత్ చాలా వెనుకబడిపోయినట్లు చెప్పుకోదగ్గ ప్రగతి సాధించలేదని ఆర్థికరంగ నిపుణులే అంగీకరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన లెక్కల ప్రకారం పరిశీలించినా ఈ విషయం స్పష్టమవుతుంది. 1990 భారత్‌లో పేద సంఖ్య 33.8 కోట్లు ఉండగా అది 2013 నాటికి కేవలం 21.81 కోట్లకు తగ్గింది. అంటే 23ఏళ్లలో లక్షలాది కోట్లు ఖర్చుపెట్టిన తర్వాత పేదల అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన పిదప పన్నెండుకోట్లు మాత్రమే తగ్గించగలిగారు. ఇదే సమయంలో పొరుగునున్న చైనాలో నిరుపేదల సంఖ్య 75.6 కోట్ల నుండి 2.6 కోట్లకు తగ్గిపోయింది. ఇంకా అనేకదేశాల్లో పేదల సంఖ్య గణనీయంగా తగ్గినట్లు గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అసలు ప్రపంచం మొత్తంలో పేదల్లో 30 శాతానికి పైగా భారత్‌లోనే ఉన్నారని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. అన్నిటికంటే నేటికీ భారత్‌లో ఆకలిచావులు చోటుచేసుకుంటున్నాయనే విషయం ఆవేదన కలిగిస్తున్నది. ఆహారభద్రతకు పాలకులే పూచీకత్తు ఇస్తున్న ఈ రోజుల్లో తిండిలేక ఆకలితో అల్లాడి ప్రాణాలు పోగొట్టుకున్న ఉదంతాలు ప్రజాస్వామ్యవాదులను కలిచివేస్తున్నాయి. 2015-18లో దేశవ్యాప్తంగా 56 మందికిపైగా ఆకలి అలమటిస్తూ ప్రాణాలు విడిచినట్లు అధికార లెక్కలే చెప్తున్నాయి. ఈ నిర్భాగ్యుల్లో నలభైరెండు మంది గత రెండేళ్లలో చనిపోయారు. ఉత్తరప్రదేశ్, జార్ఖండ్‌లు ఆకలిచావుల్లో మొదటిస్థానంలో ఉన్నాయి. ఇక అర్ధాకలితో అల్లాడు తున్నవారి సంఖ్య కోట్లల్లో ఉండవచ్చుననేది అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ ఆకలి చావుల విషయంలో పాలకుల నుండి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతాయి. ఎవరు అధికారంలో ఉన్నా అవి ఆకలిచావులు కాదనే స్పష్టం చేస్తూనే ఉంటారు. ఆకలితో నీరసించి నీరసించి అనారోగ్యానికి గురై ప్రాణాలు వదులుతున్నారు. అధికార లెక్కల సంగతి అటుంచితే వాస్తవంగా ఇలా పోషక విలువలు లేని ఆహారం కూడా కడుపు నిండా తినడానికి నోచుకోకుండా బలహీనపడి వ్యాధులు సోకి మరణించే వారి సంఖ్య లెక్కపెడితే లక్షల్లో ఉండవచ్చుననేది అందరూ అంగీకరిస్తున్నదే. దీర్ఘకాలిక పస్తులతో ఒంట్లో రోగనిరోధకశక్తి తగ్గి అంటురోగాల బారినపడి మరణిస్తు న్నారనే విషయాన్ని వైద్యనిపుణులు కూడా అంగీకరిస్తు న్నారు. పేదరికమే వీటన్నింటికి మూలమనేది కాదనలేని వాస్తవం. పేదరికంతోపాటు అసమానతలు కూడా పెరిగిపోతున్నాయి. అమెరికా, ఐరోపా లాటిన్ అమెరికా, ఆసియా దేశాలన్నింటిలోనూ అసమానతలు అంతకంతకు పెరుగుతున్నట్లు అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. 1930లో ఆదాయపరంగా అత్యున్నతస్థాయిలో ఉన్న ఒక్క శాతం సంపన్నులు దేశప్రజల ఆదాయాన్ని 21 శాతం చేజిక్కించుకున్నారు. 1986 ఆరంభానికి ఆ వాటా ఆరు శాతం తగ్గినా మళ్లీ 2014 నాటికి 22 శాతానికి పెరిగింది. ప్రపంచంలో ఆదాయపరంగాఇంతపెద్దస్థాయిలో అసమానతలు ఉండటం భారత్ తర్వాత దక్షిణాఫ్రికా, బ్రెజిల్ దేశాల్లోనే. పేదరికనిర్మూలనకు పొరుగుదేశం అవలంబించి లక్ష్యాన్ని సాధిస్తున్న పద్ధతులు, విధానాలను అనుసరించాల్సిన అవసరం ఉంది. పారిశ్రామిక ఉత్పత్తి రంగంలో చైనా సాధించిన ప్రగతి నుంచి అనేక పాఠాలు నేర్చుకోవాలి. అన్నిటికంటే భారత్‌లాంటి దేశంలో వ్యవసాయాభివృద్ధి, గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలతోపాటు వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి కల్పన, మౌలిక వసతులతోపాటు మానవవనరుల అభివృద్ధికి చేపట్టిన పెట్టుబడులు లాంటి అంశాల్లో చైనా అనుసరించిన విధానాలను దృష్టిలో ఉంచుకోవాలి. ప్రధానంగా గ్రామీణ యువతకు జీవనోపాధి కల్పించడంతోపాటు అటు ఉత్పత్తిరంగంలో విప్లవాత్మకమైన మార్పులకు చేయూతనివ్వాల్సిన తరుణమిది. ఇందుకోసం క్షేత్రస్థాయిలో అవసరాలను, డిమాండ్లను దృష్టిలో ఉంచుకొని ఆ కోణంలో యువకులకు శిక్షణ ఇచ్చి వ్యవసాయోత్పత్తి రంగంలోకి వారిని ప్రవేశపెట్టి ప్రోత్సహిస్తే అటు జీవనోపాధి, మరోకపక్క ఉత్పత్తులు గణనీయంగా పెరుగుతాయి. 2022 కల్లా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశలో చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనను అమలు చేసేందుకు మీనమేషాలు లెక్కించకుండా త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. ఏదిఏమైనా పేదరిక నిర్మూలనకు అన్నికోణాల్లో పోరాటం చేయాల్సిన సమయమిది.



రిజర్వుబ్యాంకు మిగులు నిల్వలు కేంద్ర ప్రభుత్వానికి అవసరం లేదు. ద్రవ్యలోటును ఎదుర్కోవడంలో మునుపటి ప్రభుత్వాలన్నింటికంటే ఎన్డీయేకు మంచి రికార్డు ఉంది.

అరుణ్‌జైట్లీ
కేంద్ర ఆర్థిక మంత్రి



ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కాపలాదారు ముసుగులో దొంగల కోసమే పనిచేశారు. స్నేహితుల పేరిట రూ. 41,167 కోట్లు ఇచ్చారు.

రాహుల్‌గాంధీ
కాంగ్రెస్ అధ్యక్షుడు

ప్రజావాక్కు



మాతా-శిశు సంరక్షణలో లోపం

దేశంలో గత దశాబ్దకాలంలో మరణముప్పుతో జన్మించే శిశువుల సంఖ్య 18 శాతం పెరిగిందన్న ఐరాస, ప్రపంచ ఆరోగ్య సంస్థ,యునిసెఫ్‌ల సంయుక్త నివేదిక ప్రభుత్వాలకు కనువిప్పు కావాలి. నెలలు నిండకముందే ప్రసవం, అనారోగ్యం, పుట్టుకతోనే మెదడు రుగ్మతలు, తీవ్రమైన బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు, పచ్చకామెర్లు తదితర సమస్యలతో జన్మించే శిశువుల సంఖ్య 25 లక్షల దాకా ఉండటం, అందులో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన, అత్యవసర వైద్యం అందని కారణంగా 80 శాతం నెలలోపే మరణిస్తుండటం దిగ్భ్రాంతికరం. ఏటా రెండులక్షల మంది జననంలో అనారోగ్యం కారణంగా దీర్ఘకాలిక వైకల్యానికి గురవుతుండడం బాధాకరం.వేలకోట్లు మాతా-శిశు సంరక్షణ కింద వ్యయం చేస్తున్న ఫలితాలు నిరాశాజనకంగా ఉండటం ప్రభుత్వ వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనం.

- సి.ప్రతాప్, శ్రీకాకుళం

ఇష్టానుసారంగా చికిత్సలు

రాష్ట్రంలో మానసిక రోగులకు ప్రభుత్వపరంగా అత్యుత్తమ వైద్యం అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం హర్షణీయం. ప్రస్తుతం పలు నగరాలు, పట్టణాలలో మానసిక వైద్యం పెద్ద వ్యాపారంలా తయారయింది. అర్హతలు లేకున్నా చికిత్సా కేంద్రాలు, కౌన్సిలింగ్ సెంటర్లు పెట్టి కొందరు మోసాలకు పాల్పడుతున్నారు. సరైన క్రమబద్ధీకరణ లేని కారణంగా ఇష్టానుసారంగా చికిత్సలుచేస్తూ రోగులఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు. అంతేకాకుండా పునరావాస కేంద్రాలు, వ్యసన విమోచన కేంద్రాల పేరిట మానసిక వైద్యాన్ని దుర్వినియోగపరుస్తున్నారు. మానసిక వైద్యపర్యవేక్షణకు జిల్లాస్థాయిలో కమిటీలు,వివిధ పునరావాస కేంద్రాలఏర్పాటుకు అను మతు లను కమిటీలే ఇవ్వడంవంటి చర్యలుచేపట్టడం హర్షణీయం.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం ఏది?

ప్లాస్టిక్‌ను నిషేధించి, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయడం మంచి పరిణామమే. కానీ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా జనపనార సంచులు, గుడ్డసంచులు కాగితం సంచులు సప్లయే చేయాల్సిన బాధ్యత దుకాణాదారులదే. కానీ దుకాణాదారులు వినియోగదారుల గోడువినే స్థితిలో లేరు. ప్రభుత్వం జనపనారాసంచులతయారీనిప్రోత్సహించాలి.

-కె.రమణాచారి, సికిందరాబాద్

పెరుగుతున్న నిరుద్యోగ సమస్య

ప్రపంచంలో అత్యధిక యువత జనాభా ఉన్న భారతదేశంలో తీవ్రరూపం దాలుస్తున్న నిరుద్యోగ సమస్యను తీర్చేందుకు, తగినన్నిఉద్యోగాలు సృష్టించేంతగా వృద్ధికానరాకపోవడం బాధాకరం. ఇటీవల తొంభై వేల రైల్వే ఉద్యోగాలకు రెండున్నర కోట్ల మంది దరఖాస్తు చేసుకున్నారంటే పరిస్థితి ఎంతదారుణంగా ఉందో అర్థంచేసుకోవచ్చు. రిజర్వుబ్యాంకు మాజీ గవర్నర్ రఘు రాంరాజన్, ఐఎంఎఫ్ ముఖ్యఆర్థికశాస్త్రవేత్తగా నియమితులైన గీతాగోపీనాథ్‌తోసహా 13మంది ఆర్థికవేత్తలు దేశ ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఏమి చేయాలో సిఫార్సులు చేస్తూ విడుదల చేసిన ఆర్థిక దిక్సూచి పత్రం బహుఅమూల్యమైనది. ప్రభుత్వరంగ బ్యాంకులపై దీర్ఘకాల ప్రభావం చూపేఆదేశాలను ఇస్తున్న కేంద్రప్రభుత్వం వాటివలనపడే ఆర్థిక భారానికి పరిహారం ఇవ్వకపోవడం గమనించదగ్గ విషయం.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

ప్రజలను సంతోషపరచాలి

రుణమాఫీ చేస్తే రైతులు సంతోషిస్తారు. వారి జీవితాలు బాగుపడతాయి. యువతపైదృష్టిపెట్టి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరిస్తే వారికి కలిగే సంతోషం అంతా ఇంతా కాదు. పాలకులను తామే నెత్తిమీద పెట్టుకుని ఊరేగిస్తారు. మహిళలకు,యువతులకు భద్రత కలిగించగలిగితే వారు ధైర్యంగా ఉంటారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తే పేదవారు, మధ్యతరగతి వారు సంతోషిస్తారు. ప్రభుత్వంలో ఉన్నవారు ఇలాంటి పనులు చేసి వివిధ వర్గాల ప్రజలను సంతోషపెట్టాలి. అంతేకాని ప్రత్యర్థి పార్టీ వార్నెవర్నో అరెస్టు చేస్తే సంబరపడుతు గంతులేయటం. ఎప్పుడో ఎవరో అవినీతికి పాల్పడ్డారంటు వారిని నిందించడం వంటివి చాలా ఉన్నాయి. వీటి వల్ల పేద ప్రజలకు ఉపయోగం ఏమీ ఉండదు.

-మిథునం, హైదరాబాద్

అత్యాచారాలకు ఫుల్‌స్టాప్‌పెట్టాలి

గతంలో యు.పి.ఎ ప్రభుత్వం దేశవ్యాప్తంగా విద్యాలయాల్లో లైంగిక విద్యని బోధించాలని ఆయా రాష్ట్రాలకి సూచించడంతో ఆ ప్రతిపాదనని పదమూడు రాష్ట్రాలు తిరస్కరించాయి. పాఠశాలల్లో లైంగిక విద్యని బోధించడం మన దేశ సాంప్రదాయాలకు వ్యతిరేకమని ఆ రాష్ట్రాలు వాదించాయి. గత పదేళ్లలో దేశంలో పలు మార్పులొచ్చాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో ఇంటర్‌నెట్‌పట్టణాలనుండి గ్రామాలకు విస్తరించింది.ఈ అంశంపైదృష్టి పెట్టి బాలికలను, మహిళలను అత్యాచారాల నుండి కాపాడాలి.

-యం.రాంప్రదీప్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

రుణమాఫీకంటే భరోసా ముఖ్యం

వ్యవసాయం రైతులకు లాభసాటిగా మారటానికి దీర్ఘకాలిక చర్యలెన్నిటినో వదిలేసి కేవలం తాత్కాలిక ఉపశమనం ఇచ్చే రెండు అంశాలపైనే ప్రతి ఒక్కరూ దృష్టిసారించటాన్ని కూడా నీతి ఆయోగ్ తప్పుపట్టింది. ఇటువంటి పరిణామాలకు పూర్తి బాధ్యత రాజకీయ నాయకులదే. వారి ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టినట్లు, రుణమాఫీల పేరుతో రైతులను కూడా మభ్యపెడుతున్నారన్నది నిజం.మద్దతు ధరలు ఎంత పెంచినా దళారుల చేతుల్లో రైతులు మోసపోతూనే ఉన్నారు. దీనిని అరికట్టాలంటే వ్యవసాయరంగంలో దళారీ వ్యవస్థను నిరోధించి, రైతులకు నేరుగా తమ ఉత్పత్తులను కొనుగోలు దారుడి దగ్గరకు తీసుకువెళ్లే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దీనికి ఒక గొప్ప ఉదాహరణే అమూల్ కార్పొరేటివ్ సొసైటీ.

ఇటీవల మూడురాష్ట్రాల్లో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం రోజే రైతురుణమాఫీల ఫైళ్లపై మొదటి సంతకం చేయడంతో కేంద్ర ప్రభుత్వం కూడా రుణమాఫీపై దృష్టి సారించింది. దేశవ్యాప్తంగా మిగిలిన రాష్ట్రాలు కూడా ఈ అంశంపై ఆలోచించడం మొదలెట్టాయి. కాని కేంద్ర ప్రభుత్వ మేధోనిధి 'నీతి ఆయోగ్' మాత్రం పంటరుణాల మాఫీ వల్ల రైతులకు పెద్దగా ఒరిగేదేమీలేదని నొక్కివక్కాణిస్తోంది. ఇటీవల నీతి అయోగ్ ప్రచురించిన 'భారత్ ఎట్‌ద రేట్ ఆఫ్ 75' ప్రణాళిక పత్రంలో రైతుల రుణమాఫీల వల్ల కేవలం 10-15 శాతం రైతులకు మాత్రమే లాభం చేకూరుతుందని పేర్కొన్నది. రైతురుణమాఫీల వల్ల రైతులకు కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే దొరుకుతుంది కానీ వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం మాత్రం కాదని పేర్కొనటం విశేషం. అంతేకాక కనీస మద్దతు ధరలు పెంచినంత మాత్రాన కూడా రైతులకు లాభం చేకూరేది చాలా తక్కువని స్పష్టం చేసింది. కాని దేశవ్యాప్తంగా రైతులందరూ ఈ రెండు అంశాలే ప్రధాన అజెండాగా ఢిల్లీలో పెద్దఎత్తున ఆందోళన చేయడం ఇక్కడ గమనించాల్సిన విషయం. వ్యవసాయం రైతులకు లాభసాటిగా మారటానికి దీర్ఘకాలిక చర్యలెన్నిటినో వదిలేసి కేవలం తాత్కాలిక ఉపశమనం ఇచ్చే రెండు అంశాలపైనే ప్రతి ఒక్కరూ దృష్టిసారించటాన్ని కూడా నీతి అయోగ్ తప్పుపట్టింది. ఇటువంటి పరిణామాలకు పూర్తి బాధ్యత రాజకీయ నాయకులదే. వారి ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టినట్లు, రుణమాఫీల పేరుతో రైతులను కూడా మభ్యపెడుతున్నారన్నది నిజం.మద్దతు ధరలు ఎంత పెంచినా దళారుల చేతుల్లో రైతులు మోసపోతూనే ఉన్నారు. దీనిని అరికట్టాలంటే వ్యవసాయరంగంలో దళారీ వ్యవస్థను నిరోధించి, రైతులకు నేరుగా తమ ఉత్పత్తులను కొనుగోలు దారుడి దగ్గరకు తీసుకువెళ్లే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దీనికి ఒక గొప్ప ఉదాహరణే అమూల్ కార్పొరేటివ్ సొసైటీ. ఈ సొసైటీ ద్వారా రైతులు తమ ఉత్పత్తులను నేరుగా అధిక ధరలకు అమ్ముకుని లాభపడుతున్నారు. పంటలకు మద్దతు ధరలు ప్రకటించే బదులు రిజర్వు ధరలను ప్రకటించాలి. వ్యవసాయ మార్కెట్లలో ఉత్పత్తులను కొనుగోలు చేసేటప్పుడు రిజర్వు ధర నుండే పాట మొదలవుతుంది. కాబట్టి కొద్దోగొప్పో రైతు లాభపడే అవకాశం ఉంది. ప్రతి ఏడాది రుణమాఫీలు సాధ్యంకావనేది అందరూ ఒప్పుకోవల్సిన నిజం. కేవలం ఒక్క రాజస్థాన్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసినందుకు ఈ ఏడాది అయ్యే ఖర్చు 18వేల కోట్లు. ప్రతి ఏడాది ఇంత ఖర్చు భరించటం ఏ ప్రభుత్వాలకు సాధ్యంకాదు. దీని బదులు రైతులకు సున్నాశాతం వడ్డీతో స్వల్పకాలిక రుణాలు అందించడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. పంటలు వేసే సమయంలో, సకాలంలో రుణాలు దొరకక, రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి అవి తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతులకు ఉచిత మేలురకం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అందించినట్లయితే ఏ

అలేఖ్య

రుణమాఫీలు అక్కర్లేదు. వీటిని అందించే క్రమంలో కూడా ఎన్నో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని (ఇన్‌పుట్ సబ్సిడీ) ప్రారంభ ప్రోత్సాహం కింద, ఎకరాకు ఖరీఫ్ ప్రారంభంలో నాలుగువేల రూపాయలు, రబీ ప్రారంభంలో మరో నాలుగువేల రూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లో తెలంగాణా ప్రభుత్వం జమచేస్తోంది. ఈ పథకం కింద తెలంగాణాలో 58 లక్షల రైతులు లబ్ధిపొందనున్నారు. 2018-19 బడ్జెట్‌లో ఇందుకోసం 12వేల కోట్ల రూపాయలు కేటాయించారు. ఇటువంటి పథకాలు, ఏకమొత్తంలో చేసే రుణమాఫీ కన్నా మేలయినవి. వీటికి తోడు పంటల బీమా పథకం అమలు కూడా అత్యవసరం. ఇటీవల ప్రకృతి వైపరీత్యాల వల్ల లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిని రైతాంగం కుదేలయ్యింది. ఇటువంటి రైతాంగానికి మేలు చేసే పథకాలను అమలు పరిచే ముందు,



భూరికార్డులన్నీ సరిచేయాల్సిన అవసరం ఉంది. కౌలుదారులను కూడా పరిగణనలోకి తీసుకుని నూతన భూరికార్డులను తయారు చేయాలి. ఒకప్పుడు దేశానికి అన్నం పెట్టిన రైతన్న నాలుగు దశాబ్దాలుగా అప్పుల పాలవుతూ అధోగతిలో ఉన్నాడు. 2016 ఆర్థిక సర్వే ప్రకారం మనదేశంలోని సగటు రైతు ఆదాయం రూ. 20,000. నీతి అయోగ్ ప్రకారం 2011 నుండి 2015 వరకు ఏడాదికి రైతు ఆదాయం 0.5 శాతం పెరుగుతూ వచ్చింది. వ్యవసాయరంగంలో ఆదాయం రోజురోజుకూ దిగజారుతుండగా, పెట్టుబడులు పెట్టే వాళ్లు కానరాక, వ్యవసాయం దండగా అనే అభిప్రాయానికి రైతులందరూ వచ్చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో వారిలో ధైర్యం నింపకపోతే దేశ ప్రజలకు తిండిగింజలు కూడా దొరకవు. సులభ వ్యాపారం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)లో ప్రథమ స్థానంలో నిలవటానికి అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రాయితీలిస్తూ పరిశ్రమల వెంటపడు తున్నారు. కాని ఎవరూ 'సులభ వ్యవసాయం (ఈజ్ ఆఫ్ డూయింగ్ అగ్రికల్చర్)' అనే ఆలోచనే చేయకపోవటమే విచారకరం. పారిశ్రామికరంగంలో ఏ విధంగా అయితే పెట్టుబడుల కోసం ప్రపంచదేశాల చుట్టూ తిరుగుతున్నారో వ్యవసాయరంగంలో పెట్టుబడుల కోసం అదే విధంగా నిధుల సమీకరణ జరగాలి. ఈ పెట్టుబడుల్ని ఎటువంటి నిబంధనలు లేకుండా రైతు ఖాతాల్లోకి నగదును జమచేస్తే తప్ప వ్యవసాయం కోలుకోదు. అదే విధంగా రైతులకు వ్యవసాయరంగంలోని అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయాల్సిన అవసరం ఉంది. భూసార పరీక్షలు, అధునాతన పరికరాల వంటి వాటి గురించి 'జ-పాల్' వంటి అంతర్జాతీయ సంస్థల సహాయంతో శిక్షణ ఇవ్వాలి. ఒకే రకమైన పంటలు వేయడం వల్ల భూసారం తగ్గిపోతుంది. ఇందుకోసం రైతులకు పంట మార్పిడిపై అవగాహన కల్పించాలి. పంటమార్పిడి చేసిన వారికి ప్రోత్సాహక నగదును అందించాలి. అధునాతన వ్యవసాయ పరిజ్ఞానం, వ్యవసాయ సమాచారం, మార్కెట్లను రైతుకు దగ్గర చేయడం, పంటల బీమా, ప్రభుత్వ పథకాలు, నగదు సహాయం వంటి అన్ని అంశాలను ఒక దగ్గరకు చేర్చి సమగ్ర అధునాతన వ్యవసాయ విధానాన్ని రూపొందించినప్పుడే 'సులభ వ్యవసాయం' సాధ్యపడుతుంది. ప్రతి ఒక్క రైతుకు ప్రతి ఏడాది భూసార నివేదికలను అందించాలి. ఈ భూ ఆరోగ్యకార్డుల్లో ప్రస్తుతం వేస్తున్న పంటలు, వాటికయ్యే ఖర్చు, నీటి వినియోగం, ఎరువులు, పురుగుమందుల వినియోగం వంటివి, వచ్చే సంవత్సరం ఏ పంటలు పండిస్తే దిగుబడి ఎక్కువ వస్తుంది. వాటి అవసరాలు వంటివన్ని రైతుకు అందించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. నాట్లు వేయడం దగ్గర నుండి పంట మార్పిడి వరకు అవసరమైన యంత్రాలను రైతులకందు బాటులో ఉంచాలి. నిరుద్యోగ యువత రుణాలపై ఈ యంత్రాలను అందించగలిగితే, వారు రైతులకు ఈ యంత్రాలను అద్దెకిచ్చి తమ కాళ్లపై తాము నిలపడగలరు. అదే సమయంలో రైతులకు ఆధునిక యంత్రాలు అందుబాటులోకి వస్తాయి. మనదేశంలోని ఎంతో మంది వ్యాపారులు ఆఫ్రికా వంటి దేశాల్లో వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టి, కార్పొరేట్ వ్యవసాయాన్ని నిర్వహిస్తూ లాభాలు గడిస్తున్నారు. ఇటువంటి వారిని స్వదేశంలోనే పెట్టుబడులు పెట్టి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటానికి ప్రభుత్వం ప్రోత్సహించాలి. సహకార వ్యవసాయాన్ని రైతులు ఆహ్వానించాల్సిన సమయం ఆసన్న మయింది. మన దేశంలో చాలా వరకు ఐదు ఎకరాలలోపు కమతాలే. వీటి నిర్వహణ వ్యయం ఎక్కువగా ఉంటుంది. డ్వాక్రా సంఘాల్లా, రైతులతో కూడా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి, ప్రతి 25-50 ఎకరాలను ఒక యూనిట్‌గా గుర్తించి నగదు ప్రోత్సాహాలతో ఈ సంఘాలను ముందుకు తీసుకెళితే తప్పకుండా వ్యవసాయం లాభాల బాటపడుతుంది. బ్యాంకులు కూడా వ్యక్తిగతంగా రుణాలు ఇవ్వడానికి ముందుకు రాకపోవచ్చు.కాని సహకార సంఘాలకు మాత్రం తప్పనిసరిగా రుణాలు ఇవ్వటానికి ముందుకువస్తాయి. కేవలం రాజకీయ స్వార్థంతో, తాత్కాలిక ఉపశమనం కలిగించే తాయిలాలకు స్వస్తిచెప్పి, వ్యవసాయాన్ని దీర్ఘకాలంలో లాభసాటి పరిశ్రమగా మార్చడానికి ప్రభుత్వాలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమయింది. ●

భాషా పండితులకు పదోన్నతులు మరచిన ప్రభుత్వాలు

దేశ భాషలందు తెలుగు లెస్స.తెలుగు భాష తియ్యనైనది. కమ్మనైనది. అమృత భాష తెలంగాణ చరిత్ర, సంస్కృతి, భాషాబోధన చేసే వారికి 30 ఏళ్లుగా అడుగడుగునా అన్యాయం జరుగుతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మండల పరిషత్, జిల్లాపరిషత్, ప్రాథమికోన్నత పాఠశాల్లో పనిచేస్తూ లాంగ్వేజ్ పండిట్లకు తీవ్రమైన అన్యాయం జరుగు తుంది. భాష పండితులు, తెలుగు, హిందీ, ఉర్దూభాషా బోధకులుగా ఉండి వివిధ భాషల వికాసానికి కృషి చేస్తున్నారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో భాషా పండిట్లకు శిక్షణ పొందిన అర్హతను నిర్ణయించి, సెకండరీ గ్రేడ్ టీచర్ల వేతన స్కేలును ఇస్తూ, స్కూల్ అసిస్టెంట్లలో సమానమైన పనిని లాంగ్వేజ్ పండిట్లతో చేయించుకుంటున్నారు. సెకండరీ గ్రేడ్ టీచర్లకు స్కూలు అసిసెంట్ల ప్రమోషన్ ఇచ్చినట్లు లాంగ్వేజి పండిట్లకు 1985న పదోన్నతులు ఇవ్వటం మరిచిపోయారు. స్కూల్ అసిస్టెంట్లు,

రావుల లావణ్య

గణితం, సైన్సు, సోషల్, ఆంగ్లం, స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజస్ అనే కొత్త పోస్టులను ప్రాథమికోన్నత పాఠశాలల్లో అప్‌గ్రేడ్ చేయాలి.స్కూల్ అసిస్టెంట్లు (భాషలు) నియామకాలు, ప్రమోషన్లలో డిగ్రీ స్థాయిలో సంబంధిత సబ్జెక్టు తప్పనిసరిగా చదివిన వారికే ప్రమోషన్లు ఇచ్చే విధంగా జి.వోలు 11,12లకు తగిన సవరణ చేయాలి. గణితం, సైన్సు వంటి ఐచ్ఛిక సబ్జెక్టుల వారికి ఒక న్యాయం, తెలుగు, హిందీ, ఉర్దూ వంటి భాషలు బోధించే వారికి మరొక న్యాయమా? అర్హతలు ఉన్న ఉద్యోగికి పదోన్నతి హక్కు అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలు కావడం లేదు. భారత రాజ్యాంగం ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సూత్రాన్ని దశాబ్దాలుగా అమలుపర్చటం లేదు. టీచర్ల సర్వీస్ రూల్స్ తప్పుల తడకగా ఉండటం. ఏకీకృత సర్వీసు నిబంధనల కోసం కృషి చేస్తామని, వాగ్దానాలు చేసిన వారు పత్తాలేకుండాపోయారు.ఐచ్ఛిక సబ్జెక్టుల్లో సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లు, ప్యానల్ గ్రేడ్ ప్రధానోపాధ్యాయులుగా, ప్రమోషన్లు పొందుతున్నారు. ఆర్థికంగా, సామాజిక లబ్ధిని పొందుతున్నారు. గత 30ఏళ్లుగా తెలుగు పండితులుగా పనిచేస్తున్న వారికి ప్రమోషన్ లేకుండా పదవీ విరమణ పొందుతున్నారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఐచ్ఛిక స్కూలు అసిస్టెంట్లు ఉండగా 8,9,10 తరగతులకు స్కూలు అసిస్టెంట్లు (లాంగ్వేజీలలో) బోధించడం లేదు. తెలంగాణాలో అక్షరాస్యతను పెంచవల్సి ఉంది. జీవో నెంబర్ 11,12లను వెంటనే సవరించి ప్రమోషన్లు కల్పించాలి. ప్రాథమికకోన్నత, హైస్కూళ్లలో భాషా పండిట్ పోస్టులను స్కూలు అసిస్టెంట్లుగా స్థాయి పెంచాలి. ప్రాథమిక పాఠశాలల్లో కూడా భాషా పండిట్లను మంజూరు చేయాలి. పండితులకు కూడా ఎల్.ఎఫ్.ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి కల్పించాలి. ●

ప్రజలకు చేరని పథకాలెందుకు?

ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఎన్నికల్లో పార్టీలు చేసే వాగ్దానాలు అమలు చేయకుండానే ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతున్నాయి. సామాన్యుడి ఓటుపై వివిధ రకాల ఉచిత సబ్సిడీ అస్త్రాన్ని సంధిస్తుంది. దీనివల్ల నష్టపోయేది సామాన్య ప్రజలే. కనీ వినీ ఎరుగని రీతిలో ధరల పెరుగుదల, రూపాయి విలువ పతనం, రైతన్నల ఆత్మహత్యలు, అన్నదాతల నిర్లక్ష్యం, నామమాత్రపు కార్యక్రమాలు, పథకాలు నత్తనడక, ప్రాంతీయ విద్వేషాలు, ఛార్జీల పెరుగుదల, భరించలేని పన్నులు, అధికమవుతున్న విద్యాఫీజులు, నిలకడలేని విధానాల వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సివస్తోంది. ఎన్నికల్లో రాజకీయపార్టీలు కురిపించే హామీలు, మేనిఫెస్టోలతో ప్రజలపై చూపిస్తున్న ప్రేమ తర్వాత కల్లబొల్లి మాటల్ని పరిస్థితులను ఓటర్లు గమనిస్తున్నారు. విద్యారంగంలో డ్రాప్‌అవుట్స్ సంఖ్యాపరంగా తగ్గుతున్నా ఇంకా ఎక్కువగానే ఉన్నాయి. ప్రభుత్వాలు ప్రకటిస్తున్న, అనుసరిస్తున్న పథకాలు సత్ఫలితాలు ఇవ్వడం లేదు. అక్షరాస్యతలో దేశంలో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు విద్యారంగంలో పెట్టుబడులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రీ ప్రైమరీ పాఠశాలలు గ్రామాల్లోని స్కూల్స్‌ను అనుసంధానం చేయాలి. రాష్ట్రంలో ఏటా ఐదు శాతం ఉద్యోగులు పదవీవిరమణ చేస్తారు. ఉపాధ్యాయుల్ని తీసుకుంటే మూడున్నర లక్షలమంది పైచిలుకు ఉన్నారు. వీరిలో ఏటా సుమారు పదివేల మంది పదవీ విరమణ చేస్తుంటారు. కొత్త స్కూల్ అప్‌గ్రేడ్ అయ్యేవి కలిపి మరో ఐదారు వేల మంది అవసరం అవుతారు. ఏటా భర్తీ జరగకపోవడంతో కొరత వేధిస్తుంది. రైతులకు వ్యవసాయ అవసరాల కోసం పశువుల వైద్య అవసరాలు తీర్చటం కోసం సంచార వ్యవసాయ, పశుసంవర్ధక సలహా కేంద్రాలు ఏర్పాటు చేయాలి. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు సానుకూలత ఉన్న వాటిని గురుకుల పాఠశాలలుగా మార్చాలి. గురుకుల పాఠశాలల్లో అన్ని తరగతులకూ దశలవారీగా ఆంగ్ల మాధ్యమాన్ని ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థల్ని, బ్రాడ్‌బాండ్ నెట్‌వర్క్ సాయంతో

జలీల్ ఖాన్

అనుసంధానం చేయడం ద్వారా పాఠశలల్లో కళాశాలల్లో నైపుణ్యం పెంచడం, విద్యాప్రమాణాలను మెరుగుపరచడం, విద్య ద్వారా సామాజిక సాధికారతకు పెద్దపీట వేయాలి. ప్రభుత్వాలు అందరికీ విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి సౌకర్యాలు కల్పించాలి. ప్రతి ఒక్కరూ తమ ఆదాయాన్ని పెంచుకొని ఆత్మగౌరవంతో జీవన ప్రమాణాలు పెంచుకోవాలి. ఉచిత సబ్సిడీలు, రాయితీలు ఎరచూపి బిచ్చగాళ్లుగా పేదలుగా మార్చకూడదు. రాష్ట్రంలో అందరికీ ఉపాధి, విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, ఆవాసం అందుబాటులో ఉంచాలి. పంచాయతీ ప్రతినిధుల సామర్థ్యం పెంపుతోపాటు ప్రణాళికా వికేంద్రీకరణపై దృష్టి సారించే విధంగా వివిధ అభివృద్ధి పథకాలతో ముడిపడి ఉన్న వెనుకబడిన ప్రాంతాల నిధిని మరింత పటిష్టంగా అమలుపరచాలి. ప్రభుత్వ పథకాలలో ప్రజల జవాబుదారీతనాన్ని మరింత పెంపొందించాలి. ప్రభుత్వ పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించడం, ప్రభుత్వ పథకాల అమలులో వస్తున్న మార్పులు సమీక్షించడానికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయాలి. విద్య,వైద్యం, గ్రామీణాభివృద్ధి లాంటి సామాజిక సేవలలో ఒక ఆదర్శవంతమైన ప్రజాసేవ చట్టం తయారీ చేయాలి. విదేశీ బ్యాంకుల్లో మూలుగుతున్న భారతీయుల నల్లధనాన్ని స్వదేశానికి రప్పించడానికి అవసరమైన చర్యల్ని వేగవంతం చేయాలి. ఐటి విప్లవ ఫలాలు మరిన్ని పట్టణాలు, పల్లెలకు అందచేయాలి. ప్రతి గ్రామాన్ని బ్రాడ్‌బాండ్ నెట్‌వర్క్‌తో అనుసంధానం చేయాలి. కంప్యూటర్లు అందరికీ అందుబాటులో ఉండేలా ధరలు తగ్గించాలి. అన్ని రంగాల్లో యువత ప్రతిభను మెరుగుపరిచేందుకు దేశవ్యాప్తంగా ప్రత్యేక నాలెడ్జ్ ఇన్‌క్యుబేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కల్పనకు త్రికరణ శుద్ధితో పనిచేయాలి. బాలికల విద్యపై ప్రత్యేకదృష్టి సారించాలి. ఎప్పటికప్పుడు శాస్త్రీయ సలహాలతో పంటలను కాపాడటానికి, అధిక దిగుబడి సాధించడానికి విస్తరణ వ్యవస్థ ఉండాలి. విస్తరణాధికారుల పోస్టులు భర్తీ చేయాలి. మార్కెట్‌లో వ్యవసాయ ఉత్పత్తుల ధరలు స్థిరంగా కొనసాగడానికి వ్యవసాయాధారిత పరిశ్రమలు తోడ్పడతాయి. ఫుట్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహించాలి. కూరగాయలు, పళ్ల వినియోగానికి అనుగుణంగా మార్చేందుకు శుద్ధి చేసేందుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలి. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పాదకత కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలి. రొయ్యలు, కోళ్లు, పశువులు, పట్టుపెంపకం వంటి రంగాలు రైతుకు అదనపు ఆదాయాన్ని ఇస్తుంది. వ్యవసాయరంగ పర్యవేక్షణకు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేయాలి. గోదాముల సంఖ్య నిల్వ సామర్థ్యం పెంచాలి. తను పెట్టిన పెట్టుబడికి, వెచ్చించిన శ్రమకు సరైన విలువ దక్కేలా ధరలుంటూనే గిట్టుబాటు, బ్యాంకులిచ్చే పంట రుణాల పరిమితి, పరిణామం బాగా పెరగాల్సి ఉంది. పురుగుమందల ప్రమాణాలు, పరిమాణాన్ని తనిఖీ చేసి ధృవీకరించడానికి జిల్లాకో ప్రయోగశాల ఉండాలి. కనీస దిగుబడిని లెక్కించే విషయంలో శాస్త్రీయత ఉండాలి. సమర్థమైన సమగ్ర పంటల బీమాను అమలు చేయాలి. జలసేకరణ, జల సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. బిందుసేద్యం, ఇతర సేద్యాల తదితర పథకాల అవసరం పెరుగుతుంది. ఇరిగేషన్ విద్యుత్ ప్రాజెక్టుల వనరులు సమాకూర్చేందుకు ప్రత్యేక ఇరిగేషన్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని అవసాలనూ విద్యుద్ధీకరించాలి. అన్ని గ్రామాలకు నమ్మకమైన నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలి. వైద్యంలో వినూత్న విప్లవాత్మక మార్పుల వల్ల అతి ఖరీదైన ప్రక్రియగా మారింది. ఒకరు వ్యాధిబారిన పడితే కుటుంబమంతా రోడ్డునపడుతుంది. పౌరులకు ఆరోగ్యబీమా సౌకర్యం కల్పిస్తే కుటుంబమే చెల్లాచెదరు కాకుండా కాపాడుకోవచ్చు. ఆరోగ్యవ్యవస్థను పటిష్టం చేయడం, మందులు, డాక్టర్లను అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వం నుంచి ఎన్నో రాయితీలు పొందుతున్న కార్పొరేట్ వైద్యశాలలు నిబంధన లున్నా పేదలకు అందించాల్సిన వైద్యంపై నిర్లక్ష్యం వహిస్తుంది. ప్రైవేట్‌లో అనుచిత ధోరణులను అరికట్టేందుకు ప్రభుత్వానికి నియంత్రణాధికారాలు ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న పన్నుల నుంచి కొంత రాయితీలను కల్పిస్తే ఎక్కువ మంది పెట్టుబడిదారులు కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకొస్తారు. ●

మహిళా సంక్షేమంతోనే సమాజాభ్యున్నతి



ఒకదేశంలో అభివృద్ధి ఆ దేశంలోని స్త్రీల సర్వతోముఖాభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది. మహిళలకు పట్టాభిషేకం చేస్తాం, స్త్రీలకు నీరాజనం పలుకుతాం, అమ్మకు పాదపూజ, చట్టసభలల్లో 33% మహిళా రిజర్వేషన్ అమలుకు కృషి చేస్తాం అని నాయకుల ప్రసంగిస్తుంటారు. ప్రపంచానికి ప్రేమను, శాంతిని అందిచే శక్తి ఉన్నది ఒక్క మహిళలే. శబ్దాలుగా ఎన్నో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని నేటిస్థితికి చేరుకుంది మహిళాలోకం. స్త్రీ, పురుషుల మధ్య అంతరంగం ఎంత తగ్గితే అంతవేగంగా వృద్ధిరేట్టు పెరుగుతుంది. స్త్రీ, పురుషల మధ్య ఉపాధి వేతన వ్యత్యాసాలు తొలగిస్తే స్త్రీల ఆదాయం 76% శాతం ప్రపంచ ఆదాయం 17 ట్రిలియన్ డాలర్లు పెరుగుతుంది.

స్త్రీ సంక్షేమం లేకుండా సామాజికాభ్యున్నతి సాధ్యంకాదు. ఆధునిక మహిళ చరిత్ర సృష్టిస్తుందన్నది కందుకూరి వారిమాట. విద్య విజ్ఞానం, శాస్త్ర, సాంకేతిక అభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిదయినప్పటికీ పలు రూపాల్లో వారిపై హింస కొనసాగుతుండమే, బాధకరం. స్త్రీలపై జరుగుతున్న ఆత్యాచారాలను ఆరికట్టేందుకు మనహక్కులను పరీక్షించేందుకు గడిచిన దశాబ్దకాలంగా భారీసంఖ్యలో చట్టలు వచ్చాయి. చట్టాలు సక్రమంగా అమలు జరిగితే భారతదేశంలో మహిళల పట్ల వివక్ష, ఆత్యాచారాలు ఇప్పటికే ముగిసిపోయి వుండేవి. ప్రపంచవ్యాప్తంగా ప్రతిముగ్గురు స్త్రీలలో ఒకరు శారీరక, లైంగిక హింసను ఎదుర్కొంటున్నట్లు అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. ఆడశిశు హత్యలు, లింగవివక్ష, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు వరకట్నం, గృహహింస, అణచివేత పేరిట మహిళాలోకంపై ఎడతెరిపి లేని దాడి జరుగుతోంది. డబ్బు, అధికారమే పరమావధిగా ఉన్న ప్రస్తుత రాజకీయ సంస్కృతి, సమర్ధత, నిబద్ధత ఉన్న మహిళల ప్రవేశానికి, వారు ఎదగటానికి అవరోధంగా ఉంది. 1993లో 73,74 రాజ్యాంగ సవరణలతో మహిళలకు స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించారు. అయిన మహిళాసాధికారతకు దోహదపడే చట్టసభలో 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి నోచుకోవడం లేదు. మహిళలకు ఇంటా బయటా సమానావకాశాలు, సమాన సౌకర్యాలు సమాన హక్కులు లభించేటట్లు చూడటానికి ప్రభుత్వం చాలా చర్యలు తీసుకోవాలి. ఏ దేశమైనా బలమైన నాగరికతను నిర్మించాలంటే ఆ దేశంలో మహిళలు సమానహక్కులు, సమానప్రాతినిధ్యం, సమాన ఆరోగ్య రక్షణలతో జీవితాలను ఆనందంతో గడపగలగాలి. అన్ని ప్రణాళికలలో దినదినానికి అధిక సంఖ్యలో మహిళలు భాగస్వాములవడం వల్ల వారి కుటుబాలన్ని ఆర్థిక సౌభాగ్యంతో ఆరోగ్యకరమైన జీవితాలను గడపగలరు.

మహిళ సాధికారతకు మార్గం కేవలం ఆర్థిక ఆలంబనే కాదు. వారు సంపాదించిన ధనాన్ని సక్రమంగా పొదుపు చేసుకోవటానికి దాచుకోవడం నేర్చుకోవాలి. తెలుసుకోవాలి. మహిళలకు అధీకృత ఆర్థిక సర్వీసుల లభ్యతలో ఎదురవుతున్న అడ్డంకులను కనుగొని వాటివాటిని సత్వరమే పరిష్కరించాలి. రాజకీయలలో మహిళల ప్రాధాన్యం పెరగటం వల్ల రాజకీయ సంస్కృతి కూడా త్వరగా మారుతుంది. మహిళలకు చట్టసభలో విధిగా మూడోవంతు అవకాశాలు సమంజసమైన వాదనే మహిళలకు జనాభా ప్రాతిపదికన ప్రజాస్వామ్యయుతంగా అవకాశాలివ్వని ప్రధానపార్టీలు మహిళలున్న దాఖలాలు లేవు. పార్లమెంటులో ఉన్న మహిళలు కేవలం 11.6 శాతం మాత్రమే ప్రపంచసగటులో ఇది సగం మాత్రమే. మనదేశంలో లోకసభకు ఎన్నికైన వారిసంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ పోటీ చేసే మహిళల శాతం మాత్రం ఎక్కువగానే ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లు మొదటిసారిగా 1996లో దేవెగౌడ్ నాయకత్వంలోని యునైటెడ్ ఫ్రెంట్ ప్రభుత్వంలో లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కానీ ఈ బిల్లు ఆమోదం పొందడంలో విఫలమైంది. తరువాత కాలంలో 1998, 1999, 2002, 2003లో ఈ బిల్లును పునః ప్రవేశపెట్టినప్పటికీ ఆమోద మార్గం పొందలేకపోయింది. పార్లమెంట్‌లోనూ, రాష్ట్రాల చట్టసభల్లోనూ మహిళలకు మూడోవంతు ప్రాతినిధ్యం కల్పించాలన్న బిల్లు వెలుగులోకి వచ్చి నేటికి 22 ఏళ్లు గడిచింది. రాజకీయాలలో మహిళల ప్రాధాన్యం పెరగటంవల్ల రాజకీయ సంస్కృతి కూడా త్వరగా మారుతూ వస్తున్నది. అందరూ సమానమే అందరికీ సమన్యాయం అన్నదే ప్రజాస్వామ్యం. రాజకీయ నిర్ణయాధిక స్థాయిల్లో వారికి సమాధిక ప్రాతినిధ్యం కట్టబెట్టి నిబద్ధత అన్ని పార్టీలూ కనబరచాలి. మహిళా భాగస్వామ్యం పెంచడం, వారిమీద జరుగుతున్న హింసకు చరమగీతం పాడటం, శాంతిభద్రతల స్థాపనలో వారిపాత్రను విస్తరించటం స్త్రీల ఆర్థిక సాధికారతకు పాటుపడటం జాతీయాభివృద్ధి ప్రణాళికలు, బడ్జెట్‌రూప కల్పనలో మహిళలకు సముచిత ప్రాధాన్యంటివ్వడం అమలు పరచాలి. పనిచేసే ప్రదేశాలలో కూడా ప్రతి నలుగురు శ్రామీకులలో ఒక స్తీని ఎక్కడ ఎక్కువగా సాంకేతిక, క్లిష్టత ఉంటుందో అక్కడ మహిళల సమస్యలు ఎక్కువ కనిపిస్తున్నది. 1950- 51లో స్త్రీల సగటు జీవితకాలం 31.7 ఏళ్లయితే 2016 నాటికి అది 70 ఏళ్లు అని నమోదయింది. సాధికారత స్త్రీల పాత్ర ప్రాముఖ్యాన్ని సంతరించుకుంటుంది. విద్య ద్వారా, ఉత్పాదికత ఉండే ఉపాధి ద్వారా మరింత మంది స్త్రీలు ప్రజాజీవనంలో జాతినిర్మాణంలో భాగంకావాలి. మహిళలపట్ల వివక్షతను రూపుమాపి, వారిని ప్రజాస్రవంతిలో భాగస్వాములను చేసి, ఉపాధి కల్పనా కార్యక్రమాలలోనూ, పరిశ్రమలు, వ్యాపార సంస్థలలోనూ పురుషులతో, ఎంచుకున్న సొంత వ్యాపార, వ్యవహారాలు స్వయంగా సాగించే ప్రక్రియ అలాగే మహిళలు తమ సొంత కాళ్లపై తాము నిలబడేందుకు చేసే ప్రయత్నమే సాధికారత లక్ష్యలను ఎంచుకోవడం, ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో చూపే సామర్థ్యం, శారీరకశక్తి విషయంలో స్త్రీ పురుషుల మధ్య లింగ బేధాన్నా గుర్తించడం, ఆత్మబలం, ఆత్మవిశ్వాసాలే సాధికారత మూలసూత్రంగా నిర్వచించారు. శ్రామిక మహిళలు దోపిడి వర్గాన్ని ఓడించి ఓటు హక్కును సాధించుకోవడమే కాక 15 నుండి 18 గంటలు వున్న పనిదినాల నుంచి 8 గంటల పనిదినంగా సాధించిన చరిత్ర మహిళకు వుంది. మతాలన్ని మహిళని రెండో పౌరురాలు చూశాయి. భారతదేశంలో మతాలన్ని రెండో పౌరురాలుగా చేశాయి. భారతదేశంలో మతంతోపాటు కులవ్యవస్థ కూడా ఉండటంతో మతంలో కంటే కులవ్యవస్థలో స్త్రీల అణచివేత దారుణంగా వుంది. తమకో అర్థాన్ని ఇచ్చిన అమ్మ, అక్క, చెల్లి, భార్య, కూతురు తమ జీవితాల్లో ఉన్నందుకు వారి ప్రేమను పొందే అవకాశం లభించినందుకు అప్పుడే సమాజ దృక్కోణంలో మార్పువస్తుంది. ఇంటిపని, వంటపని, పిల్లల పెంపకం ఉద్యోగం అన్నింటిని ఒక్కచేత్తో చక్కపెట్టగలిగే స్త్రీ కంటే అద్భుతం ఈ ప్రపంచంలో వేరొకటి లేదు. మహిళా అభివృద్ధి కోసం చేసే కృషితో మహిళలు, పురుషులు లేదా లేకుండా దేశంలోని అనేక అసమానతలు, ఇతర సమస్యలు కూడా పరిష్కారమవుతాయి. స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారమార్గం మహిళలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారతే అత్యంత ముఖ్యమైంది. మారుతున్న రోజులకు అనుగుణంగా మహిళాకమిషన్ పరిధిని మరింతగా విస్తరించాలి. సమాజాలు, కుటుంబాలు మహిళలను కేవలం కుటుంబ సంరక్షకులుగా చూడడాన్ని మానుకోవాలి.

- సత్యం

18వ పాశురం



ఉన్దు మదకళిత్తన్ ఓడాద తోళ్
వలియన్
నన్దగోపాలన్ మరుమగళే!
నప్పిన్నాయ్!
కన్దమ్ కమళుమ్ కుళలీ!
కడైతిఱవాయ్,
వన్దు ఎంగుమ్ కోళి యళైత్తనకాణ్,
మాదవి
ప్పన్దల్ మేల్ పల్‌కాల్ కుయిలినంగళ్
కూవినకాణ్,
పన్దార్‌విరలి! ఉన్‌మైత్తునన్ పేర్‌పాడ!
శెన్దామరైక్కైయాల్ శీరార్

తిరుప్పావై

వళైయొలిప్ప
వన్దుతిఱవాయ్ మకిళ్ న్దేలో
రెమ్బావాయ్!


పద్దెనిమిదవ పాట
గురువింద పాదకింద కోయిలలు
కూసె
కొక్కోరోక్కో అనుచు తోలుకోళ్లు
కూసె
గజబలము, భుజబలము ఉన్న
ఓనందు కోడలా! నప్పిన్న తల్లి!
ఘల్లు ఘల్లున పాద ఘజ్జెలదర
అల్లనల్లన కంఠహారాలు కదల
చేమంతిపూబంతి చేతపట్టి
అడుగుఅడుగున
సింగారమొలుకుచుండ
చిరునవ్వు మొగముపై వెలుగుచుండ
చెంగల్వ పూవంటి చేతులతో వచ్చి
దయచూపి మాపైన ద్వారాలు
తెరువు
చేరి మీరిద్దరు చెండులాడేవేళ
రసరమ్య భావాల బాసలాడే వేళ
చేరి నీ పక్షాన గెలిపింతుమమ్మ
సేవచేసి మీకు తరియింతుమమ్మ.

భావం: ఏనుగులతో పోరాడే శక్తిగలిగిన, చాలా ఏనుగులు కలవాడైన, యుద్ధములో శత్రువులను చూచి వెనుకంజవేయని, భుజబలము గలిగిన నందగోపాలుడి కోడలైన, నీలాదేవిని తలుపు తెరువమంటున్నారు. కోడికూతలు వినవస్తున్నాయి. మాధవీలత ప్రాకిన పందిరిమీద, గుంపులు గుంపులుగ చేరి కోకిలలు కూస్తున్నాయి. సుగంధము వెదజల్లుతున్న కేశపాశములుగల, బంతిని చేతపట్టుకొన్న, ఎర్రతామరను పోలిన బంగారు గాజుల శబ్దముతో ఓ నీలా! సంతోషముతో నడిచివచ్చి తలుపు తీయవమ్మా! మేము నీ బావను కీర్తించుటకు వచ్చినాము"అని వెలుపలి గోపికలు నీలాదేవిని కోరుతున్నారు.

ఫలం: లక్ష్మీ కటాక్షం. ❐

నిద్రపై శ్రద్ధ అవసరమే

సంపూర్ణ ఆరోగ్యానికి నిద్ర చాలా కీలకం. నిద్రలో శరీరం తిరిగి శక్తిని కూడగట్టుకుంటుంది. దీంతో కొత్త ఉత్సాహం వస్తుంది. నిద్ర సరిగా పట్టకపోతే అలసట, నిస్సత్తువే కాదు. ఏకాగ్రత కూడా లోపిస్తుంది. ఫలితంగా పనిమీద శ్రద్ధ తగ్గిపోతుంది. కానీ ప్రస్తుతం చాలామందికి నిద్ర బంగారమైపోతోంది. పడక మీదికి చేరుకుని గంటలు గడిచినా నిద్రపట్టక సతమతమయ్యేవారు ఎందరో. పనిఒత్తిడి, కుటుంబ బాధ్యతలు, సంబంధ బాంధవ్యాలు, జబ్బులు ఇలా చాలా అంశాలు నిద్రను దెబ్బతీయొచ్చు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే నిద్ర సరిగా పట్టేలా చూసుకోవచ్చు.



వేళకు పడక: రోజూ ఒకే సమయానికి పడుకోవడం, నిద్రపోవటం అలవాటు చేసుకోవాలి. సెలవు రోజుల్లోనూ దీన్ని మానరాదు. దీంతో శరీరంలోని నిద్ర, మెలకువ చక్రం సర్దుకుని రాత్రిపూట నిద్ర బాగా పట్టేలా చేస్తుంది. పడకమీదికి చేరుకున్నాక 15నిమిషాలైనా నిద్రపట్ట కపోతే వెంటనే లేచి, పుస్తకం చదవటం వంటివి చేయాలి. అలసట అనిపించినపుడు పడక మీదికి చేరుకోవాలి.

తిండిపై కన్ను : కడుపునిండుగా తిన్న వెంటనే గానీ ఆకలిగా ఉన్న ప్పుడు గానీ మంచం ఎక్కొద్దు. ఇవి నిద్రను దెబ్బతీస్తాయి. ఇక ద్రవా లను ఎక్కువగా తీసుకుంటే మధ్యలో లేవాల్సి రావొచ్చు. అలాగే నిద్రపోవటానికి ముందు సిగరెట్లు, కాఫీల జోలికి అసలే వెళ్లరాదు. వీటిల్లోని నికోటిన్, కెఫీన్ చాలాసేపు మెలకువ ఉండేలా చేస్తాయి. మద్యం తాగితే మొదట్లో నిద్రమత్తు ముందుకొస్తుంది. గానీ మధ్యలో చాలాసార్లు మెలకువ వచ్చేలా చేస్తుంది.

సన్నద్ధ అలవాట్లు : రోజూ పడక మీదికి చేరటానికి ముందు ఒకే రకమైన పనులు అంటే స్నానం చేయటం, పుస్తకం చదవటం, సంగీతం వినటం వంటివి చేస్తే శరీరం నిద్రకు సన్నద్ధమయ్యేలా తయారవుతుంది. కానీ టీవీ, కంప్యూటర్ల వంటి వాటికి దూరంగా ఉండటం మేలు. పడకగది చల్లగా, ప్రశాంతంగా ఉండేలా చూసు కోవాలి. ఎక్కువ వెలుగునిచ్చే లైట్లు ఆర్పేయాలి. ❐

బుద్ధ పద్మాసనం

పద్మాసనంలోనే బుద్ధ పద్మాసనం మరొక రకమైన ఆసనం. కొంచెం సాధన చేసిన తరువాత ఈ ఆసనం వేయడం సంపూ ర్ణంగా జరుగుతుంది. మొదట్లో కనీసం రెండు నిమిషాలయినా ఉండేట్లు ప్రయత్నించాలి.

చేసే విధానం

ఈ ఆసనం వేయడానికి ముందు పద్మాసనం వేసి చేతులను వీపు వైపునకు మెలిపెట్టి, కుడిచేతిలో ఎడమకాలి బొటనవ్రేలును, ఎడమచేతిలో కుడికాలి బొటన వ్రేలును పట్టుకోవాలి. శ్వాస బాగా తీసుకుని కొంచెం సేపు బంధించి నిదానంగా గాలిని వదలాలి.

ఉపయోగాలు

ఈ ఆసనం వేయడం వలన గూనిని సరిజేసుకోవచ్చును. కాళ్లకు, కీళ్లకు మంచి బలం కలుగుతుంది. పొట్ట కూడా పెరగ కుండా ఉంటుంది. వీపు నిటారుగా తయారవుతుంది. అజీర్తి, పుల్లని త్రేన్పులు మొదలైన వాటిని కూడా అరికడుతుంది. ❐





ముత్యాల ముగ్గులు



పుల్లమ రాజుపద్మ
సీతారాంబాగ్
హైదరాబాద్

18 చుక్కలు
6 వరుసలు
6 వరకు
ఇటు అటు
వదిలి
సరిచుక్కలు



ఎస్.పార్వతీదేవి,
కర్నూలు

18 చుక్కలు,
2 వరుసలు
2 వచ్చేవరకు



అరోమా తైలంతో..

ప్రకృతి నుంచి లభించే రకరకాల మొక్కల వేళ్లు, గింజలు, కాండం, పువ్వుల నుంచి సేకరించిన నూనెలను అరోమా తైలాలంటాం. వీటిలోని మేలు చేసే కొన్ని పదార్థాలు ముక్కు నుంచి మెదడుకు చేరి రక్తప్రసరణ, ఆలోచన కేంద్రాలు, ఊపిరితిత్తుల మీద పనిచేస్తాయి. వీటిలో చెప్పుకోదగినవి నీలగిరి, జాజితైలాలు, వీటిలోని కొన్ని రకాల పదార్థాలు వాతావరణంలోని క్రిములను సంహారించడానికీ ఉపయోగపడతాయి. ఏ తైలం దేనికి, ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం.

నిద్రకు జాజినూనె హాయి

♣ మానసిక ఒత్తిడి, ఆందోళనలో ఉన్నవారు వాడితే మంచి గుణం ఉంటుంది. గుండె పనితీరు పెంచుతుంది. ఒంటినొప్పులతో బాధపడేవారు కొబ్బరినూనెతో కలిపి రాసుకుంటే నొప్పులు తగ్గుతాయి.

♣ బకెట్ నీళ్లలో కొద్దిగా జాజినూనెను కలిపి బాలింతలు స్నానం చేస్తే చక్కగా నిద్రపడుతుంది. మనసుకు హాయిగా ఉంటుంది. ఒత్తిళ్ల తగ్గుతాయి. అలానే నెలసరి సమయంలో కడుపునొప్పి అనిపిస్తే పొత్తికడుపుమీద రాస్తే మంచిది.

♣ తల్లో పేలు బాధిస్తుంటే కొబ్బరినూనెలో జాజితైలాన్ని కలిపి రాస్తుంటే ఇబ్బంది ఉండదు. చెంచా పాలమీగడలో నాలుగుచుక్కలు చేర్చి మర్దన చేస్తే ముఖం మీద మచ్చలు తగ్గుముఖం పడతాయి.

జాజితైలం జాగ్రత్తలు

♣ ఈ తైలాన్ని కొబ్బరి, ఆలివ్‌నూనె, తేనె ఏదో ఒకదానితో కలిపి కొంచెం వాడితే మంచి ఫలితాన్ని ఇస్తుంది. సుగంధ తైలాల వాడకంలో వీటిని ఇతర నూనెలతో కలిపి వాడుకోవాలి. ఇవి ఘాటైన ద్రవ్యాలు కాబట్టి పరిమితంగా వాడాలి. ఉప్పు, నూనె, ఏదైనా పిండిలో కానీ వేసి వాడుకోవాలి. సుమారు పది నుంచి పన్నెండు చుక్కలు మించి వాడకూడదు.

♣ చిన్నారులు, వాసన పడనివారు వీటికి దూరంగా ఉండాలి. ఒక్కోసారి ఈ నూనె వల్ల గర్భస్రావమయ్యే ఆస్కారం కూడా ఉంటుంది కాబట్టి గర్భిణులు వాడకపోవడం మేలు. కొందరికి పడక తలనొప్పి, వాంతుల సమస్యలు బాధిస్తాయి. కాబట్టి గమనించి ఉపయోగించాలి.

నీలగిరితో నొప్పులు దూరం

♣ కప్పు నీళ్లలో ఆరుచుక్కల నూనె కలిపి పుక్కిలిస్తే నోటిపూత, ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు బాధించవు. జ్వరంతో బాధపడేవారికి చల్లటినీళ్లలో ఆరు నుంచి పది చుక్కల నీలగిరి తైలం వేసి ఒంటిని తడిపితే త్వరగా తగ్గుతుంది.

♣ జలుబు, దగ్గు, సైనస్ వల్ల వచ్చే తలనొప్పి బాధిస్తోంటే చేతిరుమాలులో నాలుగు చుక్కలు వేసి పీల్చితే ఉపశమనం లభిస్తుంది. చిన్నపిల్లలకు కఫం పెరిగి గురకొ ఎడుతుంటే ఆరు నుంచి పదిచుక్కలు నీళ్లలో వేసి పీల్చేలా చూడాలి.

♣ ఫ్లూజ్వరం ఉన్నవారికి నీళ్లలో రెండు,మూడు చుక్కలు కలిపి తాగిస్తారు. కండరాల నొప్పి, నరాలు పట్టుకుపోయినప్పుడు కొబ్బరినూనెలో కొద్దిగా తైలం కలిపి పై పూతగా రాస్తే సమస్య దూరమై హాయిగా ఉంటుంది.

♣ నల్లులు, పురుగులను నిర్మూలించాలంటే నీలగిరి తైలాన్ని, టర్పెంటైన్ తైలంలో కలిపి అందులో చిన్నచిన్న కాటన్ ఉండలు వేసి బయటకు తీసి వాటిని మంచాల మూలల్లో, దుస్తుల అల్మరాలో పెడితే వాటి బెడద తగ్గుతుంది. నీలగిరి తైలాన్ని తేనెలో కలిపి మొటిమల మీద రాస్తే అవి త్వరగా మాని పోతాయి. అయితే ఆరేళ్లలోపు చిన్నారు లకు నోటి ద్వారా ఇవ్వకూడదు. ❐

వీటిని తగ్గిస్తే మంచిది

కొన్ని రకాల పదార్థాలు కెలరీలు పెంచడం ఒక్కటే కాదు, లైంగిక వాంఛల్నీ తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. కాబట్టి అలాంటి వాటి వినియోగాన్ని సాధ్యమైనంతవరకూ పరిమితం చేయాలి. ముఖ్యంగా కృత్రిమంగా తీపిని అందించే పదార్థాల్లో ఆస్పార్టేమ్ అనే పదార్థం ఉంటుంది. ఇది హార్మోన్ల అసమతూకాన్ని కలిగిస్తుంది. దాంతో మూడ్ మారిపోతుంది. అది లైంగికవాంఛల్ని తగ్గిస్తుంది. కాబట్టి వీటికి బదులు సహజంగా తీపిని అందించే పదార్థాలని ఎంచుకోవాలి. బెల్లం, తేనెలాంటివి తీసుకుంటే మంచిది.

చీజ్‌ని తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో టాక్సిన్ చేరతాయి. అవి ప్రొజెస్టిరాన్, టెస్టోస్టిరాన్, ఈస్ట్రోజెన్ హార్మోన్లను ప్రభావితం చేస్తాయి. ఫలితంగా లైంగికవాంఛలు తగ్గుతాయి. ఇక కరకరలాడే చిప్స్‌ని చూస్తే ఎవరికయినా నోరూరుతుంది. కానీ వీటిని ఎక్కువగా తినడం వల్ల శరీరంలో కొవ్వు పేరుకుంటుంది. తాజా అధ్యయనాల ప్రకారం ఇవి కణాలూ, కణజాలం ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తాయి. లైంగిక వాంఛల్నీ పరోక్షంగా తగ్గిస్తాయి. రోజులో రెండు కప్పుల కాఫీ తాగితే చురుగ్గా ఉంటామనేది వాస్తవమే. అయితే అంతకన్నా ఎక్కువగా తాగడం మాత్రం మంచిది కాదు. కాఫీ హార్మోన్లపై ఒత్తిడి పెరిగేందుకూ కారణం అవుతుంది. దాంతో హార్మోన్ల అసమతూకం ఎదురవుతుంది. ❐



మూవీ ఆర్టిస్టుల సంఘం (మా) ఇటీవలే కొత్త పథకాలను ప్రకటించిన విషయం విదితమే..ఆ మేరకు మా అధ్యక్ష, కార్యదర్శులు శివాజీ రాజా, సీనియర్ నటుడునరేష్ ఈ పథకాల వివరాలను తెలిపారు. మా డైరీ ఆవిష్కరణలో సూపర్‌స్టార్ కృష్ణ, విజయనిర్మల, రెబల్‌స్టార్ కృష్ణంరాజు, శ్యామలాదేవి దంతపులు ఈ పథకాలను ప్రశంసించి తమవంతు సాయాన్ని అందించిన సంగతి తెలిసిందే.. తాజాగా ఈ పథకాలకు ప్రత్యేకించి విడివిడిగా నామకరణం చేసింది 'మా'.. ఈ పథకాలు అద్భుతంగా ఉన్నా యని, మూవీ ఆర్టిస్టుల సంఘం మంచిపనులు



'మా' పథకాలు అద్భుతం: చిరంజీవి ప్రశంస

చేసేందుకు ప్రతిసారీ ముందుకొస్తోందని మెగాస్టార్ చిరంజీవి అభినందించారు. మా అధ్యక్షుడు శివాజీరాజా, ఇతర సభ్యులకృషిని ప్రత్యేకంగా అభినందించారు. పథకాలు ఇలా ఉన్నాయి.. డాక్టర్ చిరంజీవి మా కళ్యాణ లక్ష్మీ పథకం పేరుతో రూ.1,16,000 మొత్తాన్ని పెళ్లిచేసుకునే ఆడపిల్లలకు అందజేస్తారు.. డాక్టర్ ఎఎన్నార్ మా విద్యా పథకం కింద 80శాతం స్కోర్ చేసిన పిల్లలకు రూ.లక్ష అంద జేస్తారు.. డాక్టర్ విజయనిర్మల మా చేయూత పథకం కింద వృద్ధులకు నెలవారీ పింఛన్ రూ.5 వేలు చొప్పున అందిస్తారు..గతంలో రూ.వేలుగా ఉన్నపింఛన్‌ను రూ.5వేలకు పెంచారు. 35 మంది సభ్యులకు ఈపింఛన్ అందనుంది.. శ్రీకాంత్ మా మానవతా ఎల్ఐసి పథకం కింద రూ.3లక్షలు బీమాసదుపాయం సభ్యులకు కలగనుంది..





వినయ విధేయ రాముడుగా

బోయపాటి సినిమాల్లో వయొలెన్స్ హైలెట్ అయినంతగా ఫ్యామిలీ ఎమోషన్స్ హైలెట్‌కావు కానీ, భద్ర నుండి జయ జానకి నాయక వరకు బోయపాటి దర్శకత్వం వహించిన అన్ని సినిమాల్లో ఫ్యామిలీ ఎమోషన్స్‌కు పెద్ద పీట వేశారు.. ఇక సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న బోయపాటి తాజా చిత్రం వినయ విధేయ రామ చిత్రంలో కూడ చరణ్‌ను భారీ యాక్షన్ హీరోగా విధ్వంస రాముడిగా ప్రొజెక్ట్‌చేసినా అదే సమయంలో తన కుటుంబానికి వినయ విదేయ రాముడిగా చూపిస్తున్నారు. నూతన సంవత్సరం ప్రారం భం సందర్భంగా వినయ విధేయ రామ టీమ్ తాజాగా ఒక కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది.. ఈ పోస్టర్‌లో చరణ్‌తోపాటు తన కుటుంబ సభ్యులంగా సంప్రదాయ దుస్తుల్లో కళకళలాడుతున్నారు.. ప్రశాంత్ , రవివర్మ, ఆర్యన్ రాజేష్, మధు నందన్, స్నేహ, అనన్య, హిమజ తదితరులు ఉన్నారు.. ట్రెడిషనల్ డ్రెస్సుల్లో ఉన్నారంటే ఖచ్చితంగా ఏదో పండుగను జరుపుకుంటూ కుటుంబ సభ్యులతో ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారని అనుకోవాలి.. కాగా ఈసినిమా ప్రోమోస్‌లో మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ను మాత్రమే చూపించకుండా కుటుంబాన్ని హైలెట్ చేస్తున్నారంటే బోయపాటి ఈసినిమాలో స్ట్రాంగ్ ఫ్యామిలీ డ్రామాను కూడ చూపిస్తున్నట్టే లెక్క.. ఈసినిమా ఈనెల 11న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



'మిస్టర్ మజ్ను'

అఖిల్ హీరోగా శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర ఎల్ఎల్‌పి పతాకంపై తొలిప్రేమ ఫేం వెంకీ అట్లూరి దర్శకత్వంలో భారీ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న మిస్టర మజ్ను ..ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ చివరి దశలోఉంది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి జనవరి 25న విడుదలచేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.. ఇటీవల ఈచిత్రానికి సంబంధించి విడుదలైన ఏమనదో.. ఏమైనదో.. పలుకు పరచినట్టు.. సాంగ్‌కు చాలా మంచి స్పందన వచ్చింది.. కాగా ఈనెల 2న (బుధవారం) సాయంత్రం 6 గంటలకు నూతన సంవత్సర కానుకగా టీజర్‌ను విడుదల చేయనునానరు.. అఖిల్ సరసన నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది..



న్యూ ఇయర్ వేడుకల్లో సెలబ్రిటీలు










విరుష్క కొత్త సంవత్సరం వేడుక




టీం ఇండియా కెప్టెన్ కోహ్లీ, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్కశర్మ పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. పెళ్లైనప్పటి నుంచి వీరిద్దరూ జీవితాన్ని ఎంజాయ్ చేస్తూ ఉన్నారు. తాజాగా ఆస్ట్రేలియా వన్డే టెస్టు సిరీస్‌కోసం అక్కడ ఉన్న కోహ్లీ అక్కడ మరపురాని విజయాలను , రికార్డులను తన ఖాతాలో వేసుకు న్నాడు.. ఈ నేపథ్యంలో కొత్తసంవత్సరం వేడుకలను అక్డక జరుపుకున్నారు. అనుష్క కూడ అక్కడకు వచ్చింది. సిడ్నీ నగర వీధుల్లో ఈ జంట విహరించి కొత్త సంవత్సర వేడుకను జరుపుకుంది.. వీరిద్దరూ చాలా క్లోజ్‌గా ఉన్న ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్‌చేసి తమ అభిమానులకు న్యూఇయర్‌గ్రీటింగ్స్ చెప్పింది ఈజంట.. తాజాగా ఈ ఫొటో వైరల్ అవుతోంది.

న్యూ ఫొటోషూట్: శ్రద్ధాదాస్



డాక్టర్ రాజశేఖర్ 'కల్కి' ఫస్ట్‌లుక్


డాక్టర్ రాజశేఖర్ హీరోగా , అ..వంటి విలక్షణమైనచిత్రాన్ని తెరకెక్కించిన విలక్షణయువ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్నచిత్రం కల్కి.. శివానీ , శివాత్మ మూవీస్ బ్యానర్ సమర్పణలో హ్యాపీ మూవీస్ పతాకంపై రూపొందుతున్న ఈచిత్రానికి సి.కల్యాణ్, శివానీ రాజశేఖర్, శివాత్మిక రాజశేఖర్ నిర్మాతలు. ఈచిత్రంలో ఆదాశర్మ, నందితా శ్వేత, స్కార్లెట్ విల్సన్ హీరోయి న్లుగా నటిస్తున్నారు. అశుతోష్ రానా, నాజర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. 1983 బ్యాక్‌డ్రాప్‌లో సినిమా కథాంశం సాగుతుంది.. ఈసినిమా ఫస్టలుక్‌ను నూతన సంవత్సరం సందర్భంగా విడుదల చేశారు.



రవిబాబు కొత్త-చిత్రం

నూతన సంవత్సర కానుకగా విభిన్నచిత్రాల దర్శకుడు , నటుడు రవిబాబు తన కొత్త చిత్రాన్నిప్రకటించారు. ఈచిత్రానికి 'ఆవిరి' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. కొత్త సంవత్సరం కానుకగా కాన్సెప్ట్ పోస్టర్‌ను విడుదల చేశారు. విభిన్నంగా ఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచ నాలు పెంచేసింది.. ఇది ఒక ఆఫ్ బీట చిత్రమని, త్వరలోనే చిత్రం వివరాలను , నటీనటులను ప్రకటిస్తానని తెలిపారు. ఫ్లయింగ్ ఫ్రాగ్స్ బ్యానర్‌పై రవిబాబు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.





మోడీ బయోపిక్


ప్రధాని మోడీ బయోపిక్ తెరకెక్కు తుందని వార్తలొస్తున్న సంగతి తెలిసిందే.. పలువురు దర్శకులు సంచలనాల మోడీ జీవితాన్ని తెరకెక్కించాలనే ఆసక్తి చూపుతున్నారంటూ ప్రచారం కూడ జరిగింది.. తాజాగా ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ఒమంగ్ కుమార్ పూర్తి క్లారిటీతో ఈ బయోపిక్ కోసం రెడీ అవుతున్నారని తెలిసింది.. ప్రస్తుతం స్క్రిప్ట సిద్ధమై ప్రీప్రొడక్షన్ వర్క్‌సాగుతోంది.. ఈ నెలలో కొత్త సంవత్సర కానుకగా ఈచిత్రాన్ని ప్రారంభిస్తారని తెలిసింది.. అయితే మోడీ పాత్రలో ఎవరు నటిస్తారు? అంటే గ్రేట్ యాక్టర్ రక్తచరిత్ర ఫేం వివేక్ ఒబెరాయ్ మోడీగా నటిస్తున్నారని చెబుతున్నారు.. ఒబెరాయ్‌తో ప్రస్తుతం చర్చలు సాగుతున్నాయి. ఒమంగ్ కుమార్ అందుకు సంబంధించిన మంతనాలు సాగిస్తున్నారని తెలిసింది.. అధికారికంగా ప్రాజెక్టును కన్ఫార్మ్ చేయాల్సి ఉంది..

'రామ సక్కని సతీ'

ఇంద్ర, సుకృత వాగ్లేజంటగా శ్రీహర్ష మండల తెరకెక్కిస్తున్న చిత్రం 'రామ చక్కని సీత'.. ఇంద్ర ఈచిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నాడు.. మహాకవి వాల్మీకి రాసుకున్న రామాయణం నిజం అయతే తన కథ కూడ నిజమే అనిఅంటున్నారు



దర్శకుడు శ్రీహర్ష మండ,,, ఆయన తెరకెక్కిస్తున్న ఈచిత్రం ఇప్పటికే 80శాతం షూటింగ్ పూర్తిచేసుకుంది..క్రొకోడైల్ క్రియేషన్స్, లియో సెల్యులాయిడ్స్ బ్యానర్లపై విశాలక్ష్మి మండ, జిఎల్ ఫణికాంత్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సినిమా ఆద్యంతం వినోదాత్మకంగా అన్ని వర్గాలను ఆకట్టుకునేలా ఉంటుందని దర్శక, నిర్మాతలు తెలిపారు. జనవరి 1 నూతన సంవత్సరం కానుకగా ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.



'కెఎస్100'

చంద్రశేఖరా మూవీస్ పతాకంపై ఇంటర్నేషనల్ మోడల్స్ సమీర్ ఖాన్, శైలజ హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ వెంకట్‌రెడ్డి కెఎస్ 100 అనేచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి షేర్ దర్శకుడు.. చిత్రీకరణ పూర్తయింది.. దర్శకుడు మాట్లాడుతూ, ఈచిత్రం టైటిల్‌కు తగ్గట్టుగానే వైవిధ్యమైన కంటెంట్‌తో తెరకెక్కుతున్న చిత్రమన్నారు. హారర్, సస్పెన్స్, థ్రిల్లర్, రొమాంటిక్ జోనర్స్‌లో ఆడియెన్స్‌ను ఇన్‌స్పైర్ చేసేలా తీశా మన్నారు. యూత్‌ను, లేడీస్‌ను ఆకట్టుకునే అంశాలుం టాయ న్నారు. గోవా, హైదరాబాద్, మహారాష్ట్రలోని హిరంబుల లోని లొకేషన్లలో షూటింగ్ చేయటం జరిగిం దన్నారు.. ఇంటర్నేషనల్ మోడల్‌సను లీడ్ రోల్స్‌లో పరిచయం చేస్తున్నా మన్నారు.చాలామంది మోడల్స్ ఈసినిమాలో పనిచేయటం తెలుగులో ఇదే తొలిసారిగా చెప్పారు. త్వరలో సినిమాను రిలీజ్ చేయనున్నట్టు తెలిపారు.



సైటెక్

వార్త, విజయవాడ, బుధవారం 2 జనవరి 2019

సరికొత్త మొబైల్ యాప్‌లు

మొబైల్ యాప్.. స్మార్ట్‌ఫోన్ ఉన్నవారందరికీ ఇదో అవసరం. ఎంత ఖరీదైన స్మార్ట్‌ఫోన్ ఉన్నా.. అందులో యాప్స్ లేకపోతే ఉపయోగమే లేదు. స్మార్ట్‌ఫోన్‌ని ఇంకా స్మార్ట్‌గా ఉపయోగించాన్నా, పొందాల్సిన సేవల్ని ఇంకా సులభతరం చేయాలన్నా ఫోన్‌లో యాప్స్ ఉండాలి. ప్లేస్టోర్‌లో లక్షలాది యాప్స్ ఉంటాయి. రోజూ కొన్ని వేల కొత్త యాప్స్ వచ్చి చేరుతుంటాయి. వాటిలో బాగా పేరు తెచ్చుకునే యాప్స్ కొన్నే.




డ్రాప్స్: ప్రపంచంలోని ప్రముఖ భాషల నుంచి మాండలికాల వరకు 31 భాషల్ని డ్రాప్స్ యాప్‌లో నేర్చుకోవచ్చు. చిన్న చిన్న గేమ్స్ ద్వారా వినోదం పొందడంతో పాటు భాష నేర్చుకోవచ్చు.

గూగుల్ పే: గూగుల్ రూపొందించిన డిజిటల్ వాలెట్ ఇది. ఆండ్రాయిడ్ ఫోన్స్, ట్యాబ్లెట్స్, వాచెస్ ద్వారా పేమెంట్స్ చేయవచ్చు. ఈ సర్వీస్ భారతదేశంతో పాటు 28 దేశాల్లో అందుబాటులో ఉంది.

పబ్‌జీ: టెన్‌సెంట్ గేమ్స్‌తో కలిసి పబ్‌జీ కార్స్ రూపొందించిన బ్యాటిల్ రాయల్ గేమ్ ఇది. ఎక్కువగా డౌన్‌లోడ్ చేసిన గేమ్‌గా రికార్డ్ సృష్టించింది.

టిక్‌టాక్: చిన్న చిన్న ఫన్నీ వీడియోలు రికార్డ్ చేయడానికి ఉపయోగపడే యాప్ ఇది. ఇటీవల కాలంలో యూత్‌లో బాగా పాపులర్ అయింది. గతంలో మ్యూజికల్.లై పేరుతో అందరికి బాగా తెలుసు. టిక్ టాక్ పేరుతో ఇండియాలో సూపర్ హిట్టయింది.



స్నాప్‌స్పీడ్: ఇది పాత యాప్ అయినా.. ఈ ఏడాదిలో టాప్‌లో నిలిచింది. ఇమేజ్ ఎడిటర్ యాప్‌లో వందలాది టూల్స్ ఉంటాయి. ఫొటోలను ఎలాగైనా మార్చుకోవచ్చు.

ఫోర్ట్‌నైట్: ఇది కూడా వార్‌గేమ్. ఎపిక్ గేమ్స్ సంస్థ తయారుచేసిన గేమ్ 'సేవ్ ద వాల్డ్', 'బ్యాటిల్ రాయల్' పేరుతో రెండు వర్షన్లు ఉన్నాయి. ఈ గేమ్ ప్లేస్టోర్‌లో లభించకపోయినా నేరుగా వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

షేర్ ఇట్: భారతదేశంలో ఎక్కువగా డౌన్‌లోడ్ చేసిన యాప్స్‌లో షేర్ ఇట్ 5వ స్థానంలో ఉంది. ఎంత పెద్ద ఫైల్ అయినా వేగంగా ట్రాన్స్‌ఫర్ చేయగలదు. షేర్ ఇట్ యాప్.

టిండర్: ఇండియాలో ఇటీవల విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న డేటింగ్ యాప్ ఇది. టిండర్ గోల్డ్ పేరుతో సబ్ స్క్రిప్షన్ సర్వీస్ కూడా ఉంది. ఆసియాలోనే టిండర్‌కు అతిపెద్ద మార్కెట్ ఇండియానే.

యూసీ బ్రౌజర్: అలీబాబాకు చెందిన ఈ యాప్ ఇండియాలో పాపులర్ బ్రౌజర్ యాప్‌గా పేరు తెచ్చుకుంది. లోక్ మొబైల్ బ్రౌజర్ మార్కెట్‌లో 44శాతం యూసీ బ్రౌజర్‌దే. డేటా తక్కువగా వినియోగించడం ఈ యాప్ ప్రత్యేకత.

డిజిటల్ ఫ్రేమ్



గోడకు తగిలించే వాల్ హ్యాగింగ్స్‌లో నచ్చిన పెట్టుకుంటే దాన్ని తీసేసేవరకూ అందులో ఒకే బొమ్మ ఉంటుంది. కానీ డిజిటల్ యుగంలో ఫ్రేములూ టెక్నాలజీని అందిపుచ్చుకుంటాయి. ఎలక్ట్రానిక్ పరికరాలతో అనుసంధానమై నచ్చిన ఫొటోను మార్చుకునేలా రూపొందుతున్నాయి. అలాంటి వాటిలో కళాకారుల కుంచె నుంచి జాలువారిని చిత్రాల కోసమే ప్రత్యేకంగా తయారైన డిజిటల్ ఫ్రేమ్ 'కాన్వియా స్మార్ట్ ఆర్ట్ డిస్‌ప్లే' నిజమైన పెయింటింగ్‌ను ఈ డిజిటల్ ఫ్రేములోకి అప్‌లోడ్ చేస్తే లియోనార్డో డవించి గీసిన మోనాలిసా పెయింటింగ్‌ను గోడకు తగిలించుకునేన్నట్లు కనిపిస్తుంది. ఆప్



సాయంతో ఇందులో కూడా మనకు నచ్చిన పెయింటింగ్‌లను మారుస్తూ ఉండవచ్చు.

రచనలకు ఆహ్వానం

సైటెక్ పేజీలో ప్రచురణకుగాను శాస్త్ర, సాంకేతిక రంగాలు, ఆధునిక టెక్నాలజీ, వివిధ సాంకేతిక కోర్సులకు సంబంధించిన వ్యాసాలు, పరిశోధనలను రచయితలు పంపవచ్చు, చిరునామా:ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.


ఇ మెయిల్: features@vaartha.com

కదలకుండానే కంట్రోల్



దుప్పటి ముసుగు తీయకుండానే వేడి నీళ్ల స్నానానికి గీజర్ ఆన్ అయితే బాగుంటుంది కదూ.. చలి ఎక్కువగా అనిపించినప్పుడు లేవకుండానే ఫ్యాన్ ఆఫ్ చేస్తే ఆ హాయే వేరు. ఇవన్నీ టీపీ లింక్ స్మార్ట్ ప్లగ్‌తో సాధ్యమే. వై-ఫై నెట్‌వర్క్‌కి అనుసంధానమై పనిచేస్తుంది. ప్రత్యేక యాప్‌తో ప్లగ్‌కి అనుసంధానమై ఉన్న అన్నింటినీ కంట్రోల్ చేయొచ్చు. ఒకవేళ అమెజాన్ అలెక్సా వాయిస్ అసిస్టెంట్‌ని వాడుతున్నట్లయితే ప్లగ్‌ని మాటలతోనే కంట్రోల్ చేసే వీలుంది.

తెరల్ని తాకుతూ..



చూడ్డానికి ఇవి మామూలు చేతి తొగుడుగుల్లానే కనిపిస్తాయి. కానీ, స్మార్ట్‌గా పనిచేస్తాయన్నమాట. స్మార్ట్‌ఫోన్, ట్యాబ్లెట్ల వంటి వాటి తెరలను తాకటానికి వీలుకల్పిస్తూనే చేతులను వేడిగా ఉంచుతాయి. దీనికి కారణం చివర్లోని ఉన్నిలో ఉన్న విద్యుత్వాహక పోచలే. మధ్య చూపుడు వేళ్లకే ఈ ప్రత్యేక వెసులుబాటు ఉంది. ఆ రెండు వేళ్లతో తెరల్ని తాకుతూ పని చేసుకోవచ్చు.

స్పీకర్ గడియారం



రోడ్డుమీద నడుచుకుంటూ వెళుతున్నారు. ఫోన్ వచ్చింది. కాల్‌లిఫ్ట్ చేయాలంటే ఇప్పుడు స్మార్ట్ వాచీ అక్కర్లేదు. యాపిల్ వాచ్ 3 ద్వారా ఆ లోటు తీరిపోయిందనే చెప్పవచ్చు. ఇందులో ఉండే ఈ సిమ్‌తో ఫోన్ మాట్లాడుకోవచ్చు. నెట్ కనెక్ట్ చేసుకోవచ్చు. ఈ వాచీ వెంట ఇక స్మార్ట్‌ఫోన్ ఉండనక్కర్లేదు. యాపిల్ వాచ్ సిరీస్ 4 కూడా లుక్ పరంగా కొత్తగా ఉంటుంది. ఇందులో లౌడఖ్ స్పీకర్, మైక్ ఫీచర్లు మాట్లాడుకోవడానికి మరింత వెసులుబాటు కల్పిస్తాయి.

అంతేకాదు, ఎంత గందరగోళంలో ఉన్నా, ఎదుటివ్యక్తి గొంతు చాలా స్పష్టంగా వినిపించేలా ఇందులో ఏర్పాటు చేశారు. ఒకవేళ వాచీని పొగొట్టుకుంటే ఆటోమెటిక్‌గా ఎమర్జెన్సీ నంబర్‌కి కాల్ వెళుతుంది.

ప్రొజెక్టర్ ఎలా పనిచేస్తుంది?



సినిమా హాళ్లలో రీలు నుంచి తెర మీద బొమ్మపడేలా చేయడానికి ప్రొజెక్టర్‌ను ఉపయోగిస్తారు. ప్రొజెక్టర్‌లో కాంతిని కలిగించే సాధనం (బల్బు), కాంతిని ప్రతిబింబించే పలక, కండెన్సర్‌లెన్స్ ప్రొజెక్టర్ లెన్స్ ఉంటాయి.

తెరపై బొమ్మలు పడాలంటే శక్తిమంతమైన కాంతి కావాలి. కాబట్టి 1000 వాట్ల టంగ్‌స్టన్ ఫిలమెంట్ ఉన్న బల్బులను వాడతారు. బల్బు వెనుక భాగంలో కాంతిని పరావర్తం చెందించే రిఫ్లెక్టర్లను ఉంచుతారు. దీనివల్ల బల్బు నుంచి వచ్చిన కాంతి మొత్తం స్లైడ్ లేదా ఫిల్మ్ మీద పడుతుంది.



పరావర్తనం చెందిన కాంతి కండెన్సర్‌లెన్స్ మీద పడుతుంది.


కండెన్సర్ లెన్స్‌లో రెండు కుంభాకార దర్పణాలు ఉంటాయి. వీటిలో ఎత్తుగా ఉండే భాగాలు రెండూ ఒకేవైపు ఉండేలా అమరుస్తారు.

కండెన్సర్ లెన్స్ కాంతిని ఫిల్మ్ మీదికి ప్రసారం చేస్తుంది. దీనివల్ల ఫిల్మ్‌మీద ఉన్న ప్రతిబింబంలో తళుకు వస్తుంది. కాంతికిరణాలు తలకిందులుగా ఉన్న ఫిల్మ్‌పై పడి ప్రొజెక్టర్ లెన్స్ మీద పడతాయి. ఈ లెన్స్ వల్ల ప్రతిబింబం పెద్దగాలి కనిపిస్తుంది. ఈ విధంగా చలనచిత్రం ప్రదర్శితమవుతుంది.

బులియన్ ధరలు

	1 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32000	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	30120	30440
వెండి .999 (కేజి)	39570	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31990	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	30110	30420
వెండి .999 (కేజి)	39568	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	31980	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39572	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32010	32340
22 క్యారెట్లు (10గ్రా)	30130	30460
వెండి (కేజి)	39567	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	39570	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	31560	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39570	41528

బ్యాంకింగ్ మోసాలకు 2018 చిరునామా!



న్యూఢిల్లీ, జనవరి 1: బ్యాంకుల్లో మోసాలకు 2018 సంవత్సరం చిరునామాగా నిలిచింది. బ్యాంకుల్లో గత ఆర్థికసంవత్సరంలో మోసాలద్వారా బ్యాంకులు రూ.41,168 కోట్లు నష్టపోయాయి. అంతకుముందు సంవత్సరం కంటే ఈ మోసాలు 72శాతం పెరిగాయి. అంతకుముందు ఏడాది కేవలం 23,934కోట్లు నష్టపోతే ఈ ఏడాది సుమారుగా రెట్టింపు మొత్తం నష్టపోయిన రిజర్వుబ్యాంకు గణాంకాలే చెపుతున్నాయి. అలాగే మోసం కేసులు కూడా 5076 నుంచి 5917కి పెరిగాయి. నిర్వహణ సామర్థ్యలోపం వల్లనే ఎక్కువ మోసాలు జరిగాయని, కొంత మంది కుమ్మక్కు కావడంవల్ల కూడా 90శాతం ఎక్కువగా రుణ పోర్టుఫోలియోల్లోనే ఉన్నట్లు తేలింది కరెన్సీ మార్పిడి లావాదేవీలు, డిపాజిట్ ఖాతాలు, సైబర్ కార్యకలాపాలు వంటివి ఎక్కువ మోసాల్లో ఉన్నాయి. ఆస్తిఅప్పులపట్టీలపరంగా మోసాలు ఏటికేడాది 633 కోట్ల నుంచి పెరిగి రూ.16,288 కోట్లకు చేరాయి. సైబర్‌మోసాలు 159శాతం పెరిగి 42 కోట్ల నుంచి 110 కోట్లం హపాయలకు చేరితే అడ్వాన్సుల్లో మోసాలు కూడా 9.7శాతం పెరిగి 20,561 కోట్ల నుంచి 22,559 కోట్లకు పెరిగాయి. ఇక డిపాజిట్లలో మోసాలు మాత్రం తగ్గాయి. 49శాతం తగినట్లు తెలుస్తోంది. 903 కోట్ల నుంచి రూ.457 కోట్లకు తగ్గించగలిగాయి. ఇక విదేశీ కరెన్సీ మార్పిడి లావాదేవీల్లో మోసాలు కూడా 35శాతం తగ్గాయి.

రూ.5917 కేసులతో రూ.41వేల కోట్ల నష్టం

2201 కోట్ల నుంచి 1426 కోట్లకు తగ్గించగలిగాయి. ఎక్కువ మొత్తాలున్న కేసుల్లోనే మోసాలు ఎక్కువ జరిగాయి. జ్యుయెలరీ రంగంలో ఎక్కువ మోసాలు జరిగాయి. 50 కోట్లు ఆపైబడిన మోసాలు ఈ రంగంలోనే ఎక్కువ ఉన్నాయి. 80శాతం మోసాలు ఈ ఏడాది ఈ రంగంలోనే ఉన్నట్లు బ్యాంకింగ్ రంగం అంచనావేసింది. లక్ష రూపాయలుకుపైబడిన మోసాలు 93శాతంగా నిలిచాయని అంచనా. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో లక్షకుపైబడిన రుణమోసాలుంటే ప్రైవేటురంగ బ్యాంకులు 6శాతం వాటాతో ఉన్నట్లు ఆర్‌బిఐ నివేదిక వెల్లడించింది. ఎక్కువశాతం మోసాలు కరెంటుఖాతాలు ప్రారంభించి చేస్తున్నట్లు అంచనా. బ్యాంకులనుంచి ఎలాంటి ఎన్‌ఒసిలు లేకుండానే అనుమతిస్తుండటంతో ఇవి మరింత పెరిగాయి. థర్డ్ పార్టీ సంస్థలు సర్టిఫికేట్లు జారీచేస్తున్నాయి. ఇక రుణగ్రస్తులు తీసుకున్న మొత్తాలను ఇతర అవసరాలకు బదలాయించడం కూడా కొంత కారణం అవుతున్నది. అసోసియేటెడ్, డొల్ల కంపెనీల ద్వారా బదలాయింపు ఎక్కువ జరుగుతున్నట్లు ఆర్‌బిఐ గుర్తించింది. మోసం జరిగినట్లు తొలినాళ్లలోనే గుర్తించకపోవడం కూడా బ్యాంకింగ్ రంగమోసాలకు ఎక్కువ కారణాలవుతున్నట్లు ఆర్‌బిఐ విశ్లేషించింది.

ఏడాది చివరిలో అమెరికా మార్కెట్ల జోరు!

ముంబై, జనవరి 1: పరిమిత లావాదేవీల మధ్య 2018 చివరి రోజు అమెరికా స్టాక్ మార్కెట్లు జోరందుకున్నాయి. సోమవారం 31న డోజోన్స్ 265పాయింట్లు పెరిగి 23,327కు చేరగా, ఎస్‌అండ్‌పి 21 పాయింట్లు పెరిగి 2507వద్ద ముగిసింది. నాస్‌డాక్ కూడా 51 పాయింట్లు పెరిగి 6,635 వద్ద నిలిచింది. బ్లూచిప్స్ బోయింగ్, కేటర్‌పిల్లర్ భారీగా పెరగడంతో మార్కెట్లకు బలమొచ్చినట్లు నిపుణులు పేర్కొన్నారు. 2008లో ఆర్థిక సంక్షోభం చెలరేగాక తిరిగి 2018లో అమెరికా స్టాక్ మార్కెట్లు అత్యధిక నష్టాలు నమోదు చేసుకోవడం విశేషం. అమెరికా, చైనా మధ్య వాణిజ్య వివాదాలు, ఫెడ్ వడ్డీరేట్ల పెంపు, కార్పొరేట్ పనితీరు మందగించనున్న అంచనాలు గతేడాది షేర్లలో భారీ విక్రయాలకు కారణమైనట్లు నిపుణులు పేర్కొంటున్నారు. డిసెంబరు షాక్: గతేడాది ముఖ్యంగా డిసెంబరు నెలలో అమెరికా స్టాక్ మార్కెట్లు భారీ అమ్మకాలఒత్తిడిలో ఉన్నాయి. ప్రపంచ మహామాంద్యం తర్వాత డోజోన్స్, ఎస్‌అండ్‌పి, నాస్‌డాక్ 9శాతం



చొప్పున క్షీణించాయి. 2018లో సాధించిన గరిష్టం నుంచి నాస్‌డాక్, ఎస్‌అండ్‌పి 20శాతం పైగా పతనమయ్యాయి. దీంతో అమెరికా స్టాక్ మార్కెట్లు బేర్‌ట్రెండ్‌లోకి ప్రవేశించినట్లు పలువురు విశ్లేషకులు అభిప్రాయపడిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఫాంగ్ షేర్లలో అమ్మకాలు ఎస్‌అండ్‌పి, నాస్‌డాక్‌లను దెబ్బతీసినట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఫేస్‌బుక్, అమెజాన్, అల్ఫాబెట్, ఆపిల్, నెట్‌ఫ్లెక్స్ డీలాపడ్డాయి. కాగా, కొత్త ఏడాదిలో వాణిజ్య వివాదాలు, ఫెడ్‌రేట్ల పెంపు, యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ తప్పుకోవడం వంటి సమస్యలు సద్దుమణుగుతాయని ఇన్వెస్టర్లు ఆశిస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఆసియా సెలవుల్లో: సోమవారం యూరోపియన్ స్టాక్ మార్కెట్లలో బౌన్స్‌బ్యాక్ అయ్యాయి. ఫ్రాన్స్ 1.1శాతం లాభపడగా, యూకే నామమాత్రంగా క్షీణించింది. జర్మనీ మార్కెట్‌కు సెలవు. ఇక ఆసియాలో అన్ని మార్కెట్లూ సెలవుల్లో కొనసాగుతున్నాయి.

యాక్సిస్ బ్యాంకు కొత్త సిఎండిగా అమితాబ్‌చౌదరి

ముంబై, జనవరి 1: ప్రైవేట్ రంగ ప్రముఖ బ్యాంకు యాక్సిస్ బ్యాంకు కొత్త సిఎండిగా అమితాబ్ చౌదరి (54) బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు బ్యాంకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఈ వార్తను అందించింది. డిసెంబరు 31 ప్రస్తుత సిఎండి శిఖా శర్మ బాధ్యతల నుంచి వైదొలగిన నేపథ్యంలో బ్యాంకు ఈ నిర్ణయం తీసుకుంది. అమితాజ్ జనవరి 1, 2019నుంచి సిఇఒ, ఎండిగా అమితాజ్ వ్యవహరిస్తారని యాక్సిస్ బా ్యంకు తెలిపింది. జనవరి 1, 2019నుంచి 31డిసెంబరు 2021 వరకు మూడేళ్ల పాటు అమితాబ్ చౌదరిని మూడేళ్లపాటు ఆయన పదవీకాలంలో కొనసాగనున్నారు. 1987లో బ్యాంకు ఆఫ్ అమెరికాలో కరియర్ మొదలుపెట్టిన చౌదరి, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్‌కు సిఎండిగా పనిచేశారు. కాగా 2018మే నాటికి మూడవసారి బ్యాంకు సిఎండిగా ఆమె పదవీ కాలం ముగియనుండగా, నాలుగవ సారి కూడా ఎండీగా నియమించాలని యాక్సిస్ బ్యాంకు బోర్డు నిర్ణయించింది. అయితే భారీ నష్టాలు, నోట్ల రద్దు సమయంలో చట్టవిరుద్ధంగా పాత నోట్లను మార్చిన ఆరోపణల



నేపథ్యంలో శిఖాశర్మ పునర్నియామకంపై ఆర్‌బిఐ ప్రశ్నలు లేవనెత్తడంతో డిసెంబరు 31, 2018 నుంచి బాధ్యతల నుంచి తప్పుకోనున్నట్లు ఏప్రిల్‌లో శిఖాశర్మ ప్రకటించారు. అయితే సిఎండిగా యాక్సిస్ బ్యాంకు అమితాజ్ చౌదరిని గత ఏడాది సెప్టెంబరులో ప్రకటించిన సంగతి విదితమే.

లాభాలు / నష్టాలు

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
ఎసిసి	1508.10	1.92
అంబుజాసిమెంట్స్	225.10	1.88
టెక్‌మహీంద్రా	723.15	1.28
బయోకాన్	629.05	1.33
ఎన్‌ఎండిసి	96.85	1.41
భెల్	73.10	1.46
టాటాస్టీల్	521.05	1.60
హిండాల్కో	226.65	1.21
గెయిల్‌ఇండియా	360.30	1.12
ఇన్ఫోసిస్	658.95	0.30
ఎస్‌బిఐ	295.90	0.37

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

వక్రాంగీ	33.30	-3.34
పిసిజ్యుయెల్లరీ	86.20	-1.82
ఆయిల్‌ఇండియా	174.80	-1.69
భారతిఎయిర్‌టెల్	312.50	-1.28
నాట్కోఫార్మా	680.05	-0.48
మారుతిసుజుకి	7465.50	-0.53
ఎన్‌టిపిసి	149.05	-0.53
డాబర్‌ఇండియా	430.65	-0.60
కోల్‌ఇండియా	240.75	-0.64
యాక్సిస్‌బ్యాంకు	619.90	-0.82
టిసిఎస్	1893.05	-0.16

ఏడు కెమెరాలతో నోకియా కొత్త ఫోన్

న్యూఢిల్లీ, జనవరి 1: మొబైల్ ప్రియుల కోసం రోజుకో కొత్త బ్రాండ్‌తో కొత్త కొత్త ఫోన్లు



పుట్టుకొస్తున్నాయి. అదేవిధంగా తాజాగా నోకియా నుంచి ఏడు కెమెరాలతో ఒక స్మార్ట్‌ఫోన్ వచ్చేస్తోంది. హెచ్‌ఎండి గ్లోబల్ బ్రాండ్ కింద తిరిగి స్మార్ట్‌ఫోన్ మార్కెట్లోకి అడుగుపెట్టిన నోకియా వినియోగదారుల కోసంఏడు కెమెరాలతో స్మార్ట్‌ఫోన్‌ను తీసుకొస్తోంది. ముందుగా లీకైన వీడియో అందించిన వివరాల ప్రకారం వెనక అయిదు కెమెరాలు, ముందు రెండు కెమెరాలు మొత్తం ఏడు కెమెరాలతో ఈ స్మార్ట్‌ఫోన్‌ను రూపొందించింది. దీంతో ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి డివైస్‌గా ఖ్యాతిని దక్కించుకోనుంది. నోకియా 9 ప్యూర్‌వ్యూ పేరుతో, ప్యూర్ డిస్‌ప్లే ప్యానెల్‌తో తీసుకొస్తున్నట్లు ఈ డివైస్ స్పెసిఫికేషన్లు విషయానికి వస్తే.. 5.9అంగుళా డిస్‌ప్లే, ఆండ్రాయిడ్ 9.0పై, క్వాల్కం స్నాప్‌డ్రాగన్ 845సాక్, 6జిబి ర్యామ్/ 128జిబి స్టోరేజ్, 8జిబి ర్యామ్/256జిబి స్టోరేజ్, ఫింగర్ ప్రింట్ డిస్‌ప్లే వంటి ఫ్యూచర్లు ఈ ఫోన్‌లో ఉన్నాయి.

పేటిఎంకు ఆర్‌బిఐ ఊరట!

న్యూఢిల్లీ, జనవరి 1: కొత్త సంవత్సరం ప్రారంభంలో పేమెంట్ సేవల సంస్థ పేటిఎంకు భారీ ఉపశమనం లభించింది. గత ఏడాది నిలిచిపోయిన బిజినెస్‌ను పునఃప్రాంభించేందుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఆమోదం తెలిపింది. ఈ వాలెట్లను తెరచుకునేందుకు, కొత్త వినియోగదారుల నమోదుకు అనుమతిచ్చింది. దీంతో తన బ్యాంకింగ్ సేవలను మరింత మెరుగుపరచడానికి సంబంధిత కస్టమర్ల కెవైసి ప్రాసెస్‌ను ప్రారంభించాలని ఆలోచిస్తోంది. వన్ 9 కమ్యూని



కేషన్స్, విజయ్ శేఖర్ శర్మ సహ యాజమాన్యంలోని పేటిఎంలో కెవైసి నిబంధనలు ఉల్లంఘనలు ఆరోపణలతో గత ఏడాది జూన్‌లో కొత్త వినియోగదారుల నమోదును ఆర్‌బిఐ ఆపివేసింది. అలాగే బ్యాంకు సిఇఒ రేణు సత్తిని తొలగించి, కొత్త సిఇఒ, ఎండిగా సతీష్ గుప్తా ఒక అనుభవజ్ఞుడైన బ్యాంకరు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో చీఫ్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. కాగా పేటిఎం పేమెంట్ బ్యాంకులో సుమారు 42మిలియన్ల ఖాతాలుండగా, 2019 చివరి నాటికి 100మిలియన్ల కస్టమర్లను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే పేటిఎం పేమెంట్స్ బ్యాంకులో సుమారు 42 మిలియన్ల ఖాతాలుండగా, 2019 చివరి నాటికి 100మిలియన్ల కస్టమర్లను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

కొత్త సంవత్సరంలో లాభాల బోణీ

బ్యాంకులు, ఆర్థికసేవల కంపెనీలే కీలకం

ముంబయి, జనవరి 1: మార్కెట్లుప్రారంభంలో కొంత అనిశ్చితిని ఎదుర్కొన్నప్పటికీ బెంచ్‌మార్క్ కీలకసూచీలు అన్నీ కూడా 0.5శాతం పెరిగాయి. కొత్త సంవత్సరం ప్రారంభం రోజుననే బ్యాంకింగ్, ఆర్థికరంగసేవల కంపెనీలు హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎస్‌బ్యాంకు, ఎస్‌బిఐ, ఐసిఐసిఐబ్యాంకులు లాభాల్లో పరుగులుతీసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 186.24 పాయింట్ల ఎగువన 36,254.57 పాయింట్లవద్ద స్థిరపడితే నిఫ్టీ 50సూచీ కూడా 47.55 పాయింట్ల ఎగువన 10,910.10 పాయింట్లవద్ద స్థిరపడింది. నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ఆర్థికసేవల సూచీలు రెండూ కూడా ఒకటిశాతం పైబడి పెరిగాయి. కొన్ని ఎంపికచేసిన ఆటో కంపెనీల షేర్లు కొంతమేర దిగువన ముగిసాయి. డిసెంబరు వాహన విక్రయాల డేటా విడుదలకావాల్సి ఉంది. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.08శాతం దిగువన ముగిసింది. స్మాల్‌క్యాప్‌సూచీ మాత్రం 0.41శాతం పెరిగింది. వివిధసూచీలపరంగా టెలికామ్ ఎక్కువగా రెండుశాతంపెరిగింది. టెలికామ్ 1.5శాతం ఫైనాన్స్, బ్యాంకెంక్స్ ఆయిల్ అండ్ గ్యాస్, ఐటి టెక్ సూచీలు లాభాల్లో ముగిసాయి. మెటల్స్, ఆటో, బేసిక్‌మెటీరియల్స్, ఎఫ్‌ఎంసిజి రంగాలు క్షీణించాయి. భారతి ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి, ఎస్బిఐ, బిపిసిఎల్, ఎస్‌బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులు అత్యధిక లాభాల్లో నడిచాయి. ఎంఅండ్‌ఎం, టాటాస్టీల్, హిందాల్కో, ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్, ఒఎన్‌జిసి వంటివి ఎక్కువ నష్టాలపాలయ్యాయి. ఇన్వెస్టర్లు తమ ఫోకస్‌మొత్తం కార్పొరేట్ ఆర్థికఫలితాలపైకి చూపించారు.

వచ్చే వారంనుంచేఇవి ప్రారంభం కానున్నాయి. మొదటి ఆరునెలల్లో కొంత అనిశ్చితి ఉంటుందని, 2019 సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రపంచ ఆర్థికవృద్ధిపై అనిశ్చితి నెలకొంది. సెన్సెక్స్, నిఫ్టీ రెండూ కూడా 5.91శాతం, 3.15శాతంచొప్పునపెరిగాయి. ఆర్థికరంగ మార్కెట్లు ఆసియా, యూరోప్‌లలో మంగళవారం శెలవు కావడంతో మూతపడ్డాయి. అమెరికా స్టాక్స్ ఈ ఏడాదిలో అత్యంత అధ్వాన్నంగా పనిచేసాయి. ఆర్థికరంగ సంక్షోభమే ఇందుకుకీలకంగా మారింది. ఎస్‌అండ్‌పి 500 సూచీలు నిలకడగా మారాయి. నాస్‌డాక్ తనమొదటి నాలుగురోజుల లాభాలను కుదించుకుంది. అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ చైనాతో ట్రేడ్‌డీల్‌కు వస్తారని అంచనా. ప్రభుత్వం ముడిచమురు, శుద్ధిచేసిన పామాయిల్ దిగుమతులపై సుంకంతగ్గించడంతో ఆకంపెనీల షేర్లు పెరిగాయి. రానిబాకీలు తగ్గుతుండటంతోప్రభుత్వరంగ బ్యాంకులు తగ్గుముఖం పట్టాయి.

బ్యాంక్ ఆఫ్ బరోడా 4శాతం, బ్యాంక్ ఆఫ్ ఇండియా 2శాతం, ఓరియంటల్‌బ్యాంక్ ఆఫ్ కామర్స్ రెండుశాత,ం పంజాబ్‌నేషనల్‌బ్యాంకు రెండుశాతం, యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మూడుశాతం చొప్పున పెరిగాయి. మహీంద్ర అండ్ మహీంద్ర నాలుగుశాతం దిగువన ముగిసింది. అమ్మకాలు తగ్గడమే ఇందుకుకీలతకం. అతుల్ ఆటో ఎగువ పరిమితిని అంటే 20శాతం చొప్పున పెరిగింది. 50శాతం విక్రయాల్లో వృద్ధిని నమోదుచేసింది. మొత్తం మీద కేలండర్‌సంవత్సరంలో మార్కెట్లు లాభాలదిశగానే బోణీచేసాయి.

కొత్త ఏడాదిలో దిగివస్తున్న పెట్రోల్ ధర

న్యూఢిల్లీ, జనవరి 1: కొత్త సంవత్సరంలో ఇంధన ధరలు మరింత తగ్గింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతుండడంతో గత కొన్ని రోజులుగా దేశంలో



పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరం మొదటిరోజున కూడా ఇంధన ధరలు మరికాస్త తగ్గాయి. దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర 19 పైసలు తగ్గి రూ.68.65గా ఉంది. లీటరు డీజిల్ ధర కూడా 20పైసలు తగ్గి 62.66గా నమోదైంది. ఇక ఆర్థిక రాజధాని ముంబైలో లీటరు పెట్రోల్ రూ.74.30, కోల్‌కతాలో రూ.70.78, చెన్నైలో రూ.71.23, హైదరాబాద్‌లో రూ.72.82గా ఉంది. అదేవిధంగా డీజిల్ విషయానికి వచ్చే, ముంబైలో లీటరు డీజిల్ రూ.65.56, కోల్‌కతాలో రూ.64.42, చెన్నై, రూ.66.15, హైదరాబాద్‌లో రూ.68.11గా ఉంది.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	92
డ్రెస్స్‌డ్	(Dressed)	114
విత్ స్కిన్	(with skin)	165
స్కిన్‌లెస్	(Skinless)	188

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	426	Hyderabad
నెక్ రేట్లు (2 - 1 - 2019)		NECC RATES
(రిటైల్ ధర రూ.4.80		(Retail Price Rs.4.80)
విజయవాడ	437	Vijayawada
గోదావరి	437	Godavari
విశాఖపట్నం	441	Visakha
వరంగల్	428	Warangal
చిత్తూరు	448	Chittoor
చెన్నై	455	Chennai
ముంబయి	481	Mumbai
న్యూఢిల్లీ	450	New Delhi
కోల్‌కతా	474	Kolkata
బెంగళూరు	440	Bangalore
నమక్కల్	435	Namakkal


యూకోబ్యాంకు అప్, ధనుకా డల్

ముంబై, జనవరి 1: కేంద్ర ప్రభుత్వం నుంచి యూకోబ్యాంకు రూ.3076 కోట్ల మేర తాజా పెట్టుబడులను సమకూర్చుకుంది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో దాదాపు 10 శాతం ర్యాలీతీసి రూ.22.25వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.23.5వద్ద గరిష్టాన్ని, రూ.21వద్ద కనిష్టానికి చేరింది. గత 30 రోజుల సగటు పరిమాణంతో పోలిస్తే ఇప్పటివరకూ ఈ షేరు 33 రెట్లు పెరిగింది. అదేవిధంగా గతేడాది నవంబర్‌లో బోర్డు అనుమతించిన మేరకు ఈక్విటీ షేర్ల బైబ్యాక్‌ను పూర్తిచేసినట్లు ధనుకా అగ్రిటెక్ తెలిపింది. బైబ్యాక్‌లో భాగంగా ధనుకా అగ్రిటెక్ షేరుకి రూ.550 మించకుండా 15 లక్షల షేర్లను కొనుగోలు చేసింది ఇందుకు రూ.83కోట్ల వరకూ ఖర్చుచేసింది. ఈ నేపథ్యంలో ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 2.5శాతం పతనమయి రూ.453వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.460వద్ద గరిష్టాన్ని, రూ.450వద్ద కనిష్టానికి చేరింది.

సిఎంఐ, సెంట్రమ్ కేపిటల్ జూమ్!

ముంబై, జనవరి 1: పతనదిశలో కొనసాగుతున్న మార్కెట్లలో ఓవైపు సిఎంఐ లిమిటెడ్, మరోపక్క సెంట్రమ్ కేపిటల్ షేరు ఇన్వెస్టర్లను ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో సిఎంఐ లిమిటెడ్ షేరు 2.35శాతం పెరిగి రూ.182వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.185.5వద్ద గరిష్టాన్ని, రూ.177.3వద్ద కనిష్టానికి చేరింది. ఇక సెంట్రమ్ కేపిటల్ షేరు కూడా 2.3శాతం పెరిగి రూ.36.3వద్ద ట్రేడవుతోంది. అనుబంధ సంస్థ సెంట్రమ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ద్వారా ఎల్‌అండ్‌టి ఫైనాన్స్‌కు చెందిన సప్లై చైన్ ఫైనాన్స్ బిజినెస్‌ను కైవసం చేసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ బిజినెస్ అసెట్ బుక్ విలువ రూ.650కోట్లుగా ఉన్నట్లు తెలియచేసింది. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ సెంట్రమ్ కేపిటల్‌లో ప్రమోటర్లకు 37.57శాతం వాటా ఉంది. ఢిల్లీ కేంద్రంగా కార్యకలాపాలు విస్తరించిన కేబుల్ తయారీ సంస్థ సిఎంఐ లిమిటెడ్ ఈస్ట్‌కోస్ట్ రైల్వేస్ నుంచి ఆర్డర్ పొందింది. కాడ్మియం కేటినరీ వైర్ సరఫరాకు దాదాపు రూ.107కోట్ల విలువైన ఆర్డర్ లభించినట్లు సిఎంఐ తెలియచేసింది. దీంతో ఈ షేరు జోరందుకుంది.

2019లో టాక్స్ సేవింగ్ మార్గాలివే



న్యూఢిల్లీ, జనవరి 1: నూతన సంవత్సరంలోకి వచ్చేశాం. 2019 సంవత్సరానికి స్వాగతం పలికాం. ఇక టాక్స్ విషయంలో జాగ్రత్తపడాల్సిన సమయం వచ్చేసింది. ఇప్పటినుంచే కరెక్ట్‌గా ప్లాన్ చేసుకుంటే మీ పన్నుల్ని అనుకున్నంత వరకు తగ్గించుకోవచ్చు. పన్ను ప్లానింగ్ అనేది రాత్రికి రాత్రి చేసేది కాదు. అది ఏడాది అంతా జరిగే ప్రక్రియ. కానీ చాలా మంది గడువు దగ్గరపడే వరకు వేచిచూస్తారు. చివరి నిమిషంలో కంగారు పడుతుంటారు. ఎంత ముందుగా టాక్స్ సేవింగ్స్ చేస్తే అంత మంచిది. మరి మీరూ ఈ ఏడాదికి సంబంధించి టాక్స్ సేవింగ్ మొదలుపెట్టలేదా? మరి ఆలస్యం చేయకుండా మీ పన్నుల్ని ఎలా ఆదా చేయాలో తెలుసుకోండి. లైఫ్ ఇన్స్యూరెన్స్ టర్మ్ ప్లాన్: మీకు తగిన జీవిత బీమా ఇప్పటివరకు తీసుకోలేదా? అయితే మీ కుటుంబం రిస్క్‌లో ఉన్నట్లే. టర్మ్ పాలసీ తీసుకుంటే ఎలాంటి ఇన్వెస్ట్‌మెంట్ బెనిఫిట్స్‌లేకుండా ఇన్స్యూరెన్స్ కవర్ మాత్రమే అందిస్తుంది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద రూ.1.5లక్షల వరకు పన్ను మినహాయింపు పొందవచ్చు. మీరు ఆఫ్‌లైన్‌లో టర్మ్‌పాలసీ తీసుకుంటే ఏజెంట్ ప్రమేయం ఉంటుంది కాబట్టి కొంత ఎక్కువ చెల్లించాలి. ఆన్‌లైన్‌లో తీసుకుంటే ప్రాసెస్‌వేగంగా ఉంటుంది. డబ్బు ఆదా అవుతుంది. ఇఎల్‌ఎస్‌ఎస్- టాక్స్ సేవింగ్ ఫండ్: ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ అనేది టాక్స్ సేవింగ్ మ్యూచువల్ ఫండ్ స్కీమ్. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద రూ.1.5లక్షల వరకు పన్ను మినహాయింపు పొందవచ్చు. అయితే ఇందులో లాక్-ఇన్ పీరియడ్ మూడేళ్లు ఉంటుంది. ఇఎల్‌ఎస్‌ఎస్ పెట్టుబడులపై రిటర్న్లు ఈక్విటీ మార్కెట్ పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. మ్యూచువల్ ఫండ్ కంపెనీలో కెవైసి పూర్తి చేసి ఉంటే ఆన్‌లైన్‌లోనే ఇఎల్‌ఎస్‌ఎస్ తీసుకోవచ్చు. సిప్ లేదా ఏక మొత్తంలో పెట్టుబడి పెట్టొచ్చు. పన్ను ఆదా చేయడానికి చివరినిమిషంలో అయితే ఏకమొత్తంలో పెట్టుబడి మంచిది. మూడేళ్ల తర్వాత ఇఎల్ ఎస్ఎస్ పై వచ్చే రిటర్న్లలో కేపిటల్ గెయిన్స్ టాక్స్ చెల్లించాల్సి ఉంటుంది.



టెక్‌స్టార్టప్‌లలో మహిళా పారిశ్రామికవేత్తల జోష్

న్యూఢిల్లీ, జనవరి 1: ఐదుగురు ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు స్థాపించిన టెక్‌స్టార్టప్‌లు గత ఏడాది కృత్రిమ మేధస్సు వినియోగించి బహుళసేవలు అందించినట్లు తేలింది. డిజిటల్‌రంగంలో ఉన్న వనరులను ఈ ఐదు టెక్‌స్టార్టప్‌లు సద్వినియోగం చేసుకున్నాయి. అంతేకాకుండా విభిన్న రంగాల్లో ఈ స్టార్టప్ మహిళా పారిశ్రామికవేత్తలు లాభాల్లో దూసుకువెళ్లారు. ప్లాప్ స్టార్టప్‌ను అనుష్కషెట్టి స్థాపించారు. కొత్తతరహా వినోదరంగం కేటగిరీలో డిజిటల్ స్టోరీ టెల్లింగ్ యాప్‌గా మార్చారు. సోషల్‌మీడియాపైనా, యాప్స్‌ద్వారాను ఎక్కువ సమయం గడుపుతున్న ఔత్సాహికులకోసం ఈ ప్లాప్ విశేష సేవలందిస్తోంది. ప్రస్తుతం కొన్ని స్టోరీలకు మొబైల్‌ఫోన్లలోని సొంతఫీచర్లు వైబ్రేషన్, బాక్‌లైట్స్ వంటి వాటిని స్పెషల్ ఎఫెక్ట్స్‌గా వినియోగిస్తున్నట్లు షెట్టి తెలిపారు. ప్లాప్ వినియోగదారులు ఎక్కువగా అభివృద్ధి చెందిన దేశాలనుంచే ఉన్నారు అమెరికా, జపాన్, న్యూజిలాండ్ దేశాలకు చెందినవారే ఎక్కువ మంది ఉన్నారు. వైశ్య కృత్రిమ మేధ ఆధారంగా ఏర్పాటుచేసిన ఈ స్టార్టప్‌ను టచ్‌కిన్ వృద్ధిచేసారు. మెడిటేషన్, శ్వాస, యోగ వంటిప్రక్రియలకు అనుబంధంగా పనిచేస్తోంది. వైశ్య టెక్‌స్టార్టప్ మ నిద్ర కార్యకలాపాలను సైతం ట్రాకింగ్ చేస్తుంది. సంస్థ కో ఫౌండర్ జో అగ్గర్వాల్ మాట్లాడుతూ ప్రస్తుతం 30దేశాల నుంచి మూడులక్షల మందికిపైగా విభిన్న వయసుల వారు కస్టమర్లుగా ఉన్నారు. వైశ్యాతో ఇప్పటివరకూ ఆరులక్షల మంది సంప్రదింపులు జరిపారు. 21 మంది కంపెనీకి లేఖలురాసి తమ జీవితాలను బాట్ కాపాడిందని చెపుతున్నారు. వైశ్య ద్వారా మానసిక వత్తిడిని తగ్గించుకోవచ్చని కూడా తేలిందన్నారు. గూగుల్ అసిస్టెంట్‌పై వైశ్య అందుబాటులోకి తెచ్చారు. ఇక అద్దెకు దుస్తులు ఆన్‌లైన్ మార్కెటింగ్‌కోసం ఫ్లైరోబ్‌ను ప్రారంభించారు. ఐఐటి బాంబే పట్టభద్రులు శ్రేయ మిశ్రా, ప్రణయ్ సురానా, తుషార్ సక్సేనాలు ప్రారంభించారు. ఫ్లైరోబ్ డిజైనర్‌వేర్‌ను మహిలలు, పురుషులకు దేశంలోని 15 నగరాల్లో అందిస్తోంది. ప్రస్తుతం ఐదులక్షల మంది వినియోగదారులున్నారు. ఐదులక్షల మంది తమ యాప్‌ను వాడుతున్నారని, నెలవారీ వెబ్‌సైట్‌ట్రాఫిక్ ఐదులక్షల మంది వరకూ ఉన్నట్లు తెలిపారు. ప్రపంచంలోని 17స్టార్టప్‌లలో ఒకటి మాదేనని ఆమె అన్నారు. గూగుల్ లాంచ్‌పాడ్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌కు కూడా తమ స్టార్టప్ ఎంపికయిందని చెప్పారు. ఇక ఇంక్లోవ్ దివ్యాంగులకోసం ప్రత్యేకించి ఏర్పాటు చేసారు. సంస్థ వ్యవస్థాపకురాలు కళ్యాణి ఖోణ మాట్లాడుతూ 2016 నుంచి ఇప్పటివరకూ 12 వేల జంటలను కలిపామని, 35వేల మంది చందాదారులున్నారని వెల్లడించారు. 14 నగరాల్లో 50 జంటలను కలిపే కసరత్తులు చేసామన్నారు. అంతేకాకుండా ఆటిజమ్ వంటి సమస్యలున్నవారికి పరిష్కారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇక ఎస్‌ప్రెస్సో ల్యాండ్స్ విలాసవంతమైన టెక్‌స్టార్టప్‌ను ఏర్పాటుచేసారు. స్మార్ట్ స్పీకర్స్ గూగుల్ హోమ్, అమెజాన్ అలెక్సా వంటి వాటి తరహాలోనే వాయిస్ యాప్‌గా పనిచేస్తున్నది. కంపెనీ వ్యవస్థాపకురాలు పల్లవిగుప్తా మాట్లాడుతూ భాసాప్రాతి పదికన అవసరమైతే తర్జుమాచేస్తుందని వెల్లడించారు. ప్రస్తుతం హోటళ్లలో పనిచేస్తోందని, ఢిల్లీఎన్‌సిఆర్ హోటల్ చైన్స్ హయత్ రీజెన్సి వంటివి రోసీట్‌హౌస్‌లలో వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. వెయ్యిమంది అతిదులు సగటున ఉన్నట్లు తెలిపారు. ఆండ్రాయిడ్, డెస్క్‌టాప్, ఐఓఎస్‌యాప్స్ సాయంతో తమ టెక్‌స్టార్టప్ మంచి పనితీరుతో ముందుకువెళుతున్నదని చెప్పారు.

ఐదు టెక్‌స్టార్టప్‌లతో అద్భుతాలు సృష్టించిన ఔత్సాహికులు

భారత్ విదేశీ రుణాల్లో భారీ క్షీణత

ముంబయి, జనవరి 1: భారత్ బాహ్యరుణ నిల్వలు 19.3 బిలియన్ డాలర్లు క్షీణించాయి. మొత్తం రుణ నిల్వల్లో 3.6శాతం తగ్గి 510.4 బిలియన్ డాలర్లకు చేరాయి. ఆరునెలల కాలంలో సెప్టెంబరు ముగిసేనాటికి వాణిజ్య రుణపరపనతి తగ్గడం, ప్రవాసభారతీయుల డిపాజిట్లుసైతం తగ్గడంతో బాహ్యరుణాలు తగ్గాయి. వాణిజ్యరుణాలు తగ్గిపోయాయి. బాహ్యరుణాలు లేదా విదేశీ రుణాలు విలువలపరంగా కూడా కొంత ఒత్తిడిపెంచాయి. అమెరికా డాలర్, ఇతర మేజర్ కరెన్సీలతో పటిష్టం అయినపుడు సహజంగానే ఒత్తిళ్లు పెరుగుతాయని ఆర్‌బిఐ వెల్లడించింది. రూపాయితోపాటు మేజర్ కరెన్సీల విలువలు పెరుగుదల కారణంగా లాభాలు 25.4 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక విలువల ప్రభావాన్ని మినహాయిస్తే భారత బాహ్యరుణపరపతి 6.1 బిలియన్ డాలర్లుగా ఉంది. మార్చి 2018 నాటికి విదేశీ రుణనిల్వలు 529.7 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వాణిజ్యరుణాలు ఎక్కువగా బాహ్య రుణవాటాలో ఉన్నాయి. 37.1శాతంగా ఉంది. ఆ తర్వాత ఎన్ఆర్ఐ డిపాజిట్లు 23.9శాతం వాటాతో ఉంటాయి. ఇక స్వల్పకాలిక జమలు 19.9శాతంగా ఉన్నట్లు ఆర్‌బిఐ వెల్లడించింది. సెప్టెంబరు చివరినాటికి దీర్ఘకాలికరుణం 406.1 బిలియన్ డాలర్లుగా ఉంది. రికార్డుస్థాయిలో క్షీణించింది. గత ఏడాది కంటే ఇపుడు 21.4 బిలియన్ డాలర్లు తగ్గిందని అంచనా. ప్రామాణిక కార్యాచరణప్రకారంచూస్తే దేశంలోని బాహ్యరుణ గణాంకాలు ఒకత్రైమాసికం వెనుకబడే ఉన్నాయి.

ఒకేసారి 19.3 బిలియన్ డాలర్లు తగ్గుదల



భారత విదేశీ రుణాల్లో ఎక్కువశాతం అమెరికా డాలర్ ఆధారిత రుణాలే ఎక్కువ ఉన్నాయి. సెప్టెంబరు చివరినాటికి 49.7శాతంగా ఉన్నాయి. ఆ తర్వాత రూపీ రుణాలు 36.1శాతం వాటాతో ఉంటే ఎస్‌డిఆర్‌ల వాటా 5.3శాతంగా ఉంది. జపాన్ యెన్ 4.7శాతంగాను, యూరో 3.2శాతంగాను ఉన్నాయి.

ఇల్లు కొనేవారికి సబ్సిడీ పొడిగింపు

న్యూఢిల్లీ, జనవరి 1: మొదటిసారి ఇల్లు కొనే వారికి ప్రభుత్వం ఒక శుభవార్త చెప్పింది. ఎంఐజి పథకంలో క్రెడిట్‌లింక్డ్ సబ్సిడీ స్కీమ్(సిఎల్ఎస్ఎస్)ను 2020 మార్చి 31వరకు పొడిగించింది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్‌పూరీ డిసెంబరు 31న ఈ శుభవార్త చెప్పారు. ఎంఐజి స్కీమ్‌లో సిఎల్ఎస్ఎస్ ప్రదర్శన, వృద్ధి బాగుందని, ఏడాది చివరినాటికి లక్ష మంది లబ్ధిదారలు ఈ స్కీమ్‌లో ఉంటారని ఆయన తెలిపారు.



ప్రధానమంత్రి ఆవాస యోజన కింద 68.7 లక్షలకుపైగా గృహాలకు ఆమోదం తెలిపింది. వాటిలో 37లక్షల గృహాలు నిర్మాణదశలో ఉండగా, 13.5లక్షల ఇళ్లు పూర్తయ్యాయి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మొత్తం రూ.3.85లక్షల కోట్ల పెట్టుబడుల్ని కేటాయించగా వాటిలో రూ.34,000కోట్లు ఇప్పటికే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు విడుదల చేశారు. మధ్యతరగతి గ్రూప్ వారికి క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ స్కీమ్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ 31 డిసెంబరు 2016లో ప్రకటించారు.

కార్పొరేట్ ఎన్‌సిడిల జారీతో రూ.29వేల కోట్ల సమీకరణ

న్యూఢిల్లీ, జనవరి 1: భారతీయ కంపెనీలు గత ఏడాది మొత్తంగా చూస్తే 29,300 కోట్ల రూపాయలు ఎన్‌సిడిల జారీ ద్వారా నిదులు సమీకరించాయి. ఎక్కువగా ఈ ఎన్‌సిడిలు రిటైల్ ఇన్వెస్టర్లకే జారీచేసాయి. బిజినెస్ తక్షణ అవకాశాలకోసం ఈ నిధులను ఉపయోగించారు. అయితే అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే ఈ నిధుల సేకరణ మరింతగాపెరిగింది. ఎన్‌సిడిలు రుణాలకు అనుసంధానమైన బాండ్లుగా ఉంటాయి. స్టాక్స్‌కింద బదిలీ చేసుకునేందుకు వీలుండదు. ఎక్కువ వడ్డీరేట్లు ఇస్తుంటారు. సెబీ గణాంకాలను చూస్తే ఎన్‌సిడిలద్వారా మొత్తం 29,394 కోట్లు సమీకరించాయి. అంతకుముందు సంవత్సరం కేవలం 9779కోట్లు మాత్రమే సేకరించాయి. ప్రభుత్వరంగ బ్యాంకులు కార్పొరేట్ రుణపరపతికి వెనుకంజవేస్తుండటంతో కార్పొరేట్‌రంగం బాండ్లమార్కెట్‌వైపు ఫోకస్ పెట్టింది. బ్యాంకు రేట్లు కంటే ఎక్కువ రాబడులు ఇస్తుండటంతో కార్పొరేట్లు ఎక్కువగా ఎన్‌సిడిలను జారీచేస్తూ నిధులు పెద్దమొత్తంలోనే సమీకరించుకోగలుగుతున్నట్లు డబ్ల్యుజిసి వెల్త్ సిఇఒ రాజేష్ చెరువు వెల్లడించారు. ఎన్‌సిడిలజారీద్వారా నిధులు సమీకరించిన వాటిలో ముత్తూట్‌ఫైనాన్స్, కొసమట్టం ఫైనాన్స్, శ్రేయి ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్, దేవాన్ హౌసింగ్ ఫైనాన్స్, జెఎం ఫైనాన్షియల్‌క్రెడిట్ సొల్యూషన్స్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ, ఇసిఎల్ ఫైనాన్స్, ఇండియా బుల్స్ కమర్షియల్‌క్రెడిట్, టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్, మణప్పురం ఫైనాన్స్, కెఎల్ఎం యాక్సివా ఫిన్‌వెస్ట్‌లు ఎన్‌సిడిలు జారీ చేసాయి. కొసమట్టం ఫైనాన్స్, శ్రీరామ్‌ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ, జెఎం ఫైనాన్షియల్ క్రెడిట్ సొల్యూషన్స్ రెండు పర్యాయాలు ఈ మార్గంలో నిధులు సమీకరించాయి. వ్యక్తిగతంగా దేవాన్ హైసింగ్ 10,945కోట్లు సేకరించింది. మూడువేలు కోట్లు సమీకరించాల్సినప్పటికీ పరిమితికి మించి సమీకరించింది. టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ 3373 కోట్లు సమీకరించింది. బేస్ సైజు రెండువేల కోట్ల కంటే అదనంగా సమీకరించింది.



దేశీయ ఆన్‌లైన్ సంస్థల పెట్టుబడులకు పరిమితి

న్యూఢిల్లీ, జనవరి 1: ఇ-కామర్స్ కంపెనీలకు విదేశీ ప్రత్యక్షపెట్టుబడుల నిబంధనలు, మార్గదర్శకాలను దేశీయంగా ఉన్న ఆన్‌లైన్ సంస్థలకు సైతం వర్తింపచేయాలని అఖిలభారత వర్తక సంఘాలసమాఖ్య (కైట్) వాణిజ్యమంత్రిత్వశాఖకు సూచించింది. దీనివల్ల వారు అనైతిక వ్యాపారానికి తావులేకుండా కట్టడిచేయగలిగినట్లవుతుందని సంస్థ వెల్లడించింది. వాణిజ్యమంత్రి సురేష్ ప్రభుకు కైట్ పాలకవర్గం ఈ మేరకు సమగ్ర లేఖను రాసింది. వెంటనే దేశీయ ఆన్‌లైన్ వ్యాపార విధానాన్ని ప్రకటించాలని కోరింది. మంత్రిత్వశాఖ ఇప్పటికే దేశీయ ఇ-కామర్స్ రంగంకోసం ప్రత్యేక విధివిధానాలను రూపొందిస్తోంది. సత్వరమే ముసాయిదాను విడుదలచేసి అన్నివర్గాల అభిప్రాయాలనుసైతం కోరనున్నది. ప్రస్తుతం విదేశీ ఇకామర్స్‌సంస్థలకు అందుతున్న ఎఫ్‌డిఐ, దేశీయ ఇఇకామర్స్‌లకు కూడా వర్తింపచేయాలని, దీనివల్ల వారు ఎలాంటి అనైతిక వ్యాపారాలుచేయకుండా కట్టడిచేయగలమని అన్నారు. ఇ-కామర్స్ సంస్థలతోపాటుగానే దేశీయ ఆన్‌లైన్ వ్యాపారినికి ఆంక్షలు ఉండాలని అభిప్రాయపడింది. ఇ-కామర్స్‌ంస్థలకు విదేశీ పెట్టుబడులపై పరిమితులు విధించిన తరహాలోనే ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఆన్‌లైన్ సంస్థలు సైతం వారికి వాటాలున్న సంస్థల ఉత్పత్తులను విక్రయించే ప్రత్యేక ఒప్పందాలు చేసుకోకూడదని షరతులు విధించింది. అయితే ఆన్‌లైన్ వ్యాపార సంస్థలు, ఇకామర్స్ రంగంకోసం ప్రత్యేక ప్రభుత్వ అథారిటీని ఏర్పాటుచేయాలనికోరింది. ప్రస్తుత ఎఫ్‌డిఐ నిబంధనలుసైతం సవరించాలని కైట్ పాలకవర్గం మంత్రి సురేష్‌ప్రభుకు విజ్ఞప్తిచేసింది.

వాణిజ్యమంత్రికి కైట్ పాలకవర్గం లేఖలు



అతుల్ ఆటో, శిల్పా మెడి ర్యాలీ

ముంబై, జనవరి 1: డిసెంబరులో వెహికిల్ విక్రయాలు 50శాతం పెరిగినట్లు త్రిచక్ర వాహన సంస్థ అతుల్ ఆటో తెలియచేసింది. మొత్తం 43,332యూనిట్లను విక్రయించినట్లు తెలిపింది. దీంతో ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 12శాతం పెరిగి రూ.326వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.329వద్ద గరిష్టాన్ని, రూ.291వద్ద కనిష్టానికి చేరింది. కాగా ఈ సంవత్సరం ఏప్రిల్- డిసెంబరు కాలంలో 37,767వాహనాలకు అమ్మినట్లు అతుల్ ఆటో తెలిపింది. ఇది 21శాతం పెరుగుదల కాగా, కంపెనీలో ప్రమోటర్లకు 52.7శాతం వాటా ఉంది. శిల్పా మెడికేర్ కూడా కేన్సర్ సంబంధ చికిత్సకు వినియోగించగల ఇంజక్షన్లకు యూఎస్ఎఫ్‌డిఎ ఆమోదం ఇచ్చినట్లు శిల్పా మెడికేర్ తాజాగా పేర్కొంది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 3శాతం పెరిగి రూ.396 వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.403వద్ద గరిష్టాన్ని, రూ.394వద్ద కనిష్టానికి చేరింది. ఎన్‌డిఎ ఇరినోటేషియన్ హెచ్‌సిఎల్ ఇంజక్షన్ 40ఎంజి/2ఎంఎల్, 100ఎంజి/5 ఎంఎల్ సింగిల్ డోసేజీలలో విక్రయించేందుకు యుఎస్ఎఫ్‌డిఎ అనుమతి లభించినట్లు శిల్పామెడి పేర్కొంది. కంపెనీలో ప్రమోటర్లకు 53.80శాతం వాటా ఉంది.

మోడీ కొత్త సంవత్సర కానుక

న్యూఢిల్లీ, జనవరి 1: కొత్త సంవత్సర కానుకగా కేంద్రం సుమారు 23 ఉత్పత్తులపై తగ్గించిన జిఎస్‌టి రేట్లను మంగళవారం నుంచి అమలులోకి తెచ్చింది. 28శాతం నుంచి 18 శాతానికి పన్నులు తగ్గించింది. గేర్‌బాక్సులు, వినియోగించిన టైర్లు, పవర్‌బ్యాంకులు, లిథియం ఇయాన్ బ్యాటరీలు, డిజిటల్ కెమేరాలు, వీడియోగేమ్ కన్సోల్స్, టివిలు వంటివి కూడా ఉన్నాయి. ఇక మూవీటికెట్లు, టివిలు, మానిటర్‌స్క్రీన్‌ల ధరలను సైతం తగ్గించింది. వినియోగదారులు నేటినుంచి తక్కువ మొత్తం పన్నులు మాత్రమే చెల్లించే సదుపాయం కలిగింది. గతనెల 23వ తేదీ సమావేశమైన జిఎస్‌టి మండలి 23 ఉత్పత్తులు సేవలపై పన్నులుతగ్గిస్తున్నట్లు ప్రకటించింది. 28శాతం శ్లాబ్‌ను కేవలం విలాస ఉత్పత్తులు, ఆంక్షలు ఉన్న ఉత్ప్రేరక ఉత్పత్తులు, సిమెంట్, పెద్దస్క్రీన్ టివి, ఎయిర్ కండిషనర్లు, డిష్ వాషర్లపై ఉంచాలని నిర్ణయించింది. జిఎస్‌టి 28శాతంనుంచి 18శాతానికి తగ్గించింది. అలాగే దివ్యాంగులకు అవసరమైన ఉత్పత్తులదరలు కూడా 28శాతంనుంచి ఐదుశాతానికి తగ్గించింది. ఇక గూడ్స్‌రవాణా వాహనాలపై థర్డ్‌పార్టీ బీమా ప్రీమియం 18శాతం నుంచి 12శాతానికి తగ్గించింది. ఐదుశాతానికి చేరిన పన్నుశ్లాబ్‌లో మార్బుల్ ముడిసరుకు, నేచురల్ కార్క్, వాకింగ్ స్టిక్, ఫ్లైయాష్ ఇటుకలు వంటివి ఉన్నాయి. మ్యూజిక్‌బుక్స్, కూరగాయలు, శీతలీకరించిన ఉత్పత్తులు వంటి వాటిని జిఎస్‌టి నుంచి మినహాయించాయి. బ్యాంకులు అందించే సేవలపై కూడా జిఎస్‌టి ఉంటుంది. బేసిక్ సేవింగ్స్ ఖాతాలు, జన్‌ధన్ ఖాతాలు వంటివాటిపై జిఎస్‌టి ఉండదు. ఇక ఛార్టర్డ్ ప్రయాణాల్లో కూడా జిఎస్‌టి రేట్‌ను ఐదుశాతానికి తగ్గించారు. ఇక 100 లోపున్న మూవీ టికెట్లు 12శాతం వసూలుచేస్తారు. వంద రూపాయలు పైబడినవాటికి 18శాతం వసూలవుతుంది. ఇక టివిస్క్రీన్‌లు 32 అంగుళాలవరకూ ఉన్నవి, మానిటర్లు, పవర్ బ్యాంకులు 18శాతం జిఎస్‌టి కిందకు వచ్చాయి.

23 ఉత్పత్తులపై జిఎస్‌టి తగ్గింపు అమలు



జెఎంసి, సెంట్రల్ బ్యాంకు పైపైకి

ముంబై, జనవరి 1: సరికొత్తగా రూ.596కోట్ల విలువైన ప్రాజెక్టులను పొందినట్లు కల్పతరు గ్రూప్ సంస్థ జెఎంసి ప్రాజెక్ట్సు వెల్లడించింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 4.5 శాతం పెరిగి రూ.91వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.92వద్ద గరిష్టాన్ని, రూ.89వద్ద కనిష్టానికి చేరింది. తాజాగా సాధించిన ఆర్డర్లలో దక్షిణాది నుంచి రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులున్నట్లు కంపెనీ తెలియచేసింది. వీటి విలువ రూ.434కోట్లు కాగా, ఒడిషాలోని స్టీల్ ప్లాంటుకు

JMC PROJECTS (INDIA) LTD.
A Kalpataru Group Enterprise



సంబంధించి సివిల్ పనుల కోసం మరోరూ.162 కోట్ల కాంట్రాక్టు లభించినట్లు తెలియచేసింది. అదే విధంగా సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా కేంద్ర ప్రభుత్వానికి ప్రిఫరెన్షియల్ షేర్ల కేటాయింపు ద్వారా తాజాగా రూ.1678కోట్ల పెట్టుబడులను సమకూర్చుకున్నట్లు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా తెలిపింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 1.5శాతం పెరిగి రూ.37వద్ద ట్రేడవుతోంది.

16నెలల కనిష్టానికి కీలకరంగాల వృద్ధి

న్యూఢిల్లీ, జనవరి 1: భారత్‌లోని ఎనిమిది కీలక రంగాల ఆర్థిక వృద్ధి 16 నెలల కనిష్టానికి అంటే 3.5శాతంగా నమోదయింది. అక్టోబరులో 4.8శాతానికి పెరిగిన ఎనిమిది రంగాల కీలక వృద్ధి నవంబరునెలలో 3.5శాతానికి దిగజారింది ఆర్థికవేత్తల అంచనాలనుచూస్తే కేవలం ప్రతికూల వడ్డీరేట్లు, సిమెంట్ రంగంలో అనుకోని విధంగా ఉత్పత్తి మందగించడం, విద్యుత్ ఉత్పత్తి కూడా కొంతమేర తగ్గడం వంటివి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ఈ ఎనిమిది రంగాలవృద్ధే పారిశ్రామిక ఉత్పత్తికి 40శాతం వాటాతో ఉంటాయి. ఎక్కువగా సిమెంట్ ఉత్పత్తిపైనే ఉంటుంది. దీనిద్వారానే దేశవ్యాప్తంగా నిర్మాణ కార్యకలాపాలు పెరుగుతాయని అంచనా. వృద్ధి అనేది మౌలిక వనరులపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచడంపై ఆధారపడి ఉంటుంది. అయితే ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం అనేది ప్రభుత్వానికి సవాల్ వంటిదేనని కేర్‌రేటింగ్స్ ముఖ్య ఆర్థికవేత్త మదన్ సబ్నవిస్ పేర్కొన్నారు. వాణిజ్య మంత్రిత్వశాఖ విడుదలచేసిన వివరాలనుచూస్తే ఎనిమిది విభాగాలు అంటే బొగ్గు, ముడిచమురు, సహజవాయువు, శుద్ధిచేసిన ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్‌రంగాలు మొదటి ఎనిమిది నెలల్లో మొత్తంగా 5.1శాతం వృద్ధి నమోదుచేసాయి. అంతకుముందు ఏడాది నమోదయిన 3.9శాతం వృద్ధితో పోలిస్తే ఎక్కువే. చమురేతర రంగాలు వాణిజ్య ఎగుమతులు, ఆటో ఉత్పత్తి వంటివి కొంతమేర నవంబరులో తగ్గాయి. వీటి ఆధారంగానే ఐఐపి వృద్ధి అంటే భారత పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి స్వల్పస్థాయిలోనే 2-3శాతంగా ఉంటుందని అంచనా. అక్టోబరులో 8.1శాతం నుంచి గణనీయంగా పడిపోతుందని చెపుతున్నారు. నవంబరులో ఎనిమిది కీలకరంగాల వృద్ధిపరంగా చూస్తే బొగ్గు 3.7శాతం వృద్ధి సాధించింది. ముడి చమురు 3.5శాతం తగ్గింది. సహజవాయువు 0.5శాతం పెరిగితే శుద్ధి ఉత్పత్తులు 2.3శాతం పెరిగాయి. ఇక ఎరువుల ఉత్పత్తి 98.1శాతం తగ్గింది. ఉక్కు ఉత్పత్తి 6శాతం, సిమెంట్ 8.8శాతం, విద్యుత్ 5.4శాతం ఉత్పత్తినిసాధిస్తే మొత్తంగాచూస్తే 3.5శాతం మాత్రమే వృద్ధి ఉన్నట్లు వాణిజ్యమంత్రిత్వశాఖ సైతం అంచనావేసింది. గత 2017 నవంబరులో 3.8శాతం ఉంటే ఈ డిసెంబరు నాటికి 3.5శాతం మాత్రమే ఉంది. ఇందన విభాగాలు అక్టోబరులో ఐదుశాతం ఉంటే నవంబరులో 3.5 శాతానికి తగ్గాయి. సహజవాయువు ఉత్పత్తి మాత్రం 0.9శాతం నుంచి 0.5శాతంగా నమోదయింది. ఇక రిఫైనరీ ఉత్పత్తుల పరంగానే భారీ తగ్గుదల ఉంది. గడచిన నాలుగు నెలల్లో ఉన్న తగ్గుదల నవంబరులో కొంత మెరుగుపడి 2.3 శాతంగా ఉంది. అక్టోబరులో నమోదయిన 1.3శాతం నుంచి పెరిగింది. జులైలో ఈ రంగం 12.3శాతం ఉత్పత్తి వృద్ధిని సాధించింది. ఇక ఎరువుల రంగపరంగా భారీగా దెబ్బ తిన్నది. అక్టోబరులో ఉన్న 11.5శాతం నుంచి ఎనిమిది శాతానికి పడిపోయింది.



లింగవివక్షనిర్మూలనకే ట్రిపుల్ తలాక్ సవరణ బిల్లు

తలాక్, శబరిమలై వివాదంపై ప్రధానిమోడీ



లింగవివక్షనిర్మూలనకే ట్రిపుల్ తలాక్ సవరణ బిల్లు
తలాక్, శబరిమలై వివాదంపై ప్రధానిమోడీ
న్యూఢిల్లీ, జనవరి 1: దేశంలో ఎన్‌డిఎప్రభుత్వం ప్రవేశపెట్టిన ముస్లిం మహిళల హక్కుల పరిరక్షణ బిల్లు ఆవర్గంపై జరుగుతున్న వివక్షను నిర్మూలించేందుకేనని ప్రధానిమోడీపేర్కొన్నారు. ప్రధానిగా తన మొట్టమొదటి ఇంటర్వ్యూలో ట్రిపుల్ తలాక్ లింగవివక్షకు ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. అనేక ఇస్లామిక్‌దేశాలు ట్రిపుల్ తలాక్‌ను రద్దుచేసాయన్నారు. ఇది ఎంతమాత్రం మతపరమైన విశ్వాసం కాదని గుర్తించాలన్నారు. పాకిస్తాన్‌లోకూడా ట్రిపుల్ తలాక్‌నురద్దుచేసారని ప్రధాని తన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇక శబరిమలైలో మహిళల ప్రవేశం అనేది ఒక సాంప్రదాయానికి అనుగుణంగా అనుసరిస్తున్న విధానం అన్నారు. బిజెపి రెండుమతాలపట్ల అనుసరిస్తున్న భిన్నవైఖరులపై బిజెపి దోరణిని ఆయన స్పష్టంచేసారు. వివాదాస్పద ట్రిపుల్ తలాక్‌ఆర్డినెన్స్, శబరిమలైలో 10నుంచి 50సంవత్సరాలవయసులోపుఉన్నమహిలలను అనుమతించడం అనేది రెండు భిన్నమైన కోణాలన్నారు.లింగ వివక్షను నిర్మూలించి సామాజిక న్యాయం కల్పించేందుకు సహకరించాలని ఆధ్యాత్మికపరమైన అంశాల్లో జోక్యం చేసుకోకూడదని అన్నారు. అయితే రుతుక్రమం వయసున్న మహిళలుశబరిమలై ఆలయంలోప్రవేశంపై వామపక్ష గ్రూపులు చేస్తున్న నిరసనను మోడీ ప్రస్తావిస్తూ ఇది శతాబ్దాలుగా వస్తున్న సాంప్రదాయ విధానమని,సుప్రీంకోర్టు తీర్పులో కూడా ఒక మహిళా న్యాయమూర్తి తన అసమ్మతిని తెలియజేసిన అంశాన్ని జాగ్రత్తగా గమనించాలని అన్నారు. ట్రిపుల్ తలాక్ ఆర్డినెన్స్‌ను సుప్రీంకోర్టు తీర్పు తర్వాత తీసుకుని వచ్చామని అన్నారు. ఇస్లామిక్‌దేశాలు అనేకం రద్దుచేసాయని, పాకిస్తాన్‌లో కూడా ట్రిపుల్ తలాక్‌నిషేధించారన్నారు. ఇది లింగవివక్ష విధానమని స్పష్టం అవుతున్నదన్నారు. శబరిమలలో మహిళలప్రవేశంపై మోడీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ న్యాయజరగాలన్నదే భారత్ అభిమతమని అన్నారు. కొన్ని దేవాలయాల్లో వాటి వాటి సాంప్రదాయాలనుకొనసాగిస్తాయని, కొన్నింటిలోపురుషులు సైతం వెళ్లేందుకు వీలులేదని, శబరిల తీర్పునకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు వెలువరించే సమయంలో ఒకమహిళాజడ్జి చేసినప్రత్యేక పరిశీలనను గుర్తుంచుకోవాలని ప్రతి అంశాన్ని గుర్తుంచుకోవాలన్నారు ఎంతమాత్రం రాజకీయాలను ఆపాదించకూడదని, ఒక మహిళగా మహిళాజడ్జి తనసలహాలుసూచనలు చేసారని, ఈ అంశంపై సమగ్ర చర్చజరగాలనిమోడీ కోరారు.

సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేస్తా: ట్విట్టర్‌లో ప్రకాష్‌రాజ్

హైదరాబాద్,జనవరి 1: రాజకీయాల్లో విభిన్న పాత్రలుపోషించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన మహానటుడు ప్రకాష్‌రాజ్ రాజకీయ అరంగేట్రం చేస్తున్నారు. సినిమారంగంలో తాను తన విలక్షణ నటనతో మెప్పించి ఇపుడు రాజకీయాలవైపు దృష్టిపెట్టారు. ఇదే విషయాన్ని ఆయన తన ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ప్రకాష్‌రాజ్‌ప్రత్యక్ష రాజకీయాల్లోనికి వస్తే ఆయనచేరే పార్టీ ఏది, తెలంగాణనుండి పోటీచేస్తా_రా లేక ఎపినుంచా అనే ఎక్కువ వినిపిస్తోంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్యర్థిగా పార్లమెంటుకు పోటీచేస్తానని ట్విట్టర్‌లోపోస్ట్‌చేసారు. తన అభిమానులకు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసినప్రకాష్‌రాజ్ తన రాజకీయ నిర్ణయాన్ని కూడాప్రకటించారు. మీ మద్దతుతోనే తాను వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగాపోటీచేయబోతున్నాననిప్రనకాష్‌రాజ్ తెలిపారు. అయితే ఏరాష్ట్రంనుంచి ఏ నియోజకవర్గంనుంచి పోటీచేయనున్నారో మాత్రం వెల్లడించలేదు. ఆ వివరాలు త్వరలోనే వెల్లడిస్తానని ప్రకాష్ చెప్పారు.



ఈసందర్భంగా సినిమాల్లోప్రతినాయకుని పాత్రలో మెప్పించినప్రకాష్‌రాజ్ రాజకీయాల్లో హిట్ అవుతారా అన్నదే ప్రస్తుతం చర్చసాగుతోంది. ప్రకాష్‌రాజ్‌కు తెలుగురాష్ట్రాలతో మంచి సంబంధాలున్నాయి. ఎంపిగా పోటీచేస్తే ఏరాష్ట్రం నుంచి పోటీచేస్తారనే అంశం ఆసక్తిరేపుతోంది తన సొంతరాష్ట్రం కర్ణాటకనుంచి పోటీచేస్తారా లేక తెలుగు రాష్ట్రం నుండిపోటీచేస్తారా అన్నదే ప్రశ ఆనర్థకం అవుతున్నది. తెలుగురాష్ట్రాల్లోకూడా తనకు మంచి గుర్తింపు అభిమానుల్లో ఫాలోయింగడ్ ఉండటంతో తాను తెలుగురాష్ట్రాలనుంచి పోటీచేసే అవకాశాలు లేకపోలేదనే చర్చకూడా సాగుతోంది. ఐతే తెలంగాణనుంచిప్రకాష్‌రాజ్ పోటీకి దిగితే ఇండిపెండెంట్‌గా రంగంలనికి దిగుతారా లేక ఏదైనా పార్టీనుంచి పోటీచేసే అవకాశాలు కూడా లేకపోలేదని స్పష్టంచేస్తున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌రాజకీయ నేతలతోకూడా ప్రకాష్‌రాజ్ సత్సంబంధాలు కలిగి ఉండటంతో ఆయన అక్కడినుంచికూడా పోటీచేసే అవకాశాలను కొట్టివేయలేం. తెలంగాణలోని పాలమూరుజిల్లాలో ఓగ్రామాన్ని దత్తతతీసుకుని గ్రామాభివృద్ధిని స్వయంగా పర్యవేక్షిస్తున ప్రకాష్‌రాజ్‌కు తెలంగాణ రాజకీయాలపట్ల మంచి అవగాహన ఉన్నట్లుతెలుస్తోంది. అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి కెసిఆర్‌ను తరచూప్రశంసించే ప్రకాష్‌రాజ్ తెలంగాణప్రభుత్వం పట్ల సానుకూల దృక్పథం వ్యక్తంచేస్తుంటారు. ఒకవేళ తెలంగాణలో గులాబీ పార్టీలోచేరి ఎంపిగా పోటీచేస్తే కెసిఆర్ అండదండలతో ఆయన గెలుపు పెద్ద కష్టం కాకపోవచ్చన్న చర్చకూడా నలుగుతోంది. తెలంగాణనుంచి కాకుండా ఎపినుంచి పోటీచేస్తే ఏపార్టీనుంచి పోటీచేస్తారన్న అంశంపై కూడా ఉత్కంఠ రేకెత్తుతోంది చంద్రబాబు విధానాలను తరచుగా విమర్శించేప్రకాష్‌రాజ్‌ప్రతిపక్షనేత జగన్‌తోసత్సంబంధాలు కలిగి ఉన్నట్లు తెలుస్తోంది ఎపిలో ఎంపిగా పోటీచేయాల్సివస్తే వైఎస్సార్సీ తరపున పోటీచేయవచ్చన్న ప్రచారం జరగుతోంది. ఇపుడు ప్రకాష్‌రాజ్ పార్లమెంటులో తొలి అడుగు స్వతంత్రంగా పడుతుందా లేక ఏదైనా పార్టీ తరపున పడుతుందా అనే అంశం తెలుగురాష్ట్రాల్లో తీవ్రస్థాయిలోనడుస్తోంది.

చైనాతో రహస్య సంభాషణలు జరపవద్దు : తైవాన్‌అధ్యక్షురాలు

థైపి, జనవరి 1: తైవాన్ అధికారులు రహస్యంగా చైనాతో సంభాషణలు జరపకూడదని కొత్త సంవత్సరం సందర్భంగా తైవాన్ అధ్యక్షురాలు



రాలు త్సై ఇంగ్-వెన్ చేసిన ప్రసంగంలో హెచ్చరించారు. ఇస్లాండ్ ప్రజలు వ్యక్తిగత నిబంధనలను పాటించాలని కోరుతున్నారని ఆమె పేర్కొన్నారు. గత నెలలో జరిగిన స్థానిక ఎన్నికల్లో ప్రతిపక్ష నేషలిస్టు పార్టీ 22 మేజర్ సీట్లలో 15 సీట్లను గెలుచుకున్నది. 2020 సంవత్సరంలో జరిగే అధ్యక్ష ఎన్నికలకు బీజింగ్ చైనా సహాయంతో ఎన్నికలో పోటీ చేసి గెలుపు సాధించాలని నిర్ణయించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ బీజింగ్ 40వ వార్షికోత్సవం సందర్భంగా తైవాన్ గురించి అక్కడి ప్రభుత్వంతో చర్చలు జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

శతృఘ్నసిన్హాకు ఇక ఎయిర్‌పోర్టు వివిపి 'గౌరవం' కట్

పాట్నా, జనవరి 1: ఇన్ని రోజులు శతృఘ్నసిన్హా తనిఖీలు అవసరం లేకుండా తన వాహనంలో నేరుగా విమానాశ్రయం లోపలికి వెళ్లేవారు. అయితే ఇక 'గౌరవం' ఆయనకు ఉండదు. సాధారణ ప్రయాణికుడిలా తనిఖీల తర్వాతే విమానాశ్రయంలోనికి అడుగు పెట్టాల్సి ఉంటుంది.పాట్నా ఎయిర్‌పోర్టులో బీజెపి నేత, మాజీ కేంద్ర మంత్రి శతృఘ్నసిన్హా పేరును తొలగించేశారు. పాట్నా ఎయిర్‌పోర్టులో వీఐపీ జాబితా నుంచి ఆయన పేరును తొలగించినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. దీంతో ఇక ఆయన సాధారణ ప్రయాణీకునిగానే తనిఖీల అనంతరం విమానాశ్రయంలోనికి ప్రవేశించాల్సి ఉంటుంది. గతంలో ఆయన పేరు వీఐపీల జాబితాలో తనిఖీలు, సెక్యూరిటీ తనిఖీల




నుంచి మినహాయింపు ఉండేది. ఆయన తన వాహనంలోనే ఎలాంటి తనిఖీలు లేకుండా విమానాశ్రయం లోపలి వరకు వచ్చేవారు. అయితే ఇకపై ఆయనకు అలాంటి వీఐపీ 'గౌరవం' ఏదీ ఉండదు. ఇతర ప్రయాణీకులానే ఆయన కూడా తనిఖీలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పాట్నాలోని జయ ప్రకాశ్ నారాయణ్ విమానాశ్రయ డైరెక్టర్ రాజేంద్ర సింగ్ లహౌరియా మీడియాకు తెలిపారు. వీఐపీ జాబితాలో ఆయన పేరును కొనసాగిస్తూ తమకు ఎలాంటి ఉత్తర్వులు అందకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. గత కొంతకాలంగా శతృఘ్న సిన్హా ప్రధాని నరేంద్ర మోడిని టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారు. ఇది పార్టీకి ఇబ్బందికరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో పాట్నా ఎయిర్ పోర్టు వీఐపీల జాబితా నుంచి ఆయన పేరును తప్పించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారుతోంది.

తెల్గీ సహా అందరూ నిర్దోషులే!

ముంబై, జనవరి 1: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వేల కోట్ల రూపాయల నకిలీ స్టాంపు పేపర్ల కుంభకోణం నిందితులుగా నిర్దోషులేనని నాసిక్ సెషన్స్ కోర్టు తీర్పునిచ్చింది. సీబీఐ దార్యాప్తు చేస్తున్న ఈ కేసులో ప్రధాన నిందితుడు అబ్దుల్ కరీం తెల్గీ, మరో ఏడుగురికి వ్యతిరేకంగా సరైన ఆధారాలు లభించలేదని పేర్కొంది. 2004లో నకిలీ స్టాంపుల రాకెట్ నడుపుతున్నాడన్న ఆరోపణలపై తెల్గీని పోలీసులు అరెస్టు చేశారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో సుమారు రూ.32ఏళ్ల జైలు శిక్ష విధించింది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న తెల్గీ గతేడాది బెంగళూరులోని జైలులో చనిపోయాడు.జైలు జీవితం నేర్పిన ఫోర్జరీ పాఠాలు: సాధారణ రైల్వే ఉద్యోగి కుమారుడైన కరీం తెల్గీ 2001లో అరెస్టయ్యే వరకూ రాజకీయ, పోలీసుల సాయంతో అనేక రాష్ట్రాల్లో అక్రమ సామ్రాజ్యాన్ని విస్తరించాడు. అతడి నకిలీ అక్రమాల విలువ దాదాపు రూ.20వేల కోట్లు. దేశ ఆర్థిక మార్కెట్లను కుదిపేసిన ఈ అక్రమాల తీవ్రత దాదాపు రూ. 33 వేలకోట్లు. కర్ణాటకలోని బెలగావి జిల్లా ఖానాపూర్‌కు చెందిన తెల్గీ చిన్నతనంలో రైళ్లలో కూరగాయలు, పళ్లు అమ్మేవాడు. బెలగావి కాలేజీ నుంచి బీకాం డిగ్రీ సంపాదించాక సౌదికి వెళ్లాడు. అక్కడ దాదాపు ఏడేళ్లు గడిపి తిరిగి ముంబైకి చేరాక అండర్ వరల్డ్ మాఫియాతో సంబంధాలు పెట్టుకున్నాడు. యువకులను దుబాయ్ పంపిస్తానని మోసగించిన కేసులో ముంబై పోలీసులు 1991 లో తెల్గీని అరెస్ట్ చేశారు. అక్కడే అతని జీవితం మలుపు తిరిగింది. నకిలీ షేర్ల కేసులో శిక్ష పడ్డ రామ్ రతన్ సోనీ నుంచి తెల్గీ ఫోర్జరీ మెళకువలు నేర్చుకున్నాడు. జైలు నుంచి బయటికొచ్చేందుకు అధికారులకు లంచమిచ్చినట్లు ఆరోపణలు వచ్చాయి.

జస్టిస్ లోకుర్ పదవీ విరమణ
కొలీజియంలోకి జస్టిస్ అరుణ్ మిశ్రా



ఢిల్లీ, జనవరి 1: సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మదన్ బి లోకుర్ సోమవారం పదవీ విరమణ చేశారు. 2012 జూన్ 4న అయన సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కూడా పని చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆపాలంటూ ఒడిశా దాఖలు చేసిన ఒరిజినల్ సూట్, కృష్ణా జలాల వివాదం వంటి ముఖ్యమైన కేసులను ఆయన సుప్రీం కోర్టులో విచారించారు. జస్టిస్ లోకుర్ పదవీ విరమణతో సుప్రీం కోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 26కు తగ్గింది. ఖాళీల సంఖ్య ఐదుకు చేరింది. కొలీజియంలో నాలుగో సభ్యుడిగా జస్టిస్ రమణ: నూతన సంవత్సరం నుంచి సుప్రీంకోర్టు నూతన కొలీజియం అమలులోకి రానుంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జస్టిస్ ఎన్.వి. రమణ కొలీజియంలో నాలుగో సభ్యుడయ్యారు. నవంబరు 30న జస్టిస్ కురియన్ జోసెఫ్ పదవీ విరమణ చేయడంతో కొలీజియంలోని ఐదో సభ్యుడిగా జస్టిస్ రమణ నియమితులయ్యారు. తాజాగా జస్టిస్ లోకుర్ పదవీ విరమణతో నాలుగో స్థానానికి చేరుకున్నారు. అయిదో సభ్యుడిగా జస్టిస్ అరుణ్ మిశ్ర నియమితులయ్యారు. ప్రస్తుతం కొలీజియంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయి, జస్టిస్ ఎ.కె. సిక్రీ, జస్టిస్ ఎస్.ఎ.బోబ్డే, జస్టిస్ ఎన్ .వి. రమణ జస్టిస్ అరుణ్ మిశ్రలు సభ్యులుగా ఉన్నారు. నూతన కొలీజియం జనవరి 4న భేటీ కానున్నట్లు సమాచారం.

కాంగ్రెస్‌కు మద్దతును పునరాలోచిస్తాం

బిఎస్పీ అధ్యక్షురాలు మాయావతి

లఖ్‌నవూ, జనవరి 1: మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) మద్దతిచ్చి 15 రోజులు కూడా గడవలేదు. అప్పుడే మాయావతి బెదిరింపులు మొదలుపెట్టారు. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే మద్దతు అంశాన్ని పునఃపరిశీలించాల్సి ఉంటుందన 2 రాష్ట్రాల్లోని కాంగ్రెస్ ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీ చేశారు. గత ఏప్రిల్ 2న భారత్ బంద్ సందర్భంగా నిర్దోషులపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. "భారత్ బంద్ సమయంలో అమాయకులపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఎత్తి వేయాలి. ఈ విషయంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో ఏర్పడిన కొత్త ప్రభుత్వాలు త్వరగా చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రభుత్వాలకు మద్దతిచ్చే అంశంపై బిఎస్పీ పునరాలోచించాల్సి ఉంటుంది." అని మాయవతి ఓ ప్రకటనలో హెచ్చరించారు. భారత్ బంద్ సందర్భంగా యుపి సహా బిజెపి పాలిత రాష్ట్రాల్ల రాజకీయ ప్రయోజనాల కోసం అమాయకులపై కేసులు నమోదు చేశారని ఆరోపించారు. ఇప్పుడు మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నందున తక్షణమే ఆ కేసులను ఎత్తేయాలని



స్పష్టం చేశారు. 3 రాష్ట్రాల్లో పభుత్వాలు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ బిజెపిలా కాకుండా రైతులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం ప్రకటనలు సరిపోవని.. కాంగ్రెస్‌కు హెచ్చరిక అవసరమని తెలిపారు. కాగితాలపై హామీలివ్వడంలో కాంగ్రెస్, బిజెపి ఒక్కటేనన్న భావన ప్రజల్లో ఉందని.. దాన్ని తొలగించుకునే బాధ్యత కాంగ్రెస్‌దేనని తెలిపారు.

భారత రాయబారి ఇంట్లో విద్యుత్ కట్



న్యూఢిల్లీ, జనవరి 1: పాకిస్థాన్‌లో మరో భారత రాయబారికి చేదు అనుభవం ఎదురైంది. ఇస్లామాబాద్‌లో భారత రాయబారి నివాసంలో పాకిస్థాన్ అధికారులు ఉద్వేశపూర్వకంగా నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. డిసెంబర్ 25న జరిగిన ఈ ఘటనపై భారత హైకమిషన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ విదేశాంగ శాఖకు లేఖ రాసింది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృత్తం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. ఇస్లామాబాద్‌లో కొత్తగా నిర్మించిన భారత హైకమీషన్ నివాస సముదాయానికి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు పాకిస్తాన్ నిరాకరిస్తున్న సమయంలోనే తాజా విద్యుత్ కోత ఘటన వెలుగుచూడటం గమనార్హం. కొత్త భవనాలకు టెలికాం కనెక్షన్లు సమకూర్చని పాకిస్తాన్ భారత్ పంపిన సామాగ్రిని సరిహద్దుల్లోనే నిలిపేసిన సంగతి తెలిసిందే

టీ బాగాలేదని ముఖంపై పోసిన డీఎస్పీ!

తమిళనాడు, జనవరి 1: టీ బాగాలేదని, అది తెచ్చిచ్చిన పనివాడిపై దానిని పోసి చావగొట్టాడో డీఎస్పీ. తమిళనాడులో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. సిబ్బందితో కలిసి వెళ్తున్న డీఎస్పీ మార్గమధ్యంలో ఓ హోటల్ వద్ద అగి బ్రేక్ తీసుకున్నారు. ఈ సందర్భంగా అందరూ టీ అర్డర్ ఇచ్చారు. హోటల్ పనివాడు టీ తెచ్చి అందరికీ సర్వ్ చేశాడు. అయితే, అది తాగిని డీఎస్పీ టీ తెచ్చిచ్చిన వ్యక్తిని పిలిచి దానిని ముఖంపై పోశాడు. టీ బాగాలేదంటూ బూతులు తిట్టాడు. అనంతరం అతడిపై దాడి చేసి చెంపలు వాయించాడు. అతడిని ముందుకు తోస్తూ దాడి చేశాడు. ఈ మొత్తం ఘటన అక్కడ ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయింది. అ వీడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. వర్కర్ ముఖంపై టీపోసి దాడిచేసిన డీఎస్పీపై ఉన్నతాధికారులు ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు అందాల్సి వుంది.

ట్రంప్‌ను కలిసేందుకు సిద్ధంగా ఉన్న కిమ్

సియోల్, జనవరి 1: ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ 2019 సంవత్సరంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో కలిసి జరపాల్సిన అణుపరీక్షల శిఖరాగ్రసమావేశం వాయిదా పడుతుందేమోనని ఆయన కొత్త సంవత్సరం సందర్భంగా చేసిన తన ప్రసంగంలో పేర్కొన్నారు. అలాగే ఉత్తర కొరియా ఓపికను ఆంక్షలతో, ఒత్తిడితో పరీక్షించవద్దని వాషింగ్టన్‌ను ఆయన హెచ్చరించారు. ఏ సమయంలోనైనా, ఎక్కడైనా అంతర్జాతీయ సమావేశాల్లోనైనా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌ను కలిసేందుకు ఆయన సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. అమెరికా చేసిన వాగ్దాలను నెరవేర్చకపోవడం, తప్పుడు తీర్పులు ఇవ్వడం, ఉత్తర కొరియా ప్రజల ఓపిక నశింప చేయడం, ఆంక్షలు విధించడం వంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు ఉత్తర కొరియా ప్రజలు కొత్తమార్గం చేపట్టాలని సూచిస్తున్నారని కిమ్ వెల్లడించారు. ఉత్తరకొరియా సరిహద్దుల్లో ఉన్న కెసాంగ్ టౌన్ వద్ద ఫ్యాక్టరీ పార్కును నిర్మించేందుకు ఉత్తరకొరియా సిద్ధంగా ఉందని, ఈ పార్కు నిర్మాణం ద్వారా దక్షిణ కొరియా పర్యాటకం ఉత్తర డైమండ్ మౌంటేన్‌రిసార్ట్ వరకు జరపవచ్చునని ఆయన తెలిపారు. ఈ పార్కును నిర్మించాలంటే ముందుగా దక్షిణ కొరియా విధించిన ఆంక్షలను



తొలగించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అమెరికా నిజాయితీగా ఉంటే అమెరికాతో కలిసి పనిచేయడానికి ఉత్తర కొరియాకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని, రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉత్తరకొరియాలోని అణుపరీక్షలను నిలిపివేసేందుకు రెండు దేశాలు కలిసి జూన్ 12న ఒప్పందాలు కుదుర్చుకున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఉత్తరకొరియా ఆర్థికంగా అభివృద్ధి చెందాలే చర్యలు తీసు కుంటామని, దేశంలో న్యూక్లియర్‌పవర్ ఒక భాగమని, న్యూక్లియర్ పవర్ ద్వారా దేశంలో విద్యుత్ ఉత్పత్తిని పెంచ వచ్చని ఆయన పేర్కొన్నారు. ఉత్తరకొరియా నాయకులు కొత్త సంవత్సరం ప్రకటనలను ఉపయోగించాలని, గత సంవత్సరం ప్రభావం పడకుండా చూసుకోవాలని కిమ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

విధులకు హాజరైన మనోహార్ పారికర్


పనాజి, జనవరి 1: నాలుగు నెలల తర్వాత గోవా ముఖ్య మంత్రి మనోహార్ పారికర్ మంగళవారం తన విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు పారి కర్‌కు సచివాలయంలోకి స్వాగతం పలికారు. ఢిల్లీలోని ఎయిమ్స్ లో వైద్య చికిత్స అనంతరం నాలుగునెలల విరా మం తర్వా త తిరిగి తన విధులకు హాజరయ్యారు. గతసం వత్సరం సెప్టెంబరు నెలలో ఎయిమ్స్‌లో పాన్‌క్రియాటిక్ కేన్సర్స్ చికిత్స పొందుతున్నారు. ఈ చికిత్స ఫిబ్రవరి నెలా ఖరువరకు కొనసాగించాల్సి ఉంది. మంగళవారం ఉదయం 10.45 నిమిషా లకు సచివాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ ప్రమోద్ సావాత్, మంత్రు లు మౌవిన్ గోడిన్హా, మిలింద్‌నాయక్, నిలేష్



కార్బెల్, మాజీ ఎమ్మెల్యే కిరన్ కండోల్కర్, ఇతర ఎమ్మెల్యేలు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మనోహార్ పారికర్ తన వ్యక్తిగత డిపార్ట్‌మెంట్‌లో ఖాళీల పోస్టులను భర్తీ చేయనున్నారు. ప్రమోషన్, ట్రాన్స్‌ఫర్, ఇతర అత్యవసర పనులపై దృష్టిని కేంద్రీకరించినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. అంతేకాక తన స్టాఫ్‌ను కూడా కలుసుకున్నారు. గత సం వత్సరం డిసెంబరు 16 న సచివాలయాన్ని దర్శించి, అంద రినీ ఆశ్చర్యంలో ముంచెత్తారు. నేడు కూడా అలాగే చేసారు. పారికర్ అనారోగ్య కారణంగా తన విధులకు హాజరు కావడం లేదనే అంశంపై ముంబయి హైకోర్టు లో పిటిషన్ దాఖ లైన విషయం తెలిసిందే. దీనిపై విచారణకు స్వీకరించిన కోర్టు, వివరణ ఇవ్వాలని గోవా ప్రభుత్వాన్ని ఆదేశించిన సం గతి తెలిసిందే. దాదాపు నాలుగు నెలల తర్వాత పారికర్ ప్రజలకు కనిపించడం మాత్రం ఇదే మొదటిసారి.

కరుణానిధి అసెంబ్లీ స్థానానికి 28న ఉపఎన్నిక

చెన్నై, జనవరి 1: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎం.కరుణానిధి మృతితో ఖాళీ అయిన తిరువరుర్ స్థానానికి ఈ నెల 28న ఉప ఎన్నిక జరగనుంది. ఈ మేరకు ఎలక్షన్ కమిషన్ ప్రకటించింది. వృద్ధాప్య సమస్యలతో అసుపత్రిలో చేరిన కరుణానిధి గతేడాది అగస్టులో కన్నుమూశారు. గత నాలుగు నెలలుగా ఖాళీగా ఉన్న తిరువరూర్ అసెంబ్లీ స్థానానికి ఇటీవల ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల



చేసింది. ఈ నెల 10 నుంచి అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఐదు రాష్ట్రాల ఎన్నికలు, వాతావరణ సమస్యలు, పండుగల నేప థ్యంలో ఇప్పటి వరకు ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించలేకపోయా మని ఈ సందర్భంగా ఈసీ పేర్కొంది. ఈ నెల 28న ఉప ఎన్నిక నిర్వ హించ నుండగా 31న ఓట్లను లెక్కించనున్నారు.

సినీనటుడు ఖాదర్‌ఖాన్ మృతి

న్యూఢిల్లీ, జనవరి 1: సినీపరిశ్రమలో ఆరితేరిన నటుడు ఖాదర్‌ఖాన్ కన్నడ ఆస్పత్రిలో సోమవారం రాత్రి మరణించారు. 81 సంవత్సరాల ఖాదర్ ఖాన్ ఆరోగ్యపరిస్థితి సరిగ్గాలేకపోవడంతో ఆస్పత్రిలో చికిత్స కోసం చేరారని, ఆస్పత్రిలో చేరి కూడా 16-17 వారాల అయిందని, అప్పటి నుంచి చికిత్స పొందుతున్నప్పటికీ సోమవారం సాయంత్రం ఆరోగ్య పరిస్థితి విషమిం చడం తో ఆయన కోమాలోకి వెళ్లారని, ఆ తర్వాత మృతిచెందారని ఖాదర్ ఖాన్ కుమారుడు సర్ఫరజ్ పేర్కొన్నారు. గత సంవత్సరం ఖాదర్ ఖాన్ ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో కన్నడకు చికిత్స కోసం వచ్చారని, చికిత్స పొందిన తర్వాత ఆయన ఆరోగ్యం బాగుపడిందని, ఖాదర్‌ఖాన్ నటించిన చివరి సినిమా 'హోగయా దిమాగ్ ఖా దయి' డైరెక్టర్ ఫౌజియా అర్షి వెల్లడించారు. కన్నడ రాష్ట్రంలో ఖాదర్‌ఖాన్ మూడు,నాలుగు నెలలు ఉన్నారని, అప్పుడు ఆయన పరిస్థితి బాగానే ఉందని పేర్కొన్నారు. 2015 సంవత్సరంలో ఖాదర్‌ఖాన్‌కు మోకాలు ఆపరేషన్ జరగడంతో ఆయన వీల్‌ఛైర్‌లో కూర్చోవలసి వచ్చిందని తెలిపారు. 2016 సంవత్సరం ఏప్రిల్ నెలలో ఖాదర్‌ఖాన్ మరణించినట్లు బోగస్ వార్తలు వెలువడటంతో ఆయన కుటుంబ సభ్యులు ఆ వార్తలన్నీ అబ్ధాలని తెలపాలరని ఆమె విలేకరులకు తెలియచేశారు. ఖాదర్‌ఖాన్ ఆఫ్ఘనిస్థాన్ లోని కాబోల్‌లో అక్టోబరు 22న జన్మించారు. ఆయన నటుడు, రచయి తకూడా.ఆయన డైరెక్టర్ మన్మోహన్ దేశాయ్, ప్రకాశ్ మెహ్రాలతో కలిసి పనిచేశారు. ఆయన మొత్తం 300 సిని మాల్లో నటించారు.

అండమాన్ పర్యటనకు వెళ్లే విదేశీయులకు వెసులుబాటు

ఢిల్లీ,జనవరి 1: అండమాన్ నికోబార్ దీవులకు ఇక విదేశీ యు లు నేరుగా వెళ్లవచ్చు. వారి పర్యటనకు అవసరమైన ధ్రువ పత్రాలను తనిఖీ నిమిత్తం పోర్టు బ్లెయర్ విమా నాశ్రయాన్నే ఇమ్మిగ్రేషన్ చెక్‌పోస్టుగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడి వ్యవహారాలను పర్య వేక్షిం చడానికి సీఐడీ విభాగం ఎస్పీకి పౌర అధికారికి ఉండే బాధ్య తలను అప్పజెప్పింది. గత రెండురోజుల నుంచే ఈ ఉత్తర్వులు అమల్లోకి రావడం విశేషం. విదేశీయులు ఇక్కడికి నేరుగా రావడంతో పాటు, ఇక్కడి నుంచే స్వస్థలాలకు వెళ్లే అవకాశం ఉంది. విదేశీయులు అండమాన్ పర్యటనపై ఆసక్తి చూపుతుండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొంది.

బులందర్‌షహార్ కేసులో గొడ్డలితో దాడిచేసిన వ్యక్తి అరెస్టు

బులందర్‌షహార్, జనవరి 1: ఉత్తరప్రదేశ్‌లోని బులందర్‌షహార్ సంఘటన లో హత్యకు గురైన ఇన్‌స్పెక్టర్ సుభోద్‌సింగ్‌ను గొడ్డలితో హతమార్చిన వ్యక్తిని పోలీసులు మంగళవారం అరెస్టు చేసారు. ఇతనితోపాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో నలుగురిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అల్లర్లు జరిగిన సమయంలో ఇన్‌స్పెక్టర్ సుభోద్‌సింగ్‌పై కొందరు వ్యక్తులు రాళ్లను విసిరివేయడంతోపాటు ఒక వ్యక్తి సింగ్‌పై గొడ్డలిని విసిరి, పొల్లాల్లో పారిపోయాడు. నేరస్తులను పట్టించిన వారికి బహుమానం ఇస్తామని సిట్ అప్పట్లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఇతనితోపాటు గొడ్డలిని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంఘటన సమయంలో ఒక వ్యక్తి మొదటగా సుభోద్ సింగ్‌పై గొడ్డలితో దాడి చేసినట్లుగా తెలుస్తోంది. అనంతరం ఇతర వ్యక్తులు అతనిపై రాళ్లను విసిరారు. వీరంతా తర్వాత పొలంలోకి పారిపోయి, తప్పించుకున్నారు. ఈ కేసును తీవ్రంగా పరిగణించిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు కు ఆదేశించింది. దీంతో పోలీసులు లోతుగా విచారణను చేపట్టడంతో ఈ విషయాలు బయటపడ్డాయి. గొడ్డలితో పాటు నిందితుడిని కూడా పోలీసు లు మంగళవారం అరెస్టు చేసినట్లు సిటి అడిషనల్ ఎస్‌పి అతుల్‌కుమార్ శ్రీవత్సవ తెలిపారు. మరో నిందితుడిని కూడా త్వరలో అరెస్టు చేస్తామన్నారు. భజరంగ్ దల్‌కు చెందిన యోగేశ్‌రాజ్ ప్రధాన నిందితుడుగా తెలుస్తున్నది.





Career
విద్య-ఉపాధి-వికాసం

మూగజీవుల సేవకు కొలువులు



మూగజీవులను చూస్తూ అవిచేసే పనులను చూస్తూ మురిసిపోతూ, మనసమస్యలను మరచిపోయి ఎంతో సంతోషిస్తుంటాం అలాంటి మూగజీవాలమధ్యనే మన కెరీంగ్‌ను ఎలా ప్లాన్ చేసుకోవాలో చూద్దాం. ఈ మధ్యకాలం లో పెంపుడు జంతువులను పెంచడం ఒక స్టేటస్‌సింబల్‌గా మారింది. అలాంటి తరుణంలో దానిలో ఉన్న కోర్సులు, ఉద్యోగాలు కూడా బాగా పెరిగాయనే చెప్పాలి. వాటిని గూర్చి తెలుసుకుందాం.

పేద, గొప్ప తేడాలేకుండా చాలామంది జంతువులను పెంచుతుంటారు. వాటి చేష్టలకు మురిసిపోతుంటారు. సాటివారితో మాట్లాడినట్లే వాటితోనూమాట్లాడుతుంటారు. వాటి ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటారు. వాటికి ఏమాత్రం తేడా చేసినా వీరు కంగారుపడి పోతుంటారు. మనిషి వాటిని జీవితంలో ఒక భాగంగా మార్చుకున్నాడు. అందుకే మూగజీవాలను జాగ్రత్తగా చూసుకోవడం మంచికెరియర్‌గా మారింది. దీంట్లో రకరకాల ఉద్యోగాలు పుట్టుకొస్తున్నాయి. అందుకు తగిన కోర్సులు కూడా రూపకల్పన జరుగుతోంది.

వెటర్నరీ డాక్టర్

పక్షులు, జంతువులకు సోకే వివిధ రకాల జబ్బులకు సంబంధించిన ట్రీట్‌మెంట్, వాటిని బాగుచేయడానికి సంబంధించిన వెటర్నరీ సైన్స్‌ను ఇందులో చదువుతారు. ఇది కొంచెంమానవ వైద్యశాస్త్రం లాగానే ఉంటుంది. వీటి ప్రాథమిక లక్ష్యం రోగాలను గుర్తించడం, వాటిని నయం చేయడం. మొత్తంగా శరీరంలోని అవయవాలు సరిగా పనిచేసేలా చేయడం, అలాగే జంతువులకు అవసరమైన వ్యాక్సిన్లు వేయడం, ప్రాథమిక చికిత్సను అందించడం వంటివి చేస్తారు. కుక్కలు, పిల్లులు, క్రూరజంతువులు మొదలైన వాటిల్లో ఏదో ఒకదానిపై స్పెషలైజేషన్ చేసే అవకాశమూ ఉంది. జనరల్ వెటర్నరీ ఎంచుకుంటే అన్నిరకాల జంతువులకు వైద్యం అందిస్తారు.

అర్హత: వెటర్నరీ డాక్టర్ కావాలనుకునేవారు అయిదేళ్ల బ్యాచిలర్స్ ఇన్ వెటర్నరీ సైన్స్ పూర్తిచేయాలి. ఇంటర్మీడియట్ తరువాత నీట్‌లో ర్యాంకుసాధిస్తే ఈ కోర్సులోకిప్రవేశం లభిస్తుంది. బివిఎస్‌సి అనంతరం పిజిలో స్పెషలైజేషన్ చేసుకోవచ్చు. కోర్సు పూర్తయ్యాక ప్రాక్టీస్ పెట్టడానికి వెటర్నరీ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకోవాలి. కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆరు నెలల ఇంటర్న్‌షిప్ చేయాలి.

కోర్సులను అందించే సంస్థలు: ఆచార్యఎన్‌జిరంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ, హైదరాబాద్, ఎన్‌టి రామారావు కాలేజ్ ఆఫ్ వెటర్నరీసైన్స్, గన్నవరం, ఇండియన్ వెటర్నరీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, బరేలీ, బనారస్ హిందూయూనివర్సిటీ, వారణాసి. బాంబేవెటర్నరీ సైన్స్‌కాలేజ్, ముంబయికాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అండ్ యానిమల్ హజ్బెండరీ, ఐజ్వాల్

లాలా లజపతిరాయ్ యూనివర్సిటీ ఆఫ్ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్, హిస్సార్ మొదలైనవి.

ఉద్యోగావకాశాలు: జంతువైద్యశాలల్లో డాక్టర్‌గా చేరవచ్చు. సొంతంగా ఆసుపత్రిని పెట్టుకోవచ్చు. రిసెర్చ్, విద్యా సంబంధ సంస్థలు, డయాగ్నొస్టిక్ ల్యాబ్‌ల్లోనూ అవకాశాలుంటాయి. డెయిరీలు, పిగరీ, పౌల్ట్రీ ఫామ్‌ల్లోకి తీసుకుంటారు.

యానిమల్ ట్రైనర్

ఇది కొంత కఠినమైన, సవాళ్లతో కూడిన ఉద్యోగం. విపత్తుల సమయంలో సాయం అందించడం, నేరపరిశోధన, వినోద కార్యక్రమాలు, ప్రత్యేక అవసరాల వారికి సాయపడటం తదితర సందర్భాల్లో జంతువులకు ఎలా ప్రవర్తించాలో నేర్పిస్తారు. కొన్ని సంస్థలు ప్రత్యేకండా ఒక జంతువుకు సంబంధించిన కోర్సులనే ఇస్తున్నాయి. మరికొన్ని పెంపుడు జంతువులు, సర్వీస్ ఆధారిత విభాగాల్లో అందిస్తుఆన్నాయి.

అర్హత: యానిమల్ సైన్స్, మెరైన్ సైన్స్ మొదలైన వాటిల్లో డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. నేరుగా వీటికి సంబంధించిని డిగ్రీలైతే లేవు కానీ చాలా సంస్థలు డిప్లొమా, సర్టిఫికేషన్ కోర్సులను అందిస్తున్నాయి.

కోర్సులను అందిస్తున్న సంస్థలు:
బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ అకాడమీ, టెకాన్‌పూర్
డాగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ న్యూఢిల్లీ.
యానిమల్ రాహత్, మహారాష్ట్ర.
కొచ్చిడాగ్ ట్రైనింగ్ అకాడమీ అండ్ పెట్ రిసార్ట్, కేరళ
కమాండో కెనెల్స్, సికింద్రాబాద్ మొదలైనవి.

కెరియర్: లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, సెక్యూరిటీ ఎజెన్సీలు, బాంబ్‌స్క్వాడ్స్ మొదైనవివీరిని నియమించుకుంటాయి.

పెట్ గ్రూమర్

జంతువుల రూపాన్ని కాపాడటంతోపాటు పరిశుభ్రంగా, అందంగా ఉంచడం గోర్లు, జుట్టు సరైన రీతిలో కత్తిరించడం చేస్తారు. పెంపుడు జంతువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను యజమానులకు సూచిస్తారు. వీటి ఆరోగ్య విషయంలో ప్రధాన పాత్ర పోషిస్తారు. ఈ ఉద్యోగాలకు ఆదరణ పెరుగుతోందనే చెప్పాలి.

అర్హత: ప్రత్యేకంగా డిగ్రీ అవసరంలేదు. కానీ, సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులను చేసి ఉండాలి. కోర్సుల కాలవ్యవధి సాధారణంగా ఆరు నెలల నుంచి ఏడాది వరకూ ఉంటుంది. గ్రూమింగ్ స్టైలింగ్, పెట్స్‌నిర్వహణ మొదలైన నైపుణ్యాలను నేర్పుతారు. స్పెషలైజ్‌డ్ పెట్ గ్రూమింగ్ కోర్సులు కూడా ఉన్నాయి. విభిన్న జాతుల పెంపుడు జంతువులను గుర్తించడం, వాటి తత్వాలను అర్థం చేసుకోవడం వాటిలో ఉంటాయి.

కోర్సులు అందిస్తున్న సంస్థలు: ఫుజ్జీవుజ్జీ పెట్ స్టైలింగ్ స్టూడియో అండ్ స్పా, బెంగుళూరు స్క్యూపిస్క్రబ్, న్యూఢిల్లీ, రెడ్‌పెట్ పాస్ పెట్ స్పాఅండ్ షాప్, న్యూఢిల్లీ మొదలైనవి.

వైల్డ్‌లైఫ్ కన్జర్వేటర్

జనావాసాలు పెరిగిపోతుండటంతో అడవులు తగ్గి క్రూరమృగాలకు జీవించడం కష్టమవుతోంది. దీంతో జంతుపరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ఎన్‌జిఒలు ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నాయి. ఈక్రమంలో వైల్డ్‌లైఫ్ కన్జర్వేషన్‌కు డిమాండు పెరిగింది. వైల్డ్‌లైఫ్ కన్జర్వేటర్లు జంతువులతో పాటు అడవుల సంరక్షణపైనా దృష్టిపెడతారు. ఇందుకు వారు వివిధ జంతువుల అలవాట్లు, వాటి సంతతి, వాతావరణ మార్పులు మొదలై అంశాలను అధ్యయనం చేస్తారు.



అర్హత: ఇంటర్‌లో బైపిసి చదివినవారు ఈ విభాగంలో డిగ్రీ కోర్సులకు అర్హులు. బిఎస్‌సి ఫారెస్ట్రీ, బిఎస్‌సి వైల్డ్‌లైఫ్ కన్జర్వేషన్, డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. పిజిలో స్పెషలైజేషన్ అవకాశం ఉంటుంది.

కోర్సులు అందిస్తున్న సంస్థలు:
నేషనల్ సెంటర్ ఫర్ బయలాజికల్ సైన్సెస్ బెంగళూరు, వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, డెహ్రాడూన్, యూనివర్సిటీ ఆఫ్ కోటా, రాజస్థాన్, కేరళ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్‌యూనివర్సిటీకేరళ. సౌరాష్ట్రయూనివర్సిటీ, రోజ్‌కోట్‌ఇండియన్ ఇన్‌స్టిట్యూట ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్, మధ్యప్రదేశ్ మొదలైనవి.

ఉద్యోగావకాశాలు: ఫారెస్ట్ కన్జర్వేటర్, వైల్డ్‌లైఫ్ బయాలజిస్ట్, హాబిటాట్ రిస్టోరేటర్ మొదలైన అవకాశాలుంటాయి. ప్రైవేటు సంస్థలతో పాటు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వీరిని తీసుకునే అవకాశం ఉంటుంది.

ఆక్వారిస్ట్

అక్వేరియంలో పెరిగే చేపలు, ఇతర జంతువుల సంరక్షణ వీరి బాధ్యత. ఆక్వారిస్ట్‌లు ఎక్కువగా ఆక్వేరియం క్యూరేటర్ కింద చేస్తుంటారు. ఆక్వేరియంలో జీవించే మొక్కలు, జీవులకు సరైన ఆహారాన్ని తగిన మోతాదులో అందించడం, అవి జీవించడానికి తగిన వాతావరణానిన కల్పించడం వంటివి చేస్తుంటారు. అలాగే చేపలపై ప్రయోగాలు చేసి, ఆ సమాచారాన్ని వివిధ అవసరాలకు ఉపయోగించుకుంటారు.

అర్హత: బ్యాచిలర్ డిగ్రీ ఉండాలి. బ్యాచిలర్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్, బిఎస్‌సి-ఇండస్ట్రియల్ ఫిష్ అండ్ ఫిషరీస్ కోర్సులు, అందుబాటులో ఉన్నాయి. ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్, బయాలజీ, సైన్స్, అగ్రికల్చర్, వెటర్నరీసైన్స్ వంటి వాటిల్లోడిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులే. కొన్ని సంస్థలు కొంత శిక్షణనిచ్చి ఉద్యోగంలోకి తీసుకుంటున్నాయి. ఇంటర్న్‌షిప్‌ల ద్వారా అనుభవం సాధించొచ్చు.

కోర్సులు అందిస్తున్న సంస్థలు:
ఢిల్లీ యూనివర్సిటీ, కర్ణాటక వెటర్నరీ యానిమల్ అండ్ ఫిషరీస్ సైన్సెస్ యూనివర్సిటీ
పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీడాక్టర్ రాజేం ద్రప్రసాద్ సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ బీహార్ మొదలైనవి.

గ్రూప్-1 పాఠ్యాంశాల్లో కీలక మార్పులు

గ్రూప్-1 కేటగిరీ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పరీక్షల సిలబస్, ప్యాట్రన్‌లలో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. గతంలో గ్రూప్-1 స్క్రీనింగ్ టెస్ట్‌లో 150 మార్కులకు జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీ అంశాలపై ప్రశ్నలు అడిగేవారు. ఈసారి స్క్రీనింగ్ టెస్ట్‌ను పేపర్-1, పేపర్-2 గా విభజించి 120 మార్కుల చొప్పున 240 మార్కులకు నిర్వహించనున్నారు. ఈ కొత్త విధానంలో స్క్రీనింగ్ టెస్ట్ పేపర్-1 నాలుగు విభాగాలుగా ఉంటుంది. ఒక్కో విభాగంలో 30 మార్కులకు ప్రశ్నలుంటాయి. మొదటి విభాగంలో చరిత్ర మరియు సంస్కృతి, రెండో విభాగంలోరాజ్యాంగం, రాజకీయ, సామాజిక న్యాయం, అంతర్జాతీయ సంబంధాలు, మూడో విభాగంలో భారత్, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, ప్రణాళిక అంశాలు, నాలుగో విభాగంలో జియోగ్రఫీ ఉంటాయి. స్క్రీనింగ్ టెస్ట్ పేపర్-2 రెండు విభాగాలుగా ఉంటుంది. మొదటి విభాగంలో జనరల్ మెంటల్ ఎబిలిటీ, అడ్మినిస్ట్రేటివ్, సైకలాజికల్ ఎబిలిటీపై 60 మార్కులకు ప్రశ్నలుంటాయి. రెండో విభాగంలో రెండు కేటగిరీల్లో 30 చొప్పున 60 మార్కులకు ప్రశ్నలుంటాయి. మొదటి కేటగిరీలో సైన్స్ అండ్ టెక్నాలజీ, రెండో కేటగిరీలో జాతీయ, అంతర్జాతీయ తాజా పరిణామాలు ప్రాముఖ్యత పై ప్రశ్నలుంటాయి. ఇవన్నీ ఆబ్జెక్టివ్ తరహాలోనే ఉంటాయి.



మెయిన్‌పరీక్షలోనూ మార్పులు

గ్రూప్-1 మెయిన్ పరీక్షలో కూడా ప్రభుత్వం అనేక మార్పులు చేసింది. గతంలో క్వాలిఫయింగ్ పేపర్‌లో జనరల్ ఇంగ్లీష్ సబ్జెక్టు కింద 150 మార్కులకు అడిగేవారు. ఈ ఒక్క పేపర్‌ను క్వాలిఫయింగ్‌గా పరిగణించేవారు. ఈ సారి క్వాలిఫయింగ్ పేపర్లను రెండుకు పెంచారు. పేపరు-1 లో తెలుగు, పేపరు-2 లో ఇంగ్లీష్ ఉంటాయి. ఈ క్వాలిఫయింగ్ పేపర్‌లలో ఒక్కోటి 150 మార్కుల చొప్పున ఉంటాయి. అభ్యర్థులు రెండింటిలోనూ క్వాలిఫై కావాల్సి ఉంటుంది.

గతంలో మెయిన్స్‌లో క్వాలిఫయింగ్ పరీక్ష కాకుండా మరో ఐదు పేపర్లు ఉండేవి. ఒక్కో పేపర్‌కు 150 మార్కుల చొప్పునిర్వహించేవారు. దీంతోపాటు 75 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహించేవారు. అన్నీ కలిపి 825 మార్కులకు ఉండేవి. ఈ సారి కూడా మెయిన్‌లో ఐదు పేపర్లుంటాయి. అయితే సిలబస్‌లో పలు మార్పులు చేశారు. ఇంటర్వ్యూలు యథాతథంగా 75మార్కులకే నిర్వహిస్తారు. సిలబస్‌లో గతానికి ఇప్పటికి పలు మార్పులు చోటుచేసుకున్నాయి.

పేపర్-1గతంలో జనరల్ ఎస్సే మాత్రమే ఉండేది. ఈసారి జనరల్ ఎస్సే అని పేర్కొంటూనే ఏఏ అంశాలుంటాయో స్పష్టత ఇచ్చారు. ఇటీవలి కాలంలో ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ పరిణామాలకు సంబంధించి అంశాలపై ప్రశ్నలడుగుతారు.

పేపరు-2 లో గతంలో భారత రాజ్యాంగంపై ప్రశ్నలుండేవి. ఈ సారి ఆ అంశాన్ని మినహాయించారు. భారత మరియు ఎపి చరిత్ర, సాంస్కృతిక, భౌగోళిక అంశాలపైప్రశ్నలుంటాయి.

పేపర్-3 లో గతంలో ప్లానింగ్ ఇన్ ఇండియా అండ్ ఇండియన్ ఎకానమీ, భూ సంస్కరణలు, స్వాతంత్ర్యం తర్వాత ఎపిలో వచ్చిన మార్పులు, తాజా ఆర్థిక పరిస్థితి, బలం బలహీనతలు, అంశాలుండేవి. కొత్త సిలబస్ ప్రకారంరాజకీయ, రాజ్యాంగ పరిపాలన, న్యాయ, నైతిక అంశాలుంటాయి.

పేపర్-4లో గతంలో సైన్స్‌అండ్‌టెక్నాలజీ, భారతదేశ అభివృద్ధి పర్యావరణ సమస్యలు అంశాలుగా ఉండేవి. ఈసారి భారత మరియు ఎపి ఆర్థిక అభివృద్ధి అంశాలపై ప్రశ్నలుంటాయి.

పేపర్-5లో గతంలో డేటా అప్రిషియేషన్ ఇంటర్ ప్రిటేషన్, విధి నిర్వహణలో తలెత్తే పరిణామాలు, సమస్యలకు ఎటువంటి పరిష్కారాలు చూపగలరో అన్న అంశాలపైప్రశ్నలుండేవి. తాజాగా మార్పుచేసిన సిలబస్‌లో వీటిని తీసేశారు. మారిన సిలబస్ ప్రకారం, శాస్త్రసాంకేతిక అంశాలు, పర్యావరణంపై ప్రశ్నలు అడుగుతున్నారు.

ఇసిఐఎల్‌లో 2100ఖాళీలు

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఇసిఐఎల్) వివిధ జోన్లు/ హెడ్‌క్వార్టర్లలో ఖాళీగా ఉన్న జూనియర్ కన్సల్టెంట్/ టెక్నికల్ ఆఫీసర్(కాంట్రాక్ట్‌ప్రాతిపదికన)పోస్టులభర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఖాళీలసంఖ్య: 2100, **ఖాళీలవివరాలు:** హైదరాబాద్-650, న్యూఢిల్లీ-550, బెంగుళూరు-225, ముంబై-25, కోల్‌కతా-650. జూనియర్ టెక్నికల్ ఆఫీసర్-1470. **అర్హత:** ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ లేదా ఇన్‌స్ట్రుమెంటేషన్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజినీరింగ్‌లో 60% మార్కులతో బిఇ/ బిటెక్‌లో ఉత్తీర్ణులై ఉండాలి. **పేస్కేల్:** రూ. 17,654/-, జూనియర్ కన్సల్టెంట్ ఫీల్డ్ ఆపరేషన్ (గ్రేడ్-2) -315, **అర్హత:** గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఎలక్ట్రానిక్ మెకానిక్ లేదా రేడియో అండ్ టివి, ఎలక్ట్రికల్, ఫిట్టర్ ట్రేడ్‌లలో ఐటిఐ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత. **పేస్కేల్:** రూ.16,042/-, గమనిక సంబంధిత రంగం లేదా ఇండస్ట్రీ రంగంలో కనీసం ఆరు నెలలపాటు పనిచేసిన అనుభవం ఉండాలి. **వయోపరిమితి:** జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌కు 1988 డిసెంబర్ 31 తర్వాత, మిగితా పోస్టులకు 1993డిసెంబర్ 31 తర్వాత జన్మించి ఉండాలి. **అప్లికేషన్ ఫీజు:** రూ.200/- ఎస్సి, ఎస్టి, పిహెచ్‌డిలకు ఫీజువలో మినహాయింపు ఉంటుంది. **ఎంపికవిధానం:** అకడమిక్ మార్కుల ఆధారంగా, **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో **చిరునామా:** ECIL,Nalanda Comlex,CLDC,TIFR Road,Hyderabad 500062.

ఆఖరుతేదీ: 2019 జనవరి 5. **వెబ్‌సైట్:** www.ecil.co.in



జిప్‌మర్‌లో ఉద్యోగాలు

పుదుచ్చేరిలోని జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ లో వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఖాళీలసంఖ్య: 70 ఇందులో జనరల్-40, ఒబిసి-18, ఎస్సి-3, ఎస్టి-9 **విభాగాల వారీగా ఖాళీలు:** జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్-3, న్యూక్లియర్ మెడిసిన్ టెక్నికల్ అసిస్టెంట్ -2, యూరాలజీ టెక్నికల్ అసిస్టెంట్ -1, నర్సింగ్ ఆఫీసర్-60, స్టెనోగ్రాఫర్ -3, ఎంటిఎస్-1, **అర్హత:** హిందీ, ఇంగ్లీష్ మాస్టర్ డిగ్రీ ,న్యూక్లియర్ మెడిసిన్ టెక్నాలజీ/ మెడికల్ రేడియేషన్ టెక్నాలజీలో బ్యాచిలర్ డిగ్రీ, జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీలో డిగ్రీ/ డిప్లొమా, ఇంటర్ / పదోతరగతిలో ఉత్తీర్ణత. **వయోపరిమితి:** స్టెనోగ్రాఫర్ / ఎంటిఎస్ పోస్టులకు 27 సంవత్సరాలు, మిగితా పోస్టులకు 35 సంవత్సరాలు మించరాదు.



పేస్కేల్ : నర్సింగ్ ఆఫీసర్ కు రూ.44, 900/- నుండి 1,42,400/- **ఎంపికవిధానం:** రాతపరీక్ష, ఇంటర్వ్యూద్వారా, **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌ద్వారా, **ఆఖరుతేదీ:** జనవరి 28, **వెబ్‌సైట్:** www.jip-mer.edu.in

పాఠకులకు సూచన :


ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి. చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.co

జైల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ లో జూనియర్ లెక్చరర్లు, వ్యవసాయ అధికారులు తదితర పోస్టుల భర్తీకి ఎపిపిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసింది. జూనియర్ లెక్చరర్లు237, వ్యవసాయ అధికారులు-27, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులు-20, సహాయపౌర సంబంధాల అధికారుల పోస్టులు-15, అసెంబ్లీ, సచివాలయంలో అసిస్టెంట్ తెలుగు ట్రాన్స్‌లేటర్ పోస్టులు రెండు భర్తీ కానున్నాయి. ఇతర వివరాలకు ఎపిపిఎస్సి అధికారిక వెబ్ సైట్ చూడవచ్చు.

వెబ్‌సైట్: https//psc.ap.gov.in/



పోస్టు	దరఖాస్తు ప్రారంభ తేదీ	దరఖాస్తు ఆఖరు తేదీ
జూనియర్‌లెక్చరర్	జనవరి18	ఫిబ్రవరి8
వ్యవసాయ అధికారి	జనవరి7	జనవరి 29
డివిజనల్ అకౌంట్స్ అధికారి	జనవరి8	జనవరి30
సహాయ పౌరసంబంధాల అధికారి	జనవరి 2	జనవరి23
సహాయ తెలుగు ట్రాన్స్‌లేటర్	జనవరి2	జనవరి23

కొత్త రైళ్లు, కొత్త స్టాపేజీలు, రైళ్ల పొడగింపుల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత కల్పించిన దక్షిణ మధ్యరైల్వే



విజయవాడ స్టేషన్‌లో ప్రయాణిస్తున్న రైలు (ఫైల్)

సికింద్రాబాద్ (మెట్టుగూడ) జనవరి 1 ప్రభాతవార్త : అంధ్రప్రదేశ్ రాష్ట్ర రైలు వినియోగదారుల అకాంక్షలకు అనుగుణంగా దక్షిణ మధ్యరైల్వే అయా ప్రాంతంతో కొత్త రైళ్ల ప్రారంభము, కొత్త స్టాపేజీలు, రైళ్ల పొడగింపులకు ప్రాధాన్యత కల్పిస్తుంది. ఇందులో భాగంగా గత నాలుగుసంవత్సరాలుగా వినియోగదారులకు పలు విభాగాల్లో సౌకర్యాలు కల్పిస్తుంది. రైల్వే మంత్రి పీయూష్ గోయేల్ ప్రాధాన్యతాంశాలను అమలు చేసే దిశలో దక్షిణ మధ్యరైల్వే అంధ్రప్రదేశ్ రాష్ట్ర రైలు వినియోగదారుల అకాంక్షలను నెరవేరే ్చందుకు కృషి చేస్తుంది. అనేక రైల్వే విభాగాలల్లో వినియోగదారుల సౌకర్యం దృష్టిలో ఉంచుకొని అనేక ప్రయోజనాలు చేకూర్చుడం జరుగుతుంది. ఏ.పిలోని ప్రయాణికుల అవసరాలు తీర్చుడంలో రైల్వే పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది.

కొత్త రైళ్ల ప్రవేశపెట్టడం వల్ల అంధ్రప్రదేశ్‌కు కలిగిన ప్రయోజనాలు

1. కొత్తగా ఏర్పడిన ఏ.పి రా ష్ట్రాన్ని దేశరాజదాని కొత్త ఢిల్లీల్లో అనుసంధానించే రైలు నెం. 22415,22416 విశాఖపట్నం-కొత్తడిల్లీ-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్
2. ఏ.పి.కొత్త రాజధాని సెక్రెటేరియేట్ ఉధ్యోగుల సౌకర్యం కోసం కేవలం 5.30 గంటల్లోనే గమ్యం చేరే రైలు నెం. 12795,12796 సికింద్రాబాద్-విజయవాడ-సికింద్రాబాద్ ప్రత్యేక ఇంటర్ సిటీ సూపర్‌ఫాస్ట్ ఎక్ స్ప్రెస్
3. ఏ.పి. పరిధిలోని దూరంగా ఉన్న ధర్మవరం -తిరుపతి వంటి స్టేషన్లతో అనుసంధానమయ్యేందుకు కొత్త రైలునెం. 17215,17216 విజయవాడ-ధర్మవరం ట్రైవీక్లి ఎక్స్‌ప్రెస్, రైల్ నెం. 22708,22707 తిరుపతి-విశాఖపట్నం-తిరుపతి ట్రైవీక్లీ డబుల్ డెక్కర్
4. కాట్రాలోని వైష్ణవీమాత దేవాలయంతో అనుసంధానించే కొత్త రైలు నెం. 22705, 22706
5. రాయచూర్, కర్నూల్ టౌన్‌లకు విజయవాడ ద్వార కాకినాడ ప్రాంతాన్ని అనుసంధానించే ప్రత్యే రైలు నెం. 07245,07246 కాకినాడ-రాయచూర్ ట్రైవీక్లీ ఎక్స్‌ప్రెస్, రైలు నెం. 07238,07237 కాకినాడ- కర్నూల్ టౌన్ బై వీక్లీ స్పెషల్ ఈ రెండు రైళ్లు రాయలసీమ ప్రాంతాన్ని ఏ.పికు కొత్త రాజధాని అమరావతితో కలుపుతాయి.
6. జూలై2015లో జరిగిన గోదావరి పుష్కరాల సందర ్భంగా అంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు భక్తుల సౌకర్యార్థం 407 ప్రత్యే రైళ్లను నడుపడం జరిగింది. పలురైళ్లకు 1300 అదనపు బోగీలను జతచేయడం జరిగింది.
7. అగస్టు 2016లో జరిగిన కృష్ణ పుష్కరాల సందర్భంగా ఏ.పి.లోని పలు ప్రాంతాల భక్తుల సౌకర్యార్థం 458 ప్రత్యేక రైళను నడపడం జరిగింది. పలు రైళ్లకు 3000 అదనపు బోగీలను జతచేయడం జరిగింది.
8. అంతర్జాతీయ మహ్మదీయ మేళా ఇత్జెమా సందర్భంగా 2018 డిసెంబర్‌లో కర్నూల్ టౌన్‌కు 15 ప్రత్యే రైళ్లను నడపడం జరిగింది.

రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని అనంతలో నిరసన

- న్యూ ఇయర్ మొదటి రోజే క్లాక్ టవర్ వద్ద బైఠాయింపు
- రాయలసీమ ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆందోళన



అనంతపురంలోని క్లాక్‌టవర్ వద్ద బైఠాయించిన ప్రజా సంఘాల నేతలు

అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి : రాయలసీమ ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం అనంతపురంలోని క్లాక్ టవర్ సమీపంలో రాయలసీమలో హై కోర్టు ఏర్పాటు చేయాలని, శ్రీభాగ్ ఒడంబడికలో భాగంగా కృష్ణ, తుంగభద్ర నీళ్లన్నింటినీ రాయలసీమకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. న్యూ ఇయర్ వేడుకల్లో అందరూ సంబరాలు చేసుకుంటుంటే సీమ సమస్యల కోసం వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు క్లాక్ టవర్ వద్ద బైఠాయింపు చేయడం విశేషం. ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది రామ్‌కుమార్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, ఓపిడిఆర్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రజాక్, ఓపిడిఆర్ నాయకులు రామకృష్ణ, విద్యావంతుల వేదిక ముఖ్యులు కృష్ణమూర్తి, రాయలసీమ ప్రజాసమస్యల పోరాట నాయకులు సీమకృష్ణ తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీభాగ్ ఒడంబడికను అమలు చేయాలని, రాయలసీమలో హైకోర్టును ఏర్పాటు చేయాలని, గుంతకల్లులో రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని తదితర నినాదాలు చేయడం కనిపించింది. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. శ్రీభాగ్ ఒడంబడికలో భాగంగా శ్రీశైలం రిజర్వాయర్‌లోని నీటినంతటినీ దాదాపు 400 టీఎంసీలను రాయలసీమకు మళ్లించి వెనుకబాటు తనాన్ని రూపుమాపాలని డిమాండ్ చేశారు. రాయలసీమ కరవు కాటకాలకు గురవుతుంటే సాగునీరు ఇవ్వకుండా పాలకులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇప్పటికైనా శ్రీభాగ్ ఒడంబడికను అమలు చేయాల్సిందేనని రాయలసీమలో హై కోర్టును ఏర్పాటు చేయాల్సిందేనని ఆందోళన కారులు డిమాండ్ చేశారు.

9వ తేదీతో ముగియనున్న జగన్ పాదయాత్ర

వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్షనేత, వైఎస్సార్సీ పార్టీ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రం జనవరి 9వ తేదితో ముగిస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2017 నవంబరు 6వ తేదిన కడప జిల్లా ఇడుపుల పాయలో ప్రారంభమైన పాదయాత్ర జనవరి 9వ తేదిన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో పూర్తికానుందని తెలిపారు. ఇప్పటి వరకు 134 నియోజకవర్గాలలో 120 బహిరంగ సభలు, రెండువేలకు పైగా గ్రామాలు, 3500 కిలోమీటర్ల పైగా పాదయాత్ర సాగిందన్నారు. 2019 జనవరి 9వ తేది ఎంతో చారిత్రాత్మక రోజు అన్నారు. వైఎస్ జగన్ చేపట్టిన యాత్ర ఆ రోజు ముగుస్తుందన్నారు. పాదయాత్రకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 2వ తేది నుంచి సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించి, పాదయాత్ర లక్ష్యాలను నియోజకవర్గ సమన్వయకర్తలు ప్రజలకు వివరిస్తారు. వైఎస్సార్ చరిపోయిన తరువాత అనే ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. గడిచిన పది సంవత్సరాలలో ఉహించని సమస్యలు, అక్రమ కేసులు, జైలు జీవితం, హత్యాయత్నం వరకు ఎన్నో కష్టాలను జగన్ చవిచూశారు. రాష్ట్ర విభజన తరువాత మానవ తప్పిదాలు, అసమర్థకారణంగా రాష్ట్రాభివృద్ధి ఆగిపోయిందన్నారు. 2019 సంవత్సరం ఎంతో కీలకమైందన్నారు. అవినీతి పరుల పాలనకు చరమగీత పాడి వైఎస్ జగన్ రాష్ట్రానికి సిఎం కానున్నారని అన్నారు. నాలుగున్న సంవత్సరాలలో ఏమీ చేయని చంద్రబాబు ఎన్నికలకు ముందు హడావుడి చేస్తున్నారన్నారు. చంద్రబాబు తీరు చూస్తే మిగిలిన వారందరూ దొంగలు నేనే మంచివాడన్ని చెప్పుకుంటున్నారన్నారు.

ద్రవిడ యూనివర్సిటీలో మిథ్యగా మారిన దూరవిద్య

- అయోమయంలో 30 వేల మంది విద్యార్థులు
- విద్యార్థుల నుంచి రూ.15 కోట్లు వసూలు

తిరుపతి - జిల్లా ప్రతినిధి, జనవరి 1 ప్రభాతవార్త : చిత్తూరు జిల్లాలోని ద్రవిడ యూనివర్శిటీలో దూర విద్య ఒక మిద్యగా మారింది. వర్శిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల దూర విద్య ద్వారా విద్యనభ్యసిస్తున్న వేలాది మంది విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. సుమారు 30,000 వేల మంది విద్యార్థులు దూర విద్యకు దూరమయ్యే దుస్థితి నెలకొంది. దూర విద్యను అందించేందుకు అర్హత లేకపోయినా వర్శిటీ దూరవిద్యలో ప్రవేశాలు పొందాలని నోటిఫికేషన్ ఇచ్చి, తీరా విద్యార్థులు అడ్మిషన్లు పొంది రెండేళ్లవుతున్నా పరీక్షలు నిర్వహించకుండా యూనివర్శిటీ అధికారులు తమకు ఏ మాత్రం బాధ్యత లేదన్నట్టుగా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. అసలు విద్యారు ్ధలను చేర్చుకునేందుకు అర్హత లేకపోయినా నోటిఫికేషన్ ఇవ్వడం వెనుక అధికారుల అలక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. అడ్మిషన్‌ల రూపేణా సుమారు రూ.15 కోట్లు చెల్ ్లంచిన విద్యార్థులు పరీక్షలు ఎప్పుడు జరుగుతాయో లేదా అసలు జరగవో తెలియని అయోమయ స్థితిలో పడిపోయారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో వున్న యూనివర్శిటీలో విద్యార్థుల ఇబ్బందిని పట్టించుకునే వారు లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.

ద్రవిడ యూనివర్శిటీ దూర విద్య కేంద్రం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌లో 59, తెలంగాణాలో 20 స్టడీ సెంటర్‌లు వున్నాయి. వీటి పరిధిలో సుమారు 30 వేల మంది విద్యార్థులు వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారు. గతంలో యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్‌గా కడప రమణయ్య వున్నపుడు పిహెచ్‌డి ప్రవేశాలకు సంబంధించిన అవకతవకలు బయటపడడంతో వర్శిటీ ప్రతిష్ట మసకబారింది. దాంతో వర్శిటీకి ఆదాయం చేకూర్చే దూర విద్యలో



ద్రవిడ యూనివర్శిటీ

ప్రవేశాలు నిలిచిపోయి నిరుపయోగంగా వుండిపోయింది. తర్వాత కాలంలో వైస్‌ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ దూరవిద్యను పునరుద్ధరించే ప్రక్రియలో భాగంగా 2016-17 విద్యా సంవత్సరానికి సంబంధించి దూర విద్యలో అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. ఆన్‌లైన్‌లో కూడా నోటిపై చేశారు. దాంతో వేలాది మంది విద్యార్థులు రెండు తెలుగు రాష్ట్రాలో వున్న అధ్యయన కేంద్రాల ద్వారా అడ్మిషన్లు పొందారు.

యూనివర్శిటీకి రెన్యువల్ కాలేదు : ఒక యూనివర్శిటీ దూర విద్యను అందించాలంటే యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) అనుమతి పొంది వుండాలి. యూనివర్శిటీలోని మౌలిక సదుపాయాలు, విద్యా ప్రమాణాలు తదితర పలు అంశాలను పరిగణనలోనికి తీసుకుని యుజిసి అనుమతి ఇస్తుంది. అయితే 2016-17 విద్యా సంవత్సరానికి వర్శిటీ దూర విద్య కేంద్రం యుజిసి నుంచి రెన్యువల్ పొందలేదు. రెన్యువల్ లేకుండానే యూనివర్శిటీ అధికారులు 2016-17 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ ఇచ్చేశారు. అడ్మిషన్లు పొంది, పరీక్షలు నిర్వహించే లోగా యుజిసి నుంచి రెన్యువల్ చేసుకోవచ్చని అధికారులు భావించారు. అయితే 2017-18 విద్యా సంవత్సరం ముగిసిపోతున్నా రెన్యువల్ రాలేదు. దాంతో రెండేళ్ల పాటు పరీక్షలు నిర్వహించలేదు. అయితే రెన్యువల్ కానందున 2017 ఏప్రిల్ నెలలో ఆన్‌లైన్‌లో అడ్మిషన్ నోటిఫికేషన్ తొలగించారు. కాని అప్పటికే 10,000 మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు యూనివర్శిటీకి ఫీజులు చెల్లించారు. మరో 20 వేల మంది వర్శిటీ స్టడీ సెంటర్లలో ఫీజులు చెల్లించారు. మూడేళ్ల బిఎస్సీ కోర్సుకు రూ.7,500 వేలు, ఎంబిఏకు రూ.14,000 వేలు, రెండేళ్ల ఎంఎస్సి బోటనీ, జువాలజీ వంటి సైన్స్ కోర్సులకు రూ.14,000 వేలు చొప్పున సుమారు 30 వేల మంది విద్యార్థులు వర్శిటీ స్టడి సెంటర్లకు రూ.15 కోట్ల రూపాయల మేరకు ఫీజులు చెల్లించారు. యూనివర్శిటీకి అయిదు కోట్ల వరకూ జమ అవగా, పలు స్టడీ సెంటర్లలో పది కోట్ల వరకూ ఫీజులు జమ అయ్యాయి. ఫీజులు చెల్లించిన విద్యార్థులు స్టడీ సెంటర్ల నిర్వాహకులను పరీక్షల విషయమై నిలదీస్తున్నారు. తిరిగి ఫీజు ఇస్తామని కొందరు నిర్వాహకులు చెబుతున్నా, రెండేళ్ల తమ విద్యా సంవత్సరాలను కూడా తిరిగి వెనక్కి ఇస్తారా అంటూ ఎదురుతిరుగుతున్నారు. యూనివర్శిటీ అధికారుల నిర్వాకం వల్ల అటు విద్యార్థులు, ఇటు స్టడీ సెంటర్ల నిర్వాహకులు ఇద్దరూ నష్టపోతున్నారు. స్టడీ సెంటర్ల నిర్వాహకులు దీనిపై యూనివర్శిటీ అధికారులను ప్రశ్నిస్తే వారి నుంచి సరైన సమాధానం రావడం లేదు. నాలుగున్నర ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినపుడు ముఖ్యమంత్రితో పాటు ఉన్నత విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు సైతం ప్రతి యూనివర్శిటీ ఆర్థికంగా స్వయం ప్రతిపత్తి పొందే విధంగా ఆయా వర్శిటీలు ఆదాయం సమకూరే కోర్సులు నిర్వహించాలని చెప్పారు. అయితే ఆచరణలో ద్రవిడ యూనివర్శిటీ విఫలమవుతోంది. ఆర్థిక వనరులు సమకూరే దూర విద్యను నిర్లక్ష్యం చేస్తూ యూనివర్శిటీ ఆర్థికంగా నష్టపోతోంది. ముఖ్యమంత్రి దృష్టి పెడితేనే గాని ద్రవిడ యూనివర్శిటీ సమస్య పరిష్కారమయ్యే అవకాశం కనిపించడం లేదు.

రైతులకు ధీమాను ఇవ్వని రైతుబీమా

తిత్లీ, పెథాయ్ తుఫాను ప్రభావిత పంట నష్ట బాధితులకు ఏదీ బీమా పరిహారం!

నందిగామ, డిసెంబరు1, ప్రభాతవార్త: తిత్లీ,పెథాయ్ తుపాను ప్రభావిత పంట బాధిత రైతులకు వాణిజ్య బ్యాంకులు బీమా మొత్తాలను అందించటంలో మొండి చూపిస్తున్నాయి.రైతులనుంచి పంట బీమా పథక ం పరిధిలో బీమా మొత్తాలను వసూలు చేసిన వాణిజ్య బ్యాంకులు ఖచ్చితంగా పంట నష్ట సంభవిస్తే నష్ట పరిహారాన్ని నిబంధనల పరిధిలో అందించాల్సి వుండగా, అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి.ఒక పక్క సహకార బ్యాంకులు పంట బీమా పథకం పరిధిలో రైతులకు నష్ట పరిహారం చెల్లించేందుకు అవసరమయిన చర్యలు చేపట్టాయి.మరో పక్క ఇందుకు పూర్తి భిన్నంగా వాణిజ్య బ్యాంకు అధికారులు వ్యవహరిస్తున్నారు.నష్ట పరిహారం కోసం రైతులు చేసుకుంటున్న దరఖాస్తులను పరిగణలోకి తీసుకోవటం లేదు. కనీసం పంట నష్టం వివరాలు రెవెన్యూ, వ్యవసాయ అధికారులునుంచి తీసుకుంటున్న పరిస్థితులున్నాయి. రైతాంగ వర్గాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘవర్గాల ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి తిత్లీ తుఫాను కారణంగా పంటల బీమా పథకం పరిధిలో ఉత్తరాంధ్రలో రూ.4000 కోట్లు, పెథాయ్ తుఫాను కారణంగా కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఉభయగోదావరి జిల్లాల పరిధిలో రూ. 1500ల కోట్లు మేరకు పంట నష్ట పరిహారాన్ని వాణిజ్య బ్యాంకులు రైతాంగానికి చెల్లించాల్సి ఉంది. బ్యాంకులు ఈ ఏడాది రాష్ట్రంలోని 13 జిల్లా పరిధిలో వాణిజ్య బ్యాంకుల రైతులకు 80 వేల కోట్లు మేరకు పంట రుణాలను అందచేసారు. వీటిలో మాగాణి, మెట్ట, వాణిజ్య, ఉద్యాన పంటలకిచ్చిన రుణాలను అందచేసారు. కౌలు రైతులకు అయితే 18వేల కోట్ల మేరకు పంట రుణాలను అందజేసారు. కృష్ణా జిల్లాకు వచ్చేసరికి ప్రస్తుత తరుణంలో సాగుచేస్తున్న పంటలకు



పెథాయ్‌కు వరిపంట దెబ్బతిన్న దృశ్యం (ఫైల్)

రైతులకు రూ.8500 కోట్లు,కౌలు రైతులకు రూ. 1008 కోట్లు వ్యవసాయ రుణాలను అందజేసారు. ఈ రుణాలను అందించే సందర్భంలో బ్యాంకులు పంట తరుణాన్ని పరిగణలోకి తీసుకుని టెర్మ్‌కు ఎకరానికి రూ.500లు పంటల బీమా మొత్తాన్ని కట్టించుకున్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం వాటిల్లితే నష్టాన్ని అంచనా కట్టి పాక్షికమయితే ఆ మేరకు,పూర్తిగా అయితే ఆమేరకు పంట నష్టాన్ని అంచనా కట్టి చెల్లించాల్సిన బాధ్యత వాణిజ్య బ్యాంకులది. మాగాణి, వాణిజ్య పంటలకు సగటున ఎకరాకు రూ. 30000 వరకు బీమా పరిహారాన్ని రైతులకు చెల్లించాల్సి వుంది. అది పక్షం రోజుల లోపే అందుకు అవసరమయిన సంప్రదాయాలను చేసి,పూర్తి స్థాయిలో చెల్లింపులు జరిగిపోవాల్సి వుంది.ఈ మేరకు ఆలోచిస్తే తిత్లీ పంటలకుగాని,పెథాయ్ పంటలకుగాని బీమా మొత్తాలను ఇప్పటికి వాణిజ్య బ్యాంకులు పంట బీమా మొత్తాలను చెల్లించాల్సి వుంది.అయితే ఆ దిశలో ఏ వాణిజ్యబ్యాంకు అడుగులు వేయటంలేదు.ఆయా జిల్లాల లీడ్ బ్యాంకులు సైతం ఈ విషయంలో శ్రద్ధ వహించకపోగా, పంట నష్టాలను పరిగణతో రైతు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గమనించకుండా. గడువు మీరకుండానే వ్యవసాయ రుణాల చెల్లింపు వతిళ్ళు ప్రారంభించాయి. బంగారం తాకట్టుపై పంట రుణాల చెల్లింపును కొన్ని బ్యాంకులు పనిగట్టుకుఇ ఇవ్వటం మానేసాయి. ఇదే సందర్భంలో సహకార బ్యాంకులు బీమా చెల్లింపు విషయంలో పరిహారాన్ని పూర్తిగా ఇవ్వకున్నా, చెల్లింపుకు అనుగుణంగా మాత్రం కాగితాలపై పనులు పూర్తి చేసాయి. వాణిజ్య బ్యాంకులు అనుసరిస్తున్న విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం సైతం నోరు మెదపని పరిస్థితి ఉంది. అంతేకాకుండా రైతులకు జరిగిన పంట నష్టం అంచనాలు కట్టి, తగిన చేయూతను ప్రభుత్వ పరంగా అందించేందుకు యత్నించటం లేదు. దీంతో తుపానులు కారణంగా భారీ పంట నష్టపోయిన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. మాగాణి పంటలకు సంబంధించి ధాన్యం తడిసిన కారణంగా నాణ్యత తగ్గి, కొనుగోలు చేసేవారు కరువయ్యారు. ఆఖరికి ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు సైతం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయటంలేదు. తుఫాను హెచ్చరికల సందర్భంలో ప్రభుత్వం ధాన్యం ఏస్థితిలో వున్నా కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వం ఆచరణలో వాగ్దానాన్ని నిలుపుకోలేదు. మిర్చి రైతు పరిస్థితి మరీ దారుణంగా వుంది. బొబ్బర వ్యాధితో దెబ్బతిన్న మిరి ్చకి అకాల వాన గోరుచుట్టపై రోకటి పోటులాంటి దెబ్బ తగిలింది, మిరి ్చ నాణ్యతా ప్రమాణాల పరంగా బాగా దెబ్బతింది.ఈ దశలో పంట నష్టపోయిన రైతులు పంటల బీమాను బ్యాంకులు చెల్లిస్తే కొంత వెసులుబాటు లభిస్తుందని భావించారు.అయితే పరిస్థితి అందుకు భిన్నంగా ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం చొరవ తీసుకుని వాణిజ్య బ్యాంకుల నుంచి రైతులకు బీమా మొత్తం చెల్లింప చేయాలని కోరుతున్నారు.

ట్రస్టు ముందుకు వచ్చినా ఇవ్వని కాంట్రాక్ట్

- ప్రభుత్వం ఇచ్చిన నిధులకు అదనంగా ఖర్చు చేస్తామన్నా వెనుకడుగు
- కాంపౌండ్ వాల్ నిర్మాణంలో రాజకీయ 'క్రీ'నీడలు

జంగారెడ్డిగూడెం రూరల్, జనవరి 1, ప్రభాతవార్త: "ప్రభుత్వ విద్యాలయాలను తీర్చిదిద్దడంలో దాతలు ముందుకు రావాలని ప్రజాప్రతినిధులు తరుచు చెబుతున్న మాట.. వారి భాగస్వామ్యంతో విద్యాలయాలకు మౌళిక వసతులు కల్పించి ఉన్నత ప్రమాణాలతో విద్యానందించాలనే సంకల్పంతో ప్రభుత్వాలు పాలన సాగిస్తాయి. కానీ మండలంలోని తాడువాయి ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో మాత్రం దీనికి వ్యతిరేకంగా చేస్తున్నారనే విమర్శలు వినపడుతున్నాయి. ఈ ఉన్నత పాఠశాల 5 ఎకరాలో ఉండగా దీని చుట్టూ వైశాల్యం 450 మీటర్లు ఉంది. పశువులు, అపరచిత వ్యక్తులు లోపలికి ప్రవేశించకుండా 370 మీటర్ల మేర గోడ నిర్మాణానికి రూ. 15.40లక్షలు ఎన్‌ఆర్‌ఐఈజీఎస్ నిధులు మంజూరయ్యాయి. హైదారాబాద్‌కు చెందిన శ్రీమతి అబ్బూరి లక్ష్మీకాంతం ట్రస్టు ఈ ఉన్నత పాఠశాలలో రూ. 30లక్షలపైనే వెచ్చించి 4 అదనపు తరగతి గదులు నిర్మాణంతో పాటు, కార్పోరేట్ స్థాయిలో వంట గది, మధ్యాహ్నం భోజన చేయడానికి బల్లలు వంటి సదుపాయాలను ఏర్పాటు చేసింది. ఈ కాంట్రాక్ట్ తమకు ప్రభుత్వం ఇచ్చిన నిధులకు మరికొంత వేసుకుని మిగిలిన కాంపౌండ్‌వాల్ నిర్మాణంతో పాటు , మైదానంలో ప్లే కోర్టు వేయడానికి ట్రస్టు ముందుకు వచ్చిన్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ట్రస్టుకు ఇవ్వకుండా మరో వ్యక్తికి కాంట్రాక్ట్ ఇవ్వడంపై మతలబు ఏమిటో తెలియడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయంపై ప్రభాతవార్త ప్రధానోపాధ్యాయులు జి.రాములు వివరణ కోరగా స్థానికంగా ఉన్న రాజకీయ నాయకుల దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లిన్నట్లు సమాధానమిచ్చారు. ట్రస్టుకు కాకుండా ట్రస్టు ఇచ్చిన హామీ ప్రకారం వేరే వ్యక్తి చేయడానికి సిద్ధంగా ఉనా ్నరని తెలిపిన్నట్లు ఆయన తెలిపారు. దీనిలో తన ప్రమేయం లేదన్నారు.

హైస్కూల్ వైశాల్యం 450 మీటర్లు ఉంటే 370 మీటర్లుగా కొలవడంపై అనుమానం



విశాలమైన క్రీడా మైదానం

హైస్కూల్ వైశాల్యం 450 మీటర్లు ఉంటే కేవలం సర్వశిక్షాభియాన్ ఏఈ 370 మీటర్లు మాత్రమే కొలవడంపై విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మొత్తం 450 మీటర్లు రికార్డులో చూపించాల్సింది పోయి కేవలం 370 మీటర్లకు గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం విడ్డూరంగా ఉందన్నారు. ఆ సమయంలో తాను శెలవుపై వెళ్లడంతో పూర్తి అవగాహన లేక పీఈటీ ఆధ్వర్యంలో కొలతలు కొలవడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు రాములు తెలియజేస్తున్నారు. ఇదే విషయాన్ని పై అధికారులకు తెలియజేసిన్నట్లు తరువాత స్టేజీలో మిగిలిన 130 మీటర్ల గోడకు నిధులు మంజూరయ్యేలా చేస్తామని సమాధానమిచ్చిన్నట్లు తెలిపారు.

ట్రస్టుకు ఇవ్వకపోవడంలో అంతర్యం ఏమిటీ

హైస్కూల్‌లో 370 మీటర్ల మేర నిర్మించే ప్రహారీ గోడకు ప్రభుత్వం ఇచ్చిన రూ. 15.40లక్షలకు అదనంగా వేసుకుని మిగిలిన 130 మీటర్ల గోడతో పాటు ప్లే కోర్టు సైతం తమ సొంత నిధులతో చేస్తామని చెప్పిన శ్రీమతి అబ్బూరి లక్ష్మీకాంతం చారిటబుల్ ట్రస్టుకు ఎందుకు ఇవ్వకపోవడంలో అంతర్యం ఏమిటని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. ట్రస్టు ఇచ్చిన హామీ మాదిరిగా మిగిలిన 130 మీటర్ల గోడతో పాటు ప్లే కోర్టును తన సొంత నిధులతో వేరే కాంట్రాక్టర్ చేస్తారా అని విద్యార్థులు తల్లిదండ్రులు బాహాటంకంగానే ప్రశ్నిస్తున్నారు. ఎవరు చేసిన స్కూల్ మేనేజింగ్ కమిటీ, సంభందిత శాఖాధికారులు లిఖిత పూర్వకంగా హామీ తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇదిలా ఉండగా తాడువాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వెనుక భాగంలో ఉన్న పాత ప్రహరీ పూర్తిగా నిర్వీర్యం అయ్యింది. రాళ్లు లేచిపోయాయి. ఆ చోట విద్యార్థులు సైకిల్స్‌ను నిలుపుదల చేస్తున్నారు.

హై ఆథారిటీ చెప్పింది మేము చేయాల్సి ఉంటుంది: ఎంఇఒ

ఇదే విషయాన్ని మండల విద్యాశాఖాధికారి బి. రాముడును ప్రభాతవార్త వివరణ కోరగా హై ఆథారిటీ చెప్పింది తాము చేయడమేనని, లోకల్ రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అయితే ట్రస్టు సేవలు మాత్రం మరువలేనివని సమాధానమిచ్చారు.

కిటకిటలాడిన మద్ది క్షేత్రం

ఏలూరు, జనవరి 1, ప్రభాతవార్త: మండలంలోని గుర్వాయిగూడెం మద్ది క్షేత్రం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. నూతన ఇంగ్లీషు సంవత్సరం మంగళవారంతో ఆరంభం కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు ఆలయం చుట్టూ 108 ప్రదక్షణలు చేశారు. స్వామి వారికి ప్రీతికరమైన నాగవల్లీ దళాలతో అష్టోత్తర పూజలు చేశారు. ఆలయ అర్చకులచే అన్నప్రాసనలు, వాహన పూజలు నిర్వహించారు. మద్ది క్షేత్రానికి మద్ది ఆంజనేయస్వామి, శ్రీ సువర్చలా దేవి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను బహుకరించిన ఏలూరుకు చెందిన పోతంశెట్టి ఆనందకుమార్, భాను శేష కవిత దంపతులకు ఆలయ పండితులు వేద ఆశీర్వచనాలు అందించారు. హైకోర్టు విశ్రాంత జడ్జి ఏ. రామలింగేశ్వరరావు,రమ్య దంపతులు, వారి కుమార్తె రశ్మీ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశార. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ కుటుంబ సభ్యులు మద్దికి విచ్చేసి పూజలు చేశారు. 4.500 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదాన విరాళాల ద్వారా రూ. 3,56,686ల ఆదాయం స్వామి వారికి వచ్చిన్నట్లు ఆలయ ఈవో పెన్మత్స విశ్వనాధరాజు తెలిపారు.



హంద్రీ నీవా కాలువకు గండి కొట్టిన కొటిపి రైతులు

- సిఎం మడకశిరకు వస్తారని మాకుఅన్యాయం చేస్తారా?
- రైతుల అరెస్ట్‌తో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తత
- పోలీస్‌స్టేషన్ ఎదుట వైసిపి ఆధ్వర్యంలో ధర్నా



కాలువకు రైతులు గండి కొట్టిన దృశ్యం

హిందూపురం, జనవరి 1 ప్రభాతవార్త : మా కళ్లెదుటే మా ప్రాంతం హంద్రీనీవా కాలువ నీరు వెళ్తుంటే మా కొటిపి చెరువు నింపకుండా మడకశిరకు త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తాడని ఆ ప్రాంతానికి నీరును తీసుకెళ్తుంటే మా గతేం కానంటూ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం కాలువకు గండి కొట్టారు. దీంతో పోలీసుల రంగ ప్రవేశం, రైతుల అరెస్ట్, పోలీస్‌స్టేషన్ ఎదుట వైసిపి ఆధ్వర్యంలో భారీ ధర్నా, ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలిలా ఉన్నాయి. సుమారు రెండు నెలలుగా హిందూపురం నియోజకవర్గంలో కాలువ ఇరువైపులా ఉన్న చెరువులను నింపడం జరుగుతోంది. ఈ క్రమంలో మండలంలోని పంచాయితీ కేంద్రం కొటిపి చెరువుకు కూడా నీరు వస్తాయని రైతులు భావించారు. కాగా జనవరి 3వ వారంలో మడకశిరలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు వస్తున్నారని అందుకే హంద్రీనీవా నీరు వెంటనే అక్కడికి తీసుకెళ్లాలని అధికారపార్టీ ఉన్నతస్థాయి నుంచి జిల్లా అధికారులకు ఒత్తిళ్లు వచ్చాయి. ఈ క్రమంలో రెండురోజుల కిందట ఎమ్మెల్సీ తిప్పేస్వామి, ఆ ప్రాంత నాయకులు హిందూపురం వచ్చి ఇదే విషయంపై స్థానిక టిడిపి ముఖ్య నేతలతో మాట్లాడారు. ఈ నేపథ్యంలో ఆది, సోమవారాల్లో కొటిపి చెరువుకు నీరు వదులుతారని భావించగా ఊహించని రీతిలో మడకశిర బ్రాంచ్ కెనాల్ వైపు నీరు మళ్లించారు. ఇది చూసి ఆగ్రహం చెందిన కొటిపి, కెంచనపల్లి, పరిసర గ్రామాల రైతులు కెంచనపల్లి వద్దకు మంగళవారం చేరుకుని కాలువకు గండి కొట్టి కొటిపి చెరువుకు నీరు మళ్లించారు. ఈ విషయం తెలుసుకున్న మడకశిర ప్రాంత టిడిపి నేతలు, రైతులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. అర్బన్ సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ శేఖర్ సిబ్బందితో అక్కడికి చేరుకోగా రైతులు వారితో వాగ్వాదానికి దిగారు. రైతులకు మద్దతుగా నియోజకవర్గ వైసిపి సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, సానికుడైన వైసిపి నేత బసిరెడ్డి కాలువపై వారు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో బసిరెడ్డి, స్థానిక రైతులను అక్కడి నుంచి బలవంతంగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పరిసర ప్రాంతాల రైతులు కోపంతో రగిలిపోయారు. మూకుమ్మడిగా ట్రాక్టర్లలో, ఇతర వాహనాల్లో హిందూపురం చేరుకుని వైసిపి సమన్వయకర్త అబ్దుల్‌ఘని, వేణుగోపాల్‌రెడ్డి, కొటిపి హనుమంతరెడ్డి, గోపికృష్ణ తదితరుల ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట పెద్ద సంఖ్యలో రైతులు ధర్నాకు దిగారు. అరెస్ట్ చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని అంతవరకు ఇక్కడినుంచి కదిలేది లేదని పట్టుపట్టారు. వారు మాట్లాడుతూ ఇదే మండలంలో మిగిలిన చెరువులకు నీరు నింపి కొటిపికి నీరు ఇవ్వకుండా టిడిపి రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. మా చెరువుకు నీరు ఇవ్వకుండా మడకశిరకు నీరు తీసుకెళ్తే మా పరిస్థితి ఏమి అని త్రాగునీరు, పశుగ్రాసం కష్టంగా మారిందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పలుమార్లు చెరువులకు నీరు నింపినా మౌనంగా ఉన్న అధికారులు ఇప్పుడెందుకు అభ్యంతరం చెబుతున్నారని నిలదీశారు.

అరెస్ట్ అయిన రైతులను విడుదల చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేయడంతో సిఐ సుబ్రమణ్యం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి మీ చెరువుకు నీరు వదిలించుకోవాలని అలా కాకుండా గండి కొడితే ఎలా అని ఎదురు ప్రశ్నించారు. ఆందోళన ఇలాగే చేస్తే మిమ్మలను కూడా అరెస్ట్ చేస్తామని చెప్పడంతో ఆందోళన చేస్తున్న రైతులు ఆగ్రహంతో ఊగిపోయారు. వెంటనే పోలీస్‌స్టేషన్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించగా భారీ సంఖ్యలో మోహరించిన పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో తోపులాట జరిగింది. సిఐ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను ఫోన్‌లో వివరించడంతో అరెస్ట్ చేసిన రైతులను విడుదల చేయాలని ఆదేశాలు రాగా వారిని విడిచిపెట్టారు.

వీడిన 'వీరేశ్' కిడ్నాప్ మిస్టరీ!

- క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగింత



కిడ్నాప్‌అయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న తిరుపతి పోలీసులు

తిరుమల,జనవరి 1ప్రభాతవార్త ప్రతినిధి: ఐదురోజులు నరాలుతెగేంత ఉత్కంఠతకు తిరుపతి అర్బన్‌జిల్లా పోలీసులు నూతన సంవత్సర కానుకగా తెరదించారు. పెంచుకోవాలనే ఉద్దేశ్యంతో తిరుమలలో బాలుడ్ని అపహరించుకెళ్ళిన కిడ్నాపర్ (నిందితుడు)ను పోలీసులు ఎట్టకేలకు మంగళవారం మీడియా ముందు ప్రవేశపెట్టడంతో బాలుడు కిడ్నాప్ మిస్టరీ వీడిపోయింది. కిడ్నాప్‌కు గురైన చిన్నారి వీరేశ్‌ను మంగళవారం తల్లిదండ్రుల చెంతకు చేర్చడంతో సుఖాంతమయింది. తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ 16నెలల వీరేశ్‌ను తిరుపతిలో బాలుడి తల్లిదండ్రులకు అప్పగించడంతో ఆనంద పరవశుల య్యారు. మంగళవారం ఉదయం తిరుపతి అర్బన్ పోలీసుజిల్లా కార్యాల యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నిందితుడు తెలంగాణా రాష్ట్ర నిజామాబాద్ జిల్లా గుండారం భీమ్‌గల్‌కు చెందిన ఐ.విశ్వంబర్(43)ను అరెస్టు చూపించారు. అర్బన్ ఎస్పీ అన్బురాజన్ కిడ్నాప్ వెనుక కథను మీడియా ప్రతినిధులకు వివరించారు.

నేరప్రవృత్తితోనే కిడ్నాప్ వరకు: తెలంగాణారాష్ట్రం నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్‌కు చెందిన కిడ్నాపర్ ఐ.విశ్వంబర్ కూలీ పనులు చేసుకునేవాడు. గతంలో చిన్నచిన్న దొంగతనాలు చేసేవాడు. వయసు మీరడం..ఆపై అవివాహితుడు కావడంతో ఎవరినైనా బాలుడ్ని పెంచుకోవాలనే తపనతో కిడ్నాప్‌కు పథకం వేసుకున్నాడు. ఈ నేపథ్యంలో గత ఏడాది డిసెంబర్ 22న తిరుమలకు వచ్చాడు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం తిరుమలలోనే మకాంవేశాడు. తిరుమల అంతటా తిరిగాడు. అయినా అతని పథకం అమలుకాలేదు. డిసెంబర్ 26వతేదీ తిరుమలలో అనుమానాస్పదంగా తచ్చాడుతుండగా విశ్వంబర్‌ను టిటిడి విజిలెన్స్ సిబ్బంది అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు తప్పుడు సమాచారం అందించి ఉత్తరప్రదేశ్‌వాసిగా చెప్పుకుని దర్శనానికి వచ్చినట్లు తెలపడంతో వదలిపెట్టారు. అతని పథకం 27వతేదీ ఉదయం అమలవడంతో తిరుమలలోని మాధవనిలయంవద్ద సత్రంలో నిద్రిస్తున్న మహారాష్ట్ర లాతూర్‌కు చెందిన ప్రశాంత్ జీ యాదవ్, స్నేహల 16నెలల బాబు వీరేశ్‌ను ఎత్తుకెళ్ళిన విషయం తెలిసిందే.

పక్కావ్యూహంతో కిడ్నాపర్‌కు చెక్: డిసెంబర్ 27వతేదీ తిరుమలలో వీరేశ్‌ను అపహరించుకెళ్ళిన నిందితుడు విశ్వంబర్ కదలికలపై తిరుపతి అర్బన్ జిల్లా పోలీసులు నిఘా వుంచారు. సిసికెమెరాల్లో నిక్షిప్తమైన ఆధారాలతో పక్కావ్యూహంతో ముందుకు కదలడంతో నిందితుడికోసం 6ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. టిటిడి విజిలెన్స్, రైల్వేపోలీసులు, తిరుపతి అర్బన్ పోలీసులు సమిష్టిగా కృషిచేయడంతో బాలునితో సహా నిందితుడ్ని మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా మహోరూలో స్థానికుల సహాయంతో పట్టుకున్నారు. మీడియాలో విస్తృత ప్రచారం చేయడంతోనే బాలుడి ఆచూకీ త్వరగా లభించి కిడ్నాప్‌కేసును చేధించామని తిరుపతి ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. తిరుమలకు వచ్చే చిన్నారులకు చైల్డ్‌ట్యాగ్‌వుసి తల్లిదండ్రులతో సురక్షితంగా వుండేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

ఆనందంతో తల్లిదండ్రులు: తిరుమల బాలాజీ దర్శనానికి వచ్చామని, అయితే తమ దురదృష్టం ఇలా జరిగిందని, అయితే పోలీసులు, మీడియా సహకారంతో తమ బాబును అప్పగించడంతో ఆ తల్లిదండ్రులు ఆనందపరవశులయ్యారు. ఆ బాలాజీనే మా బిడ్డను అప్పగించారని ,తిరిగి భగవాన్‌ను దర్శనం చేసుకున్న తరువాతే మహారాష్ట్రకు వెళతామని ప్రశాంత్ జీ యాదవ్, స్నేహ తెలిపారు. బాబు కిడ్నాప్ కేసు మిస్టరీ వీడటంతో అటు తిరుపతి అర్బన్ జిల్లా పోలీసులు, ఇటు టిటిడి విజిలెన్స్ విభాగం అధికారుల పని తీరుకు అభినందనలు వెల్లువెత్తాయి.

కొత్త సంవత్సర ఆరంభవేళ శ్రీకాళహస్తికి వెల్లువలా భక్తులు

- చక్కటి ఏర్పాట్లు - అద్భుత దర్శనం
- పరిసరాల ఆలయాలు కిటకిట



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనానికి నిరీక్షిస్తున్న భక్తులు

శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త : ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా పట్టణానికి చెందిన భక్తులకే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తజనానికి సుదర్శనం, సత్వర దర్శనం కల్పించిన దేవస్థానం భక్తుల ప్రశంసలందుకున్నారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆంగ్లసంవత్సరాది సంవ్సతరాల సందర్భంగా ప్రత్యేకత సంతరించుకుంటుంది. భక్తులు వేలాది మంది తరలి వచ్చారు. వారికి సదుపాయాలు కల్పించటంలో అధికారులు నిమగ్నమౌతున్నారు. ఈ ఏడాది ఆంగ్ల సంవత్సరాది ఆర్భాటాలు, అలంకరణలకు అవకాశం ఇవ్వరాదని ఆదేశించటంతో వాటికి స్వస్తి పలికారు. ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న శ్రీ ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో భక్తులు ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. అయితే వేలాది మంది భక్తులు వచ్చినా ఇఓ శ్రీరామరామస్వామి ఇక్కడి వాతావరణాన్ని బట్టి మూడు రోజులుగా ముందు జాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టారు. దాంతో వచ్చిన భక్తులకు సత్వర, సుదర్శనం లభించింది. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడు దర్శనం చేసుకున్న తరువాత ఉచిత ప్రసాదం అందించారు. అంతేకాక ఇక్కడ ఏర్పాట్లు చాలా చక్కగా ఉందని ప్రశంసించారు. గతానుభవంతో ఇఓ వెంకట నారాయణ, ఇంజనీర్లు మూడు రోజుల నుంచి ప్రణాళిక రూపొందించారు. నెహ్రూవీధి నుంచి ఆలయం వరకు పూల అలంకారాలు ఆకట్టుకున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పక్కాగా క్యూలైన్లు ఏర్పాటు చేయటంతో ప్రతి ఒక్కరుసామాన్యభక్తుని వలె దర్శించుకున్నారు.

ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసా చార్యులు స్వామి వారి నిలువెత్తు విగ్రహానికి అభిషేకాలు జరిపారు. అక్కడ ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఆలయ సిబ్బంది ఎంతో జాగ్రత్తగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉచిత ప్రసాదాలతో పాటు మంచినీటి సరఫరా చేశారు. భద్రత విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏర్పాట్లు అదరహో: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన వచ్చే భక్తులకు ఎలాంటి ఏర్పాట్లు చేయాలనే అంశం ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ట్రయల్‌రన్‌గా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఇఓ శ్రీరామరామస్వామి దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఉదయం నుంచి స్థానిక భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇక దర శనానికి చక్కటి ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు ఓ క్యూ, విఐపిలకు మరో క్యూ, వివిఐపిలకు ఇంకొక క్యూ ద్వారా దర్శనం ఏర్పాటు చేశారు. సామాన్యభక్తులకు జనరల్ క్యూను ఏర్పాటు చేశారు. ఒకసారి క్యూలైన్లో ప్రవేశించిన తరువాత బయటకు వచ్చే వీలులేకుండా అలాగే గేట్లు వద్ద తాళాలు తగిలించి ఎవ్వరిని అక్కడ కాపలా ఉంచలేదు. దాంతో వచ్చిన భక్తులు క్యూలైన్లలో వెళ్ళి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దాంతో వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంతృప్తిగా దర్శనం చేసుకున్నారు. అంతేకాక వేకువ జామున ఆలయం తెరచినప్పటి నుంచి భక్తులకు ఉచిత ప్రసాదాల్ని అందించారు. నిత్యాన్నదాన అన్న ప్రసాదంలో వేల మందికి అవకాశం కల్పించారు. ఉదయం నుంచి నిరాటంకంగా భోజన వసతి కల్పించారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, హేమామాలిని, సూపరిటెండెంట్లు రంగస్వామి, లోకేష్‌రెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, నాగభూషణం, సుదర్శనం, పిఆర్ఓ బాబు, ఆలయ, పరిపాలనా భవనం వద్ద పని చేసే సిబ్బంది పర్యవేక్షించారు.

సాయిబాబా సన్నిధిలో..

పట్టణంలోని కర్నాల వీధిలో వెలసిన షిరిడిసాయిబాబ ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబను ప్రత్యేక పూలతో అలకరించారు. ఉదయం నుండి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో అలంకరణ చేయడంతో ఆకట్టుకుంది. అలాగే చెన్నై రోడ్డులోని సాయిబాబ గుడి నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకొన్నారు. తేరు వీధిలో వెలంయున్న షణ్ముఖస్వామి ఆలయం నందు, కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

టిడిపి, వైఎస్సార్సీలో కొత్త ఆశలు

- ఈనెలలోనే మొదటి అభ్యర్థుల జాబితా
- నేతల్లో టెన్షన్.. టెన్షన్..!
- రెండవ వారంలో మరికొందరు అభ్యర్థుల జాబితా
- 18, 19 తేదీలలో టిడిపి అభ్యర్థుల జాబితా

అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి : కొత్త సంవత్సరం 2019లోకి అడుగు పెట్టిన నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, వైసీపీల్లో రాజకీయ వేడి పులుముకుంది. జనవరి 2, 3వ వారంలో అభ్యర్థులను ప్రకటించేందుకు ఆ రెండు ప్రధాన పార్టీలు సన్నద్ధం అవుతుండటంతో ఇక ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని అభిప్రాయం కలుగుతోంది. ఫిబ్రవరిలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం వుందని భావించి జనవరిలోనే మొదటి జాబితా కింద 70 నుంచి 100 సీట్ల దాకా వైసీపీ, టీడీపీలు ప్రకటించే అవకాశం వుంది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు రసవత్తరంగా మారే అవకాశం కనిపిస్తోంది. ఏపీలోని 13 జిల్లాల్లో ఎన్నికల వేడి ఇక నుంచి కొనసాగే అవకాశం కనిపిస్తోంది. తెలుగు దేశం పార్టీ తరుపున రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పటికే వివిధ సర్వేల ద్వారా అభ్యర్థుల జాబితాను వడబోసినట్లు సమాచారం. వీళ్లుఅయితే గెలవగలరు వీరు తప్పా మరొక అభ్యర్థికి ఆయా నియోజక వర్గాల్లో అవకాశాలు లేవని భావించి బలమైన అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో టీడీపీ వుందని, అందులో భాగంగా 70 నుంచి 100 స్థానాలకు జనవరి 18, 19 తేదీల్లో అభ్యర్థులను ప్రకటించాలని టీడీపీ భావిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సంక్రాంతి పండుగ తర్వాత మంచి రోజులు చూసుకుని అభ్యర్థులను ప్రకటించేందుకు టీడీపీ యోచిస్తున్నట్లు సమాచారం.18, 19 తేదీలలో ఒకరోజు అమరావతిలోని పేర్లను ప్రకటించే అవకాశం వుందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఇదే విధంగా వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర ఈ నెల 9వ తేదిన ముగుస్తుంది. పాదయాత్ర ముగిసిన రోజే భారీ ఎత్తున సభ నిర్వహించాలని యోచిస్తున్నారు. జనవరి 2వ తేది నుంచి 9వ తేది వరకు అని న్న నియోజకవర్గాల్లో జగన్ పాదయాత్ర గురించి జనంలోకి పెద్ద ఎత్తున తీసుకెళ్లాలని యోచిస్తున్నారు. 9వ తేదిన పాదయాత్ర ముగిసిన తర్వాత 10, 11 తేదీలలో తిరుమలకు వైఎస్ జగన్ వస్తాడని సమాచారం. తిరుమలకొండపైకి పాదయాత్రలో భాగంగా అలిపిరి వద్ద నుంచి నడుచుకుంటూ కొండపైకి వచ్చి దర్శనం చేసుకుంటారు. తిరుమలలో వెంటేశ్వరస్వామి దర్శనం చేసుకునేందుకు వెళ్లినపుడే అభ్యర్థుల జాభితాను లోపలకు తీసుకెళ్లి స్వామివారి ఆశీస్సులు తీసుకుని గుడి నుంచి బయటికి వచ్చిన తర్వాత 80 నుంచి 100 స్థానాల వరకు మొదటి జాబితా అభ్యర్థులను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటిస్తారని వైకాపా వర్గాలు చెబుతున్నాయి. అందులో భాగంగా అనంతపురం జిల్లాలో వైసీపీ, టీడీపీల్లో మొదటి జాబితాలో పలానావారు వుండే అవకాశం వుందని, ఆ రెండు పార్టీలలో చర్చ బలంగా సాగుతోంది. టీడీపీ తరుపున మొదటి జాబితాలో రాప్తాడు నుంచి పరిటాల సునీత లేదా పరిటాల శ్రీరామ్, హిందూపురం నుంచి బాలకృష్ణ లేదా నారాబ్రాహ్మణి లేదా నారాలోకేష్, రాయదుర్గం నుంచి కాలవ శ్రీనివాసులు, పెనుకొండ నుంచి బి.కె.పార్థసారధి, ధర్మవరం నుంచి గోనుకుంట్ల సూర్యనారాయణ, తాడిపత్రి నుంచి జేసీ అస్మిత్‌రెడ్డి, మడకశిర నుంచి ఈరన్నల పేర్లు ప్రకటించే అవకాశం వుందని టీడీపీ వర్గాలు బలంగా చెబుతున్నాయి. అదే విధంగా వైసీపీలో అనంతపురం అర్బన్ నుంచి అనంత వెంకటరామిరెడ్డి, కదిరి నుంచి డా.సిద్దారెడ్డి, రాప్తాడు నుంచి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ధర్మవరం నుంచి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మడకశిర నుంచి తిప్పేస్వామి, గుంతకల్లు నుంచి వెంకటరామిరెడ్డి, తాడిపత్రి నుంచి కేతిరెడ్డి పెద్దారెడ్డి, శింగనమల నుంచి జొన్నల గడ్డ పద్మావతి పేర్లు మొదటి జాబితాలో ప్రకటించే అవకాశం వుందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే రెండు పార్టీలు వేరువేరు రూపాల్లో ప్రజల ముందుకెళ్తున్నాయి. టీడీపీ ఇంటింటికీ తెలుగు దేశం పేరుతోనూ, బీసీ సదస్సు ల పేరుతోనూ ఓటర్లను కలుసుకోవడానికి యత్నిస్తుంటే వైసీపీ రావాలి జగన్- కావాలి జగన్ కార్యక్రమంలో భాగంగా జనం ముందుకెళ్తున్నాయి.

ఏడు కొండల్లో వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

- శుభాకాంక్షలతో భక్తుల ఆనందం



తిరుమల,జనవరి1 ప్రభాతవార్త ప్రతినిధి : కలియుగవైకుంఠం ఏడుకొండలు నూతన సంవత్సర వేడుకలతో గోవిందనామ స్మరణలతో మారుమోగాయి. డిసెంబర్ 31 అర్ధరాత్రి 12గంటలు దాటిన తరువాత ఆలయం పరిసరాల్లో వున్న భక్తులు కేక్‌ను కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. శ్రీనివాసుడి కరుణాకటాక్షాలతో అందరికీ అంతా మంచిజరగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ఘడియలు రావడంతో సంబరాలు చేసుకున్న భక్తులు వైకుంఠం-2నుంచి తెల్లవారుజామున 2.50గంటల నుంచే సామాన్యభక్తులకు సర్వదర్శనం కల్పించారు. టిటిడి నిర్ధేశించిన సమయంకంటే 2గంటలముందేనేగా సర్వదర్శనం ప్రారంభంకావడంతో 2019 సామాన్యభక్తుల కొండ అని భక్తులు సంతృప్తి వ్యక్తంచేశారు. తిరుమలకు విఐపిలు ఊహించినదానికంటే బాగా తక్కువగా రావడంతో, భక్తులు కూడా తక్కువసంఖ్యలోనే తిరుమలలో వుండటంతో అందరూ సంతోషంగా సంతృప్తికరంగా శ్రీవారిని దర్శించుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. టిటిడిలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన వ్యయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం, బస, అన్నప్రసాదాలు తదితర ఏర్పాట్లుచేశారు. నూతన సంవత్సరంతో ఆలయంలో విశేషంగా పుష్పాల అలంకరణలు, విద్యుద్దీపాలంకరణలు చేపట్టారు. తిరుమలలో జనవరి 1 మంగళవారం తెల్లవారుజామునుంచి రాత్రివరకు సామాన్య భక్తులకు సంతృప్తికరంగా ఏడుకొండలవాడి దర్శనం కల్పించారు. ఒక్కసారిగా సామాన్యభక్తులు తిరుమలలో గోవిందనామ స్మరణలతో ఆలయం పరిసరాలు మారుమోగాయి. మంగళవారం సాయంత్రం వరకు 63 వేల మంది భక్తులకు మహాలఘులో శ్రీనివాసుడి దరన్నం కల్పించారు.

పక్కాప్రణాళికలతో ప్రశాంతం: తిరుమలలో నూతన సంవత్సరం సందర్భంగా టిటిడి భారీ ఏర్పాట్లు చేసింది. వివిఐపిలు, విఐపిలు వస్తారని ఊహించినా సామాన్య భక్తులకే ప్రాధాన్యత నివ్వడం కనిపించింది. శ్రీవారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలోంచి ఆలయంలోనికి చేరుకోవడం నిజంగా శుభపరిణామం. పటిష్టంగా అదనపు ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించడం భక్తులకు సంతోషమైంది.

శ్రీవారి ఆశీస్సులతో నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు కలగాలి



తిరుమలలో నటి జాన్వికపూర్

తిరుమల, జనవరి1 ప్రభాతవార్త ప్రతినిధి: నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికీ అంతా శుభాలు కలగాలని, దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు మెండుగా వుండాలని పలువురు ఆకాంక్షించారు. మంగళవారం నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా తిరుమలకు పలువురు ప్రముఖులు చేరుకున్నారు. వీరంతా తెల్లవారుజామున 1.30 గంటలకు ఆలయంలోనికి చేరుకుని ఏడుకొండలవాడిని దర్శించుకున్నారు. బాలీవుడ్ సినీనటి జాన్వికపూర్, నిర్మాత బోనీకపూర్ కుటుంబం, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కెఇ కృష్ణమూర్తి, సినీ నిర్మాత దిల్‌రాజు, చెన్నై హైకోర్టు జడ్జి జస్టిస్ గోవిందరాజు, తెలంగాణా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మృదంగం విద్వాంసుడు పద్మశ్రీ ఎలా వెంకటేశ్వరరావు తదితరులు దర్శించుకుని ఆనందం వ్యక్తం చేశారు. ప్రముఖులందరికీ టిటిడి అధికారులు మంచి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. స్వామి వారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. టిటిడి అధికారులు చేపట్టిన ఏర్పాట్లపై అందరూ ఆనందం వ్యక్తం చేశారు. సినీ ప్రముఖులను చూడటానికి భక్తులు భారీగా ఎగబడ్డారు.

తిరుమలనంబి చెంతకు మలయప్ప



తిరుమల, జనవరి1 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలో మంగళవారం సాయంత్రం సహస్ర దీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామి వారు తిరుమల నంబి ఆలయం చెంతకు చేరారు. ప్రతి ఏడాది "తన్నీరుముదు" ఉత్సవం మరుసటిరోజు ఈ కార్యక్రమం నిర్వహిం చడం ఆనవాయితీ. ఈ సందర్భంగా తిరుమలనంబికి మేల్‌ఛాట్‌వస్త్రం సమర్పించారు. శ్రీవైష్ణవ భక్తాగ్రేసరుడు, శ్రీవేంకటేశ్వరుని సేవలో తన జీవితాన్ని అర్పించిన మహనీయుడు తిరుమలనంబి. ప్రతిరోజూ పాపవినాశనం తీర్థం నుంచి కుండలో నీరుతీసుకువచ్చి ఆలయంలో శ్రీనివాసుడికి సేవకోసం తీసుకువస్తారు. ఇలా తీసుకువస్తున్న సమయంలో సాక్షాత్తు శ్రీనివాసుడే వేటగాని రూపంలో వచ్చి నంబిని "తాతా" తత అయ్యా అని పిలుస్తూ దాహం తీర్చడానికి ఆ బిందెలోని నీటిని కోరారు. తిరుమలనంబి ఇవ్వకపోవడంతో బిందెకు రంధ్రంవేసి ఈ నీటిని తాగి వేటగానిరూపంలో వున్న స్వామి సంతృప్తిచెందాడు. ఈ ఆకాశగంగ తీర్థంలో స్వామివారికి అభిషేకం చేయడం వస్తోంది. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇవో పి.హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరాన నామమాత్రపు భక్తులు

తిరుమల, జనవరి1 ప్రభాతవార్త ప్రతినిధి: 2019 నూతన సంవత్సరం ఆరంభంరోజు మంగళవారం తిరుమలలో భక్తులు నామమాత్రంగా వున్నారు. భక్తుల సంఖ్య తక్కువగా వుండటంతో సాయంత్రానికి వైకుంఠం-2లో 12కంపార్టుమెంట్లలో వుండి శ్రీవారి దర్శనం 5గంటల్లో చేసుకుంటున్నారు. ఉదయం నుంచి కొంత ఆలయంలోనికి చేరుకుని నేరుగా వెళ్ళిన భక్తులు సాయంత్రం 7గంటలకు 5గంటలు దర్శనం సమయం కేటాయిస్తున్నారు. అయినా నూతన సంవత్సరం ఆరంభంలో భక్తులు తగ్గుముఖం పట్టారు. సాయంత్రం వరకు 60 వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు. ముందస్తుగా తిరుమలలో అన్ని సిఫార్సులేఖలు జనవరి 6వ తేదీ వరకు రద్దుచేశారు.

మీడియాకు రేవంత్ దూరం కాంగ్రెస్‌లో దుమారం

మహబూబ్‌నగర్, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి : సీఎం కేసీఆర్ కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగడంలో దిట్ట అయిన టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ఎనుమల రేవంత్‌రెడ్డి మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించడం పట్ల ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. డేరింగ్, డ్యాషింగ్ యువ నాయకుడిగా తనదైన శైలిలో ప్రసంగిస్తూ రాష్ట్ర, జాతీయ నేతలను ఆకట్టుకున్న రేవంత్‌రెడ్డి ఆకస్మాత్తుగా ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ నాయకులు, రేవంత్ అనుచరులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జడ్పీటీసీగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన రేవంత్‌రెడ్డి అక్కడి నుంచి ఎమ్మెల్యే పదవీ వరకు ఏకధాటిగా కౌంటర్లు వేస్తూ ఇటు కాంగ్రెస్ పార్టీని, అటు ప్రతిపక్ష నాయకులను కూడా ఆకర్షించారు. టీడీపీలో ఉన్న సమయంలో పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి అత్యంత సన్నిహితంగా ఉండి తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ ఉనికిని చాటిన నాయకుల్లో ప్రముఖుడిగా రేవంత్‌రెడ్డికి పేరుంది. రేవంత్ దూకుడును నచ్చి చంద్రబాబునాయుడు టీడీపీలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్‌గా అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి చంద్రబాబును విబేధించి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పటికే సీనియర్లు ఉన్న కాంగ్రెస్ పార్టీలో యువ నాయకత్వం అవసరాన్ని గుర్తించి అధిష్టానం రేవంత్‌రెడ్డి చేరిన వెంటనే తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ బాధ్యతను కట్టబెట్టి సముచిత స్థానం కల్పించింది. అయితే టీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిపై, కేసీఆర్ కుటుంబ పాలనపై తనదైన శైలిలో విరుచుకుపడడంతో కాంగ్రెస్‌లో కూడా ప్రత్యేక స్థానం సంపాదించారు. ఓటుకు నోటు లాంటి ప్రధాన కేసుతో పాటు టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎ ఎన్నో పోలీసు కేసులు నమోదైనా భయపడకుండా కేసీఆర్‌కు నేరుగా సవాల్ చేసిన యువ నేతగా రేవంత్‌రెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో తన నియోజవర్గంతోపాటు తెలంగాణలోని సాధ్యమైనంత ఎక్కువ అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తృత పర్యటనలు జరిపి కా ంగ్రెస్ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఇదిలా ఉండగా గతంలో ఏ కాంగ్రెస్ నాయకునికి కూడా రాని అవకాశం రేవంత్‌కు వచ్చిందనే చెప్పాలి. ఇటీవల ముగిసిన ఎన్నికల్లో రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా హెలిక్యాప్టర్‌లో తిరిగి ఎన్నికల్లో ప్రచారం నిర్వహించే బాధ్యత కల్పించడంతో కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్‌గాంధీ సమ్మతించడం గమనించదగ్గ విషయం. అయితే ఉన్నట్లుండి ఫైర్‌బ్రాండ్ రేవంత్‌రెడ్డి రెండేళ్లపాటు మీడియాకు దూరంగా ఉంటానని తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశమైంది.

ట్రాక్టర్ల నిబంధనలు మార్పు

అక్రమాలకు చెక్

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుండగా, దాన్ని కొందరు అక్రమార్గాన్న పట్టిస్తున్నారు. ముఖ్యంగా ట్రాక్టర్ల మంజూరులో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో అప్రమత్తం అయిన వ్యవసాయ శాఖ దీనికి చెక్ పెట్టాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణలో స్టేట్ రిజర్వ్ కోటా (ఎస్ఆర్‌క్యూ)ను ఎత్తి వేయాలని వ్యవసాయ శాఖ భావిస్తోంది. వ్యవసాయ యంత్రాల పంపిణీలో భాగంగా ఎస్ఆర్‌క్యూ కోటాను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. వ్యవసాయ యంత్రాలపై బీసీలు, ఓసీలు, ఇతర వర్గాల వారికి 50 శాతం సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీలకు 95 శాతం సబ్సిడీని ఇస్తున్నారు. దీని ప్రకారం వ్యవసాయ శాఖ మంత్రి సూచించిన జాబితాలోని వారికే ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ యంత్ర పరికరాలను ఇవ్వాలనే నిబంధన ఉంది. గత రెండేళ్లుగా ఎస్ఆర్‌క్యూ ప్రాతిపదికన అధిక మొత్తంలో రాష్ట్ర వ్యాప్తంగా ట్రాక్టర్లు వంటి యంత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రం మొత్తం మీద ఎస్ఆర్‌క్యూ కోటా కింద దాదాపు 8 వేల నుండి 10 వేల ట్రాక్టర్లను పంపిణీ చేశారు. కమీషన్లు తీసుకుని కొందరు ప్రజాప్రతినిధులు ఇతరులకు ట్రాక్టర్లను మంజూరు చేయించినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. సబ్సిడీని దృష్టిలో ఉంచుకుని ఇతరులు ఎస్సీ, ఎస్టీ పేరుతో ట్రాక్టర్లను మంజూరు చేయించుకున్నారు. ఈ విధంగా ట్రాక్టర్లను మంజూరు చేయించుకున్న వారిలో పలువురు ప్రజాప్రతినిధులు కూడా ఉన్నారు. ఇటువంటి అక్రమాలు వెలుగులోకి రావడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వ్యవసాయ యంత్రాల మంజూరులో ప్రస్తుతం అమలు చేస్తున్న విధానాల్లో మార్పులు తీసుకురావాలని వ్యవసాయ శాఖ అధికారవర్గాలు నిర్ణయించారు. ఇందులోభాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలతో సహా 10 ఎకరాల లోపు ఉన్న వారికి మాత్రమే ట్రాక్టర్లు తదితర యంత్రాలను మంజూరు చేస్తారు. వీటికి సంబంధించి ఇక నుండి ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకునేలా చర్యలు చేపట్టినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. సంబంధిత మంత్రి జాబితాకు ఇక నుండి అవకాశం ఉండని విధంగా నిబంధనలు మార్పు చేస్తున్నట్లు తెలియవచ్చింది.

ఎన్నికల వ్యయం ఎలా భరించాలి?

'పంచాయతీ'పై కాంగ్రెస్ నేతల మల్లగుల్లాలు

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల వ్యయంపై కాంగ్రెస్ నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు. ఆ పార్టీ పోటీ చేయాలని భావిస్తున్న నేతలు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వరదలా పారిన డబ్బు, మద్యం లెక్కలు చూసుకుని ఈ రాజకీయం అవసరమా ? అంత ఖర్చు భరించగలమా ? అనే డైలమాలో పడ్డారు. పంచాయతీ పోరుకు సై అంటున్న కాంగ్రెస్ నేతలు ఈ ఎన్నికల పోరును ఎలా గట్టెకి ంచాలని దేవుడా అని తలలు పట్టుకుంటున్నారు. ఎన్నికల ఖర్చును రాష్ట్ర నాయకత్వం భరిస్తుందా లేక తమ నెత్తిమీదనే రుద్దుతుందా ? అనే విషయంపై క్లారిటీ కోసం ఎదురు చూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గట్టెక్కాలంటే డబ్బు పంపిణీ, మద్యం సరఫరా చేయడం తప్పనిసరి. నామినేషన్ వేసింది మొదలుకుని పోలింగ్ వరకు ప్రచార ఖర్చు, నాయకులు, కార్యకర్తలకు భోజనాలు, మద ్యం వంటివి పరిమితం లేకుండా ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీంతో పాటు గ్రామాల్లోని మహిళా సంఘాలకు, కుల సంఘాలకు, యువజన సంఘాలకు చేయూత పేరుతో ఆకర్షణీయమైన బహుమతులతో పాటు కొంత ఆ ప్రాంతంలో ఉన్న ఓట్లను బట్టి నగదును కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఇలా ప్రతీ సందర్భంలోనూ డబ్బును పెట్టబడిగా పెట్టి రాజకీయం చేసిన నాయకులకు పంచాయతీ ఎన్నికలంటేనే వణుకుపుట్టే స్థితికి చేరుకున్నారు. మరోవైపు, అసెంబ్లీ ఎన్నికలలో ఘన విజయం సాధించి అధికారపక్షమైన టీఆర్ఎస్ ఊపు మీద ఉంది. ఆ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి స్థానిక ఎమ్మెల్యేనో, లేకపోతే పార్టీ అధిష్టానమో అవసరమైన వ్యయాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో అధికార పార్టీ మద్దతుతో పోటీ చేసే అభ్యర్థిని అసలు ఢీకొట్టగలమా ? లేదా అనే సందేహాలు కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో కూడా అవే ఖర్చులు రిపీట్ అవుతాయనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ససేమిరా అంటున్నట్లు సమాచారం. గ్రామాల్లో జనాన్ని ఓట్లు అడగాలంటేనే నాయకులకు భయం పట్టుకుంది. అన్నా ఓటు అంటే...తమ్ముడూ మా కేంటి అనే ప్రశ్న ఎక్కడి నుంచి వస్తుందోనన్న భయంతో వణికి పోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు, మద్యంతో ఓటర్లను ఆకట్టుకున్న వారు పంచాయతీ ఎన్నికలు వచ్చే సరికి అప్పుడు తప్పు చేశాం అనే భావన వ్యక్తం చేయడం గమనార్హం. ఇక వ్యయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భరించాల్సిందే అనే గట్టి నిర్ణయానికి వచ్చిన మరికొందరు నేతలు ఏది ఏమైనా వెనక్కి తగ్గవద్దన్న భావనలో ఉన్నారు. ఎటూ తప్పదు కదా ? అన్న రీతిలో రాజకీయ పక్షాలు సర్పచ పదవుల కోసం అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ఉండగా, చాలా మంది ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముఖం చాటేస్తున్నట్లు గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ స్థానానికి పోటీ చేయదలచిన అభ్యర్థులు చిన్న,పెద్ద తేడా లేకుండా కనీసం రూ. 20 లక్షల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుందన్న ప్రచారం జరుగుతోంది. కుల బలం ఎక్కువగా ఉన్నచోట ఖర్చు కొంత వరకు తగ్గినా మిగిలిన పంచాయతీ ఎన్నకల్లో ఆమాత్రం ఖర్చు తప్పదేమో అని ఆలోచిస్తున్నారు. ప్రస్తుతం చిన్న గ్రామాలు కూడా కొత్త గ్రామ పంచాయతీలుగా రూపుదిద్దుకున్నాయి. దీంతో చిన్న గ్రామ పంచాయతీలలో రూ. 5 లక్షల్లోపు ఖర్చుతో బయటపడవచ్చనే నమ్మకంతో ముందుకొస్తున్నారు. జిల్లాలో 12 మండలాలు ఉండగా, ప్రతీ మండలంలో పది పెద్ద పంచాయతీలు ఉన్నాయి.

రైతు కంట కన్నీరే

సన్న ధాన్యం కొనలేమని చేతులెత్తేసిన పౌరసరఫరాల శాఖ

రైతులు ఎంతగా వేడుకున్నా వద్దంటున్న వ్యాపారులు

నెలరోజులుగా కొనుగోలు కేంద్రం వద్దనే రైతుల పడిగాపులు

ప్రభాతవార్తప్రతినిధి-మహబూబాబాద్ : ఇప్పుడు అన్ని పార్టీలు,ప్రభుత్వాలు రైతుగురించి రైతును బాగుచేయడం కోసం కంకణం కట్టుకున్నామని తెల్లారితే వారినోట రైతల ముచ్చటే వస్తున్నది. కాని రైతుపండించిన పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలని కోరితే మాత్రం సాధ్యంకాదనే సమాదానంతోపాటు తిరస్కారాని గురౌతున్నాయి. రైతులకు రుణమాఫీ, రైతుబంధు పథకాలు చేపడుతున్న పాలకులు రైతుపండించినపంటకు గిట్టుబాటుఇవ్వకపోగా తామునిర్ణయించిన దరకుకూడా కట్టుబడిఉండని ప్రభుత్వాల తీరుతో రైతుకు కన్నీరే మిగులుతున్నది.పౌరసరఫరాలశాఖ దొడ్డుదాన్యంకు క్వింటాకు రూ 1750గా అదే సన్న ధాన్యానికి దాన్యంకు రూ1780గా ధర నిర్ణయించింది.

ఇటీవల వచ్చిన పెథాయ్‌తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగానష్టపోయ్యారు. ప్రభుత్వం తడిసినదాన్యం తీసుకుంటానని చెప్పినప్పటికి తేమ17శాతం లోపుఉంటేనే సాధ్యమని చెప్పడంవల్ల ఇదే మిల్లుయజమానులకు, కొనుగోలు కేంద్రాల వారికి కలిసివచ్చిన అదృష్టం గాక, ఇదే రైతులపాలిట శాపంగా మారింది. ప్రభుత్వం చెప్పిన విదంగా శాతం ఉన్నా కొనుగోలు కేంద్రంలో ప్రతి 40 కిలోల ధాన్యం కాటాకు అదనంగా కిలోచొప్పున అంటే 41కిలోలు తీసుకుంటున్నారు. శాతం 17 దాటితే ఒక్కొక్క శాతానికి అదనంగా కిలోచొప్పున తీసుకుంటున్నప్పట్టికి రైతు నోరుమెదనిసరిస్థితి కారణం అధికారులు, కొనుగోలు కేంద్రాలవారు. మిల్లుల యజమానులు ఈ ముగ్గురు ఒక్కటి కావడం వల్ల రైతుల పక్షాన మాట్లాడే వారు కరువయ్యారని బండారి మల్లయ్య అనే రైతు అన్నాడు. మహబూబాబాద్ జిల్లాలోని దాదాపు అన్ని కొనుగోలు కేంద్రాలలో శాతం ఉన్నా క్వింటాకు బస్తాబోను, కిలోన్నర అదనంగా కాంటావాళ్లు బహిరంగంగానే పెడుతున్నారు. రైతులనుండి హమాలీలు క్వింటాకు 43రూపాయలు,70బస్తాలు కాంటాపెడితే రైతుల దాన్యంనుండి 20కేజీలు బలవంతంగా హమాలీలు తీసుకుంటున్నారు. అదేవిదంగా తాడుమామూళ్ల కొనుగోలు కేంద్రాలువారు ఇవ్వాల్సి ఉండగా క్వింటాను 3రూపాయలుగా అమాయకరైతు వద్ద నుండే తీసుకుంటున్నారు. అంటే హమాలికి క్వింటాకు రైతునుండి రూ46 పోతున్నాయి.కొనుగోలు కేంద్రందద్వారా కొనుగోలు చేసే వారికి మాత్రం పౌరసరఫరా శాఖకు తరలిస్తే వారికి కమీషన్ క్వింటాకు 32రూపాయలుగా వస్తుంది వీరి కమిషన్‌నుండి తాడుకట్టినందుకు ఇవ్వాల్సి ఉన్నా ఎందుకు ఇవ్వరని అదికారులు ప్రశ్నించరు.ఒకవేళ్ల రైతులు అడిగితే లేని కష్టాలు శాతంలేదని చెప్పి కిరికిరి. దాన్యగారంగా ఉన్న బయ్యారం మండలం గార్లపరిదిలో 20 వేలఎకరాలలో వరిసాగు కాగా ఇందులో 40 శాతం సన్నదాన్యంనే రైతుపండించారు.దోడ్డుదాన్యంకంటే సన్నధాన్యానికి క్వింటాకు అదనంగా 30 రూపాయలుగా దర నిర్ణయించిన్నప్పట్టికి మిల్లుల యజమానులు సన్న ధాన్యం వద్దని చెప్పడంతో కొనుగోలు కేంద్రాలలో పోసిన సన్నధాన్యం రాసులు నెలరోజులుగా అట్లనేఉన్నవి. ప్రభుత్వం లక్ష్యానికి మించి కొనుగోళ్లు చేశామని చెప్పడం ప్రసయివేట్‌వ్యాపారులకు కలిసివచ్చింది. బయ్యారంకు చెందిన వీరన్న అనే రైతు ప్రయివేట్ వ్యాపారివద్దకు పోయి ప్రభుత్వం కొనుగోలుకేంద్రాలలో సన్నదాన్యంను క్వింటాకు రూ 1780 ఉన్నదని మీరు 1700వందలకన్నా తీసుకోవాలని వేడుకన్నా కనికరంలేని వ్యాపారులు 1500వందలకే అడుగుతున్నారని దిగజారి కాళ్లుమొక్కుతా గిట్టుబాట్టుకాదు దయదలిచి కనీసం 1650కైనా తీసుకోవాలిఅని అడిగినా వ్యాపారులు తాముచెప్పినరేటు అపై క్వింటాకుహమాలి చార్జి 46 రూపాయలు కట్‌చేసుకొని ఇస్తానని కండీషన్.బయ్యారం పెద్దచెరువు కింద దాదాపుగా ఇంకా 2వేల ఎకరాలోని సన్నధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోసిఉంచారు. మరికొందరురైతులు వ్యాపారులు అడిగిన ధరకే అమ్ముకోవాల్సివచ్చింది ప్రభుత్వం సన్నదాన్యంను కొనుగోలు చేయలేమని చేతులెత్తేయడం వల్లనే అడ్డికిపావుసేరుగా అమ్మాల్సివచ్చిందని వీరభద్రంఅనే రైతు తెలిపాడు. బయ్యారం మండలంలోని వివిధ కొనుగోలు కేంద్రాలను సంపదర్శించడానికి వచ్చిన మహబూబాబాద్ జెసి డేవిడ్‌ను రైతులు తమ సన్నధాన్యాన్ని కొనుగోలు చేయడంలేదని తమ దాన్యంను తీసుకోవాలని రైతులు వేడుకున్నప్పటిరీ అధికారి నుండి సమాదానం రాలేదు చివరికిరైతులు నిలదీయడంతో దొడ్డుదాన్యం పూర్తిగా కొనుగోలు జరిగిన తర్వాత పరిశీలిస్తామని అప్పట్టిదాక చేసేదిఏమిలేదని చెప్పడంతో రైతులు నిరాశ చెందారు. చివరికి స్థానిక ఎమ్మెల్యే చెప్పినా అవకాశంకన్పించంలేదు. రైతుపండించిన ధాన్యంను తీసుకోవాలని అడిగితే ప్రభుత్వాలు స్పందింవు,తాము ప్రకటించిన రేటుకు కట్టుబడిఉండవు తాముపండించిన దాన్యంను ఎవ్వరూతీసుకోకపోతే తెచ్చినఅప్పులు తీరేదిఎలా,తమ కుటుం బాలను సాదుకునేదిఎట్లా అనేదానికి పరిష్కారం ఎవ్వరుచూపుతారు.ఇప్పటికై ప్రభుత్వం రైతులవద్దఉన్న మొత్తం దాన్యంను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాద్యత ఉంది.

తేమ పేరుతో అదనపు దోపిడీని నిలిపివేయాలి

ఎఐకెయంఎస్ రాష్ట్ర నేత నందగిరి వెంకటేశ్వర్లు

తేమపేరుతో రైతల నుండి అదనంగా దోపిడీ చేస్తున్నారని ఇటీవల అధికారులు తేమ 18 శాతం ఉన్నా దాన్యంను కాటాపెట్టాలని వందలాది మంది రైతుల ముందు చెప్పినా అచరణలో మాత్రం క్వింటాకు 2 కేజిల చొప్పున తేమశాతం 17 ఉన్నా అదనంగా అదనంగా తీసుకుంటున్నారని ఎఐకెయంఎస్‌రాష్ట్ర కార్యవర్గసభ్యులు నందగిరి వెంకటేశ్వర్లు ఆరోపించాడు. రైతులు తమ దాన్యంను కొనుగోలు కేంద్రాలవద్ద పోసి20 రోజులు అవుతున్నా నేటికి కాంటాళ్లు పెట్టడంలేదని సన్నదాన్యంను అసలే తిరస్కరిస్తున్నారని బయట మార్కెట్ లేదని ఈ సన్నదాన్యం పండించిన రైతుల పరిస్థితి ఏమిటని అయన ప్రశ్నించాడు. ప్రభుత్వమే రైతులవద్ద ఉన్న ధాన్యాన్నితీసుకోవాలని తేమపేరుతో అదనంగా రైతులవద్ద నుండి ధాన్యాన్ని తీసుకోవద్దని కోరారు.

వెండితెర మధుర జ్ఞాపకం 'ఒక ఊరికథ'

పల్లె జీవనాన్ని ప్రతిబింబించిన చిత్రం

ఇబ్రహీంపట్నం, జనవరి 1, ప్రభాతవార్త: పల్లెటూరి జీవనవిధానాన్ని, తెలంగాణ సాయుధపోరాట ఘట్టాల్ని కళ్లకు కట్టిన అధ్భుతచిత్రం ఒక ఊరికథ. వెండితెరపై మధురజ్ఞాపకంగా నిలిచిన ఈచిత్రం ఒక సాధారణ పల్లెటూరిలో చిత్రీకరించడం విశేషం. కాగా ఇందులో పాత్రధారులు పల్లెటూరి వాసులే కావడం మరో చెప్పుకోదగ్గ అంశం. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం చీదేడు గ్రామం ఈసినిమా చిత్రీకరణకు వేదికైంది. ప్రేక్షకుల మదిని దోచిన ఈ చిత్రం 1977లో ప్రముఖ బెంగాలీ దర్శకుడు మృణాల్‌సేన్ దర్శకత్వంలో రూపుదిద్దుకొంది. ఈచిత్రంతో సినీ విశ్లేషకుల ప్రశంసలు అందుకొని జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్న దర్శకుడు మృణాల్‌సేన్ మరణం చీదేడు వాసులను కలవరపాటుకు గురిచేసింది. సుమారు 4దశాబ్దాల క్రితం ఇక్కడి ప్రజలతో కలసి ఆయన రూపొందించిన ఈచిత్రం తాలూకు జ్ఞాపకాలు వారి మదిలో ఇంకా పదిలంగా ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఇటీవలే దర్శకుడు మృణాల్‌సేన్ కన్నుమూసారనే విషయం తెలిసి చీదేడువాసులు విషణ్ణవదనాలతో అలనాటి మధురస్మృతుల్ని గుర్తుచేసుకుంటున్నారు.

ఆసక్తికరమైన కథనం



పేరుతోనే ఆసక్తిని రేపిన ఈచిత్రం అందులోని కథ, కథనాలతోనూ ప్రేక్షకుల్లో అంతే ఆసక్తిని రేకిత్తించాయి. గ్రామీణ నేపథ్యంతో తెలంగాణ సాయుధ పోరాటం ఇతివృత్తంగా ముందుకుసాగిన ఈచిత్రం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈచిత్రాన్ని చీదేడులో చిత్రీకరించడం వెనక పలు ఆసక్తికర అంశాలున్నాయి.

సాయుధ పోరాటం..

ఈ చిత్ర నేపథ్యం

అప్పట్లో తెలంగాణ ప్రాంతంలో కొన సాగుతున్న సాయుధపోరాటం ఈ చిత్రానికి నేపథ్యం. ప్రముఖ సాయుధ పోరాటయెాధులు కాచంకృష్ణమూర్తి, తోడె అడివయ్యల చొరవతోనే ఈచిత్రం చీదేడులో రూపొందించారని స్థానికులు చెబుతుండటం గమనార్హం. చిత్రంలోని పాత్రలన్నీ గ్రామీణప్రాంత ప్రజల జీవనవిధానానికి చాలా దగ్గరగా ఉంటాయని వారు చెబుతున్నారు. ఈచిత్రంలో పలువురు స్థానికులు వివిధపాత్రల్లో నటించినట్లు సమాచారం.



పల్లె దృశ్యం (ఇన్‌సెట్‌లో) దర్శకుడు మృణాల్‌సేన్

చీదేడులో చిత్రించిన దృశ్యాలు

ఈ చిత్రంలోని కీలకఘట్టాలన్నీ చీదేడులోనే చిత్రీకరించడం విశేషం. చీదేడులోని ఊరకుంటకట్టను నిర్మిస్తున్న దృశ్యం, మేకబావిపై రైతులు మోటతో నీటిని తోడు తున్న దృశ్యాలు, సమీప అటవీ ప్రాం తంలో అడవి జంతువులను వేటాడే దృశ్యా లను ఇక్కడ చిత్రిం చినట్లు ప్రత్యక్ష సాక్షులైన పలువురు చీదేడువాసులు చెబుతున్నారు. అలాగే ప్రత్యేకంగా నిర్మించిన పూరి గుడిసె సెట్‌లో మరి కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించారు. వాటిలో ప్రధానంగా కథలోభాగంగా నిండుగర్భిణీ అయిన కథానాయిక పూరిగుడిసెలో ఉండగా గుడిసెలను ఆగంతకులు తగులబెట్టే దృశ్యాల చిత్రీకరణ ఆద ్యంతం ఆసక్తికరంగా సాగిందని స్థానికులు చెబుతున్నారు.చీదేడు పరిసరగ్రామమైన గడ్డమల్యాగూడకు చెందిన ఓవ్యక్తి భూస్వామి పాత్రను పోషించగా చీదేడుకు చెందిన చింతకాయల జంగయ్య కథానాయిక కుమారుడిగా నటించినట్లు స్థానికులు గుర్తుచేశారు. వీరితో పాటు పలువురు రైతులుగా, కూలీలుగా నటించారు. వారిలో అత్యధికులు దివంగతులయ్యారు.

దర్శకత్వ ప్రతిభకు తార్కాణం

సినీవిమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈచిత్రంతో దర్శకుడు మృణాల్‌సేన్ ప్రతిభ ప్రపంచానికి తెలిసింది. జాతీయస్థాయిలో అవార్డులను అందుకునేలా చేసింది. ఇక ఈ చిత్రం జాతీయ ఉత్తమచిత్రంగా పురస్కారం అందుకుంది.

మృణాల్‌సేన్ మృతి పట్ల స్థానికుల సంతాపం

పల్లెప్రజల జీవనవిధానంలో వారు ఎదుర్కొంటున్న కష్టసుఖాల్ని, సాధకబాదకాల్ని సినిమాగా మలచి ప్రపంచానికి తెలియజెప్పిన ప్రముఖ దర్శకుడు మృణాల్‌సేన్ ఇటీవలే కన్నుమూసారు. ఒక ఊరికథ చిత్ర దర్శకుడిగానే కాకుండా స్థానికులతో మమేకమై వారితో చక్కటి అనుబంధాన్ని ఏర్పర్చుకున్న మృణాల్‌సేన్ మరణవార్త చీదేడువాసులను కలరపాటుకు గుర్తుచేసింది. సినిమా చిత్రీకరణ సమయంలో యుక్తవయస్కులు, నేటి గ్రామప్రముఖులు అయిన తెల్కపల్లి సత్యనారాయణ, మోర యాదయ్య, కర్నాటి వెంకయ్య, బొద్రమోని శంకరయ్య, సంగంవెంకటయ్య, జెనిగె జంగయ్య తదితరులు మృణాల్‌సేన్ మృతిపట్ల తమ ప్రగాఢసంతాపాన్ని తెలియజేసారు.

పంచాయతీ ఎన్నికల నిర్వహణపై తొందర ఎందుకో?

ఇసి వైఖరిపై గూడూరు అసంతృప్తి



గూడూరు నారాయణరెడ్డి

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఈసీ తొందపాటు ధోరణితో వ్యవహరిస్తున్నదని టీపీసీసీ కోశాధికారి గూడూరు నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ఇంకా జరుగుతుండానే ఇంత హడావుడిగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంలో ఆంత ్ర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈమేరకు మంగళవారం ఆయనిక్కడ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ, అభ్యంతరాల స్వీకరణ డిసెంబర్ 28న ప్రారంభమైన ప్రక్రియ ఈనెల 25 వరకు కొనసాగుతుందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఓటర్ల తుది జాబితా ప్రచురణ ఫిబ్రవరి 18న జరగాల్సి ఉందనీ, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటర్ల జాబితాలో గల్లంతైన 22 లక్షల ఓటర్లను వీటిలో చేర్చాల్సి ఉండగా, జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించకపోవడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య కాదా ? అని ప్రశ్నించారు. పంచాయతీ ఎన్నికలలో టీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి కేవలం 23 శాతానికి కుదించడం వారిని రాజ్యాధికారం నుంచి దూరం చేయడమేనని విమర్శించారు. టీఆర్ఎస్ మొదటి సారి అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్వహించిన సమగ్ర జన గణనలో మొత్తం రాష్ట్ర జనాభాలో 52 శాతం మంది బీసీలు ఉన్నట్లు తేలిందనీ, అలాంటప్పుడు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా తగ్గించడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీ రాజ్‌చట్టంలో మార్పు తీసుకొచ్చి బీసీల రిజర్వేషన్లను 23 శాతానికి కుదించడం అప్రజాస్వామిక చర్య అని అభివర్ణించారు. ఎన్నికల షెడ్యూల్‌ను హడావుడిగా ప్రకటించడం ద్వారా ఎన్నికల కమిషన్ వివాదాస్పద నిర్ణయానికి ఆజ్యం పోసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను అడ్డుకుంటుందని ఈ సందర్భంగా గూడూరు నారాయణరెడ్డి స్పష్టం చేశారు.

సబ్సిడీ విత్తనాలు స్వాహా

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత యాసంగి సీజనులో సబ్సిడీ విత్తనాలు యదేచ్ఛగా పక్కదారి పడుతున్నాయి. రైతులకు లబ్ధి చేకూరాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పటిష్టంగా చేపట్టిన విత్తనాల పంపిణీ అక్రమార్జనపరుల జజేబులు నింపుతోంది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్, నిర్మల్ తదితర జిల్లాల్లో సబ్సిడీ విత్తనాలను కొందరు స్వాహా చేస్తున్నారు. ఈవిధంగానే వానాకాలం సీజనులో నిర్మల్ జిల్లాలోని తనూర్, కుబీర్, ముధోల్ మడలాల పరిధిలో మంగళవారం పోలీసులు చేపట్టిన తనిఖీల్లో 100కు పైగా సబ్సిడీ సోయా విత్తనాల బస్తాలు పట్టుబడ్డాయి. వీటిని ఇతర ప్రాంతాలకు తరలించి అధిక ధరలకు అమ్ముకుంటున్నట్లు సమాచారం. ఈ అక్రమాల వెనుక కొందరు అధికారుల పాత్ర కూడా ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సబ్సిడీ విత్తనాల పంపిణీలో అక్రమాలు జరుగకుండా ప్రభుత్వం ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టినా అడ్డదారిలో యదేచ్ఛగా వాటిని మళ్లిస్తున్నారు. ప్రస్తుత యాసంగి సీజనులో రాయితీ విత్తనాలు పొందేందుకు వీలుగా క్లస్టర్ స్థాయిలో కూపన్లు పొందేలా చర్యలు తీసుకున్నారు.

రాయితీ విత్తనాలు అవసరమైన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా, ఆధార్‌కార్డు జీరాక్స్ కాపీని తీసుకెళ్లాల్సి ఉంది. వాటిని పరిశీలించిన ఏఈఒ పట్టాదారు పాస్ పుస్తకం ఖాతా సంఖ్య నమోదు చేసుకుంటారు. ఆ రైతుకు సంబంధించిన భూమి వివరాలు, సర్వే నెంబర్, గత ఏడాది వేసిన పంట తదితర వివరాలు వెల్లడవుతాయి. రైతుకు ఉన్న భూమికి తగినట్లుగా అవసరమైన విత్తన సంచులను అందులో నమోదు చేయడంతో కూపన్ సంఖ్య కేటాయించబడుతుంది. ఆ సంఖ్యను విత్తన కేంద్రంలో చూపించి రాయితీ పోను మిగిలిన సొమ్మును చెల్లిస్తే విత్తనాలు ఇస్తారు. ఇది కూడా ఏరోజు కూపను తీసుకుంటారో అదే రోజు రైతులు విత్తనాలను తీసుకోవాల్సి ఉంటుంది. మరుసటి రోజు వెళితే ఇవ్వడానికి కుదరదు. మళ్లీ విత్తనాలు పొందాలంటే తిరిగి కూపన్లు పొందాల్సి ఉంటుంది. ఏ రోజు ఎంత మంది విత్తనాలు పొందారు, ఇంకా ఎంత నిల్వ ఉందనే వివరాలు ఎప్పటికప్పుడు అధికారులు తెలుసుకునే వెసులుబాటు ఉంది. ఇంత పగడ్బందీగా విత్తనాల సరఫరాను నిర్వహిస్తున్నా వాటిలో కూడా అక్రమార్జనపరులు అడ్డదారులు వెదుకుతున్నారు. కొందరు దళారులు రంగప్రవేశం చేసి సాగు చేయని భూస్వాములు, పెద్ద రైతులు వద్ద పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డుల కాపీలను సేకరించి వాటితో సబ్సిడీ విత్తనాలను పొందుతున్నారు. కౌలుకు ఇస్తున్న పెద్ద రైతులు, బంజరు భూములను చూపించి సబ్సిడీ విత్తనాలను కైంకర్యం చేస్తున్నట్ల సమాచారం. మరోపక్క ఏదో ఒక సర్వే నెంబర్లు, ఆధార్ నెంబర్లు నమోదు ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న విత్తనాలను కొందరు అధికారులు దళారులకు అమ్ముతున్నట్లు ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. సిబ్బంది, అధికారుల సహకారం లేకుండా విత్తనాలను పక్కదారి పట్టించడం సాధ్యం కాదనే అభిప్రాయం రైతాంగంలో నెలకొంది. వీటిని ఆంధ్రప్రదేశ్, కర్నాటక తదితర రాష్ట్రాలకు అధిక ధరలకు అమ్ముతున్నట్లు తెలియవచ్చింది. కాగా తెలంగాణలో యాసంగి సీజనులో ఎరువులు, విత్తనాలను వ్యవసాయ శాఖ సిద్ధం చేసింది. రైతులకు అందుబాటులో ఉండే విధంగా అన్ని జిల్లాలకు చేరవేసింది.

ఇతర రాష్ట్రాలకు సరఫరా.. అధికారుల ప్రమేయం!

ప్రస్తుత యాసంగి సీజనుకు 4 లక్షల 19 వేల క్వింటాళ్ల విత్తనాలను అవసరమని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో 3.16 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలను అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది. 25 వేల క్వింటాళ్లు సీజను తొలి రోజుల్లో సిద్ధంగా ఉండగా, విత్తనోత్పత్తి కింద 2.91 లక్షల క్వింటాళ్ల విత్తనాలు, 64,880 క్వింటాళ్ల సెనగలు, 8,666 క్వింటాళ్ల వేరుశెనగ విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచింది. వీటిలో శనగ, వేరుశనగ తదితర విత్తనాలకు క్వింటాకు 35 శాతం చొప్పున సబ్సిడీ సౌకర్యాన్ని కల్పించింది. మరికొన్ని విత్తనాలను 33 నుండి 50 శాతం వరకూ సబ్సిడీపై రైతులకు అందుబాటులో ఉంచింది. అలాగే వానాకాలం సీజనులో పైతం వేరుశనగ, సోయాబీన్, వరి, రాగులు, కందులు, పెసలు, మినుములు, జొన్నలు, మొక్కజొన్న, సజ్జ, ఆముదం, పొద్దుతిరుగుడు, పిల్లిపెసర వంటి విత్తనాలు రైతులకు అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, హాకా, ఆయిల్‌ఫెడ్, మార్కెఫెడ్ ద్వారా విత్తనాలను విక్రయించేందుకు ఏర్పాట్లు చేసింది. ఏయే జిల్లాల్లో ఎన్ని క్వింటాళ్ల విత్తనాల అవసరం ఉంటుందనే సమాచారాన్ని ముందుగానే తెప్పించుకున్న వ్యవసాయ శాఖ ఆమేరకు ఏర్పాట్లు చేసింది. ప్రధానంగా సోయాచిక్కుడు, జీలుగ, జనుము, పిల్లపెసర విత్తనాల ధరల ధరలను పెంచింది. 2017తో పోలీస్తే విత్తనాల ధరలు బహిరంగ మార్కెట్లో పెరిగాయి. పెరిగిన విత్తనాల ధరలు రైతులకు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో రాయితీలు చెల్లించేందుకు వ్యవసాయ శాఖ ముందుకు వచ్చింది. 2017లో జనుము, పిల్లిపెసర, జీలుగ వంటి పచ్చిరొట్ట విత్తనాలపై 50 శాతం రాయితీ ఉండగా, దాన్ని ఈ ఏడాది 65 శాతానికి పెంచారు. అలాగే సోయాబీన్ విత్తనాలపై గత ఏడాది 33.33 శాతం ఇస్తుండగా, దాన్ని ఇప్పుడు 37 శాతానికి రాయితీని పెంచారు. జీలుగ, జనుము, పిల్లపెసర విత్తనాలను ఉత్తరప్రదేశ్ నుండి, సోయాబీన్ విత్తనాలను మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నుంచి వ్యవసాయ శాఖ కొనుగోలు చేస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లో పోయిన సంవత్సరం ఈ పంటలు దెబ్బతినడంతో విత్తనం కొరత ఏర్పడింది. దీంతో వీటి ధరలు కొంతమేర పెరిగాయి. దీన్ని ఆసరాగా చేసుకుని వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించిన విత్తనాలపై అక్రమార్జనపరుల దృష్టి వీటిపై పడింది. ఈ నేపథ్యంలో కొందరు అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వం సరఫరా చేస్తున్న సబ్సిడీ విత్తనాలను ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

గవర్నర్‌ను కలిసిన మహమూద్ అలీ, ప్రముఖులు



గవర్నర్ నరసింహన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న హోంమంత్రి మహమూద్‌అలీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి / హైదరాబాద్, జనవరి 1: నూతన సంవత్సరం సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు గవర్నర్ నరసింహన్ శుభాకాంక్షలు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా పుర్వప్రముఖులు, ప్రజలను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపేందుకు మంగళవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో దర్బార్‌హాల్‌లో అవకాశం ఇచ్చారు. ఈ మేరకు హోమ్ మంత్రి మహమూద్‌అలీ, పలువురు సీనియర్ ఐపిఎస్,ఐఎఎస్ అధికారులు, పుర్వప్రముఖులు వచ్చి గవర్నర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరిత హారం ఆవశ్యకతపై తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ రూపొందించిన కవితల పుస్తకాన్ని గవర్నర్ నరసింహన్ ఆవిష్కరిం చారు.

నుమాయిష్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం

❑ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన హోంమంత్రి మహమూద్‌అలీ

గోషామహల్, జనవరి 1, ప్రభాతవార్త: మహానగరంలో ప్రతి ఏటా నిర్వహించే ఎగ్జిబిషన్‌కు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉందని హోంశాఖ మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. సొసైటీ సభ్యులతోపాటు, ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ తెలిపారు. ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో 79వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు, శాసనసభ్యులు ఈటెల రాజేందర్, కార్యదర్శి జివిరంగారెడ్డిలతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నుమాయిష్‌ను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. 1938లో ప్రారంభమైన ఎగ్జిబిషన్ ప్రతియేటా అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం 2500 స్టాళ్లకు చేరుకుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాకుండా దేశవ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉందన్నారు. నుమాయిష్ ఏర్పాటుతో పండుగ వాతావరణం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం పరంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈసారి మియాపూర్, ఎల్బీనగర్ మీదుగా నడుస్తున్న మెట్రోరైల్‌తో సందర్శకులు పెరిగే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షులు, శాసనసభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ సొసైటీ ఆధ్వర్యంలో 18 విద్యాసంస్థలు నడుస్తున్నట్లు చెప్పారు. ఎగ్జిబిషన్ మైదానంలో ప్రతియేటా నిర్వహించే ప్రదర్శనల మూలంగా అవగాహన, వ్యవసాయ ఉత్పత్తులు, ఉపాధికల్పనకు దోహదపడుతుందన్నారు ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వహించే నుమాయిష్ ద్వారా ఆదాయం ద్వారా విద్య కోసం ఉపయోగించడం సంతోష దాయకమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనలో పారిశ్రామికఅభివృద్ధిని తెలంగాణలో మరింత విస్తరించనున్నట్లు చెప్పారు. ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా నుమాయిష్ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ నేడు భారతదేశంలోని అన్ని రాష్ట్రాల లో ఉన్న ఉత్పత్తులను అమ్ముకుని వేయడం ద్వారా సొసైటీకి, హైదరాబాద్ నగరానికే గర్వకారణమన్నారు. 2500 వందలస్టాళ్లను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. మైదానం పూర్తిగా సిసికెమెరాల ఆధీనంలో ఉంటుందన్నారు. పోలీసులతోపాటు ప్రైవేట్ సెక్యూరిటీ, వ్యాలంటీర్ల ద్వారా 46రోజులపాటు వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసరావు, సంయుక్తకార్యదర్శి సురేందర్‌రెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్,మేనేజింగ్ కమిటీ సభ్యులు అశ్వక్‌హైదర్, హరినాథ్‌రెడ్డి, సంజీవకుమార్, రాజేందర్‌కుమార్, డి.మోహన్ తదితరులు పాల్గొన్నారు. కాగా మొదటిరోజు కావడంతో ఎగ్జిబిషన్ సందర్శకులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా బేగంబజార్ పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.



మహముద్‌ఆలీకి మెమెంటోను అందచేస్తున్న సొసైటీ అధ్యక్షులు, శాసనసభ్యులు ఈటెల రాజేందర్



నుమాయిష్‌ను ప్రారంభిస్తున్న హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ. సొసైటీ అధ్యక్షులు, శాసనసభ్యులు ఈటెలరాజేందర్‌ఈచిత్రంలో కార్యదర్శి జివి.రంగారెడ్డి

544 మంది పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వ పతకాలు

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే శౌర్య పతకం, మహోన్నత సేవా పతకం, ఉత్తమ సేవాపతకం, కఠిన సేవా పతకం, సేవ పతకం అవార్డులు ఈసారి 544 మంది పోలీసులు అందుకోనున్నారు. ఇందులో శౌర్య పతకం 15 మందికి, మహోన్నత సేవాపతకం 17 మందికి, ఉత్తమ సేవా పతకం 91 మందికి, కఠిన సేవా పతకం 50 మందికి, సేవా పతకం 371 మందికి సర్కారు ప్రకటించింది. కాగా ఈ అ వార్డులకు ఎంపికైన పోలీసులకు ఒక్కో కేటగిరిలో ఒక్కో రకంగా నగదు రివార్డులను సర్కారు ప్రకటించింది. శౌర్య పతకం అందుకోనున్న వారికి నెలకు 500 రూపాయల నగదుతో పాటు 10 వేల రూపాయల రివార్డు, మహోన్నత సేవా పతకం అందుకోనున్న వారికి 40 వేల రూపాయల రివార్డు, ఉత్తమ సేవా పతకం అందుకోనున్న వారికి 30 వేల రూపాయల రివార్డు, కఠిన సేవా పతకం, సేవా పతకం అందుకోనున్న వారికి 20 వేల రూపాయల రివార్డును సర్కారు ప్రకటిం చింది. కాగా పోలీసు శాఖలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బందికి ఈ అవార్డులు రావడం గమనార్హం. వచ్చే జూన్ రెండవ తేదీన జరిగే రాష్ట్రావతరణ దినోత్సవం నాడు పోలీసులు ఈ అవార్డులు అందుకుంటారు.

సిఎం కెసిఆర్‌కు కొత్వాల్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ మంగళవారం సిఎం కెసిఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తె లిపారు. ప్రగతి భవన్‌లో సిఎంను కలిసి పుష్పగుచ్ఛం అందించిన కొత్వాల్ కొద్దిసేపు ఆయనతో ముచ్చటించారు. కొత్వాల్ వెంట నగర పోలీసు ఉన్నతాధికారులు పలువురు వున్నారు. కాగా సోమవారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తరువాత బషీర్‌బాగ్‌లోని కమిషనర్ కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుక ల్లో కొత్వాల్ అంజనీ కుమార్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అదనపు పోలీసు కమిషనర్లు దేవేంద్ర సింగ్ చౌహాన్ (శాంతి భద్రతలు), తోట మురళీ కృష్ణ (సాయుధ బలగం), పశ్చిమ మండల డిసిపి ఏ.ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిసిఎస్‌లో జరిగిన మరో కార్యక్రమంలో సిసిఎస్, షీ బృందాల సమక్షంలో కమిషనర్ అంజనీ కుమార్ నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో క్రైం అండ్ సిట్ అదనపు పోలీసు కమిషనర్ శిఖా గోయల్, సిసిఎస్ డిసిపి అవినాష్ మొహంతి తదితరులు పాల్గొన్నారు. దీని తరువాత పాతబస్తీలో జరిగిన ఇంకో కార్యక్రమంలో కమిషనర్ అంజనీ కుమార్ నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండల డిసి పి అంబర్ కిశోర్ ఝా తదితరులు పాల్గొన్నారు.



సిఎం కెసిఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాం క్షలు చెబుతున్న కమిషనర్ అంజనీ కుమార్.

టిఆర్ఎస్‌లో బెర్తు కోసం అజారుద్దీన్ యత్నాలు?

సికింద్రాబాద్ లోక్‌సభ సీటుపై నజర్

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: టీ పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ అజారుద్దీన్ గులాబీ గూటికి చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు వర్కింగ్ ప్రసిడెంట్‌గా కీలక బాధ్యతలు అప్పగించింది. అయితే, ఎన్నికల ఫలితాలు చూసిన తరువాత కాంగ్రెస్ పార్టీలో భవిష్యత్తు లేదనీ, అందుకే టీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు సన్నిహితుల ద్వారా తెలిసింది. అజారుద్దీన్ ఇటీవల సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో పార్టీలో పెద్ద దుమారం చెలరేగింది. ఆదే స్థానం నుంచి గతంలో రెండు సార్లు ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అంజన్ కుమార్ యాదవ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలలో సికింద్రాబాద్ నుంచి తానే మళ్లీ పోటీ చేస్తాననీ మరెవరికీ అవకాశం ఇచ్చే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. దీంతో ఎట్టి పరిస్థితుల్లోనూ సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి వచ్చే పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేయాలని భావిస్తున్న అజార్ అందుకు టీఆర్ఎస్ సరైన వేదికగా భావిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే అజారుద్దీన్ ఇటీవల జరిగిన ఓ ఎంపీ కూతురు వివాహానికి హాజరైన సమయంలో కొందరు టీఆర్ఎస్ కీలక నేతలతో సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. ఆజారుద్దీన్ కోరుకున్న విధంగా సికింద్రాబాద్ లోక్‌సభ టికెట్ ఇవ్వడానికి కేసీఆర్ కూడా సుముఖంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎంపీ టికెట్‌పై కేసీఆర్ స్పష్టమైన హామీ ఇచ్చారనీ, సంక్రాంతి తరువాత ఆజారుద్దీన్ ఏ క్షణంలోనైనా కారెక్కే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. కాగా, ఆజారుద్దీన్ 2009లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే సంవత్సరం జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ నుంచి పోటీ చేసి ఎంపీగా ఎన్నికయ్యారు. ఆ తరువాత 2014లో జరిగిన ఎన్నికలలో ఆయనకు పోటీ చేసే అవకాశం రాలేదు. ఆ తరువాత పూర్తిగా తెలంగాణకే పరిమితమైన ఆజార్ క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. గత నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో టీ పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్‌గా కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. ఎన్నికల ప్రచారం సమయంలో కాంగ్రెస్ అభ్యర్థుల పక్షాన ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోవడంతో తన రాజకీయ భవిష్యత్తు భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్న అజారుద్దీన్ కాంగ్రెస్ పార్టీని వీడి టీఆర్ఎస్‌లో చేరేందుకే నిర్ణయించుకున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

తెలంగాణ భవన్‌లో న్యూఇయర్ వేడుకలు

కెటిఆర్‌ను కలిసిన ఎంపిలు, ఎమ్మెల్యేలు



కెటిఆర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ప్రజాప్రతినిధులు

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: తెలంగాణభవన్‌లో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌ను పలువురు పార్టీ ఎంపీలు..ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు కేటిఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు..ముఖ్యనేతలు పుష్పగుచ్ఛాలతో కేటిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా పార్టీ ఎంపీ గుత్తా సుఖేంర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డా.సి. లక్ష్మారెడ్డి, జైపాల్‌యాదవ్, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, సలీం, మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు, మహేందర్‌రెడ్డి, టిఎస్‌పిఎస్సీ మెంబర్ విఠల్, బ్రేవరేజెస్ ఛైర్మన్ దేవీప్రసాద్, శాట్స్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, వికలాంగుల వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ వాసుదేవారెడ్డి, నాయకులు జల్లి సిద్దయ్య, మల్లేష్, విజయ, తదితరులు కేటిఆర్‌ను కలిసి బోకెలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎన్టీఆర్‌భవన్‌లో న్యూఇయర్ వేడుకలు

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: ఎన్టీఆర్‌భవన్‌లో మంగళవారం న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి టిడిపి-టిఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు బండ్రు శోభారాణి, జి.బుచ్చిలింగం, రాష్ట్ర కార్యదర్శి రఘునాథరావు, బిసిసెల్ ప్రధాన కార్యదర్శులు రామేశ్వరరావు, పెద్దోజు రవీంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

వందేళ్ల తర్వాత తెలంగాణ సొంతమైన హైకోర్టు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి / హైదరాబాద్,జనవరి1: తెలంగాణ హైకోర్టు తెలంగాణకే సొంతమైంది. హైకోర్టు నిర్మించిన సరిగ్గా వందేళ్లకు ఈ చారిత్రక సందర్భం రావడం యాదృశ్చికమే. అయినా విశేషం. హైదరాబాద్‌లోని హైకోర్టుని నిజాం రాజుల కాలంలో 1919లో ఏర్పాటు చేశారు. మంగళవారం నుంచి తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ హైకోర్టులు రెండు రాష్ట్రాలుగా వేర్వేరుగా అమలులోకి వచ్చాయి. మూసీనదికి దక్షిణం వైపు ఠీవీగా కనిపించే ఈ అరుదైన, అందమైన భవనాన్ని సారాసెనిక్ శైలిలో నిర్మించారు. నవాబ్‌ఖాన్ బహదూర్ మీర్జా అక బ్ర్ బేగ్ ఈ భవనానికి చీఫ్ ఇంజనీర్ వ్యవహరించారు. 1915 ఏప్రిల్ 15న ప్రారంభమైన దీని నిర్మాణం. 1919 మార్చి 31న పూర్తయింది.1920 ఏప్రిల్ 20 నాడు అప్పటి ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ దీనిని ప్రారంభించారు. అప్పట్లో దానిని నిజాం రాజ్యం హైకోర్టు్‌గా పిలిచేవారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలన అంతమైన తర్వాత ఇది హైకోర్టు ఆఫ్ హైదరాబాద్‌గా అమలులోకి వచ్చింది. అనంతరం రాష్ట్రాల పునర్విభజన చట్టం 1956 ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా మారింది. 2014లో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయిన తర్వాత హైకోర్టు ఆఫ్ జ్యుడికేచర్ ఎట్ హైదరాబాద్ ఫర్ ది స్టేట్ ఆఫ్ తెలంగాణ,అండ్ ది స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా మారింది. 2019 జనవరి 1 నుంచి తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాలకు ప్రత్యేకంగా హైకోర్టులు ఏర్పడటంతో ప్రస్తుత ఉమ్మడి హైకోర్టు భవనం హైకోర్టు ఆఫ్ తెలంగాణగా మారింది. ఎన్నో ఏండ్ల పోరాటం తర్వాత నిజాం నిర్మించిన హైకోర్టు భవనం మళ్లీ తెలంగాణ హైకోర్టుగా మారడం గమనార్హం. అది కూడా సరిగ్గా వందేండ్ల క్రితం తెలంగాణలో అదు భుతంగా నిర్మించిన భవనంలో ఏర్పడిన హైకోర్టు పలుమార్లు పేర్లు మార్చుకుని ఇప్పుడు తెలంగాణ హైకోర్టుగా అదే భవనంలో పురుడు పోసుకోవడం విశేషం.

రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టాలని ప్రధాని సహా 36 పార్టీలకు లేఖలు : ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: పంచాయతీరాజ్-స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల అమలుకు సుప్రీంకోర్టు-హైకోర్టు పదేపదే అడ్డు తగులుతూ రిజర్వేషన్లు తగ్గిస్తున్నారనీ..ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే పార్లమెంటులో రాజ్యాంగసవరణ బిల్లు పెట్టి జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రధానమంత్రి నరేంద్రమోడీకి విజ ్ఞప్తి చేశారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఈ బిల్లు పెట్టాలని ఆయన కోరారు.

పార్లమెంటులో 36 రాజకీయ పార్టీ కలు ప్రధానంగా బిజెపి, కా ంగ్రెస్, టిఆర్ఎస్, టిడిపి, వైఎస్సార్‌సిపి, జనతాదళ్, ఎస్‌పి, బిఎస్పీ, తృణమూల్ కాంగ్రెస్, ఎఐడిఎంకే, డిఎంకే, ఆర్జెడి, ఎన్‌సిపి, పిఎంకే, సిపిఐ,సిపిఎం, బిజూ జనతాదళ్, మజ్లీస్ పార్టీలతో సహా 36 రాజకీయ పార్టీలకు లేఖలు రాసినట్లు కృష్ణయ పేర్కొన్నారు. కోర్టు తీర్పు ప్రకారం ప్రస్తుత బిసి రిజర్వేషన్లను 34% నుంచి 22%కు తగ్గిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసిందని..దీనివల్ల ఈ బిసి కులాలకు చారిత్రక అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఇచ్చిన తీరు ్ప ప్రకారం బిసి రిజర్వేషను 34% నుంచి 22%కు తగ్గుతాయని, ఒకవైపు బిసి రిజర్వేషన్లను జనాభా ప్రకారం 56%కు పెంచాలని బిసిలు డిమాండ్ చేస్తుంటే కోర్టులు-ప్రభుత్వాలు 34% నుంచి 22%కు తగ్గించడం న్యాయంకాదన్నారు.

1993లో 73,74 రాజ్యాంగ సవరణ చేసినపుడు ఎస్సీ, ఎస్టీ, మహిళలకు జనాభా రిజర్వేషన్ల కల్పించాలని రాజ్యాంగాన్ని సవరించారని కానీ..బిసి రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రాల సే ్వచ్ఛకు వదిలిపెట్టారని కృష్ణయ్య పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత లేకపోవడంతో హైకోర్టు, సుప్రీంకోర్టులు పదేపదే జోక్యం చేసుకొని బిసి రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్ర చేస్తున్నారన్నారు. అందుకే బిసి రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పించాలని ఆయన కోరారు.

కులాంతర వివాహాలకు ప్రోత్సాహకం పెంపు

మరో రూ.2.50 లక్షలు పెంచేందుకు ప్రతిపాదన

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో కులాంతర వివాహాలకు ఇచ్చే ప్రోత్సాహకాన్ని పెంచేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. కులాంతర వివాహాలు చేసుకునే షెడ్యూల్డు కులాలకు చెందిన వారిని ఆర్థికంగా ఆదుకోవడం ప్రధాన లక్ష్యంగా పెంచే ఆలోచన చేస్తున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. ఈ నేపధ్యంలో కేంద్రం ఇస్తున్న 2.50 లక్షల రూపాయలతోపాటు, ప్రస్తుతం రాష్ట్రం ఇస్తున్న 50 వేల రూపాయల ప్రోత్సాహకాన్ని 2.50 లక్షల రూపాయలకు పెంచ నున్నట్లు సమా చారం. సాంఘిక సంక్షేమ శాఖ డైరక్టర్ కరుణాకర్ ఇటీవల వీటికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించారు.

కాగా రాష్ట్రంలో ఎస్సీ కులంతర వివాహాలు గణనీయంగా తగ్గాయి. అధికారిక లెక్కల ప్రకారం గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో కులాంతర వివాహాల సంఖ్య తగ్గుతూ రావడంతో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యామ్నాయ ఏరా ్పట్లు చేయాలని నిర్ణయించుకున్నారు.

రైల్వే బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వినోద్‌కుమార్ యాదవ్

సికింద్రాబాద్,(మెట్టుగూడ) 1 జనవరి ప్రభాతవార్త : భారతీయ రైల్వేలో అత్యున్నత స్థానమైన రైల్వే బోర్డు చైర్మన్‌గా సౌత్ సెంట్రల్ రైల్వే జిఎంగా పనిచేస్తున్న వినోద్‌కుమార్ యాదవ్ మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి నుంచి వినోధ్ కమామార్ యాదవ్ రైల్వే బోర్డు ఛైర్మన్‌గా, భారత ప్రభుత్వ ఎక్స్ అఫీషియే ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయిలో విధులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాటుతూ ప్రధాని నరేంద్రమోడి దృక్కోణమైన నవభారతం- కొత్త రైల్వే స్థానం కోసం కృషి చేస్తున్నారన్నారు. రైల్వే ప్రయాణికుల సౌకర్యానికి ప్రాధాన్యత నిచ్చి రైల్ వినయోగదారుల సంతృప్తి కోసం ఎన్నో సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు, సెమి హైస్పీడ్, డెడికేటెట్ ఫ్రైట్ కిరిడార్లు, కొత్త రైల్వే మార్గాలకు సంభందించిన పనులు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందన్నారు.

ద.మ.రైల్వే నూతన జిఎంగా కులశ్రేష్ఠ

సికింద్రాబాద్, (మెట్టుగూడ) జనవరి 1, ప్రభాతవార్త : దక్షిణ మధ్యరైల్వే నూతన ఇంచార్జ్ జనరల్ మేనేజర్‌గా అర్.కె కులశ్రేష్ఠ నియమితులయ్యారు. ఈ మేరకు దక్షిణ మధ్యరైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి కార్యాలయం ప్రకటనలో మంగళవారం పేర్కొంది. దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న కులశ్రేష్ఠకు దక్షిణ మధ్యరైల్వే జిఎంగా పదవీభాధ్యతలు అప్పగించారు. ఇక్కడ జిఎంగా పనిచేస్తున్న వినోధ్‌కుమార్ యాదవ్ రైల్వే బోర్డు ఛైర్మన్‌గా పదోన్నతి పొందడంతో కులశ్రేష్ఠకు ఈ భాధ్యతలను అప్పగించారు. కులశ్రేష్ఠ 1979 ఐ.ఐ.టి రూర్కి నుంచి పట్టబద్రులయ్యారు. 1980 బ్యాచ్ యొక్క ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ యొక్క ఇండియన్ రైల్వే సర్వీసెస్‌లో చేరారు. ఈయన తూర్పు రైల్వే సౌత్ ఈస్టర్న్ రైల్వే, దక్షిణ రైల్వే, సౌత్ సెంట్రల్ రైల్వే, వెస్ట్ సె ంట్రల్ రైల్వే, అర్డీఎస్ఓ లక్నోలో వివిధ హోదాలో పని చేశారు. 2001 నుంచి 2003 వరకు దక్షిణ డివిజనల్ రైల్వే మేనేజర్, విజయవాడ, దక్షిణ మధ్యరైల్వే, మరియు 2011 నుంచి 2013 వరకు రెండున్నర సంవత్సరాలుగా డివిజనల్ రైల్వే మేనేజర్‌గా, ఖరగ్పూర్‌గా పని చేశారు. దీంతో పాటు దక్షిణమధ్యరైల్వే మరియు దక్షిణ రైల్వే యొక్క ఎలక్ట్రికల్ బ్రాంచ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ హెడ్‌గా పని చేశారు.

కొందరు నేతల అతివిశ్వాసం వల్లే ఓడిపోయాం

● కెసిఆర్ రాజకీయ చతురతను అంచనా వేయడంలో విఫలమయ్యాం

● పార్లమెంటు ఎన్నికలపై త్వరలోనే చర్చించుకుంటాం: కోదండరామ్

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: ప్రజా కూటమిలోని కొందరు నేతల అతి విశ్వాసం కారణంగానే అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి చవిచూడాల్సి వచ్చిందని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం వ్యాఖ్యానించారు. ఓటమికి ఈవీఎంలను బూచిగా చూపడం బాధ్యతారాహిత్యమనీ, ఫలితాలు వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఈవీఎంలపై తప్పు నెట్టడం సరికాదన్నారు. ఓటమికి గల అసలు కారణాలను సమీక్షించకుండా లాభం లేదని అభిప్రాయపడ్డారు. ఈమేరకు కోదండరాం మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

ఓటమికి గల కారణాలపై కాంగ్రెస్ పార్టీ అసలు అంశాలను కాకుండా ఇతర అంశాలపై చర్చలు చేస్తున్నదని పేర్కొన్నారు. తాను కేసీఆర్‌తో పదేళ్లపాటు కలసి పనిచేశాననీ, ఆయన ప్రచార శైలి గురించి ఎన్నిసార్లు హెచ్చరించినప్పటికీ టీ పీసీసీ చీఫ్ ఉత్తమ్, టీ టీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ వినిపించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా, రకరకాల కామెంట్స్ చేశారని పేర్కొన్నారు. కూటమి భాగస్వామ్య పక్షాల ఓటమికి ఓటమికి గల కారణాలను జన సమితి విశ్లేషణ చేస్తుందన్నారు. సీట్ల సర్దుబాటు త్వరగా తేల్చండి అని తాను ఎంతగా చెప్పినా వినలేదన్నారు. నెలకు పైగా సమయం ఉంటే తప్ప కేసీఆర్‌ను ఎదుర్కోలేమని కూటమి నేతలకు స్పష్టంగా చెప్పాననీ, అయినప్పటికీ ఆలస్యం చేశారని విమర్శించారు. పైగా, ప్రచారానికి మూడు వారాల సమయం చాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారనీ, అంతెందుకు కేవలం రెండు వారాలు మాత్రమే చాలని టీడీపీ నేతలు అన్నారని వివరించారు. కేవలం సభలు, సమావేశాలతోనే ప్రచారం ముగించడంతో పూర్తి స్థాయిలో జనాల్లోకి వెళ్లలేకపోయామని పేర్కొన్నారు. కూటమి ఎజెండా, మేనిఫెస్టో బాగానే ఉన్నప్పటికీ వాటిని జనాల్లోకి కింది స్థాయిలో తీసుకుని వెళ్లడంలో ఘోరంగా విఫలమయ్యారని అంగీకరించారు.

ప్రచారంలో ఎవరు ఎక్కడ పాల్గొనాలి అనే దానిని అంచనా వేయలేకపోయామని చెప్పారు. ముఖ్యమైన నేతలను కూడా రాహుల్ సభల్లో ప్రసంగాలు చేయించడం వరకే పరిమితం చేశారని విమర్శించారు. అలా కాకుండా ఇతర ప్రదేశాల్లో కూడా ప్రచారం చేయించాల్సి ఉంటే ఫలితాలు కొంత మెరుగ్గా ఉండేవని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ తెర మీదికి తెచ్చి హడావుడి చేస్తున్న ఫెడరల్ ఫ్రంట్ అనేది సాధ్యం అయ్యే ప్రసక్తే లేదన్నారు. ఫెడరల్ ఫ్రంట్ పేరుతో కేసీఆర్ చేస్తున్న రాజకీయం వెనక ఎవరున్నారో ఇంకా తమకు తెలియలేదన్నారు. సీట్ల సర్దుబాటులో జరిగిన విపరీతమైన జాప్యంతో తీవ్ర నష్టం జరిగిందనీ, టీఆర్ఎస్ కుటుంబ పాలనను, కేసీఆర్ వైఫల్యాలను ప్రజలలో ఫోకస్ చేయలేకపోయామన్నారు. దీనికి తోడు కేసీఆర్ రాజకీయ చతురతను అంచనా వేసి ఎదుర్కోవడంలో విఫలమయ్యామని విశ్లేషించారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి తనకు రాజ్యసభ సీటు ఆఫర్ చేసినట్లు వచ్చిన వార్తలలో ఏమాత్రం నిజం లేదనీ, ఆ దిశగా తమ మధ్య చర్చలు కూడా జరగలేదని స్పష్టం చేశారు. తెలంగాణలో ప్రజా కూటమి కొనసాగుతుందనీ, రానున్న పార్లమెంటు ఎన్నికలపై త్వరలోనే సమావేశమై చర్చిస్తామని వివరించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కూటమి దిశగా సాగుతున్నందున ఇక్కడ కూడా కూటమి ఉండే అవకాశమే లేదని కోదండరాం పేర్కొన్నారు.

రిజర్వేషన్ల తగ్గింపు బిసిల హక్కులను హరించడమే

సిపిఐ కార్యదర్శి చాడ

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త : తాజా గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బిసిలకు కేవలం 23 శాతం రిజర్వేషన్లను కల్పించడం ఆవర్గాల హక్కులను హరించడమే అవుతుందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. ఈమేరకు మంగళవారం ఒక ప్రకటనలో 1985 ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి, ఇప్పుడు వాటిలో కోత పెట్టడాన్ని ఆయన తప్పుపట్టారు. 2013లో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్లకు మించకూడదని, బిసి జనాభా లెక్కలు తీసి పంపిస్తే దాని పెంపు ఆలోచించవచ్చని తీర్పులో పేర్కొన్నట్లు తెలిపారు. అయితే గడచిన ఐదేళ్లగా మొద్దు నిద్రపోయిన ప్రభుత్వం తిరిగి గ్రామ పంచాయితీల కాలపరిమితి పూర్తి అయ్యేంత వరకూ పట్టించుకోకుండా సాచివేత వైఖరి అవలంబించిందని విమర్శించారు. కోర్టు ఆదేశా మేరకు ఇప్పుడు ఆగమేఘాల మీద ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు చెప్పడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్‌లో బిసిల రిజర్వేషన్లకు అన్యాయం జరిగిందని, దీనికి కేసీఆర్ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని చెప్పారు.

ఇక ఫించ్‌ను తప్పించండి

మెల్‌బోర్న్ : టీమిండియాతో జరగనున్న నాల్గో టెస్టుకు అరోన్ ఫించ్‌ను పక్కన పెట్టాలని ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ అభిప్రాయపడ్డాడు. ఇప్పటివరకూ టెస్టు ఫార్మాట్‌లో ఫించ్‌కు ఓపెనర్‌గా చాలా అవకాశాలు ఇచ్చినప్పటికీ వాటిని వినియోగించుకోవడంలో అతను విఫలమయ్యాడన్నాడు. దాంతో చివరిదైన నాల్గో టెస్టుకు ఫించ్‌ను తుది జట్టు నుంచి తప్పించాలని సూచించాడు. ఫించ్ స్థానంలో అన్‌క్యాప్‌డ్ ఆల్ రౌండర్ మార్నస్ లబూషేగ్నిని జట్టులోకి తీసుకోవాలన్నాడు. ఉస్మాన్ ఖవాజాతో కలిసి మార్కస్‌ను ఓపెనింగ్‌కు పంపి ప్రయోగం చేయాలన్నాడు. న్యూ ఇయర్ టెస్టును ఆసీస్ కొత్తగా ఆరంభిస్తే బాగుంటుందని పాంటింగ్ పేర్కొన్నాడు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే టెస్టు మ్యాచ్‌కు కాస్త భిన్నంగా సన్నద్ధమవ్వాలన్నాడు. ఇప్పటివరకూ జరిగిన సిరీస్‌లో ఫించ్ 16సగటుతో 97 పరుగులు మాత్రమే చేశాడు.



మెల్‌బోర్న్ పిచ్‌కు సగటు రేటింగ్

క్రీడావిభాగం : ఆస్ట్రేలియాకు ఐసిసి మళ్లీ షాకిచ్చింది. భారత్ ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు జరిగిన మెల్‌బోర్న్ క్రికెట్ మైదానం పిచ్‌కు సగటు రేటింగ్ ఇచ్చింది. రెండో టెస్టు నిర్వహించిన పెర్త్ పిచ్‌కు సైతం సగటు రేటింగే లభించింది. గతేడాది యాషెస్‌లో భాగంగా ఎంసిజిలో ఇంగ్లాండ్‌తో మ్యాచ్ జరిగింది. అప్పుడు పిచ్ పేలవంగా ఉండడంతో మూడు డిమెరిట్ పాయింట్లు విధించారు. అప్పటితో పోలిస్తే ప్రస్తుతం కాస్త మెరుగైందని ఐసిసి తెలిపింది. సగటు రేటింగ్‌కు ఐసిసి డీమెరిట్ పాయింట్లేమీ విధించదు. పేలవంగా ఉంటే మూడు డీమెరింట్ పాయింట్లు విధిస్తుంది. ఐదేళ్ల కాలంలో ఒక మైదానానికి ఐదు డీమెరిట్ పాయింట్లు వస్తే నిబంధనల ప్రకారం దానికి టెస్టు హోదా రద్దు చేస్తారు. మెల్‌బోర్న్‌లో బ్యాటింగ్ చేయడం చాలా కష్టమైంది. పుజారా, కోహ్లీ, మయాంక్ కష్టపడటంతో రెండు రోజులకు భారత్ 443 పరుగులు చేసింది. చివరి రెండు రోజుల్లో పిచ్ కాస్త బాగున్నట్టు కనిపించినా టీమిండియా పేసర్లు15-20 వికెట్లు తీశారు. మెల్‌బోర్న్‌లోని పిచ్‌లు 15ఏళ్ల క్రితం రూపొందిచినవి. కొత్త పిచ్ రూపొందించాలంటే కనీసం మూడేళ్లు పడుతుంది.





కొత్త ఏడాదిలో కలలన్నీ నిజమవ్వాలి - క్రీడా ప్రముఖుల శుభాకాంక్షలు

క్రీడావిభాగం : కొత్త సంవత్సరం వచ్చేసింద. చిన్నా పెద్దా తేడా లేకుండా కొంగొత్త ఉత్సాహంతో, ఉల్లాసంతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ, మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ సహా పలువురు క్రీడారంగానికి చెందిన ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా అభిమానులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో తమ కుటుంబంతో దిగిన ఫొటోలను పంచుకున్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ ఆడుతున్న విరాట్ కోహ్లీ భార్య అనుష్క శర్మతో కలిసి సిడ్నీలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దిగిన ఫొటోలను కోహ్లీ ట్విటర్ ద్వారా షేర్ చేశారు.

- భారత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరికి ఆస్ట్రేలియా నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఏడాది మీకు మరింత అద్భుతంగా ఉండాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నా - విరాట్ కోహ్లీ

- మీ జీవితమంతా వెలుగులతో ప్రకాశించాలి. ప్రేమతో నిండిపోవాలి. ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు- వీరేంద్రసెహ్వాగ్



మరోసారి తండ్రి కాబోతున్న వార్నర్

సిడ్నీ : టాంపరింగ్ వివాదంతో ఆటకు దూరమై 2018 సంవత్సరమంతా చేదు అనుభవాలు ఎదుర్కొన్న ఆస్ట్రేలియా క్రికెటర్ డెవిడ్ వార్నర్‌కు నూతన ఏడాది తీపికబుతుతో ప్రారంభమైంది. మరో నాలుగు నెలల్లో నిషేధం పూర్తి చేసుకొని అంతర్జాతీయ క్రికెట్‌లో పునరాగమనం చేయనున్న వార్నర్‌కు అంతకు ముందే శుభవార్త విన్నాడు. తను మరోసారి తండ్రికాబోతున్నట్లు తన భార్య కాండిక్ వార్నర్ నోట వచ్చిన తీపి కబురుతో వార్నర్ కొత్త ఏడాదిని ఘనంగా ప్రారంభించాడు. ఇక వార్నర్ తండ్రి కాబోతున్నాడనే విషయాన్ని అతిన భార్య క్యాండికే స్వయంగా ట్విటర్‌లో పేర్కొంది. ఈ ఏడాదంతా మా వెన్నంటి నిలిచిన ప్రతి ఒక్కరికి తెలియజేసేది ఏమంటే.. 2019లో మా కుంటుంబంలోని నలుగురం కాస్త ఐదుగురు కానున్నాం. అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు, అని తాను గర్భవతిననే విషయాన్ని ట్వీట్ చేసింది. ఇక వార్నర్ ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలకు తద్రన్న విషయం తెలిసిందే. ట్యాంపరింగ్ వివాదంతో ఆటకు దూరమైన వార్నర్.. మరో నాలుగు నెలల్లో అతనిపై పడ్డ నిషేధం పూర్తి కానుంది. ఇక వార్నర్ పునరాగమం కోసం ఆసీస్ ఆటగాళ్లు, అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. మరోవైపు నిషేధం ఎదుర్కొంటున్న స్టీవ్ స్మిత్, బాన్‌క్రాఫ్ట్‌లు ఈ ఘటనకు పూర్తి కారణం వార్నరే అని వ్యాఖ్యానించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వార్నర్ ప్రోద్బలంతోనే బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడ్డానని బాన్‌క్రాఫ్ట్ పేర్కొనడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఇద్దరి ఆటగాళ్లపై మాజీ క్రికెటర్లు మండిపడుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.